Dwaraka

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
21 Glorious years
epaper.vaartha.com WWW.VAARTHA.COM హైదరాబాద్ సిటీ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
12-1-2018 శుక్రవారం సంపుటి :23 సంచిక : 342 పేజీలు :16 వెల : 5.00

చిన్న పరిశ్రమలూ బతకాలి

సమస్యల పరిష్కారానికి లీడ్ బ్యాంకు ఆధ్వర్యంలో ప్రతినెలా జిల్లా కేంద్రాల్లో సమావేశాలు

ఇండస్ట్రీ హెల్త్ క్లినిక్‌లో బ్యాంకర్లు భాగస్వామ్యం కావాలి

నేతన్నలకు ముద్రాలోన్లలో అవకాశమిచ్చి రుణాలివ్వండి

రుణాల కేటాయింపులో మహిళా పెట్టుబడిదారులకు ప్రాధాన్యత

రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమావేశంలో మంత్రి కెటిఆర్



గురువారం హైదరాబాద్‌లో రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశంలో మంత్రి కెటిఆర్

హైదరాబాద్, జనవరి 11 ప్రభాతవార్త: జిల్లా పారిశ్రామిక కేంద్రాలు (డియిసి)లతో సమన్వయం చేసుకుని సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమల పునరుద్ధరణకు ముందుకు రావాలని పరిశ్రమల శాఖ మంత్రి కె.తారకరామారావు బ్యాంకర్లను కోరారు. గురువారం రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమితి(ఎస్ఎల్‌బిసి)తో మంత్రి సమావేశం అయ్యారు. సూక్ష్మ, చిన్న పరిశ్రమలకు బ్యాంకుల నుంచి అందించాలిసన సహాయంపైన చర్చించారు. కోఠిలోని ఎస్‌బిఐ ప్రధాన కార్యాలయంలో వివిధ బ్యాంకర్లు, సూక్ష్మ, చిన్న

≫2



ఇళ్లులేని వారికి ఆధార్ ఎలా?

శాశ్వత చిరునామా లేకుండా ఇస్తారా?

సర్కార్‌కు 'సుప్రీం' ప్రశ్న!

న్యూఢిల్లీ, జనవరి 11: దేశంలో పక్కా ఇళ్లులేని నివాసితులు శాశ్వత చిరునామా లేకుండా ఆధార్‌కార్డు ఎలా పొందగలుగుతారని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. మొత్తం జనాభాలో ఇప్పటికీ 0.15 శాతం మందికి పక్కా గృహాలు లేవని అటువంటప్పుడు శాశ్వత చిరునామా లేకుండా ఆధార్ ఎలాపొందు తారని కేంద్రప్రభుత్వాన్ని ప్రశ్నించింది. ఆధార్ వల్ల నిరుపేదలకు సంక్షేమ సేవల్లో ఎంతోమేలు జరుగుతున్నదన్న ప్రభుత్వ వాదనపై సుప్రీం కేంద్రానికి సూటి ప్రశ్నలు వేసింది. ఇప్పటికీ దేశంలో ఉన్న లక్షలాదిమంది నిరుపేదలకు ఇది సాధ్యం

≫2

బడ్జెట్ మార్చిలో..



అసెంబ్లీ సమావేశాలకు ఏర్పాట్లు

ఈసారి వ్యవసాయం, సంక్షేమంపై ప్రత్యేకం

మూడు రకాల బడ్జెట్ ప్రతిపాదనలపై కసరత్తు

శాఖలన్నీ బిజీబిజీ, 15 లోగా సమాచార సమర్పణ

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి11: ఆర్థిక సంవత్సరం 2018-19కి సంబంధించిన బడ్జెట్‌పై ఆర్థిక శాఖ కసరత్తు ప్రారంభమైంది. ఫి బ్రవరి నెల ఒకటో తేదిన కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుంది. అంతకంటే ముందే రాష్ట్రానికి వచ్చే నిధులు, కేంద్ర పన్నుల్లో వాటాలపై ఓ అంచనా వస్తుంది. మార్చి మొదటి వారంలో బడ్జెట్ అసెంబ్లీ భేటీ జరగనుంది. ఈసారి సాధారణ, వ్యవసాయ బడ్జెట్లతో పాటు సంక్షేమానికి ప్రత్యేకంగా బడ్జెట్‌ను ప్రతపాదించాలని ప్రభుత్వం భావిస్తోంది. పన్నుల ద్వారావచ్చే ఆదాయంలో ఈ ఏడాది 19శాతం వృద్ధి నమోదైంది. ఎక్సైజ్‌తో కలిపి గత డిసెంబర్ వరకు 2017-18 ఆర్థికసంవత్సరంలో రూ.29వేల811 కోట్లకు పైగా పన్నుల ద్వారా ఆదాయం రాష్ట్ర ఖజానాకు సమకూరింది. ఈ గణాంకాల ఆధారంగా రానున్న ఆర్థిక సంవత్సరం బడ్జెట్ రూపకల్పనకు కసరత్తు మొదలైంది. ఈసారి గత బడ్జెట్‌కు మరో మరో రూ.30వేల కోట్ల వరకు అదనంగా పెంచి మొత్తం రూ.లక్షా 80వేల కోట్ల వరకు ప్రతిపాదనలతో 2018-19 ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌ను ప్రవేశపెట్టవచ్చని తెలుస్తోంది. ఆన్‌లైన్ ద్వారా ఇప్పటికే వివిధ శాఖల నుంచి ఆర్థిక శాఖకు ప్రతిపాదనలు అందుతున్నాయి. మరింత సమగ్ర సమాచారం కోసం ఈనెల 15 వరకు గడువు పొడిగించారు. అప్పట్లోగా అన్ని వివరాలతో సమగ్ర ప్రతిపాదనలు పంపాలని ఆర్థికశాఖ సూచించింది. ప్రభుత్వ వేతనాలు పొందుతున్న ఉద్యోగుల వివరాలను అందించాలని స్పష్టం చేసింది. కేవలం 010 పద్దుకింద జీతాలు తీసుకుంటున్న ఉద్యోగులు మాత్రమే కాకుండా సిఎం సూచనల మేరకు, అందరి వివరాలు ఇవ్వాలని సూచించింది. ఏ నెలలో, ఏ ఉద్యోగికి ఎంత మేరకు వేతనం అందుతుంది. ఎవరు?ఎప్పుడు? పదవీ విరమణ చేస్తారన్న వివరాలను కూడా వాటిలో పొందుపరచాలని కోరింది. వివిధ సంస్థలు, కార్పొరేషన్లు, విశ్వవిద్యాలయాల సమాచారం కూడా తెలపాలని ఆదేశించింది. తద్వారా శాఖల కచ్చితమైన ఆర్థిక అవసరాలు, ఇతర సర్దుబాట్లపై పూర్తి స్పష్టత ఉంటుందనేది సిఎం కెసిఆర్ అభిప్రాయం. అటు పన్నుల ద్వారా రాష్ట్ర ఖజానాకు సమకూరే ఆదాయంలో ఈ ఏడాది గణనీయమైన వృద్ధి రేటు నమోదైంది.

బీసీల అభివృద్ధికి, సంక్షేమానికి కేటాయింపులు పెరగనున్నాయి. పంచాయతీలకు నేరుగా బడ్జెట్‌లోనే నిధులు కేటాయిస్తామని సిఎం కెసిఆర్ ఇప్పటికే ప్రకటించారు. రైతులకు ఏడాదికి ఎకరాకు రూ.8వేల చొప్పున పంటల పెట్టుబడి పథకానికి కూడా కేటాయింపులు చేయనున్నారు. రైతు రుణమాఫీ పూర్తి కావడంతో ప్రభుత్వం రైతులకు పంటల పెట్టుబడిని ఇవ్వనున్నది. ప్రణాళిక,ప్రణాళికేతర పద్దులు లేకుండా ప్రగతి పద్దు, నిర్వహణ పద్దు

≫2

ఇది నకిలీ బాబాల రాజ్యం!

హైదరాబాద్‌లో మంత్రగాళ్లకూ కొదవలేదు



ఉన్నత విద్యావంతులు, రాజకీయ నేతలు సైతం మోసపోతున్న వైనం

హోటళ్లు, లాడ్జీలలో మకాం.. దళారుల ద్వారా ప్రచారం

సంతానం లేని వారికి పిల్లలు కలిగేలా తాయెత్తులు.. బీదవారు కొన్ని రోజుల్లోనే ధనవంతులయ్యేందుకు దేవతా విగ్రహాలు

అన్ని సమస్యలు పరిష్కరిస్తామంటూ మోసాలు.. టీవీలు, మీడియాలో ప్రచారం చేస్తూ నేరాలు చేస్తున్నా చోద్యం చూస్తున్న పోలీసులు..

వరుసగా దొంగ బాబాలు పట్టుబడుతున్నా ప్రజల్లో తగ్గని మూఢ నమ్మకాలు

హైదరాబాద్, జనవరి 11 ప్రభాతవార్త: శాస్త్ర సాంకేతిక రంగాల్లో దేశం ఓవైపు అభివృద్ధి పథంలో దూసుకు పోతుండగా మరో వైపు విశ్వనగరం హైదరాబాద్‌లో మూఢ నమ్మకాలు రాజ్యమేలుతున్నాయి. మాటల గారడితో పాటు కొన్ని అంశాల్లో కొద్ది పాటి పరిజ్ఞానం కలిగిన వ్యక్తులు తమను తాము బాబాలు గానూ, అవతార పురుషులు గాను, మంత్రగాళ్లుగానూ చెప్పుకుంటూ అన్ని సమస్యలను పరిష్కరిస్తామని అమాయకులను నమ్మిస్తూ అందినంత దండుకుంటున్న ఘటనలు అంతకంతకూ పెరిగిపోతున్నాయి. సంతానం లేని వారికి పిల్లలు పుట్టేందుకు తాయత్తులు, బీదవారు కొన్ని రోజుల్లోనే ధనవంతులయ్యేందుకు దేవతా విగ్రహాలు, గర్భవతులకు ఆడపిల్ల కావా లంటే ఆడ పిల్ల... మగ పిల్లాడు కావాలంటే మగపిల్లాడు, కుటుంబ కలహాలను దూరం చేసేందుకు మంత్రించిన ఉంగరాలు అంటూ దొంగ బాబాలు, మం త్రగాళ్ల చేస్తున్న మోసాలు అన్నీ ఇన్నీ కావని చెప్పాలి. టివీలు, మీడియాలో ప్రచారం చేస్తూ మరీ మోసాలు చేస్తున్న బాబాలపై చర్యలు తీసుకోవడంలో పోలీసులు వెనుకంజ వేయడంపై విమర్శలు వస్తున్నాయి. అమాయకుల విషయం అలావుంచితే బాబాలు, మంత్రగాళ్ల మాయలో పడి ఉన్నత విద్యావంతులు సైతం మోస పోతుండడం ఒక ఎత్తయితే వీరికి రాజకీయ నాయకులు, అధికారులు జీ హుజూర్ అంటుండడం మరో ఎత్తు.

హైటెక్ నగరం హైదరాబాద్‌లో నేరగాళ్లు తిష్ట వేసినట్లే దొంగ బాబాలు, మంత్రగాళ్లు హల్‌చల్ చేయసాగారు. సైన్స్ సిటీగా అంతర్జాతీయ స్థాయిలో పేరొందిన హై దరాబాద్‌లో ఇప్పటికీ మూఢ నమ్మకాలను విస్మరించలేక పోవడం పెద్ద వెలితిగా చెప్పాలి. మూఢ నమ్మకాల నుంచి ప్రజలను చైతన్య పరిచే క్రమంలో కొన్ని అంశాలలో ప్రభుత్వ విభాగాలతో పాటు స్వచ్ఛంద సంస్థ సంస్థలు కొంతమేర ఫలితాలు సాధించినా బాబాలు, మంత్రగాళ్ల విషయంలో విజయం సాధించకలేక పోవడం గమనార్హం. సరిగ్గా ఈ క్రమంలోనే బాబాలు, మంత్రగాళ్లు ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తూ అమాయక ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్నారు. పాతబస్తీలో ఆరు నెలల క్రితం వెలుగు చూసిన నూనె బాబా ఘటన బాబాల హల్‌చల్ అమాయక ప్రజలపై ఏ స్థాయిలో ఉందో చెప్పవచ్చు. ఒక దొంగ బాబా చేసిన నిర్వాకం పచ్చని సంసారంలో చిచ్చురేపింది. గర్భిణిగా వున్న తమ కోడలికి కుమారుడు కావాలని అత్తామామలు అబ్దుల్ షేక్ అనే బాబాను కోరగా ఇదే అదనుగా అతను కడుపుతో వున్న యువతితో అసభ్యంగా ప్రవర్తించాడు. ఈ విషయాన్ని ఆ యువతి తన అత్తమామలకు చెప్పినా వారు పట్టించుకోలేదు. చివరకు తాను ఇచ్చిన మంత్రించిన నూనెను ఆ యువతి తల, కడుపు భాగంలో నిష్టగా రాయాలని దొంగ బాబా చెప్పాడు. అతను చెప్పినట్లే కుటుంబీకులు చేసినా ఆ యువతి మాత్రం ఆడ బిడ్డకు జన్మనిచ్చింది. దీనిపై ఆ యువతి అత్తమామలు బాబాను నిలదీయగా తాను చెప్పినట్లు నిష్టగా చేయనందునే అమ్మాయి పుట్టిందని బుకాయించాడు. దీంతో ఆ యువతి అత్తమామలు

≫2



గురువారం హైదరాబాద్‌లో కొత్త పంచాయతీరాజ్ చట్టంపై ఏర్పాటైన మంత్రుల సబ్‌కమిటీ సమావేశం దృశ్యం

సర్పంచ్‌లపై చర్యలకు ప్రత్యేక ట్రిబ్యునల్

22 అంశాల్లో నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానా

నిధుల వ్యయం, పన్ను వసూళ్లు ఆన్‌లైన్‌లో నమోదు

కొత్త పంచాయతీరాజ్ చట్టంపై ఏర్పాటైన మంత్రుల సబ్ కమిటీ సమావేశం

హైదరాబాద్, జనవరి 11 ప్రభాతవార్త: సర్పంచ్‌లపై కలెక్టర్ తీసుకునే క్రమశిక్షణ చర్యలపై అప్పిలేట్ అథారిటీగా ట్రిబ్యునల్స్‌ను ఏర్పాటు చేస్తే ఎలా ఉంటుందన్న దానిపై కొత్త పంచాయితీరాజ్ చట్టంపై ఏర్పాటైన మంత్రుల సబ్ కమిటీ చర్చించింది. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అధ్యక్షతన ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం ఎంసిహెచ్‌ఆర్‌డిలో గురువారం నాలుగవ రోజు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చట్టంలో పొందుపరచాలనుకుంటున్న పలు అంశాలను చర్చించారు. ఇప్పటి వరకు సర్పంచ్‌లపై తీసుకునే క్రమ శిక్షణ చర్యలపై అప్పిలేట్ అథారిటీగా ప్రభుత్వం తరుపున పంచాయితీరాజ్ మంత్రే వ్యవహరిస్తున్నారు. దీని కోసం ప్రత్యేకంగా ట్రిబ్యునల్ లాంటి వ్యవస్థను ఏర్పాటు చేయడంపై ద్వారా మరింత పారదర్శకంగా వ్యవహరించేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని పరిశీలించాలని సబ్ కమిటీ చైర్మన్ జూపల్లి కృష్ణారావు సూచించారు. అదేవిధంగా చట్టానికి లోబడి ప్రజలు ఎవరైనా వ్యవహరించకపోతే వారికి జరిమాన విధించే హక్కును కూడా సర్పంచ్ నేతృత్వంలోని పాలక వర్గానికి కల్పించడంపై చర్చించారు. రోడ్డుపై చెత్తవేయడం, ఇంట్లోని నీటిని

≫2

నేడే షార్ నుంచి కార్టోశాట్ ఉపగ్రహ ప్రయోగం

ఇది ఇస్రో 100వ ఉపగ్రహం



శ్రీహరికోట (తడ), జనవరి 11 ప్రభాతవార్త: శ్రీహరికోట పిఎస్ఎల్‌వి సి-40 రాకెట్ ప్రయోగానికి సిద్ధమైంది. శుక్రవారం ఉదయం 9.28గంటలకు శ్రీహరికోటలోని మొదటి ప్రయోగ వేదిక నుంచి ఈ రాకెట్‌ను ప్రయోగించనున్నారు. భారతీయ శాస్త్రవేత్తల రిమోట్ సెన్సింగ్ ఉపగ్రహం కార్టొశాట్ 2సితో పాటు మరో 30 ఉపగ్రహాలను ఈ రాకెట్ అంతరిక్షంలోకి మోసుకెళ్లనుంది. ఇస్రో ఇప్పటి దాకా సొంతంగా తయారు చేసిన 99 ఉపగ్రహాలను శ్రీహరికోటతో పాటు ప్రపంచంలోని ఇతర అంతరిక్ష కేంద్రాల నుంచి ప్రయోగించి ఉంది. శుక్రవారం భారత ఉపగ్రహాల శ్రేణిలో 100వ ప్రయోగం ప్రయోగిస్తుండటం విశేషం.

తెలంగాణలో 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా విషయంలో అధికార, ప్రధానప్రతిపక్ష నేతల మధ్య జరుగుతున్న మాటల యుద్ధం నేపథ్యంలో రెండో రోజూ కరెంట్ మంటలు కొనసాగాయి. సవాళ్లు, ప్రతి సవాళ్ల పర్వంతో ఈ రంగంపై విస్తృత చర్చకు పునాది పడింది. మారిన పరిస్థితుల్లో విద్యుత్ దేశంలో తక్కువ ధరకు లభిస్తున్నది. కాగా గత పిపిఎల సంస్కృతి విద్యుత్ రంగంలో తీవ్ర ఆర్థిక భారానికి దారితీస్తున్న నేపథ్యంలో ఈ వ్యవస్థలో మార్పు, చేర్పులు ఆహ్వానించదగినవే. అయితే రాష్ట్రంలో అధికార పక్షం, ప్రధాన ప్రతిపక్షం ఈ రంగంపై చేసుకుంటున్న సవాళ్లు మరింత ఆసక్తికరంగా మారాయి. కాగా గురువారం నాడు నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. అధికార పార్టీ డిమాండ్ మేరకు తాము చర్చలకు సమయం, తేదీని ప్రకటించిన తర్వాత ఆపార్టీతోక ముడిచి పారిపోయిందని ఈ వివాదానికి కారణమైన ఎంఎల్ఎ రేవంత్ రెడ్డి మరోసారి ధ్వజమెత్తారు. కాదూ.. పార్టీ పిరాయింపు దారు, ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికిన రేవంత్‌కు విశ్వసనీయతలేదని, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉత్తం కాని అసెంబ్లీలో ప్రతిపక్ష నేత జానా లేదా కౌన్సిల్‌లో ప్రతిపక్ష నేత షబ్బీర్ అలి లేదా జీవన్ రెడ్డి వంటి నేతలు చర్చలకు వస్తే మాత్రమే తాము ఇందుకు సిద్ధమని టిఆర్ఎస్ నేతలు పల్లా, బాల్కాసుమన్ మరో వాదనను ముందుకు తెచ్చారు. త్వరలో శాసనసభలో బడ్జెట్ సమావేశాలు జరుగుతున్నందున ఈ సందర్భంగా సభావేధికగా అన్ని విషయాలు చర్చకు తీసుకు రావచ్చని, ప్రభుత్వం తరపున సమాధానాలు వస్తాయనే అధికార పక్షం వెల్లడిస్తున్నది.



విశ్వసనీయత లేని వ్యక్తితో చర్చలా?

ఉత్తమ్, జానా, జీవన్‌రెడ్డి, షబ్బీర్‌తో చర్చకు సిద్ధం!

నీచ రాజకీయాలకు రేవంత్‌రెడ్డి నిలువెత్తు సాక్ష్యం: ఎంపి బాల్క సుమన్

కోమటిరెడ్డి ఆరోపణలు పచ్చి అబద్ధాలు: పల్లా రాజేశ్వర్‌రెడ్డి

హైదరాబాద్, జనవరి 11 ప్రభాతవార్త: ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జానారెడ్డి, జీవన్‌రెడ్డి, షబ్బీర్‌అలీలు విద్యుత్‌పై బహిరంగ చర్చకు వస్తే తాము సిద్ధమని.. విశ్వసనీయత, నీతి నిజాయితీ లేని రేవంత్‌రెడ్డితో తాము చర్చించడానికి సిద్ధంగా లేమని టిఆర్ఎస్ ఎంపీ బాల్క సుమన్‌స్పష్టం చేశారు. టిఆర్ఎస్ఎల్పీలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన శాసనమండలి ప్రభుత్వ విప్ డా.పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీ భానుప్రసాద్‌లతో కల్సి మాట్లాడుతూ కాంగ్రెస్‌లో ఉంటడో, ఉండడో తెలియని సంపత్‌కుమార్, నిన్నటి వరకూ టిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన దాసోజు శ్రవణ్‌లతో బహిరంగ చర్చకు వస్తానంటే కుదరదన్నారు. 'నిన్న తాను అన్నదేమిటో మళ్లీ గుర్తు చేస్తు.. గోబెల్స్ భవన్‌గా మారిన గాంధీభవన్‌లో కూర్చొని రేవంత్‌రెడ్డి విద్యుత్ ఉత్పత్తి, వినియోగం, సరఫరాకు సంబంధించి ప్రభుత్వంపై

≫2

గ్రీన్ కార్డు నిబంధనలు మరింత కఠినం

కాంగ్రెస్ ముందుకు అమెరికన్ల భవిష్యత్తు భద్రతా చట్టం

హెచ్1బి వీసా ఇచ్చేటప్పుడే కఠినమైన స్క్రీనింగ్



వాషింగ్టన్,జనవరి11,ప్రభాతవార్త: హెచ్1బి వీసా విషయంలో రోజుకో దొంగాట ఆడుతున్న ట్రంప్ ప్రభుత్వం ఇప్పుడు అమెరికన్ల భవిష్యత్తు భద్రతా చట్టం (సెక్యూరింగ్ అమెరికాస్ ఫ్యూచెర్ ఏక్టు) పేరిట ఓచట్టాన్ని అమెరికా కాంగ్రెస్‌లో ప్రవేశపెట్టింది. దీని ప్రకారం ఇకమీదట గ్రీన్ కార్డు ఖరారు చేసేందుకు ఇప్పుడున్న లాటరీపద్ధతి రద్దు అవుతుంది. అమెరికాలో హెచ్1బి వీసాతో పనిచేస్తున్న వారికే తప్ప వారిపై ఆధారపడిన కుటుంబ సభ్యులకు గ్రీన్‌కార్డు ఇవ్వరు.

≫2

బడ్జెట్ మార్చిలో..

పేరుతో కొత్త తరహాలో 2017-18 బడ్జెట్ను రూపొందించింది. సంక్షేమంతో పాటు మానవీయ కోణాన్ని జోడించి ఎస్సీ,ఎస్టీ,బీసీలకు గత బడ్జెట్ పెద్దపీట వేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో వార్షిక బడ్జెట్ను ప్రభుత్వం రూ. 1,49,646 కోట్లుగా ప్రతిపాదించింది. ఇందులో ప్రగతి పద్దు రూ.88వేల 071 కోట్లు కాగా, నిర్వహణ వ్యయం కింద రూ.61వేల కోట్లను ప్రతిపాదించారు.వచ్చే బడ్జెట్లో కూడా ప్రగతి పద్దు సైజు పెంచడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.వచ్చే బడ్జెట్లోనే ప్రగతి పద్దులో బీసీ,ఎస్సీ,ఎస్టీ, మైనారిటీల సంక్షేమానికి పెద్దపీట వేసే అవకాశం ఉంది. బీసీల సంక్షేమానికి ఈ ఏడాది రూ.5,071 కోట్లు కేటాయించింది. వచ్చే వార్షిక బడ్జెట్లో దీనిని భారీగా పెంచే అవకాశాలు ఉన్నాయి.మరోవైపు బీసీ సబ్ప్లాన్పై కూడా చర్చలు జరుగుతున్నాయి. ఎన్నడూ లేనివిధంగా ఎస్సీ,ఎస్టీల అభివృద్ధికోసం నిధులను వెంట వెంటనే ఖర్చు చేస్తున్నారు.పైసా పైసాకు పక్కాగాలెక్క చెబుతున్నారు.బడ్జెట్లో కేటాయించిన దానికంటే ఎక్కువ నిధులను వెచ్చిస్తు న్నారు. 15వఫైనాన్స్ కమిషన్ ఇవ్వాల్సిన నివేదికపై కూడా ఆర్థిక శాఖ అధికారులు అన్ని శాఖకు స్పష్టమైన సూచనలు జారీ చేశారు. 2019 అక్టోబర్ 30వ తేదీన కేంద్ర ప్రభుత్వానికి 15వ ఆర్థిక సంఘం నివేదిక అందించనుంది. దీంతో అన్ని రాష్ట్రాలు ఈ ఏప్రిల్ 15వ తేదీలోగా నివేదికలను కేంద్రానికి పంపాల్సి ఉంది. ఆర్థిక సంఘం సిఫార్సులకు అనుగుణంగానే రాష్ట్రాలకు నిధులు అందనున్న నేపథ్యంలో ఈ నివేదిక కీలకం కానుంది. సాధారణంగా తలసరి ఆదాయాన్ని పరిగణలోకి తీసుకుని కేంద్ర, రాష్ట్రాలకు నిధులు కేటాయిస్తుంది. ఇక జాతీయ తలసరి ఆదాయం కంటే రాష్ట్ర సగటు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో కేంద్రం నుంచి గతంలో నిధులు ఆశించిన మేరకు రాలేదని అధికారులు అంచనా వేశారు. అయితే రాష్ట్రంలోని మూడు ఉమ్మడి జిల్లాలైన హైదరాబాద్,రంగారెడ్డి,మెదక్లలో మాత్రమే జాతీయ సగటు కంటే ఎక్కువ తలసరి ఆదాయం ఉందని అధికారులు గుర్తించారు.దీంతో తక్కువ తలసరి ఆదాయం ఉన్న మిగతా జిల్లాల సమాచారాన్ని ఆర్థిక సంఘం దృష్టికి తీసుకెళ్లాలని ప్రభుత్వం భావిస్తోంది. తద్వారా కేంద్రం నుంచి మరిన్ని ఎక్కువ నిధులు రాబట్టాలనేది వ్యూహం. వివిధ రంగాల్లో రాష్ట్రాల పనితీరు, పథకాల పురోగతి ఆధారంగా కూడా ఈసారి కేంద్ర ఆర్థిక సంఘం రాష్ట్రాలకు ప్రత్యేక ప్రోత్సాహక నిధులు ఇవ్వనుంది. దీనికి కొన్ని ప్రాధాన్యతాంశాలను ప్రాతిపదికగా తీసుకోనుంది. వివిధ రంగాల్లో రాష్ట్రానికి ఉన్న అనుకూల, ప్రతికూలతలను విశ్లేషిస్తూ అధికారులు నివేదికను తయారు చేస్తున్నారు. ఉదాహరణకు,జనాభా నియంత్రణ, నీటిపారుదల, డిజిటల్ ట్రాన్సాక్షన్స్ లాంటి 10 విభాగాల్లో తెలంగాణ రాష్ట్రం మంచి ఫలితాలను సాధిస్తోంది. ఈ పెర్ఫార్మెన్స్ ఆధారంగా కూడా కేంద్రం నుంచి మరిన్ని ప్రోత్సాహక నిధులు పొందే వెసులుబాటు ఈసారి ఉంది. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని 15వ ఆర్థిక సంఘానికి ఓ సమగ్ర నివేదిక అందించి వీలైనన్ని ఎక్కువ నిధులు పొందాలన్న ప్రభుత్వ ఆలోచన మేరకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 2017 డిసెంబర్ వరకు రాష్ట్రానికి అన్ని రకాల వస్తువులు,జీఎస్టీ వాటా పరిహారం ద్వారా వచ్చిన మొత్తం రూ. 29వేల 811 కోట్ల 30లక్షలు, కాగా, గత ఆర్థిక సంవత్సరంలో 2016 డిసెంబర్ వరకు ఈ మొత్తం రూ.24వేల 977 కోట్ల 70లక్షలుగా ఉంది. అంటే రెండు సంవత్సరాల గణాంకాలను డిసెంబర్ నెల వరకు పోల్చి చూస్తే పన్నుల ద్వారా వచ్చే ఆదాయం గత ఏడాది కన్నా 19శాతం అధికంగా ఉంది. ఇక ఎక్సైజ్ పన్నును మినహాయిస్తే ఆదాయం వృద్ధి 8 శాతంగా నమోదైంది. ఈ ఆదాయంలో వ్యాట్ ద్వారా రూ.19వేల 404 కోట్లు,ఎక్సైజ్ డ్యూటీ సర్దుబాటు రూ.2828 కోట్లు, ఎస్జీఎస్టీ(స్టేట్ జనరల్ సర్వీస్ టాక్స్) నుంచి రూ.735 కోట్లు. ఐజీఎస్టీ (ఇంటిగ్రేటెడ్ గూడ్స్ సర్వీస్ టాక్స్)నుంచి రూ.768 కోట్లతో పాటు పరిహారంగా రూ.169 కోట్లు వచ్చాయి. ఎక్సైజ్ ఆదాయాన్ని మినహాయిస్తే వచ్చిన మొత్తం రూ.26వేల 982 కోట్లు కాగా, ఎక్సైజ్తో కలిపి ఈ మొత్తం రూ.29వేల 811 కోట్లుగా ఉంది. మొత్తం మీద ఆదాయ వృద్ధి బాగానే ఉందని,ఈ మేరకు బడ్జెట్లో పెరుగుదలకు అవకాశం ఉంటుందని ఆర్థిక శాఖ వర్గాలు విశ్లేషి సున్నా యి. బడ్జెట్ మొత్తంలో 15 నుంచి 18శాతం వరకు వృద్ధి ఉండవచ్చనేది ప్రభుత్వ అంచనా. అన్ని శాఖల నుంచి తుది ప్రతి పాదనలు అందాక వాటిని పరిశీలించి.ఈ నెలాఖరు వరకు కసరత్తు పూర్తి చేస్తామని అర్థిక శాఖ అధికారులు చెబుతున్నారు.

ఇళ్లులేని వారికి ఆధార్ ఎలా?

అవుతున్నదాలని వివరణకోరింది. 2011 జనాభా లెక్కలప్రకారంచూస్తే దేశంలో 1.77 మిలియన్ల జనాభాకు ఇప్పటికీ సొంత ఇల్లులేదని మొత్తం జనాభాలో వీరు 0.15శాతంఉన్నారని సుప్రీం వెల్లడించింది. దీని అర్థం వారు భారతప్రభుత్వ లెక్కలప్రకారం ఉన్నట్లా లేనట్లా అని జస్టిస్ మదన్ బి లోకూర్ ప్రశ్నించారు. లోకూర్ సుప్రీంలోని సామాజిక న్యాయం బెంచ్కు ఆధిపత్యం వహిస్తున్నారు. నిరాశ్రయులకు కొంతమేర షెల్టర్లు లేకపోవడంపై విచారణలోప్రస్తావనకు వచ్చింది. ఉత్తరప్రదేశ్ముఖ్యకార్యదర్శిని సుప్రీం ఈ విషయమై వివరణకోరింది. ఉత్తరభారతంలో మంచు విపరీతంగా ఉన్న దశలో రాత్రిపూట బసచేసే షెల్టర్లను ఎందుకు ఏర్పాటుచేయలేదనిప్రశ్నించింది. ఆధార్ కార్డుపొందేందుకుశాశ్వతచిరునామా అవసరమా అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలకుసైతం ఆధార్ అవసరమా అనిప్రశ్నిస్తే ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం అవసరమైనని స్పందించింది. అయితే పక్కాఇళ్లులేని ప్రజలకు ఆధార్ ఎలా వస్తుందని, వారికి శాశ్వత చిరునామా ఉండదు కదా అనిలోకూర్తిరిగి ప్రభుత్వం తరపు న్యాయవాదినిప్రశ్నించారు. యుపి ప్రభుత్వం తరపున హాజరైన అదనపు సొలిసిటర్ జనరల్ తుషార్మెహతా మాట్లాడుతూ పక్కాఇళ్లులేనివారు కేంద్రంలో ఇమిడి ఉండలేరన్నది అవాస్తవమని తాను కూడా విశిష్టప్రాధికార గుర్తింపు సంస్థముందు ఆధార్కోసం హాజరయ్యానని ఆధార్ ఒకనోడల్ ఏజెన్సీ అని సుప్రీంకోర్టుకు నివేదించారు. పట్టణప్రాంతాల్లో ఇళ్లులేని వారు సహజంగా వలసవచ్చినవారే అయి ఉంటారని, గ్రామీణప్రాంతాలనుంచి వీరంతా పట్టణాలకు ఉపాధినిమిత్తం వలసవస్తారని వివరించారు. వారి సొంత గ్రామాల్లో వారికి శాశ్వతచిరునామా ఉంటుందని, ఆచిరునామాతోనే దరఖాస్తుచేయవచ్చని అన్నారు. ఈ విషయమై యుఐడిఎఐనుంచి మరింత సమాచారం సూచనలు పొందాల్సి ఉందనిఅన్నారు. ఉత్తరప్రదేశ్ప్రభుత్వాన్ని సుప్రీం మరింతగా విమర్శించింది. దీన్దయాల్అంత్యోదయ యోజన, జాతీయ పట్టణ జీవనోపాధి పథకాలను అమలుచేయడంలో నెలకొన్న మందగమనంపై చురకలు వేసింది. 2014నుంచి ఉన్న ఈ పథకాలు అమలులో ఎందుకు జాప్యం జరుగుతున్నదని వివరణకోరింది. మనం ఇపుడు బసచేసేందుకు అవకాశం లేనిమానవాళిగురించిమాట్లాడుకుంటున్నామని, వారందరికీ బసచేసేందుకు వేదిక ఇవ్వాల్సిన అవసరం ఎంతో ఉందని జస్టిస్ లోకూర్ పేర్కొన్నారు.



కంటివెంట నీరు తెప్పించని కొత్త ఉల్లి
తక్కువ ఘాటుగా.. ఎక్కువ తీపి
ఫ్రిజ్లో పెట్టకుండానే ఆర్నెల్లు నిలువ

ఆనియన్లు కాదు.. ఇక సూనియన్లు!

వార్త, సైన్స్డెస్క్: ఉల్లి చేసిన మేలు తల్లి కూడా చేయదు అని పెద్దలు చెబుతారు. కానీ వంటలో వినియోగించేందుకు కోసినపుడు మాత్రం కళ్ల వెంట నీళ్లు తెప్పించి ఏడిపిస్తుంది. ఇక ఎవ్వరూ ఆ బాధలు పడనక్కర్లేదు అంటున్నారు అమెరికా శాస్త్రవేత్తలు. వాషింగ్టన్ సమీపంలోని పొలాలలో సహజసిద్ధమైన ప్రత్యుత్పత్తి ప్రక్రియల ద్వారా అంటే నేచురల్ క్రాస్ బ్రీడింగ్ ద్వారా సూనియన్ అనే ఉల్లిపాయను శాస్త్రవేత్తలు పండిస్తున్నారు. ఇది ఎలాంటి జన్యు మాయ కానే కాదంటున్నారు. ఇవి ఎవ్వరినీ ఏమాత్రం ఏడిపించవుట. పైగా ఘాటుగా కాక కొంచెం తియ్యగా కూడా ఉంటాయట. మామూలు ఉల్లిపాయలను ముక్కలుగా కోసేటప్పుడు వాతావరణలో సులువుగా ఆవిరయ్యే ఒక రకమైన వాయువులు విడుదలై.. అవి మన కంటి నుండి నీళ్లను తెప్పిస్తాయి. కానీ ఈ సూనియన్లు గ్యాస్ను విడుదల చేయదట. పైగా మామూలుగా నిల్వ చేస్తేనే సుమారు ఆరునెలలు ఫ్రెష్గా ఉంటాయట. మనలను ఇబ్బంది పెట్టే ఉల్లిగుణాలను తొలగించకొని రంగులో, రుచిలో, మిగతా విషయాలలో అచ్చు ఉల్లిపాయల్లాగే ఉండే కొత్త సూనియన్ తొలి పంట ఏప్రియల్లో మార్కెట్లోకి వస్తుందట. భవిష్యతులో మనల్ని ఉల్లి ధర ఏడిపిస్తుదే తప్ప ఉల్లిపాయ ఏడిపించదనమాట!

బాబాల రాజ్యం!

తమ కోడలిని వేధించగా, ఆమె భర్త దుబాయ్ నుంచి ఏకంగా విడాకులు ఇచ్చాడు. ఈ ఘటన హైదరాబాద్లో సంచలనం రేపగా దీనిపై స్పందించిన పోలీసులు సదరు దొంగ బాబాతో పాటు ఆ యువతి అత్త మామలను కటకటాల్లో నెట్టారు. దుబాయ్లో వున్న ఆ యువతి భర్తను ఇక్కడికి రప్పించి అరెస్టు చేశారు. ఈ తరహా ఘటనలు పాతబస్తీతో పాటు అనేక చోట్ల నిత్యం జరుగుతున్నా చాలా వరకు ఘటనలు వెలుగు చూడడం లేదు.నగరంలోని ఇతర ప్రాంతాలతో పోలిస్తే పాతబస్తీతో పాటు శివారు ప్రాంతాలలో అనేకమంది ప్రజలు ఇప్పటికీ మూఢ నమ్మకాలపై ఎక్కువగా విశ్వాసం చూపుతుం డడం చెప్పుకోదగ్గ అంశం. సరిగ్గా ఈ నేపథ్యంలోనే వందల సంఖ్యలో మంత్రగాళ్లు, బాబాలు అమాయకుల నమ్మకాలను సొమ్ము చేసుకుంటున్నారు. ఈ క్రమంలోనే బాణామతి, చేత బడి, కణికట్టు విద్యలు వున్నాయని తమ వద్దకు వస్తున్న వారిని నమ్మిస్తూ వారిని బురిడి కొట్టిస్తున్నారు. ఈ బాబాలు, మంత్రగాళ్ల వద్దకు పాతబస్తీయే కాకుండా ఇతర ప్రాంతాలకు చెందిన వారు కూడా పెద్దసంఖ్యలో వస్తుండడం విశేషం. అనారోగ్యంగా వున్న వారు, ఇంట్లోసమస్యలు వున్నవారు, కుటుంబగొడవలు వున్న వారు, సంతానం లేని దంపతులు, దంపత్య సమస్యలు వున్న వారు, ఇలా పలురకాల ఇబ్బందుల్లో వున్నవారు బాబాలను, మంత్రగాళ్లను ఆశ్రయిస్తుంటారు. ఇలా తమవద్దకు వచ్చే వారిని మంత్రగాళ్లుదుష్టశక్తులు మిమ్మల్ని పీడిస్తున్నాయని, మీ కుటుంబంపై గుర్తుతెలియని వ్యక్తులు దయ్యాలనువదిలారని లేనిపోని భయాలతో బెదరకొడుతూ వారిని మరింత హడలెత్తిస్తున్నారు. మిమ్మల్ని కొందరు బాణామతి, చేతబడి, కణికట్టు విద్యలతో ఇబ్బంది పెడుతున్నారు, మీరు ఈ శక్తుల నుంచి దూరం కావాలంటే పూ జలు చేయాలి, అంటూ చెబుతూ వారి నుంచి లక్షలాది రూపా యలను వసూలు చేస్తున్నారు. ఇలా దొంగ బాబాలు, మంత్ర గాళ్ల బారిన పడ్డ వేలాది మంది తమకు ఎలాంటి మేలు జరగ డం లేదని చాలా కాలం తరువాత కానీ తెలుసుకోలేక పోతున్నారు. ఇలా నిండా మునిగిన అనేక మందిలో కొందరు ధైర్యం చేసి పోలీసుల కు ఫిర్యాదు చేస్తున్న ఉదంతాలు కూడా వున్నాయి. ఈ తరహా ఫిర్యాదుల కారణంగా గడచిన కొన్ని నెలలుగా నగరంలో వంద మందికి పైగా మంత్రగాళ్లు, బాబాలు అరెస్టు కాగా ఇందులో ఒక్క పాతబస్తీతో పాటు శివారు ప్రాంతాలకు చెందిన వారే మెజారిటీ సంఖ్యలో పట్టుబడ్డారు. నగరంలో బాబాలు, మంత్రగాళ్లు ఇలా వ్యవహరించడానికి పోలీసులతో పాటు సర్కారీ విభాగాలు కూడా కొంత మేర కారణంగా చెప్పాలి. హైదరాబాద్తో పాటు శివారు ప్రాంతాలలో కొందరు బాబాలు, మంత్రగాళ్లు స్థిర నివాసం ఏర్పాటు చేసుకుని మీడియాలో ప్రచారం చేసుకుంటూ మరీ మోసాలు చేస్తుండడం గమనార్హం. కొందరు బాబాలు లాడ్జ్ లు, హోటళ్లలో మకాం వేస్తూ దళారుల ద్వారా ప్రచారం చేస్తున్నారు. ఇంకొందరు ఏకంగా వాల్ పోస్టర్ల ద్వారా ప్రచారం చేస్తునా న్నరు. వీరంతా నిత్యం ఏదో ఒక ప్రాంతంలో ఏదో ఒకరకమైన తాంత్రిక పూజలు చేస్తున్నా వారిపై ఏ విభాగం అధికారులు కూడా ఎలాంటి చర్యలు తీసుకోలేక పోతున్నారు. ఉన్నత విద్యావంతులు సైతం బాబాల బారిన పడుతుండడం విశేషం. బాబాలు, మంత్రగాళ్లకు రాజకీయ నాయకులు, బడా నేతలు, అధికారులు జీ హుజూర్ అంటుండడంతో వారు ఆడింది ఆట పాడింది పాటగా సాగుతోంది. ఇదిలావుండగా ప్రజల్లో వున్న మూఢ నమ్మకాలను దూరం చేసేందుకు సర్కారీ విభాగాలతో పాటు స్వచ్ఛంద సంస్థలు గట్టి ప్రయత్నాలు చేయడం లేదని చెప్పాలి. ఇ దే సమయంలో ప్రజలను మోసం చేస్తున్న బురిడి బాబాలు పట్టుబడుతున్న సందర్భాలలో వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్న ఉదంతాలు కూడా లేక పోవడం గమ నార్హం. నిరక్షరాస్యత ఎక్కువగా వున్న ప్రాంతాలలో మూఢ నమ్మకాలకు విరుద్ధంగా చైతన్య కార్యక్రమాలు చేబట్టాల్సి వుండగా ఈ విషయంలో ఇప్పటి వరకు ప్రభుత్వ పరంగా పెద్దగా చేసిందేమి లేదనే చెప్పాలి. మూఢ నమ్మకాలకు సంబంధించి అనేక అంశాలలో ప్రజలను చాలా మేరకు చైతన్యం చేసిన స్వచ్ ్ఛంద సంస్థలు సైతం దొంగ బాబాలు, మంత్రగాళ్ల నుంచి అమాయకులను దూరం చేయలేక పోతున్నాయి. ఇదే సమయంలో పోలీసులకు పట్టుబడుతున్న బాబాలకు కఠిన శిక్షలు కూడా వేయిం చలేక పోతుండడం కూడా మరో వెలితిగా చెప్పాలి. ముఖ్యంగా సంతానం లేని దంపతులకు తాయత్తులు ఇవ్వడం ద్వారా పిల్లలు ఎలా పుడతారనే అంశంపై, గర్భవతులుగా వున్న మహిళలకు ఆడ పిల్ల కావాలంటే..ఆడ పిల్ల, మగపిల్లాడు కావాలంటే...మగ పిల్లాడు...పుట్టేలా అనుగ్రహిస్తామని, బీదవారు తాము మంత్రించి ఇచ్చిన దేవతా విగ్రహాలకు పూజలు చేస్తే కొద్ది రోజుల్లోనే కుబేరులవుతారని బాబాలు, మంత్రగాళ్లు చెబుతున్న మాయమాటల విషయంలో ప్రజల ను చైతన్యం చేసే కార్యక్ర మాలను సర్కారీ విభాగాలు మరింత విస్తృతంగా చేయాల్సిన అవసరం వుంది.

మరింత కఠినం

ఇప్పటివరకూ వివిధ దేశాలనుండి అమెరికాకు వెళ్లిన విదేశీయులు, సకుటుంబ సపరివార సమేతంగా గ్రీన్కార్డులను పొందుతున్నారని ఇప్పుడు కొత్త నిబంధనలన వల్ల ఆకోటాపై కోత పడుతుంది అధికారులు అంటున్నారు. దీంతో గ్రీన్ కార్డులు ఉన్న విదేశీయుల సంఖ్య భారీగా తగ్గుముఖం పడుతుంది. ఇది 10లక్షల 60వేలనుండి 2,60,000కు పడిపోతుంది. దీనివల్ల కేవలం నిపుణత కలిగి పనిచేసే విదేశీ వర్కర్లనే అమెరికాలోకి అనుమతించినట్లు అవుతుందని అధికారులు అంటున్నారు. ఈ నిబంధన అమెరికాలోని విదేశీయుల కుటుంబాలను విడదీసేలా ఉన్నా అమెరికాకు లాభం జరుగుతుందని అమెరికా అంటోంది. ఈ చట్టం వల్ల మళ్లీ అలజడి వస్తుంది కాబట్టి నిపుణత కలిగిన వర్కర్లకు ఇచ్చే గ్రీన్కార్డు కోటాను ఏడాదికి 1,20,000 నుండి 1,75,000 లకు పెంచారు.

సర్పంచ్లపై చర్యలకు ప్రత్యేక ట్రిబ్యునల్

విధుల్లోకి వదలడం, రోడ్డును ఆక్రమించి నిర్మాణాలు చేపట్టడం సహా 22 అంశాల్లో నిబంధనలు ఉల్లంఘించే వారికి పంచాయితీ పాలకవర్గమే జరిమానా విధించే విషయంపై చర్చించారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు అక్రమ నిర్మాణాల్లాంటివి చేపడితే వాటికి తొలగించేందుకు అయ్యే ఖర్చును కూడా కారకుల నుండే వసూలు చేసే అంశాన్ని కూడా సబ్ కమిటీ పరిశీలిస్తుంది. ఇప్పటి వరకు పంచాయితీల్లో ఆడిటింగ్ ప్రక్రియ కొంత ఆలస్యంగా జరుగుతున్నట్లు గురించిన అధికారులు, దానిని సరిచేసేలా చట్టంలో మార్పులు చేయాలని భావిస్తున్నారు. ఇప్పటి వరకు ఆర్థిక సంవత్సరం పూర్తయిన తొమ్మిది నెలలలోపు ఆడిటింగ్ ప్రక్రియ ముగుస్తుంది. పంచాయితీల్లో జరుగుతున్న ఆడిటింగ్ ప్రక్రియకు సంబంధించి డైరక్టర్ వెంకటేశ్వరరావు సబ్ కమిటీకి వివరించారు. దీనిలో చేపట్టాల్సిన మార్పులపై చర్చించిన సబ్ కమిటీ ఆడిటింగ్ ప్రక్రియ కాలపరిమితి తగ్గించే దిశగా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో చర్చించింది. సరిగా పనిచేయని కార్యదర్శులను వెంటనే సరెండర్ చేసే అధికారాన్ని పాలక వర్గానికి కట్టబెట్టే దిశగా సమావేశంలో చర్చ జరిగింది. ఈ సమావేశంలో మంత్రి పోచారం శ్రీనివాస్రెడ్డితో పాటు సిఎం కార్యాలయ ముఖ్యకార్యదర్శి నర్సింగరావు, అదనపు కార్యదర్శి స్మితసభర్వాల్, అడిషనల్ అడ్వకేట్ జనరల్ రాంచందర్రావు, పంచాయితీరాజ్ శాఖ ముఖ్యకార్యదర్శి వికాస్రాజ్, కమిషనర్ నీతు ప్రసాద్, న్యాయశాఖ కార్యదర్శి నిరంజన్రావులు పాల్గొన్నారు. ముగ్గురు పిల్లలుంటే స్థానిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు అనర్హులుగా పేర్కొంటూ 1955లో విధించిన నిబంధనలను ఎత్తివేయాలని సబ్ కమిటీ చైర్మన్, మంత్రి జూపల్లి కృష్ణారావుకు తెలంగాణ గిరిజనాభివృద్ధి సంస్థ చైర్మన్ గాంధీనాయక్ వినతి పత్రం అందజేశారు.

SINGAM KUIL VIOLET THURSDAY
Draw No:135 DrawDate on:11/01/18

SINGAM SERIES
1st Prize Rs.50,000/- 396555
2nd Prize Rs.7,000/- 02184
3rd Prize Rs.3,500/-
19028 29845 43716 47448 54303
55317 59770 80510 81709 84866
4th Prize Rs.200/-
0795 1014 1477 1538 2308 2799 3406
5161 5922 7237
5th Prize Rs.100/-
1407 1597 2317 3546 3819 4237 4360
6953 7131 8690
6th Prize Rs.50/-
0102 2088 3328 4928 5979 7705 9355
0131 2353 3432 5103 5997 7728 9361
0216 2641 3473 5110 6076 7815 9419
0323 2652 3492 5316 6209 7919 9421
0395 2679 3650 5389 6223 7944 9469
0595 2721 3974 5473 6500 7963 9521
0715 2750 4095 5505 6688 7979 9583
0781 2761 4127 5536 6739 8091 9877
1471 2992 4172 5609 6876 8303 9888
1528 2993 4525 5673 6909 8807 9937
1815 3070 4839 5699 6969 8857
1873 3101 4850 5738 7094 8896
1902 3156 4904 5799 7158 9118
1903 3159 4905 5909 7493 9266
2042 3318 4916 5912 7507 9296

KUIL SERIES
1st Prize Rs.50,000/- 914986
2nd Prize Rs.7,000/- 63368
3rd Prize Rs.3,500/-
16588 17184 38983 46429 50185
60511 67375 71271 79097 83830
4th Prize Rs.200/-
2085 2749 3769 4139 4240 6950 7088
9084 9620 9762
5th Prize Rs.100/-
0570 0829 1573 1870 3114 4749 6215
6958 7888 7957
6th Prize Rs.50/-
0097 1500 3563 4783 6078 7381 8957
0314 1545 3676 4903 6092 7521 9005
0332 1844 3822 4927 6138 7525 9147
0512 1966 4132 4954 6150 8024 9162
0573 2310 4141 4971 6364 8135 9177
0702 2374 4158 5233 6477 8229 9453
0718 2454 4195 5407 6481 8339 9657
0832 2533 4220 5425 6815 8413 9663
0875 2740 4223 5644 6818 8465 9695
0894 2773 4257 5717 6839 8514 9834
0986 2932 4301 5724 7044 8591
0987 2959 4413 5729 7102 8703
1123 3041 4452 5847 7231 8731
1268 3157 4528 5885 7303 8864
1470 3176 4751 6071 7378 8948

ROSA DEER PLATINUM THURSDAY
Draw No:135 DrawDate on:11/01/18

ROSA SERIES
1st Prize Rs.50,000/- 358398
2nd Prize Rs.7,000/- 67824
3rd Prize Rs.3,500/-
31454 39966 47119 51555 61455
69854 70809 74280 76486 95246
4th Prize Rs.200/-
1218 1689 1784 4281 4448 5092 7323
7472 7970 8510
5th Prize Rs.100/-
1488 2273 3089 4362 4429 5055 5797
6465 6808 9415
6th Prize Rs.50/-
0010 1491 3108 4392 6043 7481 9091
0031 1508 3207 4445 6339 7731 9160
0045 1613 3229 4533 6444 7743 9176
0067 1790 3270 4948 6549 7786 9319
0151 1823 3324 5113 6584 7807 9681
0198 1836 3325 5211 6836 8003 9700
0215 2011 3338 5257 6890 8097 9710
0230 2420 3653 5286 7001 8121 9761
0311 2621 3858 5384 7007 8174 9964
0622 2701 3901 5464 7092 8241 9986
0636 2787 3986 5689 7142 8272
0726 2918 4231 5807 7227 8508
0727 2923 4272 5869 7333 8649
1105 2935 4346 6017 7341 8834
1261 3090 4370 6032 7402 8867

DEER SERIES
1st Prize Rs.50,000/- 477420
2nd Prize Rs.7,000/- 36264
3rd Prize Rs.3,500/-
05606 12986 28403 32143 34329
53063 54384 63881 86509 97797
4th Prize Rs.200/-
1295 1672 1738 3875 3899 4860 5875
6706 8636 9276
5th Prize Rs.100/-
0272 0286 0598 0656 3714 3719 4000
4897 5521 9297
6th Prize Rs.50/-
0143 1996 3516 4564 5850 7024 9068
0159 2165 3598 4597 6111 7244 9222
0370 2548 3644 4598 6151 7295 9234
0451 2549 3732 4774 6171 7729 9283
0651 2789 3746 5095 6192 7753 9326
0904 2863 3851 5119 6292 7852 9498
0933 2926 3871 5232 6327 8115 9501
1151 3075 3896 5321 6337 8335 9822
1155 3146 4004 5418 6614 8439 9940
1369 3202 4031 5454 6645 8567 9958
1687 3268 4159 5569 6686 8687
1807 3284 4252 5709 6704 8688
1824 3299 4266 5743 6730 8900
1892 3323 4375 5770 6765 8938
1970 3360 4428 5834 6812 9059

THANGAM NALLANERAM GAME THURSDAY
Draw No:135 DrawDate on:11/01/18

THANGAM SERIES
1st Prize Rs.50,000/- 278678
2nd Prize Rs.7,000/- 33236
3rd Prize Rs.3,500/-
02266 03462 21424 28608 34021
38408 42187 43476 57360 84390
4th Prize Rs.200/-
1212 1380 1875 1896 4316 5390 7052
7095 8577 9811
5th Prize Rs.100/-
1172 2447 4451 5543 6147 8660 8717
9653 9751 9891
6th Prize Rs.50/-
0153 1176 2505 3571 5220 7287 8572
0233 1315 2608 3684 5526 7290 8620
0301 1327 2803 3909 5631 7293 8656
0318 1376 2839 3997 5741 7297 8767
0421 1393 2905 4102 5756 7407 8918
0608 1414 2973 4353 5916 7468 9214
0627 1443 3067 4394 5974 7484 9309
0749 1517 3087 4438 6204 7631 9551
0833 1556 3179 4529 6260 7744 9630
0980 1713 3214 4723 6303 8199 9686
1022 1832 3219 4745 6580 8238
1049 2009 3430 4767 6669 8332
1071 2032 3456 4824 6707 8406
1119 2146 3458 4898 6879 8499
1136 2240 3549 5127 7268 8537

NALLANERAM SERIES
1st prize Rs.10,000/- N 997008
2nd Prize Rs.7,000/- 78478
3rd Prize Rs.3,500/-
05720 14560 24531 29079 34478
60826 65606 66496 80946 93206
4th Prize Rs.200/-
0533 2254 2506 3514 3587 5623 6831
7125 7465 8084
5th Prize Rs.100/-
0091 0378 5579 6077 6433 6941 7664
8290 8664 9144
6th Prize Rs.50/-
0027 2040 3141 4060 5685 7670 9210
0047 2210 3194 4084 5755 7825 9370
0090 2225 3395 4309 5876 7886 9476
0132 2269 3410 4520 6176 8011 9492
0500 2417 3435 4618 6391 8112 9795
0631 2628 3472 4681 6572 8384 9800
0855 2632 3534 4715 6680 8416 9809
0869 2666 3572 4896 7038 8464 9871
0871 2836 3609 5145 7208 8716 9882
0945 2920 3742 5238 7478 8774 9919
1002 2969 3825 5307 7548 8862
1213 2978 3932 5378 7574 8952
1595 2980 3985 5423 7580 8985
1618 3082 4028 5507 7585 9055
1907 3123 4046 5534 7613 9112

KUMARAN VISHNU FIRE THURSDAY
Draw No:135 DrawDate on:11/01/18

KUMARAN SERIES
1st prize Rs.10,000/- K 710397
2nd Prize Rs.7,000/- 28859
3rd Prize Rs.3,500/-
11798 22178 45672 46928 49249
52002 68999 75912 94964 97290
4th Prize Rs.200/-
0891 1012 5667 5762 6802 7372 8602
8707 8738 9841
5th Prize Rs.100/-
0366 0896 1516 3600 5574 5586 5760
7111 8106 9608
6th Prize Rs.50/-
0033 2060 3182 5070 6442 7842 8680
0165 2219 3233 5108 6548 7991 8931
0179 2294 3303 5111 6566 8023 9001
0303 2466 3405 5344 6618 8170 9037
0382 2480 3437 5356 6710 8184 9288
0403 2500 3479 5416 6718 8186 9369
0429 2507 3531 5463 6796 8292 9645
0650 2662 3686 5518 6853 8294 9706
0742 2713 3786 5557 7172 8295 9744
0766 2809 3912 5622 7199 8297 9806
0989 2838 4168 5751 7370 8387
1294 3029 4260 5829 7543 8417
1439 3074 4297 5852 7633 8453
1490 3150 4314 5952 7812 8580
1650 3174 4514 6378 7813 8595

VISHNU SERIES
1st prize Rs.10,000/- V 265235
2nd Prize Rs.7,000/- 01749
3rd Prize Rs.3,500/-
02886 04616 05650 11924 18512
23094 30913 39504 61620 79030
4th Prize Rs.200/-
0774 1129 3814 3845 6828 8145 8905
9375 9644 9715
5th Prize Rs.100/-
1270 2592 2911 3211 5195 5925 6144
7226 9130 9150
6th Prize Rs.50/-
0063 1702 3049 5239 6799 7881 9438
0109 1725 3165 5339 6846 7937 9467
0275 1936 3210 5444 6856 8028 9560
0394 1973 3421 5458 6945 8279 9625
0546 2050 3722 5619 6956 8343 9660
0806 2095 3906 5625 6972 8359 9732
0831 2182 4067 5727 7071 8390 9734
0838 2292 4096 5779 7116 8614 9742
1058 2383 4386 6180 7233 8721 9897
1147 2408 4519 6194 7304 8777 9969
1217 2486 4656 6248 7328 8818
1308 2571 4688 6283 7576 9048
1548 2696 4869 6295 7639 9096
1563 2697 4887 6310 7717 9313
1664 2968 5129 6767 7768 9343

విశ్వసనీయత లేని వ్యక్తితో చర్చలా?

ఆధారల్లేకుండా విషం కక్కారన్నారు. ఆయన ఆరోపణలు చేసిన ప్రతిఅంశంపై డాక్యుమెంట్లను చూపించి మరీ అన్ని విషయాలను కండ్లకు గట్టినట్లు వివరించా..ఎవరిని వాస్తవాలో ఎవరిని అవాస్తవాలో తేల్చుకోవడానికి ఉత్తమ్, జానా, జీవన్రెడ్డి, షబ్బీర్లీలతో చర్చకు రావాలని సుమన్ సవాల్ విసిరారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి కూడా చర్చకు వస్తానంటున్నాడని, ఇలా ఎందరు చర్చకొస్తరు? కాంగ్రెస్ నాయకులంతా మాట్లాడుకొని చర్చకు ఎవరోస్తారో తేల్చుకోండి అని సుమన్ చెప్పారు.

కాంగ్రెస్ హయాంలో రాత్రి దొంగోడి మాదిరిగా కరెంట్ వచ్చినట్లే రేవంత్రెడ్డి కూడా దొంగోడి మాదిరిగా ఒక ప్రకటన విడుదల చేసి చర్చకు వస్తానని డైలాగులు చెప్పిండని, ఆయన పచ్చి అబద్దాల కోరు అని సుమన్ ఆరోపించారు. విభజన చట్టం ప్రకారం కాకుండా ఏపి కన్నా తెలంగాణ రాష్ట్రమే ఎక్కువ విద్యుత్ వాడుకుంటుందని అసెంబ్లీలో చెప్పాడని, ఆధారాలు చూపమంటే ముఖం దాటేశాడని విమర్శించారు.

చీఫ్ పబ్లిసిటీ కోసం పాకులాడుతూ సిఎంను, మంత్రులను, ఎంపీలను, ఎమ్మెల్యేలను ఎమ్మెల్సీలను నిత్యం తిడుతూ తిరిగ అసభ్యకరమైనవ్యక్తి అని దుయ్యబట్టారు. భద్రాద్రి పవర్ప్లాంట్కు సంబంధించి 23 మందిపై కేసులు పెట్టారని మరో అబద్ధం చెప్పినాడని, కేసులు పెట్టింది ఇద్ద రిపైనేని సుమన్ స్పష్టం చేశారు. స్వార్థ రాజకీయాల కోసం ఊసరవెల్లిలా పార్టీలు మార్చే రేవంత్ కాంగ్రెస్లో ఎన్నిరోజులు ఉంటడో తెలియదన, పెద్దోళ్లను తిట్టడం ద్వారా పెద్దోడినైపోతాననే భ్రమల్లో బతుకుతుండు..ఎమ్మెల్యే పదవికి స్పీకర్ ఫార్మెట్లో రాజీనామా చేశానని చెప్పాడని, ఆయన ఇప్పుడు ఎమ్మెల్యేనా, కాదా అన్నది తెలియని పరిస్థితి అని తెలిపారు.

కోమటిరెడ్డి ఆరోపణలు పచ్చి అబద్దాలు-పల్లా రాజేశ్వర్రెడ్డి

సోలార్పవర్లో అవినీతి జరిగిందని నల్గొండ ఎమ్మెల్యే కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేసిన ఆరోపణలు అబద్దమని శాసనమండలిలో ప్రభుత్వ విప్ పల్లా రాజేశ్వర్రెడ్డి తీవ్రంగా ఖండించారు. 2 వేల మెగావాట్లకు గను 1700 మెగావాట్ల విద్యుత్ ఉత్ త్తి జరుగుతున్నదన్నారు. కర్ణాటక కన్నా తెలంగాణలోనే విద్యుత ధరలు తక్కువగా ఉన్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రానికి 53.8% విద్యుత్ వాటాను ఒప్పించి తామే విభజన చట్టంలో పెట్టించామని కోమటిరెడ్డి అనడం మరో శుద్ద అబద్దమన్నారు. ఈ కేటాయింపు 2008 పరిస్థితులకనుగుణంగానే జరిగిందన్నారు. 24 గంటల విద్యుత్ సరఫరాతో రైతులు, కార్మికులు, పారిశ్రామికవేత్తలు, గృహిణిలు సంతోషంగా ఉన్నారన్నారు. ప్రధాన కార్యాలయం సహా, కేంద్రమంత్రులు, ఇతర రాష్ట్రాల సిఎంలు, మంత్రులు, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి చూసి అభినందిస్తుంటే ఇక్కడి కాంగ్రెస్ నాయకులు మాత్రం కళ్లలో నిప్పులు పోసుకుంటున్నారని రాజేశ్వర్రెడ్డి మండిపడ్డారు. ఎమ్మెల్సీ భానుప్రసాద్ మాట్లాడుతూ రూ.2.25 పైసలకే విద్యుత్ సరఫరా అన్నది నేతిబీరకాయలో నెయ్యి ఉందనుకోవడమేనని, ఇప్పటికే ఎన్టిపిసి రూ.4.40 పైసలకే విద్యుత్ ఇస్తున్నదాన్ని గమనించాలన్నారు.ఇకనైనా రేవంత్రెడ్డి గోబెల్స్ ప్రచారం మానుకోవాలని ఆయన హితవు పలికారు.

వారం - వర్జ్యం

12-1-2018 శుక్రవారం
హేవళంబి నామ సంవత్సరం
దక్షిణాయనం
పుష్యమాసం కృష్ణపక్షం
ఏకాదశి రా. 9.22
విశాఖ ఉ. 7.27
రా. ఉ. 10.30-12.00
యమ. మ. 3.00-4.30
వ. ఉ. 11.55-1.42



గురువారం హైదరాబాద్లో వరంగల్ విజన్ డాక్యుమెంట్ను ఆవిష్కరిస్తున్న మంత్రి కెటిఆర్

చిన్న పరిశ్రమలూ బతకాలి

పరిశ్రమల ప్రతినిధులు, పారిశ్రామిక సంఘాల ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమల సమస్యల పరిష్కారానికి లీడ్ బ్యాంకు ఆధ్వర్యంలో ప్రతినెల జిల్లా కేంద్రాల్లో టౌన్హాల్ సమావేశాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సమావేశాల ద్వారా పరిశ్రమల సమస్యలు తెలుసుకోవడం, ప్రభుత్వ పరమైన, బ్యాంకుల పరమైన విషయాలో సహకారం అందిస్తామనానరు. జిల్లా పారిశ్రామిక కేంద్రాలతో సమన్వయం చేసుకుని సూక్ష్మ చిన్న తరహా పరిశ్రమల పునరుద్ధరణకు ముందుకు రావాలన్నారు. ఎంఎస్ఎంఇ పరిశ్రమల పునరుద్ధరణకు రెక్టిఫికేషన్, రీస్ట్రక్చరింగ్, రికవరీ అనే త్రీ ఆర్ సూత్రాన్ని పాటించాలన్నారు. ఖాయిలా పడిన పరిశ్రమల పునరుద్ ్ధరణలో యూనిట్ల సమసయలను గుర్తించి వాటికి పరిష్కారం చూపించి, రుణాలను పునరుద్ధరించి, తమ రుణాలను రికవరీ చేసుకోవాలని బ్యాంకర్లను కోరారు. సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలను ఆదుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం వినూత్నమైన కార్యక్రమాలతో ముందుకుపోతుందన్నారు. అందులో భాగంగానే ఇండస్ట్రియల్ హెల్త్ క్లినిక్లను ఏర్పాటు చేయడం ద్వారా చిన్న తరహా పరిశ్రమల సమస్యలను అర్థం చేసుకుని వాటికి సంబంధించి అన్ని రకాల సహాయాన్ని అందించేందుకు ముందుకు పోతున్నామని తెలిపారు. ఈ హెల్త్ క్లినిక్కు ఆర్బి నాన్ బ్యాంకింగ్ ఫైనాన్సి ంగ్ కంపెనీగా గుర్తింపు ఇచ్చిందన్నారు. ఇలా సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమల కోసం ప్రత్యేకంగా ఒక సంస్థను ఏర్పాటు చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసి ఇండస్ట్రియల్ హెల్త్ క్లినిక్ కంపెనీలో బ్యాంకర్లు పెట్టుబడులు పెట్టి భాగస్వాములు కావాలని మంత్రి కోరారు. సూక్ష్మ, చిన్న తరహ పరిశ్రమల అభివృద్ధిలో బ్యాంకుల సహకారాన్ని తాము గుర్తిస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలకు సకాలంలో లోన్లు ఇచ్చేలా వాయిదాలు చెల్లించుకుంటే వాటిని మొండి బకాయిల ఖాతాలోకి పంపకుండా, వాటిని తిరిగి ఆదుకునే విషయంలో నిర్వహించే టెక్నో ఎకనామిక్ వయాబిలిటి అధ్యయనంలో కొంత సానుకూలంగా ఉండాలన్నారు. సాధ్యమైనంత తక్కువ సమయంలో దీన్ని పూర్తిచేయాలన్నారు. అవసరం అయితే ఈ అధ్యయనాన్ని తమ హెల్త్ క్లినిక్ చేసి పెడుతుందన్నారు.

వార్తాఫలం

మేషం: వస్తు, వస్త్ర భూషణాలను కొనుగోలు చేస్తారు. వృత్తి యందు ధనలాభాలను పొందుతారు. మానసిక బాధలకు అవకాశం.

వృషభం: యత్నకార్యజయం, బంధుమిత్రులతో వైరానికి అవకాశం. మిత్రద్రోహం వల్ల కొన్ని నష్టాలకు అవకాశం. కోపతాపాలను అదుపులో వుంచుకోవడం మంచిది.

మిథునం: కొత్తవిషయాలపై చర్చలు చేస్తారు. ఉమ్మడి వ్యాపారాలు లాభాలనిస్తాయి. వృత్తిరీత్యా ధనలాభాలను పొందుతారు. రుణాలు తీర్చడంలో కొన్ని ఇబ్బందులకు అవకాశం.

కర్కాటకం: విదేశీప్రయాణాలు చేస్తారు. కొన్ని బాధలకు అవకాశం. శత్రువుల వల్ల కొన్ని ఇబ్బందులకు అవకాశం.

సింహం: కొన్ని సమస్యలకు అవకాశం. వృత్తియందు సంతోషలాభాలను పొందుతారు. సంతానంపై చర్చలు చేస్తారు. కొన్ని శారీరక సమస్యలకు అవకాశం.

కన్య: ఆనందంగా వృత్తిపనులను చేస్తారు. ఆదాయం పెరుగుతుంది. మీలోని భావోద్వేగాలను అదుపులో వుంచుకోవడం మంచిది.

తుల: కొన్ని శారీరక శ్రమలకు అవకాశం. భార్యాపుత్ర విరోధాలకు అవకాశం. ఉద్యోగంలో ప్రమోషన్స్ పొందగలరు. దారిద్ర్య సమస్యలకు అవకాశం.

వృశ్చికం: వృత్తియందు సామాన్య విజయాలను పొందుతారు. ఆకస్మిక సంఘటనలకు అవకాశం. మిత్ర ద్రోహం వల్ల కొన్ని నష్టాలకు అవకాశం.

ధనుస్సు: కీర్తి ప్రతిష్ఠలు పెరుగుతాయి. ధార్మిక చింతనతో గడుపుతారు. ఆరోగ్యం బాగుంటుంది. అధికారుల ఒత్తిడిపై మీ ఉంటుంది. కొన్ని సమస్యలకు అవకాశం.

మకరం: ఆందోళనలకు అవకాశం. బంధుమిత్ర కలహాలకు అవకాశం. వృత్తియందు సామాన్య విజయాలను పొందుతారు. కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతారు.

కుంభం: ఆరోగ్యసమస్యలకు అవకాశం. దూరదేశప్రయాణాలు చేస్తారు. వృథా కాలక్షేపం చేస్తారు. సంతానాభివృద్ధి, వ్యాపారంలో లాభాలను పొందుతారు.

మీనం: బంధువుల యోగక్షేమాలను అడిగి తెలుసుకుంటూ వుండడం మంచిది. ఆకస్మిక కోర్టు వ్యవహారాల వల్ల చికాకులకు అవకాశం. ధార్మిక చింతనలు కలిగి వుంటారు.

– పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

54 రోజుల తర్వాత సంగీతకు ఉపశమనం

కుటుంబంతో కలిసి జీవించాలని ఆశిస్తున్న సంగీత

బోడుప్పల్, జనవరి 11, ప్రభాతవార్త: తనకు న్యాయం కావాలని కోరుతూ బోడుప్పల్‌లోని తన భర్త పులకండ్ల శ్రీనివాస్‌రెడ్డి ఇంటి ముందు కూతురితోపాటు పోరాటం చేసిన సంగీతకు 54 రోజుల తర్వాత ఉపశమనం కలిగింది. మియాపూర్ ఫ్యామిలీ కోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు సంగీత తన కూతురుతోపాటు ఇంట్లోకి వెళ్లింది. వివరాలిలా ఉన్నాయి. బోడుప్పల్ శ్రీనగర్ కాలనీకి చెందిన పులకండ్ల శ్రీనివాస్‌రెడ్డి (36) గత 2013వ సంవత్సరంలో సంగీతను రెండవ వివాహం చేసుకున్నాడు. పెళ్లైనప్పటి నుండి వివాదాలే తలెత్తాయి. ఈ విషయంలో గతంలో చందానగర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. అనంతరం శ్రీనివాస్‌రెడ్డి గత అక్టోబర్‌లో మూడవ వివాహం చేసుకున్నాడనే సమాచారంతో సంగీత గత నవంబర్‌లో నెలలో తన అత్తగారింటికి వచ్చి అత్తమామలతోపాటు తన భర్తను నిలదీసింది. ఈ క్రమంలో గొడవలు కావడంతో శ్రీనివాస్‌రెడ్డి సంగీతపై దాడి చేశాడు. ఈ విషయంలో స్థానిక మేడిపల్లి పోలీస్‌స్టేషన్‌లో సంగీత ఫిర్యాదు చేసింది. సంగీత అత్త, మామ, భర్త శ్రీనివాస్‌రెడ్డిలు ఇంటికి తాళం వేసి వెళ్లిపోయారు. మహిళా సంఘాలు, వివిధ పార్టీలు, బంధువులు తదితరుల మద్దతుతో భర్త ఇంటి ముందు సంగీత తన రెండేళ్ళ కూతురుతో నిరసనకు దిగింది. అత్త, మామ, భర్త శ్రీనివాస్‌రెడ్డిని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. బెయిల్‌పై విడుదలైన వారు ఇప్పటి వరకు ఇంటికి రాలేదు. ఆ రోజు నుండి సంగీత 54 రోజుల పాటు దోమలు, చలిని లెక్కచేయకుండా శ్రీనివాస్‌రెడ్డి ఇంటి వద్ద నిరసన తెలిపింది. గురువారం మియాపూర్ ఫ్యామిలీ కోర్టు ఆదేశాలతో సంగీత తన రెండేళ్ల కూతురు అబిదతో కలిసి ఇంట్లోకి వెళ్లింది. సంగీత, ఆమె కూతురుకు నెలకు రూ.20 వేల చెల్లించాలని శ్రీనివాస్‌రెడ్డిని న్యాయస్థానం ఆదేశించింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనకు తాత్కాలికంగా ఉపశమనం లభించిందని అన్నారు. తనకు తన కూతురుకు కుటుంబం కావాలని, భర్త, అత్తమామాలతో కలిసి జీవించాలని కోరుకుంటున్నాని అన్నారు. తనకు సహకరించిన వారందరికి ఆమె ధన్యవాదాలు తెలిపింది. సంగీత ఇంట్లోకి వెళ్లున్న సమయంలో ఆమె తల్లి, మహిళా సంఘాల ప్రతినిధులు, బాలల హక్కుల సంఘం అధ్యక్షుడు అచ్యుతరావు, కొందరు బంధువులు ఉన్నారు.



కోర్టు ఆదేశాలతో ఇంట్లోకి వెళ్లాడానికి ప్రయత్నిస్తున్న సంగీత, కూతురుతో ఇంట్లోకి ప్రవేశించిన సంగీత

డ్రంకన్ డ్రైవ్‌కు పాల్పడిన ముగ్గురి లైసెన్స్‌లు రద్దు

31 మంది మందుబాబులకు జైలుశిక్ష

హైదరాబాద్, జనవరి 11, ప్రభాతవార్త: హైదరాబాద్ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని మలక్‌పేటలో ట్రాఫిక్ నిభంధనలను ఉల్లంఘిస్తు మద్యం సేవించి వాహనాలు నడిపిన వారికి సంబంధిత కోర్టు వారికి జైలుశిక్ష విధించింది.

గత డిసెంబరు 31 నుండి జనవరి 6 వరకు తనిఖీలు జరిపిన పోలీసులు వారిపై డ్రంకన్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు. మద్యం తాగి వాహనాలు నడిపిన 31 మందికి కోర్టు రెండు రోజుల నుండి 13 రోజుల వరకు జైలుశిక్ష విధించింది. ముగ్గురు వ్యక్తుల డ్రైవింగ్ లైసెన్స్‌నులను సస్పెండ్ చేసింది.

బ్యాంకు ఉద్యోగులకు డ్రెస్ కోడ్

హైదరాబాద్, జనవరి 11, ప్రభాతవార్త: భారతదేశపు లీడింగ్ కమర్షియల్ బ్యాంక్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) ఉద్యోగులు ధరించే దుస్తులపై గైడ్ లైన్స్‌ను జారీ చేసింది. అన్ని బ్యాంకు శాఖలకు వీటికి సంబంధించి ఒక సర్క్యులర్‌ను జారీ చేసింది. ప్రతీ ఒక్క ఉద్యోగి బ్యాంకులో పనిచేసే సమయంలో అందరూ అంగీకరించే, ఆమోదయోగ్యంగా ఉండే వస్త్రధారణ ఉండాలని అందులో స్పష్టం చేసింది. ఉద్యోగులందరూ దీనికి కట్టుబడి ఉండాలని తెలిపింది. పురుషులు స్మార్ట్ పార్మల్స్‌లో, మహిళలు పార్మల్ ఇండియన్ లేదా వెస్ట్రన్ డ్రస్‌లో రావాలని సూచించింది. ఎవరూ టీషర్ట్, జీన్స్, స్పోర్ట్ షూస్, షార్ట్స్, త్రీ పోర్త్ ధరించి ఆఫీసుకి రావొద్దని కోరింది. ఒకేరకమైన బెల్ట్, షూస్‌లు వేసుకోవద్దని తెలిపింది. సాలీడ్ కలర్ షర్ట్‌పై ప్రింటింగ్ ఉన్న టై, చెక్ షర్ట్‌పై సాధారణమైన టై ధరించాలని ఆ సర్క్యులర్‌లో వెల్లడించింది. అందరూ షూస్ వేసుకోవాలని, చెప్పులు వేసుకుని ఆఫీసుకు రాకూడదని పేర్కొంది. అశుభ్రమైన లుక్‌ని విడిచిపెట్టమని ఆ సర్క్యులర్‌లో సూచించింది. కొత్త డ్రెస్సింగ్ విధానం ఉద్యోగులు, ఖాతాదారులకు మధ్య ఆరోగ్యకర వాతావరణం ఏర్పడుతుందని అభిప్రాయపడింది. ఉద్యోగులమధ్యకూడా డ్రస్‌కోడ్ ఉత్సాహాన్ని ఇస్తుందని తెలిపింది. దేశవ్యాప్తంగా స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెందిన 24 బ్రాంచిల్లో 3 లక్షల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు.

సినీ నిర్మాత బండ్ల గణేష్‌పై అట్రాసిటీ కేసు నమోదు

షాద్‌నగర్, జనవరి 11, ప్రభాతవార్త: ప్రముఖ సినీ నిర్మాత బండ్ల గణేష్, అతని సోదరుడు బండ్ల శివబాబుపై షాద్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ విజయ్‌కుమార్ తెలిపారు. ఈ సంఘటనకు సంబంధించి వివరాలు ఆలస్యంగా వెలుగు చూశాయి. షాద్‌నగర్ పట్టణానికి చెందిన డాక్టర్ దిలీప్‌చంద్రకు మండల పరిధిలోని బూర్గుల గ్రామంలో వ్యవసాయ పొలం ఉంది. అందులో వారు కొంత కాలం పాటు ఫౌల్ట్రీ నిర్వహించారు. అయితే గత కొంత కాలం క్రితం అట్టి భూమిని డాక్టర్ దిలీప్ చంద్ర సినీ నిర్మాత బండ్ల గణేష్‌కు విక్రయించినట్లు తెలిపారు. ఇందుకు గాను భూమి కొనుగోలు కోసం అ గ్రిమెంట్ చేయించుకొని దిలీప్ చంద్రకు సంబంధించి బా ్యంకులో ఉన్న రుణాలను చెల్లించి మిగితా మొత్తాన్ని వారికి ఇచ్చే విధంగా గణేష్ బాబు వారు ఒప్పందం కుర్చుకున్నట్లు తెలిపారు. అయితే బ్యాంకులో దిలీప్‌చంద్ర తీసుకున్న రుణాన్ని సకాలంలో సినీ నిర్మాత బండ్ల గణేష్ చెల్లించలేదని, దీంతో బ్యాంకు వారు షాద్‌నగర్ పట్టణంలో దిలీప్‌చంద్రకు సంబంధించిన ఆస్తులను సీజ్ చేసినట్లు తెలిపారు. కొన్ని రోజుల తర్వాత బ్యాంకులో తీసుకున్న రుణాన్ని బండ్ల గణేష్ సోదరులు చెల్లించినట్లు తెలిపారు. బ్యాంకులో కట్టాల్సిన రుణం మొత్తం పోను మిగితా నగదును బండ్ల గణేష్ వారు దిలీప్‌చంద్రకు ఇవ్వడంలో జాప్యం జరిగినట్లు తెలిపారు. దీంతో డాక్టర్ దిలీప్ చంద్ర భార్య షాద్‌నగర్ మున్సిపల్ కౌన్సిలర్ కృష్ణవేణి వారికి వచ్చే డబ్బుల గురించి నిర్మాత బండ్ల గణేష్, శివబాబులను అడిగినట్లు తెలిపారు. అయితే ఇటీవల డబ్బుల గురించి డాక్టర్ దిలీప్‌చంద్ర, కృష్ణవేణిలు అడగడానికి వెళితే వారు కులంపేరుతూ దూషించినట్లు ఈ మేరకు కౌన్సిలర్ కృష్ణవేణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ విజయ్‌కుమార్ తెలిపారు.

ఒయులో అంబేద్కర్ రాజ్యాంగవాదంపై రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ప్రపంచ నాయకుడు: కేంద్ర మంత్రి రామ్‌దాస్ అత్వాలే



జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కేంద్ర మంత్రి రామ్‌దాస్ అత్వాలే

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 11, ప్రభాతవార్త: భారత రాజ్యాంగనిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ప్రపంచ నాయకుడని కేంద్ర మంత్రి రామ్‌దాస్‌అత్వాలే పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని అంగీకరించని వారు దేశంలో ఉండాల్సిన అవసరం లేదన్నారు. ఒయు పిజిఆర్ఆర్‌సిడిఇ ఆడిటోరియంలో ఒయు పిజి కాలేజ్‌ఆఫ్‌లా ఆధ్వర్యంలో డా.బిఆర్ అంబేద్కర్ -రాజ్యాంగవాదం అనే అంశంపై రెండురోజుల అంతర్జాతీయ సదస్సును ఆయన గురువారం ప్రారంభించి మాట్లాడారు. మోడీ ప్రభుత్వం అంబేద్కర్ ఫిలాసఫీతో పనిచేయడంతోనే తమరిపబ్లిక్‌పార్టీమద్దతు ఇస్తుందని తెలిపారు. అంబేద్కర్ 26 సంవత్సరాల వయస్సులోనే డాక్టరేట్‌ను సాదించారన్నారు. నాడే అంబేద్కర్ దేశంలోని నదుల అనుసంధానం గురించి ఆలోచించారని,. ఆయన బ్రాహ్మణ కుటుంబాలను ఏనాడూ వ్యతిరేకించలేదని, కేవలం బ్రాహ్మణిజాన్ని వ్యతిరేకించారని తెలిపారు. అందుకే శాంతియుతంగా ఉంటుందని బుద్ధిజం స్వీకరించాడన్నారు. ఒయులో అంబేద్కర్ పరిశోధన కేంద్రం ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందన్నారు. సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బాలకృష్ణన్ మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణకు ప్రతిఒక్కరూ కృషిచేయాల్సినవ అవసరముందన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ నాయకత్వంలో అందమైన రాజ్యాంగాన్ని ఎంతో జాగ్రత్తగా రచించారని తెలిపారు. నేడు పంచాయతీరాజ్ ఎన్నికల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్‌లను కేవలం రాజ్యాంగం ద్వారానే అందుతున్నాయని ప్రకటించారు. దానికి అనుగుణంగా రాజ్యాంగాన్ని సవరణలు జరుగుతున్నాయని తెలిపారు. మాజి కేంద్రమంత్రి బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ భారతీయులకు రాజ్యాంగం పవిత్రమైన గ్రంథంఅని తెలిపారు. దేశంలోని అన్ని సమస్యలకు రాజ్యాంగంలో పరిష్కారం లభిస్తుందన్నారు. సదస్సు కన్వీనర్ ప్రొ. గాలి వినోద్‌కుమార్ మాట్లాడుతూ 1953 జనవరి 12న డా. బిఆర్ అంబేద్కర్‌కు ఉస్మానియా యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ఇచ్చిందని తెలిపారు.అప్పటినుండి ఓయూ అధికారులు అంబేద్కర్‌ను మరిచిపోయారని ఆవేధనవ్యక్తం చేశారు. తక్షణమే ఒయులో అంబేద్కర్ పరిశోధన కేంద్రం ఏర్పాటుచేయాలని, జనవరి 12ను జాతీయ విజ్ఞాన దినోత్సవంగా గుర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఒయు వైస్ ఛాన్సలర్ ప్రొ. రామచంద్రం, ఎన్‌ఎల్ఎస్ఐయు యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్ ప్రొ. వెంకటరావు, ఒయు లా కళాశాల డీన్ ప్రొ. జిబి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వార్త

ఆపదలు వచ్చినప్పుడు
సాహసంగా ఉంటే
సగం విజయం సాధించినట్లే.


-ప్లాట్స్

నాటి అల్లర్లపై మరో సిట్

దాపు మూడు దశాబ్దాలక్రితం జరిగిన అల్లర్లపై నమోదైన కేసులను తిరిగి తాజాగా విచారించాలని దేశ అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలు ఇవ్వడం చరిత్రలో అరుదైన విషయం. ఇందిరాగాంధీ హత్య అనంతరం 1984లో చెలరేగిన అల్లర్లకు సంబంధించి 241 కేసులలో 186 కేసులను ఎలాంటి దర్యాప్తు జరపకుండానే మూసివేయడంపై సుప్రీంకోర్టు బుధవారం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ కేసులను తిరిగి దర్యాప్తు చేసేందుకు చర్యలు చేపట్టాలని ఆ దర్యాప్తును పర్యవేక్షించేందుకు త్రిసభ్య ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు సుప్రీంకోర్టు ప్రకటించింది. ఆనాడు ఈ కేసులను దర్యాప్తు చేసిన తీరును ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దీపక్ మిశ్రా నేతృత్వంలోని ధర్మాసనం తీవ్రంగా తప్పుబట్టింది. ఈ కేసును పర్యవేక్షించేందుకు గతంలో ఏర్పాటుచేసిన సిట్ కేసులను మూసివేయాలని నిర్ణయించడంపై మాజీ న్యాయమూర్తులు జస్టిస్ జె ఎమ్ పంచల్, జస్టిస్ కెఎస్‌పి రాధాకృష్ణన్‌తో కూడిన కమిటీని 2017లో సుప్రీంకోర్టు నియమించింది. ఆ కమిటీ ఈ కేసులన్నింటినీ పరిశీలించి దర్యాప్తు జరిగిన తీరును క్షుణ్ణంగా అధ్యయనంచేసి సమర్పించిన నివేదికను బుధవారం సుప్రీంకోర్టు పరిశీలించింది. దాదాపు 241 కేసులు మూసివేసిన తీరును సుప్రీంకోర్టు గుర్తించి అందులో 186 కేసులు ఎలాంటి దర్యాప్తు లేకుండానే మూసివేయడంపట్ల అభ్యంతరం వ్యక్తంచేస్తూ ఈ కేసులను పునర్విచారణకు ఆదేశించింది. ఆనాటి అల్లర్లపై ముప్పై మూడేళ్లపాటు విచారణలు జరిగాయి. ఇందిరాగాంధీ హత్యకు సిక్కులే కారణమంటూ అప్పుడు ఢిల్లీలో పెద్దఎత్తున అల్లర్లు చెలరేగాయి. గురుద్వారాలు, సిక్కులు నివసించే ప్రాంతాలే లక్ష్యంగా దాడులు జరిగాయి. ఈ దాడుల్లో వేలాది మంది సిక్కులు మరణించారు. ఈ సంఘటనపై దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తమయ్యాయి. సిక్కు వ్యతిరేక ఘర్షణపై విచారణకోసం జస్టిస్ జిటి నానావతి కమిషన్‌ను ఆనాటి వాజ్‌పేయి ప్రభుత్వం ఏర్పాటుచేసింది. నానావతి కమిషన్ ఇచ్చిన నివేదికపై పార్లమెంటులో సుదీర్ఘమైన చర్చతోపాటు వాదోపవాదాలు జరిగాయి, దీనిపై ఆనాటి ప్రధాని ఎఫ్ఐఆర్ నమోదు చేయనున్నట్లు ప్రకటించడంతో ఎట్టకేలకు కాంగ్రెస్ నేత జగదీశ్ టైట్లర్‌పై సిబిఐ కేసు నమోదు చేసింది. ఆ తర్వాత ఆయన పాత్ర రుజువు చేయడంలో విఫలమైన సిబిఐ కేసును వెనక్కు తీసుకుంది. అయితే సిబిఐ నివేదికను తిరస్కరించిన న్యాయస్థానం కేసు పునర్విచారణకు ఆదేశాలు ఇచ్చింది. అయినా నాలుగైదు నెలలపాటు కేసును దర్యాప్తు జరిపి సంబంధించిన సాక్షులను విచారించిన సిబిఐ టైట్లర్‌పై సమగ్రమైన సాక్ష్యాలు లేవంటూ కేసును మళ్లీ వెనక్కు తీసుకున్నట్టు కోర్టుకు తెలిపింది. ఆ తర్వాత కాంగ్రెస్‌నేత సజ్జన్‌కుమార్‌సహా ఏడుగురికి కోర్టు సమన్లు, నాన్‌బెయిలబుల్ వారెంట్లనుకూడా జారీచేసింది. 2013లో కేసును తిరిగి ప్రారంభించాలని సిబిఐకి ఆదేశాలందాయి.


ఇలా అనేక మలుపులు తిరుగుతూ దర్యాప్తుల మీద దర్యాప్తులు జరుపుతూ ముప్పైమూడేళ్లపాటు ఈ కేసు కొనసాగింది. ఈ కేసుకు కాలం చెల్లిందని మూతపడేందుకు సిద్ధం చేసారనుకుంటున్న దశలో సుప్రీంకోర్టు తాజాగా కేసును తిరిగి దర్యాప్తునకు ఆదేశించడంతో ఒక్కసారిగా రాజకీయ వర్గాలు ఉలిక్కిపడ్డాయి. అన్నింటికంటే ముఖ్యంగా ఏకంగా 186 కేసులు ఎలాంటి నేరపరిశోధన జరగకుండానే మూసివేయడంపట్ల సుప్రీంకోర్టు తన అభ్యంతరాన్ని వ్యక్తంచేస్తూ తిరిగి దర్యాప్తునకు ఆదేశించడం చర్చనీయాంశమైంది. వాస్తవంగా ఇందిరాగాంధీ హత్యానంతరం ఢిల్లీలో చెలరేగిన అల్లర్లల్లో 2773మంది చనిపోయినట్లు అప్పట్లో పోలీసు రికార్డుల్లోనే నమోదు చేశారు. వాస్తవంగా ఇది ఒక్క ఢిల్లీకి మాత్రమే పరిమితంకాలేదు. పొరుగునున్న రాష్ట్రాలు ఢిల్లీ పరిసరప్రాంతాల్లోకూడా పెద్దఎత్తునే దాడులు జరిగాయి. ప్రభుత్వం చెబుతున్న లెక్కలకు, అనధికార అంచనాలకు ఐదారురెట్లు ఉండవచ్చుననే అప్పట్లో ఊహాగానాలు వెలువడ్డాయి. ఈ దాడుల కారణంగా ఆందోళన చెందిన దాదాపు ఇరవై వేల మందికిపైగా సిక్కులు ఢిల్లీవదిలి పారిపోయినట్లు అప్పట్లో అధికారవర్గాలే అంగీకరించాయి. దీనికితోడు వారి ఆస్తులపైకూడా పెద్దఎత్తున దాడులు జరిగాయి. ఆస్తుల నష్టంగూర్చి ఇప్పటికీ ఒక స్పష్టమైన నివేదిక లేదనే చెప్పొచ్చు. ఈ ఊచకోతలపై ఎన్నో కమిషన్‌లు, కమిటీలువేసినా అవి అధ్యయనం చేసి నివేదికలు సమర్పించినా తమకు న్యాయం జరగలేదనే సిక్కుల వాదనను తోసిపుచ్చలేం. ఎన్నో సిక్కుకుటుంబాలు ఈఅల్లర్లల్లో అటు కుటుంబ సభ్యులను కోల్పోవడం లక్షలాదిరూపాయల ఆస్తులకు నష్టం జరిగి కట్టుబట్టలతో ఢిల్లీ వదిలి వెళ్లిపోయారు. పరిస్థితులు సద్దుమణిగిన తర్వాత తిరిగి చేరుకున్నా కోలుకోవడానికి ఎంతోకాలంపట్టింది. ఆ దాడుల బీభత్సాన్ని ప్రత్యక్షంగా చూసినవారు నేటికీ జీర్ణించుకోలేకపోతున్నారు. తమకు రక్షణ అనేది కాగితాలపైనే ఉంటుందని కమిటీలు, అధ్యయనాలు అన్నీ కాలయాపనకేననేభావన వారిలో పెరిగింది. ఈ దురాగతదాడులపై ఆనాటి పోలీసులు కూడా సమర్థవంతంగా వ్యవహరించలేదనే విమర్శలు పెల్లుబికాయి. అందుకు తగినట్లుగా ఈ ఆరోపణలు ఎదుర్కొంటున్నవారు కాంగ్రెస్ పార్టీకి చెందినవారు కావడం, అధికారంలో ఉన్న పెద్దలు వారికిరక్షణ కల్పించడంతో కేసులు మరుగునపడిపోయినట్లు విమర్శలుకూడా పెల్లుబికాయి. దీనికితోడు ఉన్నత,కీలక పదవులు నిర్వహించిన పెద్దలే ఈ ఆరోపణలు ఎదుర్కోవడంతో తమకు న్యాయం ఏ మేరకు జరుగుతుందనేది ఇప్పటికీ ఆవర్గాల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వాస్తవంగా ఈ అల్లర్లకు నేతృత్వం వహించారన్న ఆరోపణలతో కాంగ్రెస్ నేతలపై నమోదైన కేసులనుఆధారాల్లేవంటూ సిబిఐవెనక్కుతీసుకోవడంపట్ల అభ్యంతరం వ్యక్తంచేస్తూ ఢిల్లీ సిక్‌గురుద్వార్ మేనేజ్‌మెంట్ సభ్యుడువేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణ సందర్భంగా ఈ ఉత్తర్వులుజారీచేయడం శుభపరిణామమేనని చెప్పొచ్చు.

ప్రజాస్వామ్యం, బహుళత్వవాదం,
భిన్నత్వం భారతీయులను
గర్వపడేలా చేసే అంశాలు.
అవే మన బలం.



- రామ్‌నాథ్ కోవింద్
రాష్ట్రపతి

వాతావరణ కాలుష్యం పెరుగుతున్న
దృష్ట్యా విద్యుత్, ఇథనాల్,
మిథనాల్‌తో నడిచే
వాహనాలకు
ప్రాధాన్యం ఇవ్వాలి.



- నితిన్ గడ్కరీ
కేంద్ర మంత్రి

గోదావరి జల సౌభాగ్యంలో కాళేశ్వరం ప్రాజెక్టు



జయసూర్య
సీనియర్ జర్నలిస్టు

దక్షిణగంగగా మహారాష్ట్ర, కర్ణాటక, ఛత్తీస్‌గడ్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో పాటు దేశంలో 29వరాష్ట్రంగా ఆవిర్భవించిన తెలంగాణ కూడా గోదావరి నది జలసంపదను సద్వినియోగం చేసుకొనే దృఢ దీక్షా దక్షతలతో, కాళేశ్వరం భారీ సాగునీటి ప్రాజెక్టు నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. తెలంగాణ గడ్డపై సుమారు 750 కిలో మీటర్లు ప్రయాణించే గోదావరి ప్రవాహాన్ని పూర్తిస్థాయిలో రాష్ట్ర జలసౌభాగ్యం కోసం వినియోగించుకోవటంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కె.సి.ఆర్ 2016 మే2న కాళేశ్వరం బృహత్తర ఎత్తిపోతల ప్రాజెక్టు నిర్మాణానికి శంకుస్థాపనచేశారు. గోదావరిలో తెలంగాణకు 954.23 టిఎంసీ నీటి కేటాయింపు ఉండటంతో ప్రాజెక్టుల పునరాకృతి లక్ష్యంగా ప్రాణహిత చేవెళ్ల ప్రాధాన్యతగా, నీటి లభ్యత అధికంగా వుండే ప్రాణహిత, ఇంద్రావతి సంగమం దిగువన, కాళేశ్వరం భారీ సాగు, తాగునీటిపథకం కొత్త రూపుదిద్దుకొంది. కాళేశ్వరం ముక్తీశ్వర స్వామి పవిత్రత సంతరించుకొన్న మేడిగడ్డ వద్ద 100 మీటర్ల ఎత్తున ప్రధాన బ్యారేజీ 16 టిఎంసి ఫీట్ సామర్థ్యంతో ప్రాజెక్టులో అంతర్భాగమైంది. మొత్తం రిజర్వాయరులు 147.71 టిఎంసీల ఫీట్ నిల్వ సామర్థ్యం కలిగి, 1832కిలోమీటర్లు మొత్తం గోదావరీ జలాల ప్రవాహదూరంగా రూపుదిద్దుకొంటున్న ఈ భారీ నిర్మాణం 1531 కిలో మీటర్ల పొడవున కాల్వలు, 203 కిలోమీటర్ల టన్నల్, 20 లిఫ్టులు, చిన్నాపెద్దా 19పంప్‌లు కలిగి దేశానికే తలమానికంగా నిర్మిస్తున్నారు. రూ. 80,500 కోట్లు అంచనా వ్యయంగా గోదావరి జలాలతో తెలంగాణలోని 14జిల్లాలకు సాగు, తాగునీటి సౌభాగ్యం కలిగించే ఈ ఎత్తిపోతల పథకం తెలంగాణ రాష్ట్ర స్వరూప స్వభావాలను ప్రత్యక్షంగా, పరోక్షంగా సుజలాం, సుఫలాం, సస్యశ్యామలంగా తీర్చిదిద్దుతుంది. శంకుస్థాపన చేసిన ఏడాదిలోనే తెలంగాణ ప్రభుత్వం, మహారాష్ట్రతో ఒప్పందంతో పాటు కేంద్రం నుంచి రావలసిన అనుమతులను సాధించడంలో ముందంజ వేస్తోంది. ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ప్రాణహిత-చేవెళ్ల భారీ నీటి పారుదల ప్రాజెక్టును ఎన్నికల వాగ్దానాలలో భాగంగా నాలుగేళ్లలో పూర్తిచేస్తామని, జిల్లాలో శంకుస్థాపనలతో ప్రచార ఆర్భాటంతో మభ్యపెట్టి హడావుడిగా టెండర్లు పిలిచి, గుత్తేదారులతో ఒప్పందాలు కూడా చేసింది. మొబలైజేషన్ అడ్వాన్స్‌లు, ఇన్వెస్టిగేషన్ సర్వే పేరిట చెల్లించింది. సుమారుగా రూ. 5980 కోట్లు ఖర్చు చేసి చేతులు దులుపుకొంది. 14వ ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ కేటాయింపు 782 కోట్లు కాగా అప్పటికే 2, 211 కోట్లు గుత్తేదారుల జేబులకు చేరాయి. అదిగతం.

జాతీయహోదా చివురించే ఆశలు

నీళ్లు, నిదులు, నియామకాలు లక్ష్యసాధనగా బంగారు తెలంగాణ సాధించే దిశలో దూసుకుపోతున్న తెరాస ప్రభుత్వం తెలంగాణలో రైతుల ఆత్మహత్యలు అరికట్టే సత్వర చర్యలలో భాగంగా నదీ జలాలపై దృష్టి సారిస్తోంది. కోటి ఎకరాలకు సాగునీటి అందించే లక్ష్యంలో భాగంగా చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టుకు భూసేకరణ, పునరావాసానికి 8,610కోట్లు, నిర్మాణ పనులకు 62,691 కోట్లు, విద్యుత్ సబ్‌స్టేషన్లకు 2,886 కోట్లు ఇతరాలకు 6,322 కోట్లు మొత్తం



80వేల 500 కోట్లు నిర్మాణ వ్యయంగా అంచనా నిర్ధారించింది. ఈ పథం కింద ఖరీఫ్‌లో 7,38,851 హెక్టార్లు, రబీలో 2,22, 647 హెక్టార్లు (23.75 లక్షల ఎకరాలు) ఆయకట్టు సాగులోకి తేవడం ప్రభుత్వ ఆశయం. గోదావరిపై దశాబ్దాల తరబడి కలగా మిగిలిన పోలవరం ప్రాజెక్టుపై అమీతుమీ తేల్చుకొంటున్న ఎపి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు విధానంలా, తెరాస అధినేత కేంద్ర ఆధిపత్యానికి ఆమోదయోగ్యం చేసే ప్రయత్నాలలో తలమునకలవుతున్నారు. తొలిగా తెలంగాణ ప్రభుత్వం, గోదావరి పరివాహక ప్రాంత స్థితిగతుల అధ్యయనానికి చేపట్టిన 'లైట్ డిటెక్షన్ అండ్ రేంజింగ్ సర్వే' (లిడార్) నదిలో అత్యధికంగా నీరు లభించే ఉపనదుల సంగమం, బ్యారేజీలు ఎక్కువ నిర్మించటానికి అనువైన రహదారుల సామీప్యం, సాధ్యమైనంత జనవాసాల, భూముల ముంపు తగ్గించే అవకాశాలు వంటి అంశాలను స్పష్టం చేసింది. ఎత్తిపోతల పథకాలకు అవసరమైన విద్యుత్ ఉత్పత్తికి ప్రాధాన్యత ఇచ్చి, అత్యంత సామర్థ్యం కలిగిన 139 మెగావాట్ల పంప్‌లను ఏర్పాటు చేస్తోంది. 180 టిఎంసిల నదీజలాలు మేడిగడ్డ నుంచి 82 పంప్ మోటార్లతో ఎత్తిపోతల నిర్వహించడం అత్యంత ప్రతిష్టాత్మకమైన సవాలుగా ప్రభుత్వం చేపట్టింది. 139 మెగావాట్ల సామర్థ్యం కలిగిన ఏడు పంప్‌లు 22వేలక్యూసెక్కుల నీటిని ఎత్తిపోయాలి. 3,148 క్యూసెక్కుల నీటిని ఒకదశలో 115మీటర్ల ఎత్తుకు ఎత్తిపోయవలసిన విశేషం కూడా ఉంది. ఈ భారీ ఎత్తిపోతల పథకానికి సంబంధించిన 82పంప్‌లకు అవసరమైన 4,627 మెగావాట్లు విద్యుత్ అంచనాగా ప్రభుత్వం సిద్ధంగా ఉంది. హైడ్రాలజీ, ఇంటర్‌స్టేట్, సెంట్రల్ గ్రౌండ్ వాటర్, కన్‌స్ట్రక్షన్ మెషినరీ కన్సల్టెన్సీ, పర్యావరణ, అటవీ శాఖ వంటి కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వశాఖల పలుఅనుమతులు అతి తక్కువ వ్యవధిలో రాష్ట్ర ప్రభుత్వం సాధించగలిగింది. సెంట్రల్ వాటర్ కమిషన్, మేడిగడ్డ బ్యారేజీ సైట్‌లో 284.3 టిఎంసి ఫీట్, 75 శాతం ఆధారిత లభ్యత ఉన్నట్టుగా నిర్ధారించి అనుమతి మంజూరు చేసింది. 2016ఆగస్టులో తెలంగాణ, మహారాష్ట్ర రెండు రాష్ట్రాలకు ఈ ప్రాజెక్టు ప్రయోజనకరంగా వుండే ఒప్పందంపై ఇద్దరు ముఖ్యమంత్రులు సంతకాలు చేసారు. ప్రాజెక్టు భూసేకరణకు, పునరావాస ఇతర కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 12వేల కోట్లు వినియోగించింది.

ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణ చట్టం 2014 ప్రకారం రెండు తెలుగు రాష్ట్రాలకు జాతీయ హోదా లభించిన ప్రాజెక్టుల నిర్మాణ వ్యయం కేంద్ర ప్రభుత్వం భరించాలి. ఆంధ్రప్రదేశ్‌కు విభజన వరంగా కేంద్రం ప్రసాదించిన పోలవరం సకాలంలో పూర్తిచేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఢిల్లీ చుట్టూ ప్రదక్షిణాలు చేయవలసి వస్తోంది. పోలవరం ప్రాజెక్టుగా అంచనావ్యయం సుమారుగా రూ.60వేల కోట్లు అయితే కాళేశ్వరం పథకానికి 80వేల కోట్లు దాటే పరిస్థితి నెలకొని ఉంది. 2019 నాటికి కాళేశ్వరం ఫస్ట్‌ఫేజ్ పూర్తిచేయాలని తెలంగాణ ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. జాతీయ హోదా ప్రకటించిన చట్టబద్ధమైన పోలవరం ఎన్నో కష్టాలను ఎదుర్కొంటుంటే కాళేశ్వరం గట్టెక్కడానికి తెలంగాణ ప్రభుత్వం ఎన్ని పాట్లు పడవలసి వుంటుందో ఊహించుకోవచ్చు. 2016లోనే తెలంగాణ ప్రభుత్వం నేషనల్ స్టాటస్ కోరుతూ కేంద్రాన్ని అభ్యర్థించినా, అనుమతులు మంజూరు తప్ప నిధుల కేటాయింపుపై స్పష్టత లేదు. జాతీయస్థాయి సాగునీటి రంగంలో ఈ ఎత్తిపోతల బృహత్తర పథకం నూతన శకాన్ని ఆవిష్కరిస్తోంది. ఆధునిక టెక్నాలజీతో పనులు ఊపందుకొంటున్నాయి. జాతీయ హోదా ప్రకటించి సత్వర నిధుల కేటాయింపుతో మోడీ ప్రభుత్వం శైశవ దశలో ఉన్న తెలంగాణను ఆదుకోవాలి. నాడే రాష్ట్రానికే కాదు దేశానికే శుభోదయం.

కాలుష్య కారకాలైన ఇటుక బట్టీల ఎత్తివేత

పి.వెంకటేశం

దేశంలో కాలుష్య నియంత్రణ మండలి అనుమతి లేకుండా నడుపుతున్న ఇటుక బట్టీలను మూసివేయించాలని కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ఆదేశించడం ఇప్పుడు ఉత్కంఠకు దారితీస్తోంది. తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఇంతవరకు రాష్ట్రంలో ఎన్ని ఇటుక బట్టీలు ఉన్నాయో ఆరా తీయడానికి ప్రయత్నిస్తోంది. ఇంతవరకు రాష్ట్రంలో ఎన్నిఇటుక బట్టీలున్నాయో కాలుష్యనియంత్రణ మండలికి తెలియకపోవడం విస్మయం కలిగిస్తోంది. సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ అధ్యయనం ప్రకారం ఇటుకబట్టీల్లో బొగ్గు ఎక్కువగా వినియోగిస్తుంటారు. బొగ్గు నుంచి ఎక్కువగా కాలుష్య కారకాలు అయిన కార్బన్ మోనాక్సయిడ్, సల్ఫర్‌డయాక్సయిడ్, వంటివి వెలువడుతుంటాయి. వీటివల్ల శ్వాసకోశ వ్యాధులు సంక్రమిస్తాయి. అయితే పిసిబి వర్గాలు మాత్రం2009 నుంచి ఇటుక బట్టీల అజమాయిషీ తమ విధులలో భాగంగా పరిగణించడం లేదని రెవెన్యూ విభాగమే ఇప్పుడు ఇటుక బట్టీలను అజమాయిషీ చేస్తోందని చెప్పాయి. 2010లో అవిభక్త ఆంధ్రప్రదేశ్ విడుదల చేసిన జిఒ 88 ప్రకారం కాలుష్య నియంత్రణ మండలి కేవలం సలహాదారు పాత్రనే నిర్వహిస్తుందని, కాలుష్యనివారణ కు సూచనలు ఇవ్వడం వరకే తమ బాధ్యతగా పేర్కొన్నారు. వాస్తవానికి ఈ ఇటుక బట్టీల కాలుష్యనివారణ ను అమలు చేయాల్సింది జిల్లా కలెక్టర్లు, విలేజి తహశీల్దార్లే. నిందితులపై సిఆర్‌పిసి సెక్షన్ 133కింద కేసులు నమోదు చేయవలసింది వారే. అయితే రాజస్థాన్, బీహార్, ఉత్తరప్రదేశ్, హర్యానా రాష్ట్రాల్లో ఆయా రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండళ్లు పర్యావరణ అనుమతులను జారీ చేస్తుంటాయి. తెలంగాణ రాష్ట్రంలో ఇటుక బట్టీలపై రాష్ట్ర కాలుష్యనియంత్రణ మండలి అజమాయిషీ కొరవడడంతో ఎన్ని ఇటుక బట్టీలు రాష్ట్రంలో ఉన్నాయో సిబ్బందికి తెలియకుండా పోయింది. కానీ ఇప్పుడు కేంద్రం నుంచి ఆదేశాలు జారీ కావడంతో అమలు చేయడం కష్టసాధ్యమవుతుంది. రాష్ట్రంలో ఇటుక బట్టీలు ఆరు బయలుగానే మండించే పద్ధతిలో ఉంటాయి. అత్యధికంగా కాలుష్యాన్ని విస్తరిస్తాయని రాష్ట్ర కాలుష్య నియంత్రణ పర్యావరణ అధికారి పేర్కొన్నారు.

కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి నుంచి వెలువడిన కొత్త మార్గదర్శకాల ప్రకారం ఇటుకబట్టీలు ఆరుబయలు మండుతున్నట్టు కాకుండా కాలుష్యం బయటకురాకుండా అనేక వంపులతో ఉండాలి. బొగ్గును అత్యధికంగా వినియోగించుకున్నాతక్కువ కాలుష్యం ఉండాలి. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ఇటుక బట్టీల కాలుష్యాన్నిఏవిధంగా నివారించవచ్చునో తెలియచేసే సమాచారాన్ని చిన్న రాష్ట్రాల నుంచి రప్పించుకుంది. కేంద్ర పారిశ్రామిక కాలుష్య నియంత్రణ మండలి డివిజన్ అధికారి ఈ సందర్భంగా ఈ సమస్యపై స్పందిస్తూ రాష్ట్రాలు తమ పరిధి లో ఎన్ని ఇటుకబట్టీలు ఉన్నాయో పూర్తివివరాలు అందించలేదని, ఇప్పుడు కేంద్ర నియంత్రణ మండలి ఆదేశాలతో వాస్తవ వివరాలు రాబట్టవచ్చని అన్నారు. ఈ ఇటుకబట్టీల యూనిట్ల వల్ల పర్యావరణానికి ఎంతో నష్టం జరుగుతోందని చెప్పారు. గత ఏడాది జనవరిలో తెలంగాణ రాష్ట్ర పోలీసులు రాచకొండ పరిధిలోని ఇటుక బట్టీలపై దాడులు చేసి అక్కడ పనిచేసే బాలకార్మికులకు విముక్తి కలిగించారు. ఆ బాలలంతా దారుణమయిన పరిస్థితుల్లో ఆ ఇటుక బట్టీల్లో పనిచేస్తున్నారు. వారిలోచాలామంది ఊపిరితిత్తులు, శ్వాస సంబంధ వ్యాధులతో బాధపడుతున్నారు. ఇప్పుడు కేంద్ర కాలుష్యనియంత్రణ మండలిజారీ చేసిన కొత్త ఆదేశాలతో కొంతవరకు సత్ఫలితాలువస్తాయని అధికారయంత్రాంగం విశ్వసిస్తోంది. పర్యావరణానికి హితమైన మట్టి ఇటుకలవైపు ఇప్పుడు వెళ్లవలసి ఉందని ఫెర్రోసిమెంటుతో తయారు చేసినవి వినియోగించేలా చర్యలు తీసుకోవాల్సి ఉందని పర్యావరణవేత్తలు సూచించారు. అయితే కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ఆదేశాల ను రాష్ట్ర అధికార యంత్రాంగం ఏ విధంగా అమలు చేస్తుందో ఈ కాలుష్యాన్ని ఎలా నివారించగలుగుతుందో పరిశీలించాల్సిందే.

ప్రజావాక్కు

నిరంతర నిఘా అవసరం

దేశంలో అనేకమంది బాబాలు, స్వాములరూపంలో సాగిస్తున్న వికృత చేష్టలు, అక్రమాలు ఒక్కటొక్కటిగా బయటకు వస్తున్నాయి. అంతటా దైవం ఉందని బోధిస్తూనే, తామే భగవత్ స్వరూపులమని బాబాలు చెప్పుకొంటున్నారు. ఇలాంటి స్వాములు దీర్ఘకాలంలో ఎన్నో మోసాలకు పాల్పడుతున్నారు. సంపన్నుల నుంచి సామాన్యుల వరకు వారి మాటల మాయలో పడిపోతున్నారు. స్వామీజీల ఇలాంటి చర్యల వల్ల భారతీయ సంస్కృతికే చెడ్డపేరు వస్తోంది. సాటి వారికి సహాయపడటంలో ఉన్న ఆనందమే ఆధ్యాత్మిక వాదంలోని అత్యున్నతస్థితి అని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి. ఏస్థాయి లోనివారైనా వాటిని దుర్వినియోగం చేయకుండా నిర్వాహకు లు, ప్రభుత్వం నిరంతర నిఘా తనిఖీలు నిర్వహించాలి.

-జి.అశోక్, గోదూర్, జగిత్యాలజిల్లా

శిథిలావస్థలో దేవాలయం

నల్గొండ జిల్లా నార్కట్‌పల్లి మండలంలో ఉన్న చెరువుగట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయం శిథిలావస్థకు చేరుకుంది. సుమారుగా ఎనిమిది దశాబ్దాల క్రితం స్వయంభువుగా వెలిసిన స్వామివారికి స్థానికులు ఆలయం కట్టించి నిత్యం ధూపదీప నైవేద్యాలకు ఏర్పాటు చేసారు. దేవుని భూములన్నీ అన్యాక్రాంతం అయ్యాయి. గత 30 ఏళ్ల కాలంలో ఈ ఆలయం ఎటువంటి మరమ్మతులకునోచుకోలేదు. ఎంతో మహిమగా భావించబడే స్వామి దర్శనం కోసం నిత్యం వేలాదిమంది భక్తులు వచ్చే ఈ క్షేత్రంలో కనీసవసతులు కూడా కరవయ్యాయి. పండుగల సమయంలో అభిషేకాలు ఇతర పూజలకు ఆలయ నిర్వాహకు లు ఏనాడో మంగళం పాడేశారు.

-సి.హెచ్.సాయిరుత్విక్, నల్గొండ

ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలు

గుంటూరుజిల్లా తెనాలి మండలంలో పలు ప్రభుత్వ పాఠశాలలు దయనీయస్థితిలో ఉన్నాయి. ప్రైవేట్ పాఠశాలలు వసూలు చేసే అధిక ఫీజులకు తట్టుకోలేక ప్రభుత్వ పాఠశాలలను ఆశ్రయించే పేద విద్యార్థులకు విద్యాభ్యాసం నరకప్రాయంగా వుంటోంది. బెంచీలు లేక రోజంతా నేలపై కూర్చొని చదువుకోవాల్సిన దుస్థితి ఉంది. పాఠశాలలో తాగు నీటి సమస్య తీవ్రంగా ఉంటోంది. కొన్నిచోట్ల వాటర్ ప్లాంట్లు లేకపోగా మరికొన్ని చోట్ల ప్లాంట్లు పనిచేయడం లేదు. నీరు లేక విద్యార్థులు ఇక్కట్లకు గురవుతున్నారు.

-ఎం.కనకదుర్గ,తెనాలి,గుంటూరుజిల్లా

పోలవరంపై కేంద్రం ఆధిపత్యం

ప్రతిష్టాత్మకమైన పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో అక్కడి ప్రభుత్వ నాయకత్వం ఏమి చేయగలదో కేంద్ర ప్రభుత్వానికి బాగా అర్థమయింది. దోపిడీ తప్ప ఇంకేమీ చేయలేదని ప్రజలు భావిస్తున్నారు. కేంద్రం ప్రాజెక్టులపై నిశితమైన నిఘాను, మరింత తీవ్రతరం చేసినట్లు తెలిసింది. రెండు నెలల్లో ఆరు సమీక్షా సమావేశాలు చేసి కేంద్ర జలవనరుల మంత్రి కీలక నిర్ణయాలు చేపట్టారని పోలవరం పనులు పర్యవేక్షణా బాధ్యతను కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని సంస్థకు అప్పగించడం ముదావాహం.

-కె.ఎస్. ప్రకాశరావు, రాజమహేంద్రవరం

అరచేతిలో వైకుంఠం

సంక్షేమ పథకాల అమలులో రాజీపడమంటూనే కోతలు ప్రారంభించారు. ఆధార్ లింకుతో ఎంతో మంది స్త్రీపురుషులు సంక్షేమ పథకాలకు దూరమయ్యారు. జనవరి ఒకటి నుంచి బిసిలకు పెళ్లికానుకగా రూ.35వేలు,ఎస్సీలకు రూ.40వేలు, ఎస్టీలకు రూ.50వేలు ఇస్తామని సిఎం అంటున్నారు. మళ్లీ ఎన్నికలు వస్తున్నాయి కదా ఓటర్లను కొత్త అబద్ధాలతో బుట్టలో వేసుకుంటున్నారు. భవిష్యత్తులో విద్యుత్ ఛార్జీలు పెరగవని, అవసరమైతే తగ్గిస్తామని అన్నారు. కానీ ఛార్జీలను పెంచారు.

-డి. శ్రీరామచంద్రమూర్తి, పెద్దాపురం, తూ.గో.జిల్లా

వారోత్సవాలతో మార్పురాదు

ప్రతిఏటా రహదారి భద్రతా వారోత్సవాలు నిర్వహించి రోడ్డుపై సురక్షిత ప్రయాణం కోసం సూచనలిస్తున్నారు. రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి తీవ్రకృషి చేస్తున్నారు. ఆ వారం రోజులు దాటగానే షరామామూలే. రహదారులపై సురక్షిత ప్రయాణం మరచిపోతున్నారు. రోజురోజుకీ రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నాయే కానీ తగ్గడం లేదు. ప్రజల్లో పెరుగుతున్న నిర్లక్ష్యధోరణి, పర్యవేక్షణాలోపం రోడ్డు ప్రమాదాలకు కారణం.

-సరికొండ శ్రీనివాసరాజు, వనస్థలిపురం

సామాజిక కార్యకర్తలను గుర్తించాలి

రాష్ట్రప్రభుత్వం అధికారంలోకి వచ్చి 3సం॥ గడిచింది. కొత్తగా ఏర్పడిన రాష్ట్రంలో ఎంతో కాలంగా ఉద్యమంలో పనిచేసిన నేతలు, అధికారంలోకి వచ్చాక ఇతర పార్టీలనుండి వచ్చిన నేతలు త్వరలో భర్తీ చేయబోయే రాష్ట్ర, జిల్లా స్థాయిల్లోని నామినేటెడ్ పదవులపై ఆశలు పెంచుకుంటున్నారు. సామాజిక కార్యకర్తలకుకూడా జిల్లాస్థాయిలో కనీసం 2 చైర్మన్‌పోస్టులు ఇవ్వాలి.

-గుండమల్ల సతీష్‌కుమార్, నారాయణపురం


భారతదేశ ఆధ్యాత్మిక సంస్కర్త స్వామి వివేకానంద



తండప్రభాకర్ గౌడ్

'భారతదేశ వారసత్వమెంతో ప్రాచీనమైన ఘన కీర్తిగలది. అయినాస్వామి వివేకానంద సమస్యలను ఆధునిక దృష్టితో చూసేవారు. ఆయన మనదేశ గతానికి వర్తమానానికి వారధిలా ఉండేవారు' అన్నారు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ. వివేకానందునిలో గుర్తించాల్సిన ప్రముఖ అంశమేమిటంటే భారతదేశం హిందూమతం గొప్పదనాన్ని పునరుద్ధరించాలన్న గొప్ప ఉత్సాహం ఆయనలో ఉండేది. మనం తప్పనిసరిగా బయటి ప్రపంచానికి వెళ్లాలి. ఈ ప్రపంచాన్ని మన ఆధ్యాత్మిక తత్వంతో జయించాలి అన్నారు స్వామిజీ. సర్వాలెంటైన చిరోల్ మాటల్లో చెప్పాలంటే 'భారత ప్రాచీన నాగరికతా గొప్పదనాన్ని ప్రపంచం గుర్తించే విధంగా ప్రదర్శించిన తొలి వ్యక్తి స్వామి వివేకానంద.

వివేకానంద తల్లి ద్వారా ఇతిహాసాలు, పురాణాలు విని దైవభక్తిని, తండ్రి ద్వారా హేతువాదం, ప్రశ్నించేతత్వం అలవర్చుకున్నారు. ఆయన వేదాంతం, ఉపనిషత్తులు, భగవద్గీత, తత్వశాస్త్రం, మతం, చరిత్ర, సాహిత్యం, సంప్రదాయ సంగీతాలను ఔపోసన పట్టారు. విద్యార్థి దశలోనే హెర్బర్ట్ స్పెన్సర్ 'పరిణామ వాదం'పై ఆయనకు ఉత్తరాలు రాశారు. 1861లో స్పెన్సర్ పుస్తకాన్ని నరేన్ బెంగాలీలోకి అనువదించారు. నరేన్ (చిన్ననాటి పేరు)లోని ఆధ్యాత్మిక దృష్టి ప్రిన్సిపాల్ విలియం హేస్టీని ఆకర్షించింది. వివేకానందుని వంటి జీనియస్‌ను తాను జర్మన్ వర్శిటీలలో చూడలేదు' అన్నారు హేస్టీ. ఒకరోజు తత్వశాస్త్ర పాఠం చెబుతూ హేస్టీ 'ట్రాన్స్' అనే పదాన్ని అర్థం చేసుకోడానికి కలకత్తాలోని రామకృష్ణులను కలవాలని నరేన్‌కు సలహా ఇచ్చారు. తత్వశాస్త్ర విద్యార్థిగా 'వేదాంతం' అభ్యసించడం వల్ల భగవంతుడు ఎక్కడున్నాడు? ఎలా ఉంటాడు? మనిషికి, దైవానికి సంబంధం ఏమిటి? ఇన్ని లోపాలతో, తేడాలతో ప్రపంచాన్ని ఎందుకు సృష్టించాడు? వంటి ప్రశ్నలు ఆయనకు ఆలోచింపచేశాయి. ఎంత మందితో చర్చించినా ఎవరు సంతృప్తికరమైన సమాధానమివ్వలేదు. దేవేంద్రనాథ్ ఠాగూర్ ప్రభావంతో బ్రహ్మసమాజంలో చేరిన ఆయన దేవున్ని చూశారా? అని ఠాగూర్‌ను అడగ్గా, 'మై బాయ్ యు హ్యావ్ యోగిస్ ఐస్' అన్నారు. హేస్టీ, మరో దగ్గరి బంధువు సలహాపై తుదకు కలకత్తాలోని 'దక్షిణేశ్వర్'లో నివసించే కాళీమాత పూజారి, శ్రీరామకృష్ణుల వద్దకు నరేన్ వెళ్లారు. 1881 నవంబర్‌లో వీరిద్దరి తొలి సమావేశం జరిగింది. యథావిధిగానే నరేన్ ఆయనను కూడా 'దేవున్ని చూశారా?'అని అడగ్గా ఆయన ప్రతిగా'చూశాను' నీకు కూడా చూపిస్తాను అని సమాధానమిచ్చారు. ఆశ్చర్యపోయిన నరేన్ కొంతకాలం ఆయనను పరిశీలించిన తర్వాత నిజంగానే రామకృష్ణులు అసాధారణ వ్యక్తి అని గ్రహించారు. ఆయనకు శిష్యునిగా గురువును నరేన్ అమితంగా ప్రేమించినప్పటికీ తన భావ ప్రకటనా స్వాతంత్ర్యాన్ని మాత్రం ఏనాడు కోల్పోలేదు. కాళీమాతను పూజించడం, అద్వైతాన్ని అంగీకరించడం వంటి వాటిని నరేన్ మొదట అంగీకరించలేదు. 1884లో నరేన్ తండ్రి మరణించడంతో అప్పులవాళ్లు వీరి కుటుంబాన్ని ఎంతగానో వేధించారు. అప్పుడు నరేన్ గురువును 'తమ కష్టాలు తీరాలని కాళీని ప్రార్థించమని' కోరాడు. కాని గురువు 'నీవే స్వయంగా వెళ్లి ప్రార్థించు' అన్నారు. మూడు సార్లు గుడికి వెళ్లిన నరేన్ తన గురించి, కోరికలు తీర్చాలని దేవతను ప్రార్థించలేదు. 'ట్రూ నాలెడ్జ్' రావాలని మాత్రమే కోరాడు. 1885లో గురువుగారికి గొంతు క్యాన్సర్ రావడం వల్ల నరేన్ ఆయనతో కలకత్తాలోని 'కాసిపోర్'కు వెళ్లారు. అక్కడే ఆయన 'నిర్వికల్ప సమాధి' స్థితిని పొందారు. 1886లో రామకృష్ణులు మరణించే సమయంలో నరేన్‌తోపాటు శిష్యులకు కాషాయ వస్త్రాలు ఇచ్చారు. 1887 జనవరి 8న శిష్యులు 'సన్యాసం' స్వీకరించారు. వీరికి నరేన్ నాయకత్వం వహించి 'బారానగర్'లో మఠం స్థాపించారు. మఠం కోసం తీసుకున్న పాతిల్లు కిరాయి కోసం పవిత్రభిక్ష ద్వారాడబ్బులు సేకరించే సమయంలో తన పేరును 'స్వామి వివేకానంద'గా మార్చుకున్నారు. స్వామి వివేకానంద ఎంతో నియమబద్ధమైన జీవనం గడిపేవారు. ప్రతిరోజు ఉదయం మూడు గంటలకే మేల్కొని 'జపం' చేసేవారు. 1887లో తొలిపాటల సంకలనం 'సంగీత కల్పతరు' (బెంగాలీ పాటలు)ను ఆయన రూపొందించారు. 1888లో కాలినడకన దేశ పర్యటన ప్రారంభించి ఐదు సంవత్సరాలు విస్తృతంగా పర్యటించారు. అంతూర్ అనే గ్రామంలో తొలిసారిగా 'స్వామి బిబిశానంద' అనే పేరును స్వీకరించారు. 'బ్రిందావన్' అనే గ్రామంలో పేదవాని 'హుక్కా'ను తాగారు/పీల్చారు. ఆయన వెంట భగవద్గీత, 'ది ఇమిటేషన్ ఆఫ్ క్రైస్ట్' అనే రెండు పుస్తకాలు ఉండేవి. హత్రాస్ అనే పట్టణంలో 'గుప్తా' అనే స్టేషన్ మాస్టర్ వివేకానందుని శిష్యునిగా మారి, సన్యాసదీక్ష తీసుకుని 'స్వామి సదానంద'గా పేరు మార్చుకున్నారు. దేశ పర్యటనా కాలంలో గ్రామీణ ప్రజల అజ్ఞానం, మూఢనమ్మకాలు, ఆర్థాకలి, కులతత్వం చూసి ఆయన ఎంతో బాధపడ్డారు. వీటి కంటే ఉన్నత వర్గాల ప్రజల్లోని 'స్వార్థపరత్వం' ఆయనను విస్మయపరిచింది. తన పర్యటనలో ఆయన రాకుమారులను, లాయర్లు, టీచర్లు, జర్నలిస్టులు, ప్రభుత్వాధికారులను కలుసుకున్నారు. సామాన్యులకేమైనా చేయాలని ఆయన కోరేవారు. పేదలు చదువుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఆయన విజ్ఞప్తి మేరకే మైసూర్ మహారాజు ఉచిత ప్రాథమిక విద్యను ప్రవేశపెట్టారు. వివేకానందుని రూపం, వాగ్ధాటి, విషయస్పష్టత అందరిని ఆకట్టుకునేవి. అయితే రాకుమారులు, సంస్థానాధీశులు, మేధావులు ఆయనను ప్రముఖ వ్యక్తిగా గుర్తించలేదు. వీరు పాశ్చాత్య వేషధారణ, భావజాలానికి అధిక ప్రాధాన్యత ఇచ్చేవారు. పశ్చిమదేశాల మేధావులను గుడ్డిగా అనుకరించడం స్వామీజీని ఎంతగానో బాధించింది. 'పశ్చిమదేశాల సాంకేతిక పరిజ్ఞానాన్ని గ్రహించి మన వనరులతో అభివృద్ధిచెందాలని అదే సమయంలో మన నైతిక ఆధ్యాత్మిక బలాన్ని కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. 'ఈ దేశస్థులమైనందుకు మనమందరం గర్వపడాలి' అన్నారు. స్వామీజీ. మద్రాసులో ఒకసారి ఉపన్యసించినప్పుడు ముగ్ధులైన యువకులు చికాగోలో జరిగే 'ప్రపంచ సర్వమత సమ్మేళనానికి' వెళ్లి హిందూవాదాన్ని వినిపించాలని కోరారు. నిధులు కూడా సమకూర్చారు. తొలుత వివేకానంద సందేహించినా సమావేశాలకు హాజరవటం ద్వారా అనుకూలప్రభావం చూపగలిగితే మంచిఫలితాలు రావచ్చునని గ్రహించారు. తొలిసారి భారతీయులు తాము విదేశాల కంటే గొప్ప సంస్కృతిని కలిగి ఉన్నామని గ్రహించడం మొదలుపెట్టారు. తిలక్ వంటి నాయకులు స్వామీజీ నుండి స్ఫూర్తిని పొందారు. మనదేశ 'బలాలు-బలహీనతలు' ఏమిటో ప్రజలు గుర్తించసాగారు. ఒకసారి రవీంద్రుడు రోమన్ రోలాండ్‌కు సలహా ఇస్తూ 'ఒకవేళ మీరు భారతదేశం గూర్చి తెలుసుకోవాలంటే వివేకానందున్ని చదవండి' అని చెప్పారట. వివేకానందునిలో గొప్పగా మనను ఆకర్షించేది ఏమిటి? ఆయన దివ్యవర్చస్సా?మూర్తిమత్వమా? నిష్క్రియాపరంగా ఉండకూడదని ఆయన చెప్పేవారు. ఉరిమే ఉత్సాహంతో సహజ మనిషిలా ఉండాలనేవారు. కేవలం 12 సంవత్సరాల వయసులో ఆధ్యాత్మిక ధ్యానం, దేశపర్యటనలు, 1893చికాగోసర్వమతాల పెద్దల సమావేశానికి హాజరవటం, యూరప్‌దేశాలలో విస్తృత పర్యటన దూరప్రాచ్యం, జపాన్ పర్యటన, పుస్తకరచనలు, వ్యాసాలు, పద్యాలుపాటలు, అనేక వందల ఉపన్యాసాలు, చర్చలు, ఆయనకు ఇంతశక్తి ఎవరిచ్చారు? ఏదోశక్తి నన్ను విశ్రాంతిలేకుండా ముందుకు నడుపుతుంది' అనేవారు వివేకానంద. ఏసుక్రీస్తును సెయింట్‌పాల్ లాగా, బుద్ధుని బోధనలను ఆనందుడు ప్రచారం చేసినట్టుగా రామకృష్ణుల సందేశాన్ని వివేకానంద విశ్వవ్యాప్తం చేశారని చెప్పవచ్చు. అందులో భాగంగానే 1897లో 'రామ కృష్ణ మిషన్'ను ఆయన స్థాపించారు. గత118 సంవత్సరాలుగా సంస్థ ప్రజల ఇబ్బందులను తొలగించడం విద్యను అందించడంలో విశేషకృషి చేసింది. 'మతం అనేది ఖాళీ కడుపులకు కాదు, నీవు దేవున్ని చూడాలంటే మనిషికి సేవ చెయ్యి' అనే రెండు ప్రధాన నియమాలు సంస్థకు మార్గనిర్దేశనం చేస్తున్నాయి. వివేకానంద బెంగళూరులో మఠాన్ని స్థాపించారు. రాజయోగం, కర్మయోగం, భక్తియోగం, జ్ఞానయోగంలపై ఆయన విస్తృతరచనలు చేశారు. స్వామిఅశోకానంద, విరజానంద, పరమానంద, అభయానంద, సదానంద, అలసింగ పెరుమాల్, సిస్టర్ నివేదిత ఆయనశిష్యులు. వివేకానందుని సందేశం నవీనమైంది. ప్రతివ్యక్తిలో దైవత్వం నిబిడీకృతంగా ఉంటుందని పేదవారిని పైకి తీసుకురావాలని, ప్రజల మధ్యసాంస్కృతిక, ఆధ్యాత్మిక సోదరభావం ఉండాలని, ప్రజలందరికి సాంఘిక, ఆర్థిక, రాజకీయ స్వాతంత్ర్యం ఉండాలని అన్నింటికి మించి నైతిక, మేధాపరమైన వారసత్వం ఉండాలని వివేకానంద చెప్పారు. 'మానవ సేవే మాధవ సేవ'అని వివేకానంద బలంగా నమ్మేవారు. 'నా తర్వాత వందలాది వివేకానందులు జన్మిస్తారు. వారిలో ప్రతి ఒక్కరు నా కంటే వందరెట్లు గొప్పవారవుతారు. అనిచెప్పినాయన 1902, జూలై 4న39 సం॥ వయసులో బేలూరు మఠంలో పరమపదించారు.



నేడు
స్వామి
వివేకానంద
జయంతి



జన్మభూమి దేశానికే స్ఫూర్తిదాయకం

అధికారులు, ప్రజాప్రతినిధులపై సానుకూలత సాధించాం..

అవార్డుల సభలను విజయవంతం చేయాలి..

టెలికాన్ఫరెన్స్‌లో సిఎం చంద్రబాబు

అమరావతి, జనవరి11 ప్రభాతవార్త: మన జన్మభూమి దేశంలోనే వినూత్న కార్యక్రమం, ఇతర రాష్ట్రాలకు గొప్ప నమూనా వంటిదని, ఇంత పెద్ద ఎత్తున కిందిస్థాయి నుంచి పై స్థాయి వరకు అధికార యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు, ప్రజల భాగస్వామ్యం గతంలో మరే రాష్ట్రంలోనూ జరగలేదని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. గురువారం తన నివాసం నుంచి 10వ రోజు జన్మభూమి నిర్వహణపై ముఖ్యమంత్రి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ పదిరోజుల్లో చాలా నేర్చుకున్నామని, నేర్చుకున్నదంతా డాక్యుమెంటేషన్ పక్కాగా చేయాలని, ఈ సమాచారం భవిష్యత్తుకు మార్గదర్శకం కావాలని ఆకాంక్షించారు.

ప్రతికూలత అధిగమించి సానుకూలత సాధించడం గొప్ప విజయం..

గతంలో అధికారులపై, ప్రజా ప్రతినిధులపై జనంలో ప్రతికూలత ఉండేది. గ్రామసభలలో వారిని కోప్పడితే ప్రజాలనుంచి చప్పట్లు మార్మోగేవి. ఇప్పుడు అధికారులపై, ప్రజా ప్రతినిధులపై సానుకూలత వచ్చింది, ఇది విప్లవాత్మక మార్పు, ఈ స్ఫూర్తిని కొనసాగించాలి పదిరోజుల్లో 60లక్షల మంది భాగస్వామ్యం,

ప్రజాస్వామ్య స్ఫూర్తికి పట్టం..

అన్ని ఫిర్యాదులు వేగంగా పరిష్కరించాలని, అర్హులు అందరికీ న్యాయం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. 9వరోజు ప్రజాభిప్రాయ సేకరణ వివరాలు అడిగి తెలుసుకున్నారు. హెల్త్ క్యాంపులపై 60శాతం బాగుందని, పశువైద్య శిబిరాల గురించి 56శాతం సంతృప్తి చెందారని, సమస్యలపై అధికారుల స్పందన బాగుందని 71శాతం సాధికారమిత్రలు పాల్గొన్నారని 68శాతం జన్మభూమి గ్రామాభివృద్ధికి ఉపయోగం ఉందని 68 శాతం అభిప్రాయపడ్డారు. 9వ రోజు ఏ జిల్లాలు ముందంజలో ఉన్నాయో, ఏవి వెనుబడ్డాయే, ఏయే మండలాలు,గ్రామాలు ముందున్నాయో, ఏవి వెనుకబడ్డాయో వివరించారు. చంద్రన్న బీమాపై 71శాతం ప్రజల్లో సంతృప్తి ఉందని, ఫెన్షన్లపై 68శాతం సంతృప్తి చెందారని తెలిపారు.

మెగా గ్రవుండింగ్ మేళా దేశానికే స్ఫూర్తిదాయకం..

ఈరోజు జరిగే మెగా గ్రవుండింగ్ మేళా విజయవంతం చేయాలని, ఈ మేళాకు హాజరయ్యే ఎస్ఎల్‌బిసి అధికారులు, బ్యాంకర్లు అందరికీ ముఖ్యమంత్రి అభినందనలు తెలిపారు. సమాజ వికాసంలో భాగస్వాములు కావడం శుభసూచకమని ఈ మేళాలో 2లక్షల అసెట్స్ పంపిణీ చేస్తున్నారు. ఇది దేశంలోనే స్ఫూర్తిదాయకం. అందులో 1,74,400బ్యాంకింగ్ కాగా 37,694నాన్ బ్యాంకింగ్ ఉన్నాయన్నారు. బ్యాంకులు ఇచ్చే రుణాలను లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఇచ్చే రుణాలతో స్వయం ఉపాధి పొందాలని, రీపేమెంట్ సక్రమంగా జరపాలి ముఖ్యమంత్రి సూచించారు.

అవార్డుల సభలను విజయవంతం చేయాలి..

ఐదవ విడత జన్మభూమిలో విశిష్ట సేవలు అందించివారిని గుర్తించాలి, గౌరవించాలి, రేపు వారికి అవార్డులిచ్చి సత్కరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. బెస్ట్ విలేజ్, బెస్ట్ వార్డు, బెస్ట్‌మండల్, బెస్ట్ మున్సిపాలిటీ, బెస్ట్ డిస్ట్రిక్ట్ అవార్డులతో పాటు బెస్ట్ సాధికారమిత్ర, బెస్ట్ నోడల్ ఆఫీసర్ అవార్డులు కూడా ఇవ్వాలని ఆదేశించారు. అవార్డులను కూడా ఆన్‌లైన్‌లో ప్రకటించాలన్నారు. హాజరైన వారందరినీ ప్రభుత్వ అతిథులుగా చూడాలని, భోజనం పెట్టి పంపాలని కోరారు. ఏ గ్రామంలో ప్రజా భాగస్వామ్యం బాగాలేదు,అక్కడ జరిగిన అభివృద్ధి, సంక్షేమం ఎంత, భాగస్వామ్యం లేకపోవడానికి కారణం రాజకీయ నాయకత్వ లోపమా, అధికార యంత్రాంగం లోపమా అనేది విశ్లేషించి నివేదిక అందించాలని కోరారు.



గురువారం, వేంకటేశ్వరస్వామి దర్శన అనంతరం మట్లాడుతున్న ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

రామరాజ్యంగా భారత దేశం విలసిల్లాలి

తిరుమలలో ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

తిరుమల,జనవరి 11 ప్రభాతవార్తప్రతినిధి: భారత దేశం ఆకలిదప్పులులేని, అవినీతికితావులేని, వివక్ష లేని రామరాజ్యంగా విలసిల్లాలని దేశ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు ఆకాంక్షించారు. సమాజంలో కులవివక్ష, అంటరానితనాన్ని రూపుమాపాలని అన్నారు. భారతీయులు సర్వమానవ సౌభ్రాతత్వానికి పాటుపడి వసుధైక కుటుంబంగా వర్థిల్లాలని ఉద్బోటించారు. ఇష్టదైవం శ్రీవేంకటేశ్వర స్వామివారి దర్శనార్థం కుటుంబసభ్యులతో కలసి తిరుమలకు చేరుకున్న ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు గురువారం ఉదయం స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడుతూ ప్రపంచానికి ఆధ్యాత్మిక, సాంస్కృతిక కేంద్రంగా భారతదేశం విరాజిల్లుతోందని, అందుకే విదేశీయులు మనదేశంవైపు చూస్తున్నారని అన్నారు. ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారిగా తిరుమల శ్రీవారి దర్శనానికి విచ్చేశారు.

ప్రజలందరూ అంకితభావంతో తమవిదులు నిర్వహిస్తే దేశం ముందుకువెళుతుందని అన్నారు. శ్రీవేంకటేశ్వరస్వామివారిని దర్శించుకుంటే మనస్సు ఎంతో ఉల్లాసం,ఉత్సాహంగా వుంటుం దని, తన్మయత్వం పొందుతామని వెంకయ్య నాయుడు అన్నారు. శ్రీవారి దర్శనంతో కలిగే అనుభూతి మాటల్లో చెప్పలేనిదని పేర్కొన్నారు. చక్కటి ఏర్పాట్లుచేసిన టిటిడి అధికారులకు, అర్చకులకు ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు కృతజ్ఞతలు తెలిపారు. "హిందు" ఒకమతం కాదని, జీవనవిధానంగా చూడాలని రామానుజాచార్యులు, వివేకానందుడులాంటి మహనీయుడు బోధించారనిచెప్పారు. "సర్వేజనా సుఖినోభవంతు" అన్నట్లు అందరూ సుఖసంతోషాలతో వుండాలని, ఉపయోగపడేలా జీవితంసాగించాలని పేర్కొన్నారు.

టిటిడి నిధులు హిందూధర్మపరిరక్షణకు వెచ్చించాలి:

కలియుగవైకుంఠం తిరుమలకు శ్రీవారి దర్శనానికి విచ్చేస్తున్న భక్తులకోసం టిటిడి చేస్తున్న ఏర్పాట్లన్నీ భేష్‌గా వున్నాయని, భక్తులకు సౌకర్యాల కల్పనతోబాటు హిందూధర్మపరిరక్షణకు టిటిడి నిధులు వెచ్చించాలన్నారు. భక్తులందరికీ స్వామివారి దర్శనంకల్పించేందుకు ప్రముఖులు సహకరించాలని వెంకయ్యనాయుడు కోరారు. తన చిన్న వయస్సులో గ్రామమంతా కలసి తిరుమలకు ఒక్కసారిగా 120మంది మరోసారి వచ్చామని ఉపరాష్ట్రపతి గుర్తుచేసుకున్నారు.

నియోజకవర్గ సమస్యను సిఎం పరిష్కరించాలి

మీడియా సమావేశంలో మంత్రి మాణిక్యాలరావు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పైడికొండల మాణిక్యాలరావు

తాడేపల్లిగూడెం,జనవరి 11ప్రభాతవార్త: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో తనకు అభివృద్ధి పనుల విషయమై ఏనాడు అడ్డుపెట్టలేదని రాష్ట్ర మంత్రి పైడికొండల మాణిక్యాలరావు అన్నారు. గురువారం పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మూడున్నర సంవత్సరాలుగా మిత్రపక్షమైన తెలుగుదేశం పార్టీ నేతలతో ఎదురవుతున్న ఇబ్బందులను వివరించారు. తనపై మున్సిపల్ చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాస్ ఆఫ్‌ట్రాల్ ఒక ఫోటో గ్రాఫర్ అంటూ వ్యాఖ్యానించి తనను అవమానించడాన్ని బాధకలిగించిందన్నారు.అయితే తాను ఫోటో గ్రాఫర్‌గానే నిజాయితీగా పెరిగానన్నారు. ఎక్కడా కన్నాలు వేయలేదన్నారు. ఈరోజు కూడా కెమోరా పట్టుకోవడానికి సిగ్గుపడనన్నారు. అది వృత్తి అని ఆ వృత్తితోనే జీవనం సాగించానన్నారు. ఒక సామాన్య కుటుంబం నుండి వచ్చిన తనకు అహంకారం లేదన్నారు.అందరికీ మంచి జరగాలన్నదే తన ఆశయమన్నారు. ఎమ్మెల్యేగాను,మంత్రిగాను ఎన్నికైన 15రోజులు మినహా నేటి వరకు మిత్రపక్షమైన తెలుగుదేశంపార్టీ నేతలు తనను ప్రతిపక్షంగానే చూస్తున్నారని మంత్రి మాణిక్యాలరావు ఆవేదన వ్యక్తం చేశారు. తాను చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు జెడ్పీచైర్మన్ ముళ్ళపూడి బాపిరాజు, మున్సిపల్ చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాస్‌లు అడ్డుపడుతున్నారన్నారు.న్యాయస్థానాలను ఆశ్రయిస్తూ అభివృద్ధికి ఆటంకం కలిగిస్తున్నారన్నారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో నెలకొన్న పరిస్థితుల గురించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు దృష్టికి దఫదఫా లుగా తీసుకువెళ్తున్నప్పటికీ ఇక్కడ నేటికీ ఏమార్పు లేకపోవడం విస్మయం కలిగిస్తుందన్నారు. తాను పెట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన ఫైలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నడూ రిజెక్ట్ చేయలేదన్నారు. అభివృద్ధి పనుల మంజూరుకు జీవోలతో సహా అనుమతులు ఇచ్చినప్పటికీ జిల్లా పరిషత్‌లో వాటిని పక్కన పెట్టి అభివృద్ధికి ఆటంకం కల్పిస్తున్నారని,జెడ్పీ సమావేశాల్లో చేయాల్సిన తీర్మానాలు కూడా చేయకుండా అడ్డుకుంటున్నారని మంత్రి మాణిక్యాలరావు వివరించారు. క్యాబినెట్ మినిస్టర్‌గా ఉండబట్టి తనపేరు ఉంది తప్ప తిరుపతి, విశాఖ పట్టణంలో ఇదే మాదిరిగా ఐఐటి, నిట్‌ల శంకుస్థాపనల విషయంలో స్థానిక ఎమ్మెల్యే పేరుకూడా లేని విషయాన్ని ఆయన గుర్తు చేశారు. జన్మభూమి-మాఊరు వార్డు గ్రామ సభల్లో కూడా సమన్వయంతో తెలుగుదేశంపార్టీ, బిజెపి నేతలు కలసి కార్యక్రమాల్లో పాల్గొనవల సిందిపోయి పోటీ సభలు నిర్వహించడం ఎంత వరకు సబబమని ఆయన ప్రశ్నించారు.

2019లో మేం మద్దతు ఇచ్చిన పార్టీదే అధికారం

హిందూపురం, జనవరి 11 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్‌లో రానున్న ఎన్నికల్లో బిజెపి ఏ పార్టీతో పొత్తు పెట్టుకుంటే అదే పార్టీ అధికారంలోకి వస్తుందని భారతీయ జనతా యువ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి జోస్యం చెప్పారు. అనంతపురం జిల్లా హిందూపురం నందు నియోజకవర్గ స్థాయి బూత్ కమిటీల సమావేశానికి ఆయన హాజరయ్యారు. విష్ణుతోపాటు బిజెవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు పార్థసారథి, జాతీయ కమిటీ సభ్యులు రమేష్‌రెడ్డి, అసెంబ్లీ ఇన్‌ఛార్జి శివకుమార్‌లు హాజరయ్యారు. మీడియాతో ఆయన మాట్లాడుతూ 2019 ఎన్నికలే లక్ష్యంగా ఎపిలో పోలింగ్ స్టేషన్స్ స్థాయి కమిటీలను వేసి ప్రతి నియోజకవర్గానికి వెయ్యి మందితో సమ్మేళనం నిర్వహిస్తున్నామన్నారు. ఈనెల 29న జరిగే సమ్మేళనానికి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, వైజాగ్ ఎంపి హరిబాబు హాజరవుతారని చెప్పారు. దేశంలో 19 రాష్ట్రాల్లో బిజెపి అధికారంలో ఉందని, దక్షిణాది రాష్ట్రాల్లో కూడా దృష్టి పెట్టడం జరుగుతోందన్నారు. రాష్ట్రంలో ఎంపి, ఎంఎల్‌ఏ సీట్లను ఎక్కువ సంఖ్యలో గెలిచేందుకు ఇప్పటినుంచే ప్రణాళిక రూపొందించామన్నారు.

పోలవరంపై కాంగ్రెస్ కపట పాదయాత్ర

బిజెవైఎం రాష్ట్ర అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి

బిజెపి నిర్ణయించినా లేదా మద్దతు ఇచ్చిన పార్టీ ఎపిలో అధికారంలోకి వస్తుందని అన్నారు. 2019 ఎన్నికల పొత్తులను కేంద్రం నిర్ణయిస్తుందన్నారు. పోలవరంకు కాంగ్రెస్ పార్టీ రఘువీరా నేతృత్వంలో కపట పాదయాత్ర చేసో_ందని విమర్శించారు. కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలను ప్రజలు తిరస్కరించగా ఉనికి కోసం, పత్రికల్లో ప్రచారం కోసం అష్టకష్టాలు పడుతూ అపహాస్యం అవుతున్నారన్నారు. కెవిపి రామచంద్రరావు పోలవరంపై కోర్టులో కేసులు వేశాడని రఘువీరాను ప్రశ్నించారు.

కార్యాలయ కార్యకలాపాలకు నూతన సాంకేతిక పరిజ్ఞానం.

సిఎండీ కె. విజయానంద్

విజయవాడ, జనవరి11 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సంస్థలు ఎప్పటికప్పుడు అధునాతన పద్ధతులను అనుసరిస్తూ దేశానికే రోల్‌మోడల్‌గా నిలుస్తున్నాయని ఏపీ ట్రాన్స్‌కో సీఎండీ కె. విజయానంద్ అన్నారు. సాప్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో రూపొందించిన ఆంధ్రప్రదేశ్ ట్రాన్స్‌మిషన్ యుటిలిటీ న్యూ ఎంటర్‌ప్రైస్ సొల్యూషన్(ఏపీట్యాన్స్)ను గురువారం విజయవాడలోని విద్యుత్ సౌధలో ప్రారంభించారు. ఈ సందర్భంగా సీయండీ విజయానంద్ మాట్లాడుతూ సాప్ రూపొందించిన అత్యాధునిక సాంకేతికతను దేశంలోనే ప్రప్రథమంగా ఏపీ ట్రాన్స్‌కోలు అమలు చేస్తున్నామని తెలిపారు.సాప్ ఈఆర్‌పిని ఉపయోగించడం ద్వారా సమాచారం క్రోడీకరించుకునేందుకు సులువుగా ఉంటుందన్నారు. విద్యుత్‌శాఖలో పనిచేస్తున్న సిబ్బంది 24గంటలు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తుంటారని అన్నారు. విద్యుత్ రంగంలో మార్కెట్‌లోకి వస్తున్న అత్యాధునిక టెక్నాలజీని ఎప్పటికప్పుడు అందిపుచ్చుకుంటూ దేశంలోనే ఏపీ విద్యుత్ రంగానికి గుర్తింపును సిబ్బంది తీసుకువస్తున్నారని ప్రశంసించారు. ఈ సాంకేతికతను ఉపయోగించుడంతో ఏపీ ట్రాన్స్‌కో దేశంలోని ఇతర సంస్థలకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఈఆర్‌పిని తీసుకువచ్చేందుకు జేయండీ దినేష్ పరుచూరి కృషిని అభినందించారు. ఏపీ ట్రాన్స్‌కో జేయండీ దినేష్ పరుచూరి మాట్లాడుతూ గత సంవత్సర కాలంగా సాప్ ఈఆర్‌పిని అమలు చేసేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. ప్రస్తుతం ట్రాన్స్‌కో, డిస్కాంలో కూడా సాప్‌ను వినియోగించడం వల్ల సమాచారాన్ని త్వరితగతిన క్రోడీకరించి కార్యాలయ కార్యకలాపాలు మరింత వేగవంతంగా పనులను పూర్తి చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈఐటి ఎస్వీ ప్రసాదరావు, ఏపీ ట్రాన్స్‌కో సీఈలు ఆనందరావు, అడమ్, శ్రీనివాసరావు, సుబ్బారావు, కాంచన బాబు తదితర అధికారులు పాల్గొన్నారు.

నిధి కోసం తాంత్రిక పూజలు

వేట ప్రారంభించిన పురావస్తు, కేంద్ర జియలాజికల్ శాఖ ఎక్కడ తవ్వినా గుంత,మట్టి తప్ప కనిపించని నిధి

చెన్నంపల్లి కోట(తుగ్గలి), జనవరి 11, ప్రభాతవార్త: కర్నూలు జిల్లా తుగ్గలి మండలం పరిధిలోని చెన్నంపల్లి కోటలో నిధి కోసం 29 రోజుల నుంచి అధికారులు తవ్వకాలు చేపట్టిన ఇంత వరకు మట్టి, ఎముకలు, ఏనుగు దంతాలు, ఇనుపరాడ్లు, నీల్లు, గుంతలు తప్ప ఏమి కనిపించడం లేదు. కోటలో పురావస్తు, జియలాజికల్ శాఖ ప్రవేశించడంతో గ్రామాల్లో ప్రజలు కొంత వరకు ఊపిరి పీల్చుకున్నారు. గురువార ం కోటలో అధికారులు తాంత్రిక పూజలు చేయించారు. నిధి ఎక్కడకి పోకుండ దొకికే విధంగ అధికారులు పూజారులతో పూజలు చేయించినటుల తెలిసింది. 29 రోజుల నుంచి జరుగుతున్న ఈ పనులను ఆదోని డివిజల్ అధికారి ఓబులేషు, పత్తికొండ సిఐ విక్రమ సింహా అక్కడే మకాం వేసి పనులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. కోటలో అధికారులు వేట కొనసాగిస్తున్నా ఇంత వరకు నిధిజాడ ఏమి కనిపించ లేదు. దాదాపు 20 అడుగులు లోతు వరకు తవ్విన గుంటలు, మట్టి, బురుద, గుహ తప్ప మరేమి కనిపించడం లేదు. అంతేగాక కోట చుట్టు అధికారులు తప్ప ఎవ్వరూ కనిపించడం లేదు. గురువారం ఉదయం నుంచి సాయింత్రం వరకు పనులు జరిగాయి. సెంట్రల్ జియలాజికల్ సర్వే అధికారులు సర్వేలు ముమ్మరం చేశారు. కలెక్టర్ చెన్నంపల్లి కోటపై ఒక నిర్ధారణకు రావడంతో పురావస్తు శాఖ ఆధ్వర్యలో అధికారులు దగ్గరుండి పనులు చేయిస్తున్నారు. 29రోజులుగా కోటలో నిధి కోసం తవ్వకాలు జరుపుతుండటంతో ఏనుగు దంతాలు, గుర్రపు ఎముకలు లభ్యం కావడంతో నిధి ఉందనే అనుమానాలు నుంచి వ్యక్తం అవుతున్నాయి.

నిలిచిన పోలవరం పనులు

పోలవరం, జనవరి11 ప్రభాతవార్త: పోలవరం ప్రాజెక్టు పనులు కార్మికుల సమ్మెతో పనులు నిలిచిపోయాయి. మూడు నెలల జీతాలు చెల్లిస్తేనే విధుల్లోకి హాజరవుతామని కార్మికులు తెగేసి చెప్పడంతో ప్రాజెక్టుకు కీలక నిర్మాణం అయిన స్పిల్‌వే కాంక్రీటు పనులు గురువారం ఉదయం నుంచి నిలిచిపోయాయి. ప్రధాన కాంట్రాక్టు సంస్థ ట్రాన్స్‌ట్రాయ్ స్పిల్‌వే పనులు చేస్తుందా..ఆ సంస్థ ఇతర రాష్ట్రాలకు చెందిన సుమారు మూడు వేల మంది కార్మికులను సి ్పల్‌వే కాంక్రీటు పనులకు వినియోగిస్తుంది. అయితే వీరికి జీతాలు మూడు

జీతాలు చెల్లించాలని కార్మికుల డిమాండ్

నెలలుగా చెల్లించకపోవడంతో ఆపరేటర్లు, డ్రైవర్లు, సూపర్‌వైజర్లు విధులను బహిష్కరించారు. ఎన్నిసార్లు యాజమాన్యానికి విన్నవించినా తమకు జీతాలు ఇవ్వడం జాప్యం చేస్తోందని సిబ్బంది ఆరోపిస్తున్నారు. గతంలో కూడా కార్మికులు, సిబ్బంది తమ విధులను బహిష్కరించారు. అప్పట్లో ప్రభుత్వం కాంట్రాక్టు సంస్థకు మొబలైజేషన్ అడ్వాన్సు చెల్లించి పనులు సాగేటట్లు చేసింది. మరల అదే పరిస్థితి ఎదురు కావడంతో కార్మికులు పనులు నిలిపివేశారు.

పరిమళించిన మేఘా ధాతృత్వం

1500 ఇళ్లకు కుళాయిల ద్వారా నీరు అందించే ఏర్పాటు



గ్రామంలో నిర్మాణమైన ఓవర్‌హెడ్ ట్యాంక్‌లు

విజయవాడ సిటి, జనవరి 11, ప్రభాతవార్త: మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ అధినేతలు తమ ధాతృత్వాన్ని మరోసారి నిరూపించుకున్నారు. కన్నతల్లిని, సొంత ఊరిని మరవకూడదనే నానుడిని నిజం చేస్తూ తమ స్వగ్రామం కృష్ణాజిల్లా గుడ్లవల్లేరు మండలం దోకిపర్రు గ్రామంలో ప్రజలకు సురక్షిత తాగునీటిని అందించాలనే లక్ష్యంతో రు.4కోట్లు వెచ్చించి మేఘా సంస్థ అధినేతలు పిపి రెడి , పివి కృష్ణారెడ్డి దోకిపర్రులో నిర్మించిన రెండు లక్షల లీటర్ల సామర్థ్యంతో మంచినీటి ట్యాంకులను ఏర్పాటు చేశారు. 1500 ఇళ్ళకు కుళాయిల ద్వారా ఈ నెల 14 నుండి మంచినీటిని అందించేలా ప్రారంభించనున్నారు. దోకిపర్రు గ్రామంలో ప్రస్తుతం గ్రామ పంచాయితీ ఏర్పాటు చేసిన పబ్లిక్ నల్లాలు, పంచాయితీ ఇంటింటికీ మంజూరు చేసిన కనెక్షన్ల ద్వారా తాగునీటిని సరఫరా చేస్తున్నారు. గ్రామ పంచాయితీకి నగదు చెల్లించిన వారికే ఈ కనెక్షన్లు ఇచ్చేవారు. ఇప్పటికే ఎంఈఐఎల్ దోకిపర్రు గ్రామాన్ని దత్తత తీసుకుని పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిన సంస్థ సురక్షిత మంచినీటిని అందించాలని నిర్ణయించింది. అందులో భాగంగా నాలుగు కోట్ల ఖర్చుతో గ్రామం మొత్తానికి మంచినీటి పైపులైన్, ఓవర్ హెడ్ ట్యాంక్ ఏర్పాటు చేశారు. గ్రామమంతటికి సురక్షిత మంచినీటిని సరఫరా చేసేందుకు వీలుగా రెండు లక్షల లీటర్ల సామర్థ్యమున్న మంచినీటి ట్యాంక్‌ను నిర్మించారు. గతంలో గ్రామ పంచాయితీ నిర్మించిన ఓవర్ హెడ్ ట్యాంక్‌కు అవసరమైన మరమ్మత్తులు చేశారు. పామిరెడ్డి కృష్ణారెడ్డి, భద్రమ్మల జ్ఞాపకార్థం ఎంఈఐఎల్ సంస్థ ప్రతి ఇంటికి నీటి కుళాయి, ఉచిత సురక్షిత మంచినీటి పథకంలో భాగంగా ప్రత్యేక ట్రీట్‌మెంట్ ప్లాంట్ ద్వారా ఇకనుంచి మంచినీటిని మేఘా ఇంజనీరింగ్ సంస్థ అందించనుంది. ఓవర్ హెడ్ ట్యాంక్, మంచినీటి పైపులైన్లు, కుళాయిలను ఈ నెల 14న ఎంఈఐఎల్ చైర్మన్ పిపి రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ పివీ కృష్ణారెడ్డిలు ప్రారంభించనున్నారు. గ్రామంలో ఇప్పటికే ఎంఈఐఎల్ చైర్మన్, ఎండీ ల ఆధ్వర్యంలో శ్రీ భూ సమేత వేంకటేశ్వర స్వామి వారి దేవాలయాన్ని నిర్మించారు. దేవాలయానికి అనుబంధంగా నిర్మించిన కళ్యాణమండపాన్ని స్థానికులు పెళ్ళిళ్ళు నిర్వహించుకునేందుకు ఉచితంగా అందజేస్తున్నారు. దేవాలయంలో రోజూ అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తూన్నారు

చెరువులను రిజర్వాయర్లుగా మారుస్తాం

రాష్ట్రంలోనే ఈజిల్లాను మేటిగా నిలుపుతా సిఎం చంద్రబాబునాయుడు

పుట్టపర్తి, అనంతపురం జిల్లా జనవరి 11 ప్రభాతవార్త బుక్కపట్నం చెరువునీటి సామర్థ్యాన్ని పెంచి చెరువును రిజర్వాయర్‌గా మారుస్తాననీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. జన్మభూమి-మావూరు కార్య క్రమం చివరిరోజులో భాగంగా అనంతపురం జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. బుక్కపట్నంలో పాల్గొన్న ఆయన తొలుత బుక్కపట్నం చెరువుకు జలహారతి నిర్వహించి పైలాన్‌ను ఆవిష్కరించారు. ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి, బుక్కపట్నం, కొత్తచెరువు మండల కేంద్రాలకు మధ్యభాగంలో అత్యంత సుందరంగా ఉన్న చెరువు ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేస్తాననీ.. ఈ ప్రాంతంలో అన్ని మౌళిక వసతులు ఉన్న దృష్ట్యా పారిశ్రామికంగా అభివృద్ధి పరుస్తానని హామీ ఇచ్చారు. ప్రతిపక్ష పార్టీతోపాటు కొందరూ రైతుల సైతం పలు అడ్డంకులు కలుగజేశారని.. వాటిని అధికమిస్తూ రైతు సంక్షేమే ధ్యేయంగా పయనం సాగిస్తున్నానన్నారు. రాష్ట్రంలోనే అత్యంత కరువు జిల్లా అయిన అనంతపురంజిల్లాను రాష్ట్రంలో మేటి జిల్లాగా నిలుపుతానన్నారు. ఈ జిల్లాలో కరువు, ఏడారి అన్న పదాలు లేకుండా, వలసలు లేకుండా ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తానన్నారు. గత ఏడాదిలో బుక్కపట్నంలో జన్మభూమి కార్యక్రమంలో పాల్గొని ఏడాది తిరగకనే ఇచ్చిన మాట నిలుపుకుని ఈ చెరువుకు నీరు అందించానన్నారు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న జగన్, తాను విదేశాలు తిరుగుతూ డబ్బులు దాచుకుంటున్నానీ మాట్లాడటం విడ్డురంగా ఉందన్నారు. విదేశీ పర్యటన చేయడంతోనే ఈ జిల్లాకు కియో కార్లఫ్యాక్టరీ ఏర్పాటు చేయడం జరిగిందని.. దీంతో 12 వేల మందికి ఉద్యోగాలు లభిస్తున్నాయన్నారు. ఈ ఫ్యాక్టరీ వల్ల ఇక గ్రడ సౌత్ కొరియాటౌన్ షీప్, ఆటో మొబైల్స్ హబ్‌లతోపాటు పలు అనుబంధ సంస్థలు విచ్చేస్తున్నాయన్నారు. ప్రజా శ్రేయస్సు కోసమే తాను నిందలు, బాధలు భరిస్తూ అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నానన్నారు. 560 సంవత్సరాల మునుపు శ్రీకృష్ణదేవరాయల హాయంలో హరిహరిరాయలు, బుక్కరాయలచే ఈ చెరువు నిర్మింతమైందన్నారు. గత ఏడాది జన్మభూమి కార్యక్రమంలో ఈ చెరువును పరిశీలించినప్పుడు కప్పచెట్లతో ఈ చెరువు దినస్థితిని చూసి చలించిపోయ్యానన్నారు. రాష్ట్రంలోనే అతిపెద్దదైన రెండవ చెరువు అయిన ఈ చెరువును పునరుద్దరించి, ఈ ప్రాంతా ప్రజలకు సాగునీరు, తాగునీరు అందించాలన్న దృఢసంకల్పంతో ఈచెరువుకు నీరు అందించానన్నారు. ఈ చెరువు వల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు 10వేల హెక్టార్లకు పైగా సాగు భూములు సాగులోకి రానున్నాయన్నారు. ఈచెరువు నుండి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా ఓ.డి.సి.అమడగూరు,నల్లమడ మండలాలకు సాగునీరు అందించనున్నట్లు ఆయన తెలిపారు. చెరువులోని ముంపు బాధిత రైతులకు పరిహారం అందించి ఆదుకోనున్నట్లు ఆయన హామీ ఇచ్చారు.

వృద్ధ తల్లిదండ్రులను గెంటేసిన కసాయి కొడుకు

హిందూపురం, జనవరి 11 ప్రభాతవార్త: వృద్ధాప్య దశలో ఉన్న తల్లిదండ్రులకు ప్రేమతో సేవలు చేయాల్సిన కర్తవ్యాన్ని వదిలి, ఒకనాడు వారు నిర్మించుకున్న ఇంటి నుంచి వారినే బయటకు గెంటివేసిన కసాయి కొడుకు ఉదంతం ఇది. పండుటాకు లాంటి ఆ వృద్ధ దంపతులు ఉక్కిశిల క్రిష్టప్ప(80), ఓబులమ్మ(70)లు ఆరుబయటే చలికి వణుకుతూ తిండికి అలమటిస్తూ రోదిస్తున్నారు. హృదయ విదారకమైన ఈ సంఘటన హిందూపురం పట్టణంలోని ముద్దిరెడ్డిపల్లిలో చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి.. ముద్దిరెడ్డిపల్లిలో ఉక్కిశిల క్రిష్టప్ప యుక్త వయస్సు నుంచే మగ్గం పని చేస్తూ కష్టపడి చీరల వ్యాపారిగా రాణించాడు. ఆరు దశాబ్దాల తన కష్టంతో రెండు ఇండ్లను ఈ ప్రాంతంలో నిర్మించుకున్నాడు. అంతేకాకుండా పట్టణంలోని దండురోడ్డు, సదాశివనగర్, బెంగళూరు రోడ్డు ప్రాంతంతోపాటు అనంతపురంలలో మొత్తం 10 స్థలాలు కొనుగోలు చేశాడు. వీటి విలువ కోట్లల్లోనే ఉందని అంచనా.. ఇదిలా ఉండగా వీరికి



కుమారులు లక్ష్మినారాయణ, లోకేష్‌తోపాటు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కొత్త సంబంధాలు ఎందుకని ఇద్దరి కొడుకులకు మేనకోడళ్ళు అయిన వారితో వివాహం జరిపించారు. వారు ఊహించిన దానికి భిన్నంగా వారే తమను నిరాధారణకు గురి చేయడంతో దిక్కుతోచని స్థితిలో పడిపోయారు. మూడేళ్లుగా పెద్ద కొడుకు, కోడలు వేదిస్తుండడంతో చిన్న కొడుకు ఉంటున్న బెంగళూరుకు వెళ్లి అక్కడే కొంతకాలం ఉన్నారు. ఈ క్రమంలో ముద్దిరెడ్డిపల్లిలోని తమ సొంత ఇంటిని చిన్న కొడుకు పేరుపై ఆ తల్లిదండ్రులు రిజిష్టరు చేశారు. అక్కడి చల్లటి వాతావరణానికి అనారోగ్యం ఎక్కువ కావడంతో అవసాన దశలో తాము నిర్మించుకున్న ముద్దిరెడ్డిపల్లిలోని ఇంటిలోనే జీవించాలని భావించి నెలన్నర క్రితం ఇక్కడికి వచ్చారు. కాని పెద్ద కొడుకు, కోడలు ఇంటిలోకి రానివ్వకపోవడంతో ఈ ఇంటికి సమీపంలో ఓ ఇల్లును చిన్న కొడుకు వారి కోసం అద్దెకు తీసిచ్చాడు. అద్దె ఇంటిలో ఉండడం ఇష్టం లేక సొంతింటిలో ఉండాలని బుధవారం క్రిష్టప్ప, ఓబులమ్మలు వెళ్లారు. దీంతో ఇది చూసిన లక్ష్మినారాయణ, అతని భార్య వీరిద్దరిని ఇంటిలోకి రానివ్వకుండా ఘర్షణకు దిగినట్లు తెలిసింది. ఆస్తులపై కోర్టులో కొన్ని నెలల క్రిందట కేసు వేశానని లక్ష్మినారాయణ చెప్పడంతో ఇది సివిల్ మ్యాటర్ అని చెబుతూ పోలీసులు వారిని పంపించివేశారు. దీంతో బుధవారం నుంచి ఇప్పటిదాకా ఆ తల్లిదండ్రులు ఆరుబయటే చలికి వణుకుతూ తిండి కోసం అలమటిస్తున్నారు.

టిడిపికి అండగా ఉంటాం: హిజ్రాలు

కడప, జనవరి 11, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం హిజ్రాలను గుర్తించి ఇంటి స్థలాలను, రేషం కార్డులను, ఆధార్‌కార్డులను మంజూరు చేయడం సంతోషమని ట్రాన్స్‌జెండర్లు తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా పోరాటం చేస్తున్నా ఎవరూ పట్టించుకోలేదని, నేడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, జిల్లా కలెక్టర్ బాబురావునాయుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని మమ్ములను గుర్తించి అన్ని సంక్షేమ పథకాలను అందేవిధంగా ఆదేశాలు జారీ చేయడం ఆనందించదగ్గ విషయమన్నారు. చివరిరోజు గురువారం జిల్లాలోని చెన్నూరు మండలం చెన్నూరు గ్రామంలో నిర్వహించిన జన్మభూమి - మా ఊరు కార్యక్రమం జరిగింది. ఈ జన్మభూమి కార్యక్రమంలో 53 మంది హిజ్రాలకు చిన్నమాచుపల్లె వద్ద రుద్రబారతిపేటలో ఇంటి పట్టాలను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు ఇళ్ల పట్టాలను కేటాంచడం సంతోషించదగ్గ విషయమని, పక్కా భవనాలను త్వరగా నిర్మించి ఇవ్వాలని వారు కోరారు.

కృష్ణాజిల్లా జగ్గయ్యపేటలో జూనియర్ సివిల్ కోర్టు ప్రారంభం

స్విచ్ ఆన్‌చేసి ప్రారంభించిన హైదరాబాద్ జస్టిస్ వి రామసుబ్రమణియన్

జగ్గయ్యపేట, జనవరి 11, ప్రభాతవార్త: సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి గురువారం సాయంత్రం గం.5లకు హైదరాబాద్ నుండి ఆన్‌లైన్‌లో తెలంగాణా, ఆంధ్ర రాష్ట్రాల గౌరవ హైకోర్టు జ్యుడీషియర్, హైదరాబాద్ జడ్జి జస్టిస్ వి రామసుబ్రమణియన్ కృష్ణాజిల్లా జగ్గయ్యపేట జూనియర్ సివిల్ కోర్టును ప్రారంభించారు. దక్షిణ భారతంలో డిజిటల్ విధానంలో నూతన కోర్టు భవనాలను ప్రారంభించే వినూత్న ప్రక్రియకు కృష్ణాజిల్లా వేదిక అయ్యింది. జగ్గయ్యపేటలోని కోర్టు ఆవరణలో నూతనంగా రూ.28 లక్షలతో నిర్మించిన అదనపు జూనియర్ సివిల్ కోర్టు భవనాలను ఈవిధంగా సాంకేతిక విజ్ఞానంతో కోర్టును ప్రారంభించటం దక్షిణాదిన ఇది రెండోవది కావటం విశేషం. మొదటిసారి కృష్ణాజిల్లాలోనే తిరువూరు నుండి ఇదే తరహాలో కోర్టును ప్రారంభించారు. హైదరాబాద్ నుండి స్విచ్ ఆన్ చేయటం ద్వారా జగ్గయ్యపేటలోని కోర్టు ప్రారంభోత్సవ ఫలకం ఆవిష్కృతం అయ్యింది. దీంతో అతిథులుగా వచ్చిన విజయవాడ అడిషనల్ కోర్టు జడ్జి వేణుగోపాలరావు, నందిగామ జడ్జి పాపిరెడ్డి, అవనిగడ్డ జడ్జి అమర రంగేశ్వర రావు, స్థానిక జడ్జి అంజనీప్రియదర్శనీ హర్షధ్వానాలు వ్యక్తంచేశారు. బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు చప్పట్లు చరుస్తూ హర్షం ప్రకటించారు. అనంతరం జస్టిస్ రామసుబ్రమణియన్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జడ్జిలతో, న్యాయవాదులతో మాట్లాడారు. డిజిటల్ విధానం ద్వారా డబ్బు, సమయం వృధా కాకుండా ప్రారంభోత్సవాలు నిర్వహించటం సాఫీగా జరుగుతుందని ఆయన అన్నారు. అందరికి న్యాయసేవలు త్వరితగతినఅందించేందుకుసాంకేతిక పరిజ్ఞానం ఉపయోగపడుతుందన్నారు. కక్షిదారులకు న్యాయసేవలను సాంకేతిక పరిజ్ఞానంతో త్వరితగతిన అందించవచ్చునన్నారు.

మేడారం జాతరకు పకడ్బందీ ఏర్పాట్లు

అంతర్జాతీయ స్థాయిలో ప్రచారం కల్పించాలి

అధికారులకు సిఎస్ ఆదేశం



గురువారం హైదరాబాద్‌లో మేడారం జాతర ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష జరుపుతున్న సిఎం ఎస్పీ సింగ్

హైదరాబాద్, జనవరి 11, ప్రభాతవార్త: దేశంలోనే అతిపెద్ద గిరిజన జాతరైన మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరను అత్యంత ఘనంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీ సింగ్ వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. ఈనెల 31 నుంచి ఫిబ్రవరి 3 వరకు జరిగే సమ్మక్క-సారక్క జాతరను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రచారం లభించేలా చూడాలని కుంభమేళా తరహాలో ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. గురువారం సచివాలయంలో మేడారం జాతర ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సీఎస్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతర ప్రచారానికి అంతర్జాతీయ చానల్, బ్లాగులు, సోషల్ మీడియాను వినియోగించాలన్నారు. జాతీయ, అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించే విధంగా ప్రణాళికలను రూపొందించాలని అన్నారు. విదేశీ యాత్రికుల కోసం అత్యున్నత స్థాయిలో ప్రత్యేక నివాసాలను ఏర్పాటు చేయాలన్నారు. సాంస్కృతిక శాఖలో ప్రత్యేక సెల్‌ను ఏర్పాటు చేసి జాతర కార్యక్రమాలను పర్యవేక్షించాలని అన్నారు. గతంలో వరంగల్ జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన వాకాటి కరుణను జాతర కోసం ప్రత్యేక అధికారిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు చెప్పారు. ఈ జాతరకు దేశంలోని అన్ని రాష్ట్రాల గిరిజన, పర్యాటక మంత్రులు, కార్యదర్శులు, గిరిజన పార్లమెంటు సభ్యులను ప్రత్యేకంగా ఆహ్వానించాలని సీఎస్ ఆదేశించారు. జాతర కోసం వచ్చే వివిధ ముఖ్య అతిథులను తగిన ప్రోటోకాల్‌లో ఆహ్వానించాలనీ, మేడారంలో పారిశుధ్యానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలనీ, మున్సిపల్ శాఖ ద్వారా తగిన సిబ్బందిని నియమించాలని సరిపోను అత్యాధునిక మరుగుదొడ్లను నిర్మించాలని పేర్కొన్నారు. సాంస్కృతిక, దేవాదాయ శాఖ అధికారులు జాతర ఏర్పాట్లపై ప్రత్యేకంగా శాఖలవారీగా సమావేశాలు నిర్వహించాలనీ అన్నారు. జాతరకు సంబంధించి సాంస్కృతిక, దేవాదాయ శాఖ అధికారులు ప్రత్యేక బ్రోచర్‌ను విడుదల చేయాలని అన్నారు. జాతర సందర్భంగా వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా భద్రత, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి, సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ అర్విందు కుమార్, టూరిజం శాఖ కార్యదర్శి బి.వెంకటేశం, దేవాదాయ శాఖ కమిషనర్ శివశంకర్, గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ క్రిస్టినా చొంగ్తు, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కైట్ ఫెస్టివల్ ఏర్పాట్లను సమీక్షించిన మంత్రి చందూలాల్

తెలంగాణ ప్రభుత్వం ఈనెల 13 నుంచి 15 వరకు నిర్వహించనున్న అంతర్జాతీయ పతంగుల పండుగకు సంబంధించిన ఏర్పాట్లపై మంత్రి చందూలాల్ గురువారం పెరేడ్ గ్రౌండ్స్‌లో సమీక్షించారు. ఈమేరకు సచివాలయంలో టూరిజం శాఖ కార్యదర్శి వెంకటేశంతో కలిసి ఇంటర్నేషనల్ కైట్, స్వీట్ ఫెస్టివల్ గోడ పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి చందూలాల్ మాట్లాడుతూ ఈ స్వీట్ ఫెస్టివల్‌లో 1000 రకాల స్వీట్లను ఒకే వేదికపై ప్రదర్శించడం ప్రపంచంలో ఇదే తొలిసారని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో నివసిస్తున్న వివిధ రాష్ట్రాల, దేశాల ప్రజలు స్వయంగా తయారు చేసిన ఈ స్వీట్లను ప్రదర్శించడంతో పాటు అమ్మకాలను సైతం జరుపుకునేందుకు కౌంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. టూరిజం శాఖ కార్యదర్శి వెంకటేశం మాట్లాడుతూ హైదరాబాద్‌కు అంతర్జాతీయ నగరంగా పేరుందనీ, ఆ స్థాయికి తగిన విధంగా స్వీట్ ఫెస్టివల్‌ను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వివిధ సంస్కృతులు, విభిన్న సంప్రదాయాల ప్రకారం తయారు చేస్తున్న స్వీట్లు భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలుస్తాయన్నారు. 15 దేశాలు, 25 రాష్ట్రాల నుంచి మహిళలు స్వయంగా తయారు చేసిన స్వీట్లను ఈ ప్రదర్శనలో ఉంచుతారని తెలిపారు.



గురువారం పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో పరిస్థితులను పరిశీలిస్తున్న గవర్నర్ నరసింహన్ దంపతులు

పంజాగుట్ట పిఎస్‌ను సందర్శించిన గవర్నర్, డిజిపిలు

ఉత్తమ పోలీస్‌స్టేషన్ అవార్డు రావడం పట్ల అభినందించిన గవర్నర్ దంపతులు

హైదరాబాద్ (పంజాగుట్ట), జనవరి 11, ప్రభాతవార్త: దేశంలోనే రెండవ ఉత్తమ పోలీస్ స్టేషన్‌గా ఎంపికైన పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌ను గురువారం రాష్ట్ర గవర్నర్ నరసింహన్, డిజిపి మహేందర్‌రెడ్డిలు సందర్శించారు. ఇటీవల నగరంలోని పంజాగుట్ట పోలీస్‌స్టేషన్ దేశవ్యాప్తంగా రెండవ పోలీస్‌స్టేషన్‌గా ఎంపికైన విషయం విదితమే. ఈ క్రమంలో గవర్నర్ సతీ సమేతంగా విమలా నరసింహన్‌తోపాటు పోలీస్ స్టేషన్‌కు వచ్చి స్టేషన్‌లో కల్పించిన వసతులను ఆసక్తికరంగా పరిశీలించారు. సిబ్బంది కోసం ఏర్పాటుచేసిన విశ్రాంత గదులు, ఫిర్యాదుదారుల కోసం ఏర్పాటుచేసిన రిసెప్షన్, కమాండ్ కంట్రోల్ సిస్టం డిజిపి పరిశీలించి వాటి గూర్చి అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా పోలీస్‌స్టేషన్‌లో ఆహ్లాదకర వాతావరణాన్ని ఏర్పర్చుకోవడం గవర్నర్‌ను సంతృప్తిపరిచింది. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని పోలీస్ వ్యవస్థను మెరుగు పర్చేందుకు ప్రభుత్వం ఎంతో కృషిచేస్తుందని ఈ తరుణంలో నగరంలోని ఒక పోలీస్‌స్టేషన్ దేశంలోనే ప్రాముఖ్యతను సంపాదించుకోవడం తెలంగాణకే గర్వకారణం అన్నారు. డిజిపి మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఫ్రెండ్లీ పోలీసింగ్ వ్యవస్థను మెరుగుపర్చడంలో తెలంగాణ ముందుందని, సిబ్బంది సమస్యలు పరిష్కరించడంతో పాటూ పోలీస్ వ్యవస్థ ఆధునీకరించడంలో ప్రభుత్వం ఎంతో తోడ్పాటు అందిస్తుందని పేర్కొన్నారు. అంతకు ముందు గవర్నర్‌కు పోలీస్ సిబ్బంది అధికారిక లాంఛనాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నగర కమిషనర్ శ్రీనివాసరావు, పశ్చిమ మండల డిసిపి వెంకటేశ్వరరావు, అడిషనల్ డిసిపి వెంకటేశ్వర్లు, పంజాగుట్ట ఏసిపి విజయకుమార్ స్టేషన్‌లోని వసతులను, ఆధునిక పోలీస్ వ్యవస్థ గూర్చి గవర్నర్‌కు వివరించారు. ఈ సందర్భంగా జరుపుకు అవార్డును పరిశీలించడంతో పాటూ ఇన్‌స్పెక్టర్ రవీందర్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డిఐ లక్ష్మీనారాయణ రెడ్డి, ఎస్సైలు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

రైతురుణాల వడ్డీమాఫీపై సర్కార్‌ను నిలదీద్దాం

17న జిల్లా కలెక్టరేట్లకు వినతిపత్రాలు

కిసాన్‌కాంగ్రెస్ సమావేశంలో పిసిసి చీఫ్ ఉత్తమ్



గురువారం గాంధీ భవన్‌లో మాట్లాడుతున్న పిసిసి చీఫ్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

హైదరాబాద్, జనవరి 11 ప్రభాతవార్త: ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు అసెంబ్లీ సాక్షిగా రైతు రుణాల వడ్డీ మాఫీ చేస్తామని హామీ ఇచ్చి నేటికీ నెరవేర్చలేదని టిపిసిసి అధ్యక్షులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. గురువారం గాంధీభవన్‌లో కోదండరెడ్డి అధ్యక్షతన టిపిసిసి కిసాన్ ఖేత్ మజ్దూర్ కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజరైన ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సమితి అధికారంలోకి రాగానే రైతులకు లక్ష రూపాయలు రుణమాఫీ చేస్తామని కెసిఆర్ ప్రకటించి మూడన్నర ఏళ్లలో నాలుగు విడుతలుగా ఇచ్చారని విమర్శించారు. రైతు రుణాలకు బ్యాంకులు వేసిన వడ్డీని సైతం మాఫీ చేస్తామని అసెంబ్లీలో చెప్పిన ముఖ్యమంత్రి కెసిఆర్ నేరవేర్చకుండా మాట తప్పారని విమర్శించారు. రైతురుణాలు ముగిసిన ముచ్చట అన్న సిఎం, కాంగ్రెస్ నేతలు వడ్డీ మాఫీ కాని రైతుల వివరాలు అసెంబ్లీకి ఇవ్వాలన్నారని గుర్తు చేశారు. ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీ పక్షాన రాష్ట్ర వ్యాప్తంగా రైతు రుణాలకు సంబంధించి వడ్డీ మాఫీ కానీ వివరాలకు సంబంధించిన పూర్తి సమాచారం తెచ్చి స్పీకర్‌కు సమర్పించినా ఇంతవరకు ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదన్నారు. ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు మరోసారి స్పీకర్ కలిసి ప్రభుత్వంపై వత్తిడి తేవాలని, రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేయాలని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఇటీవల ఆర్మూర్‌లో జరిగిన రైతు సదస్సులో కాంగ్రెస్ ప్రకటించిన డిక్లరేషన్‌కు తెలంగాణ వ్యాప్తంగా రైతుల నుంచి మంచి ఆదరణ లభించిందని తెలిపారు. దీనిపై రాష్ట్ర వ్యాప్తంగా రైతు సదస్సులు నిర్వహించి రైతులకు న్యాయం జరిగేలా విస్తృత ప్రచారం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. రాబోయే 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తాము అధికారంలోకి రాగానే రైతులకు అన్ని రకాల న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రూ.2లక్షల రైతు రుణమాఫీ పంటలకు గిట్టుబాటు ధరలు, రైతులకు పంటభీమా పథకాలకు సంబంధించిన ప్రీమియం ప్రభుత్వమే భరించేలా ప్రధానమైన హామీలను కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తామని, వీటన్నింటినీ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మెనిఫెస్టోలో పెట్టబోతుందని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టే కార్యక్రమాలను ఈనెల 13న కిసాన్ కాంగ్రెస్ కమిటీలు అన్ని జిల్లాల్లో వివరించాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం రైతాంగంపట్ల వ్యవహరిస్తున్న నిర్లక్ష్యం పట్ల ఈనెల 17న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టర్లను కలిసి రైతాంగ సమస్యల పరిష్కారం కోసం వినతిపత్రాలు అందజే యాలని సూచించారు. త్వరిత గతిన కిసాన్‌సెల్ కమిటీలు వేయాలని, 31జిల్లాలు, 570మండలాల్లో కమిటీలను పూర్తి చేయాలని కిసాన్ ఖేత్ కాంగ్రెస్ నేతలకు సూచించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు జీవన్‌రెడ్డి, చిన్నారెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షులు మల్లు రవి, జిల్లాల నుంచి పెద్ద ఎత్తున నాయకులు హాజరైయ్యారు.

జనవరి 14 నుంచి ఆంగ్ల బోధనకు శ్రీకారం: టి సాట్ సిఇఒ

హైదరాబాద్, జనవరి 11, ప్రభాతవార్త: టీ సాట్ నెట్వర్క్ ఛానళ్లు ఒక నుంచి ఆంగ్ల బోధనను ప్రసారం చేయనున్నాయి. ఇప్పటి వరకు పలు పోటీ పరీక్షలకు అవగాహన కార్యక్రమాలను ఈ ఛానల్ జనవరి 14 నుంచి ఆంగ్ల బోధనకు శ్రీకారం చుడుతోంది. ప్రతి ఆది వారం నిపుణ, విద్య ఛానళ్లల్లో ఈ ప్రసారాలు ఉంటాయని సీఈఓ ఆర్.శైలేష్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన గురువారం ఒక ప్రకటనను విడుదల చేశారు. పేద, మారుమూల ప్రాంత విద్యార్థులు, ప్రజల కోసం టీ సాట్ నె ట్వర్క్ ఛానళ్ల ద్వారా రామకృష్ణ మఠ్ సౌజన్యంతో ఇంగ్లీష్ ఫర్ ఆల్ కార్య క్రమం పేరుతో ఇంగ్లీష్ బోధన పాఠ్యాంశాలను ప్రసారం చేయనున్నట్లు తెలిపారు. ప్రతి ఆదివారం ఉదయం పది గంటలకు నిపుణ ఛానల్‌లో సాయంత్రం నాలుగు గంటలకు విద్య ఛానల్‌లో 45 నిమిషాల పాటు 86 ఎపిసోడ్స్‌ను ప్రసారం చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఇంగ్లీష్ నేర్చుకోవాలని ఉత్సుకత కలిగిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచిం చారు.

టీఆర్టీ ప్రసారాలు మరో మూడు గంటలు అదనం

తెలంగాణ ప్రభుత్వం నిర్వహించే టీచర్స్ రిక్రూట్‌మెంట్ కోసం టీ సాట్ నెట్వర్క్ ఛానళ్లు ప్రసారం చేస్తున్న అవగాహన కార్యక్రమాలను ఈ నెల 12వ తేదీ నుంచి మరో మూడు గంటల పాటు అదనంగా ప్రసారం చేయనున్నట్లు తెలిపారు. సంక్రాంతి సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలకు ఉన్న సెలవులను దృష్టిలో ఉంచుకొని ఐదు రోజుల పాటు ఈ అదనపు ప్రసారాలు కొనసాగించనున్నట్లు తెలిపారు. ఇప్పటికే టీ సాట్ నిపుణ, విద్య ఛా నళ్లల్లో కొనసాగుతున్న ప్రసారాలకు అదనంగా నిపుణ ఛానల్‌లో మధ్యాహ్నం ఒంటి గంట నుంచి నాలుగు గంటల వరకు, విద్య ఛానల్‌లో ఉదయం పది గంటల నుంచి ఒంటిగంట వరకు ఈ ప్రసారాలుంటాయన్నారు. పోటీ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు టీ సాట్ అందించే అదనపు గంటల ప్రసారాలను సద్వినియోగం చేసుకోవాలని శైలేష్‌రెడ్డి సూచించారు.

డిఎడ్ పరీక్షల షెడ్యూల్ విడుదల

హైదరాబాద్, జనవరి 11, ప్రభాతవార్త: తెలంగాణలో డీఎడ్ రెండవ సంవత్సరం వార్షిక పరీక్షల షెడ్యూల్‌ను ప్రభుత్వం విడుదల చేసింది. ఈ మేరకు ప్రభుత్వ పరీక్షల నిర్వహణ విభాగం డైరెక్టర్ గురువారం ఒక ప్రకటనను విడుదల చేశారు. 2015-17 బ్యాచ్‌కు చెందిన విద్యార్థులకు ఈ పరీక్షలను నిర్వహిస్తున్నారు. ఫిబ్రవరి 16 నుంచి 22వ తేదీ వరకు ఈ పరీక్షలు కొనసాగుతాయని తెలిపారు. పరీక్షలు ప్రతి రోజు ఉదయం పది గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు కొనసాగుతా యని తెలిపారు. పాత సిలబస్ ప్రకారం ప రీక్షల నిర్వహణ కొనసాగుతుందని తెలిపారు. షెడ్యూల్ వివరాలు

తేదీ, వారం	పేపర్	పాఠ్యాంశం
16-02-2018 శుక్రవారం	పేపర్ -1	కాన్ టెంపరరీ ఇండియన్ సొసైటీ మాతృభాషలో బోధన మెలకువలు (తెలుగు, ఉర్దూ)
17-02-2018 శనివారం	పేపర్ -2	ఇంటిగ్రేటింగ్ జెండర్ ఇంగ్లీష్ బోధనపై మేళకువలు
19-02-2018 సోమవారం	పేపర్ -3	పాఠశాల కల్చర్, లీడర్‌షిప్, టీచింగ్ డెవలప్‌మెంట్
20-02-2018 మంగళవారం	పేపర్ -4	ఇంగ్లీష్ ప్రైమరీ లెవల్ (ఒకటి నుంచి ఐదవ తరగతి) జనరల్ సైన్స్ బోధన అంశాలు
21-02-2018 బుధవారం	పేపర్ -5	ఎన్విరాన్‌మెంటల్ స్టడీస్ (ఒకటి నుంచి ఐదవ తరగతి) సోషల్ స్టడీస్ బోధన అంశాలు

భవనంపై నుంచి దూకి యువతి ఆత్మహత్య

హైదరాబాద్,జనవరి 11 ప్రభాతవార్త: నగరంలో కూకట్‌పల్లిలో విషాద సంఘటన చోటుచేసుకుంది. భవనం ఐదవ అంతస్తుపై నుంచి రేష్మా అనే యువతి దూకింది. గుర్తించిన స్థానికులు హుటాహుటిని ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ యువతి మృతి చెందింది. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలసులు యువతి ఎందుకు ఆత మ్మహత్య చేసుకుందన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. మతిస్థిమితం లేని కారణంగా ఆత మ్మహత్యకు పాల్పడినట్లు స్థానికులు వెల్లడించారు.

పాలకపక్షం తోకముడిచి పారిపోయింది

అవినీతిని బయటపెడతాం: రేవంత్‌రెడ్డి



హైదరాబాద్, జనవరి 11 ప్రభాతవార్త: విద్యుత్ రంగంలో జరిగిన అవినీతిపై అవాస్తవాలు మాట్లా డుతున్నామని దమ్ముంటే బహిరంగ చర్చకు రావా లని సవాల్ విసిరిన పాలకపక్షం తాము బహిరంగ చర్చకు సై అనేసరికి తోకముడిచి పారి పోయిం దని కాంగ్రెస్ నేత రేవంత్‌రెడ్డి విమర్శించారు. బండారం బయటపడుతుందని భయపడి మాట మార్చారని రేవంత్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యుత ఉత్పత్తి, కొత్తప్లాంట్‌ల నిర్మాణం, విద్యుత్ కొను గోళ్లలో జరుగుతున్న అవినీతిని తాము ఎత్తి చూప డంతో టిఆర్‌ఎస్ నేతలు బాల్క సుమన్, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, బానుప్రకాష్‌లు రేవంత్‌రెడ్డి గోబెల్స్ ప్రచారం చేస్తున్నాడని, అన్నీ అబద్దాలు చెబుతు న్నాడంటూ ఆరోపించారని తెలిపారు. బహిరంగ చర్చకు రవాలని తప్పని తేలితే తాము ముక్కుకు నేలకు రాస్తామని, రేవంత్ చెబుతున్నది తప్పని తేలితే అబిడ్స్ సెంటర్‌లో ముక్కు నేలకు రాయాలని సవాల్ చేశారని తెలిపారు. తాము ఈ సవాల్‌ను స్వీకరించి తనతో పాటు ఎమ్మెల్యే సంపత్‌కుమార్, టిపిసిసి ప్రధానకార్యదర్శి దాసోజు శ్రవణ్‌తో కలిసి శుక్రవారం మధ్యాహ్నం 2గంటలకు వస్తామని ప్రగతి భవన్ అయినా మరెక్కడికైనా రావడానికి సిద్ధంగా ఉన్నామని ప్రకటించామని తెలిపారు. అయితే దమ్ముంటే రేవంత్ రెడ్డి బహిరంగ చర్చకు రావాలని సవాల్ చేసిన వారు ఈ రోజు రేవంత్‌రెడ్డితో చర్చించేదిలేదని మాట మార్చేశార న్నారు. వారి బండారం బయటపడు తందని భయపడి పారి పోయారని ఎద్దేవా చేశారు. విద్యుత్ రంగంలో అన్నింటా అవినీతికి పాల్పడుతున్న పాలక పక్షం పలాయనవాదం ఎత్తుకున్నా వారు చేసిన అవి నీతి అక్రమాలు బయటపెట్టే వరకు వదిలేది లేద న్నారు. శుక్రవారం మధ్యాహ్నం గాంధీభవన్‌లో మీడి యా సమావేశం నిర్వహించి వారి అవినీతిని ఆధారాలతో బయటపెడతామని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

కెసిఆర్‌కు అవార్డు వస్తే మీకెందుకు కడుపుమంట?

ఉత్తమ్‌కు వ్యవసాయం గురించి ఏం తెలుసు? రైతాంగానికే దార్శనికుడు కెసిఆర్!

వచ్చే ఎన్నికల తర్వాత రద్దయ్యే పార్టీ కాంగ్రెస్!! ఒక్కరు అసెంబ్లీలో అడుగుపెట్టరు!!

కాంగ్రెస్ నేతలపై నిప్పులు చెరిగిన మంత్రి జగదీశ్‌రెడ్డి

హైదరాబాద్, జనవరి 11 ప్రభాతవార్త: ముఖ్యమంత్రి కేసిఆర్‌కు గ్లోబల్ అగ్రికల్చర్ సమిట్ సొసైటీ 'వ్యవసాయ నాయకత్వ అవార్డు' ఇస్తే..పిసిసి అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఆపార్టీ నాయకులకు కడుపు మంట ఎందుకని మంత్రి జగదీశ్‌రెడ్డి మండిపడ్డారు. టిఆర్‌ఎస్‌ఎల్పీలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన శాసనమండలిలో ప్రభుత్వ విప్ బోడకుంటి వెంకటేశ్వర్లు, ఎమె మ్మెల్యే జీవన్‌రెడ్డి, ఎమ్మెల్సీలు కర్నె ప్రభాకర్, శ్రీనివాసరెడ్డి, రాములు నాయక్‌లతో కలిసి మాట్లాడుతూ వ్యవసాయం గురించి ఒనమాటు కూడా తెలియని వ్యక్తులకు ఈ అవార్డు ఎంత విశిష్టమైందో ఎలా తెలుస్తుందన్నారు. ప్రపంచ ప్రఖ్యాత వ్యవసాయ శాస్త్రజ్ఞుడు ఎంఎస్. స్వామినాథన్ ఆధ్వర్యంలోని 20 మంది సభ్యులున్న ఈసొసైటీ సిఎం కేసిఆర్‌కు వ్యవసాయ నాయకత్వం అవార్డు ఇస్తే ఇది రాష్ట్రానికే గర్వకారణమని సంతోషించడానికి బదులు విషం కక్కడం కాంగ్రెస్ దుర్బుద్ధికి నిదర్శమన్నారు. చివరకు అవార్డు ఇచ్చిన సంస్థపై కూడా బురదజల్లడం దారుణమన్నారు. సమకాలిన రాజకీయాల్లో వ్యవసాయంపై అమితమైన ప్రేముండి దాన్ని బతికించుడానికి కొత్త ప్రణాళికలు రూపొందిస్తున్న నేతగా కేసిఆర్‌ను గుర్తించి ఈఅవార్డును ప్రకటించారన్నారు. 70 ఏళ్ల సేద్యాన్ని పట్టించుకోకుండా పంటలు ఎండబెట్టి వ్యవసాయాన్ని వల్లకాడుగా మార్చిన కాంగ్రెస్ నేతలు ఇప్పుడెందుకు మొసలికన్నీరు కారుస్తున్నారు? అని జగదీశ్‌రెడ్డి ప్రశ్నించారు. సిఎంకు వచ్చిన అవార్డుపై మీకొచ్చిన బాధేంటి? ఎందుకు కడుపునొప్పి ? మీ పాలనలో ఒక్క సిఎంకైనా ఈపురస్కారం దక్కిందా? ఇక దక్కుతుందా ఆశ కూడా లేదన్నారు. విత్తనాలు, ఎరువులకోసం రైతులు రోడ్లపై పడిగాపులుగాచే దగాకోరు పాలన మీదని, సమయానికి అవి రైతుల ఇళ్లలోనే ఉండేలా వారి కడగండ్ల తీర్చిన ప్రభుత్వం మాదని జగదీశ్‌రెడ్డి పేర్కొన్నారు. మీహయాంలో రోజుకు 2 గంటలు కాదు కదా..అనేక సందర్భాల్లో వారాల తరబడి కరెంటు ఇవ్వకుండా పచ్చని పొలాలు ఎండపెట్టిన పాపపు పాలన మీదని, కానీ అధి కారంలోకొచ్చిన కొద్దిరోజులకే 9 గంటలు, ఇప్పుడు 24 గంటలు సేద్యానికి కరెంటు సరఫరా చేస్తున్న ప్రభుత్వం మాదదన్నారు. రూ.17 వేల కోట్ల రుణ మాఫీ చేయడం ద్వారా రైతులకు ఊరట కలిగించిన ఇలాంటి ప్రభుత్వం దేశంలో ఎక్కడైనా ఉందా? ఇది చేయాలన్న ఆలోచన మీకు వచ్చిందా? ఎకరానికి రూ.8 వేలు ఇవ్వాలన్న నిర్ణయం తెలంగాణకే కాదు దేశ రైతాంగానికి ఊరట కలిగిస్తుందన్నారు. అభివృద్ధిని అడ్డుకుంటున్నందుకు.. ప్రాజెక్టులకు వ్యతిరేకంగా కోర్టుల్లో కేసులు వేస్తున్నందుకు పిసిసి కూడా అవార్డు వస్తుందని మంత్రి ఎద్దేవా చేశారు. టిఆర్‌ఎస్ జరిపిన సర్వేలన్నీ అక్షర సత్యాలయ్యా యని, బోగస్ సర్వేలు, మాటలు మాట్లాడేది కాంగ్రెస్ నాయకులేనని మంత్రి జగదీశ్‌రెడ్డి దుయ్యబట్టారు.

నేడు కురవి ఆలయాభివృద్ధి పనులకు శంకుస్థాపన

పాల్గొననున్న మంత్రులు ఇంద్రకరణ్, తుమ్మల, హరీష్‌రావు

హైదరాబాద్, జనవరి 11, ప్రభాతవార్త: తెలంగాణలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కురవి వీరభద్రస్వామి ఆలయ అభివృద్ధి పనులకు శుక్రవారం మంత్రులు ఇంద్రకరణ్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, హరీష్‌రావు శంకుస్థాపన చేయనున్నారు. సీఎం కేసీఆర్ ఇటీవల కురవి వీరభద్రస్వామి ఆలయాన్ని సందర్శించిన సమయంలో ఆలయ అబివృద్ధికి రూ. 5 కోట్ల నిధులను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. సీఎం ఆదేశాల మేరకు అధికారులు రూ. 5 కోట్లను విడుదల చేశారు. ఈ నేపథ్యంలో ఆలయ అభివృద్ధి పనులకు మంత్రులు నేడు శంకుస్థాపన చేయనున్నారు. సీఎం ఆదేశాల మేరకు కురవి వీరభద్రస్వామి ఆలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని దేవాదాయ శాఖ మంత్రి ఎ.ఇంద్రకరణ్‌రెడ్డి తెలిపారు. రూ.1.48 కోట్లతో రెండు బంజారా సత్రాలు, రూ.75 లక్షలతో ప్రాకార మండపం, రూ. 60 లక్షలతో శ్రీవీరభద్రస్వామి సత్రంతో పాటు భక్తులకు సకల సౌకర్యాల కల్పనకు పనులు చేపట్టనున్నట్లు చెప్పారు. అలాగే, రూ. 30 లక్షల వ్యయంతో మూడు అంతస్తుల రాజగోపురం, రూ. 50 లక్షలతో గ్రానైట్ రాయితో ఆలయం చుట్టూ ప్రహారీ, సత్రం నిర్మాణ పనులకు మంత్రులు నేడు శంకుస్థాపన చేయనున్నారు. కాగా, తెలంగాణ ఉద్యమం సమయంలో మొక్కుకున్న విధంగా గతంలోనే సీఎం కేసీఆర్ ఇటీవలే కురవి వీరభద్రస్వామికి బంగారు మీసాలు సమర్పించుకున్న విషయం తెలిసిందే.

టిడిపికి 8 నుంచి 26% ఓట్లు ఖాయం!

అది టిఆర్‌ఎస్ సర్వేలోనే తేలిన విషయం

భవిష్యత్‌లో టిడిపి మద్దతు లేకుండా ఏపార్టీ అధికారంలోకి రాలేదు!!:

టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్‌రెడ్డి



హైదరాబాద్, జనవరి 11 ప్రభాతవార్త: అధికార పార్టీ చేసిన సర్వేలో తెలుగుదేశం పార్టీకి తెలంగాణ రాష్ట్రంలో ఒక్కో నియోజకర్గంలో 8 నుంచి 26% వరకు ఓట్లు ఉన్నాయని తేలిందని..టిడిపి లేకుండా ఏ ప్రభుత్వం అధికారంలోకి రాలేదని టిడిపి-టిఎస్ పోలిట్‌బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్‌రెడ్డి స్పష్టంచేశారు. ఈవిషయాలని న్నింటిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని గురువారం ఎన్టీఆర్‌భవన్‌లో 3వ బ్యాచ్ శిక్షణా తరగతుల ముగింపు సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన శ్రేణులను కోరారు. తాత్కాలికంగా ఎమ్మెల్యేలను కొనుగోలు చేసినా ప్రజలను ఎవరూ కొనుగోలు చేయలేరన్నారు. టిడిపికి తప్పకుండా పూర్వ వైభవం వస్తుందని, బడుగు, బలహీనవర్గాల ఉన్నంతవరకు పార్టీ ఉంటుందని రావుల ధీమా వ్యక్తం చేశారు. శిక్షణా తరగతుల్లో నేర్చుకున్న అంశాలను క్షేత్ర స్థాయిలో చర్చపెట్టి, పార్టీ పటిష్టతకు దోహదపడాలని పిలుపునిచ్చారు. రైతు ఆత్మహత్యల్లేని రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని కేసిఆర్ చెప్పారని కానీ 3500 మంది రైతులు ఈమూడున్న రేళ్ల టిఆర్‌ఎస్ ప్రభుత్వ హ యాంలో ఆత్మహత్య చేసు కున్నారని, వీరి చిరునామా లతో సహా తాము ఇచ్చానీ కానీ ప్రభుత్వం కేవలం 450 మందినే గుర్తించిందని, మెదక్ జిల్లాలోనే ఎక్కువ మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని చంద్రశేఖర్‌రెడ్డి వివరించారు. సిఎం ఆత్మవిమర్శ చేసుకోవాలన్నారు. కేజీటుపీజీ అన్నారనీ మూసివేయబడ్డ స్కూళ్లతోపాటు ఈ మూడున్నరేళ్లలో 10 లక్షల మంది విద్యార్థులు డ్రాప్‌ఔట్ అయ్యారని, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో అత్యధిక డ్రాప్‌ఔట్స్ ఉండటం దురదృష్టకరమన్నారు. ఫిబ్రవరి 2017 నాటికి కేవలం 1746 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు మాత్రమే నిరి ంచామని ఆర్థికమంత్రి బడ్జెట్ ప్రసంగంలో తెలిపారని, సమగ్రసర్వేలో 22 లక్షల మందికి ఇళ్లులేవని తేలిందన్నారు. వీరందరికి ఇళ్లు నిర్మించి ఇవ్వడానిఇ ఎన్నివందల ఏళ్లు పడుతుంతో తెలియదని రావుల చెప్పారు. మరో ముఖ్యఅతిథి బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ చంద్రబాబు నేతృత ్వంలో బలమైన నాయకత్వం, బలమైన కార్యకర్తలు పార్టీకి ఉన్నారనీ, తెలుగుదేశం పార్ట సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని పరిగెత్తి ద్దామన్నారు. ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య మాట్లాడుతూ గ్రామశాఖను యాక్టీవ్ చేసుకొని పలెపల్లెకు తెలుగుదేశం కార్యక్రమం ద్వారా పార్టీ జెండాను ఎగురవేయాలన్నారు. ఖమ్మంలో జరు గుతున్న ఎంపిటిసి ఎన్నికల్లో టిఆర్‌ఎస్ ఓడి పోతుందనే భయంతో టిడిపి అభ్యర్థిని తుమ్మల నాగేశ్వరరావు కిడ్నాప్ చేయించారని ఆయన ఆరోపించారు. నాయకులు పోయినా పార్టీలో కార్యకర్తలు అలాగే ఉన్నారనీ. ఎవరు భయపడాల్సి న విషయం లేదని, భవిష్యత్‌లో మన పార్టీ మద్దతు లేకుండా ఎవరూ అధికారంలోకి రాలేరని సండ్ర ధీమా వ్యక్తం చేశారు. ఇంకా ఈకార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుచ్చిలింగం, నాయకులు రాజునాయక్, బిఎన్. రెడ్డి, పెద్దోజు రవీంద్రాచారి, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

విదేశీ కార్పొరేట్ శక్తులకు మోడీ ప్రభుత్వం ఊడిగం: రత్నాకర్‌రావు

హైదరాబాద్, జనవరి 11, ప్రభాతవార్త: విదేశీ కార్పొరేట్ శక్తులకు నరేంద్రమోడీ నాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం ఊడిగం చేస్తుందని ఎఐటీయుసీ ఆరోపించింది. ఈ మేరకు ట్రేడ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉజ్జిని రత్నాకరావు గురువారం ఒక ప్రకటనను విడుదల చేశారు. ప్రధానంగా ఎయిర్ ఇండియాలో 49 శాతం విదేశీ పెట్టుబడులను ఆహ్వానించడం దారుణమన్నారు. భవిష్యత్‌లో ఎయిర్ ఇండయాను పూర్తిగా ప్రైవేటుకు అప్పగించగంలో భాగం గానే కేంద్రం ఈ నిర్ణయం తీసుకుందని ఆరోపిం చారు. దీన్ని తమ యూనియన్ తీవ్రంగా వ్యతి రేకిస్తున్నట్లు చెప్పారు. కేంద్రం బడ్జెట్‌ను ప్రవేశ పెట్టే సందర్భంలో విదేశీ కార్పొరేట్ సంస్థలకు తలొగ్గి ఎయిర్ ఇండియా నష్టాలను తగ్గించేందుకు ప్రైవేటు పర ం చేసే యోచనలో ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పడం పట్ల ఆయన తీవ్రం గా మండిపడ్డారు. ఇప్పటికే రిటైల్ రంగంలో 100 శాతం ఎఫ్‌డిఐలకు అనుమతించిన మోడీ ప్రభుత్వం రైల్వే రక్షణ రంగాల్లోనూ విదేశీ పెట్టుబడుల కు ద్వారాలు తెరవడం జరిగింద న్నారు. ఈ విధానాలు భారత సార్వభౌత్వానికి, స్వయం సమృద్ధికి పూర్తిగా వ్యతిరేకమైనదన్నారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడున్నరేళ్ళ కాలంలో అనేక ప్రభుత్వ రంగ సంస్థల ను స్వదేశీ, విదేశీ కార్పొరేట్ సంస్థలకు కారుచౌకగా అప్పజెప్పడం జరుగుతుందన్నారు. ఇది పూర్తిగా కార్పొరేట్ సంస్థలకు లాభం చేకూర్చే విధంగా ఉందన్నారు. ఈ విధానాలను తక్షణమే ఆపాలని ఆయన డిమాండ్ చేశారు.

కోపం ప్రదర్శిస్తేనే మేలు!

"తన కోపమే తనకు శత్రువు" అన్న పాత సూత్రం ఎప్పటికీ వర్తించేది. అయితే అది మితిమీరే కోపం, అసహజమైన కోపం విషయంలోనే అంటున్నారు మానసిక నిపుణులు. మామూలుగా కాస్త కోపం వచ్చినపుడు దాన్ని అణచుకోకుండా బయటపెట్టడమే ఆరోగ్యానికి మేలు చేస్తుందనేది నేటి నిపుణుల మాట. "ఈ అమ్మాయికి అస్సలు కోపం రాదు" అనిపించుకోవటం గొప్ప కితాబు కాదంటున్నారు. వచ్చిన కోపాన్ని అణుచుకోవడం కొత్త సమస్యలను తెచ్చిపెడుతుందని, అందుకే కోపం వచ్చినపుడు కాస్త కోసం ప్రదర్శించడమే మంచిదంటున్నారు. ఎందువల్లనంటే...

కోపాన్ని అణిచిపెట్టుకోవడం వల్ల మనసులోని భావాలు గూడు కట్టుకొని నిరంతరం గుర్తుకొస్తూ మానసిక ఆందోళనకు గురిచేస్తాయని మానసిక శాస్త్రనిపుణులు చెబుతున్నారు. కోపాన్ని మనసులోనే అదిమిపెట్టేయడం వల్ల అనారోగ్యానికి కూడా దగ్గరవుతారంటున్నారు. అలాంటి అనారోగ్యాలలో...

చర్మ వ్యాధులు:

"చర్మం మనిషిలోని భావోద్వేగాలకు బారోమీటర్ వంటిది. బాధపడినపుడు చర్మకణాలు దగ్గరగా అవుతాయి. కోపాన్ని ప్రదర్శించినపుడు అవి దూరంగా సాగుతాయి. మనల్ని మనం నిందించుకుంటున్నపుడు చర్మం శిక్షను అనుభవిస్తుంది" అంటున్నారు ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ గ్రోస్‌బర్ట్. అంటే చర్మ సౌందర్యానికి, కోపాన్ని బహిర్గతం చేయడానికి కూడా చాలా దగ్గర సంబంధమే ఉందన్నమాట.

గుండెజబ్బులు:

భావోద్వేగాలను, ముఖ్యంగా కోపాన్ని అణిచి పెట్టుకోవటం వల్ల గుండె ఉక్కిరి బిక్కిరి అవుతుంది. "సాధారణంగా నేను గుండె సమస్యలతో బాధపడే రోగులకు వైద్యం చేసే ముందు వారి మనస్తత్వం గురించి తెలుసుకుంటూ ఉంటాను. ఇలా తెలుసుకున్న కేసుల్లో ఎక్కువమంది వారి ఫీలింగ్స్‌ను ఎవరితోనూ పంచుకొనే అలవాటు లేదని, అన్నీ మనసులోనే ఉంచుకుంటామని చెప్పారు. వారి సమస్యకు కూడా ప్రధాన కారణం దాదాపు ఈ రకమైన ప్రవర్తనే అనే విషయం నేను తెలుసుకున్నాను" అంటున్నారు గుండెజబ్బులకు సంబంధించిన ప్రముఖ వైద్యులు డాక్టర్ జెర్రన్. అంటే కోపాన్ని, భావోద్వేగాలను అణిచిపెట్టుకోవటం వల్ల గుండె కొట్టుకోవటంపై ప్రభావం ఉంటుందనే విషయం అర్థమౌతుంది కదా.



కేన్సర్:

మీ శరీర నిరోధక శక్తి తగ్గినపుడు కేన్సర్ కారక కణాలు ఒక్కసారిగా తమసంఖ్యను చాలా వేగంగా పెంచుకుంటూపోతాయి. అంటే కోపంలో మీ శరీరంలో కలిగే చలనాలు కేన్సర్ కారకాలపై పోరాడే శక్తిని ఉత్పన్నం చేస్తాయని అర్థం. "నా దగ్గరకు వచ్చిన నాలుగు వందల కేన్సర్ వ్యాధిగ్రస్థులను బాగా పరీక్షించాను. వారి జీవన విధానం, ఆలోచనాసరళి, ప్రవర్తనలపై బాగా పరిశోధన జరిపి అడిగి తెలుసుకున్నాను.

అందులో మిగతా కారణాలన్నీ ఎవరికి వారివే అయినా ఒక్క విషయంలో మాత్రం అందరూ మూకుమ్మడిగా కలిసిపోయారు. అదేమిటంటే

తమలో పుట్టిన కోపాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ బయటపెట్టడానికి వారు ఇష్టపడరట. పైగా అలా వ్యక్తం చేయడం వారికి చాలా ఇబ్బందిగా భావిస్తే వారిలోనే సమాధి చేస్తారట" అంటున్నారు ప్రఖ్యాత కేన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ బ్రూక్స్. అంటే కేన్సర్ కారక కణాలను నాశనం చేసే శక్తి కోపానికి ఉందన్న మాట. భావోద్వేగాలను బహిర్గతం చేసేటపుడు శరీరంలో కలిగే చలనాలకు అంత శక్తి ఉంటుందని వారు చెబుతున్నారు. ఇంకెందుకు ఆలస్యం కోపం అణచిపెట్టుకొని అనారోగ్యం పాలు కాకుండా కోపాన్ని కాస్త ప్రదర్శించి మనసును శాంతపరచండి మరి. ❒





కొబ్బరిపాల కేక్

కావలసినవి

కోడిగుడ్లు-నాలుగు (తెల్లసొన మాత్రమే తీసుకోవాలి)

బెల్లంపాకం-రెండు టేబుల్‌స్పూన్లు (చిన్నగిన్నెలో బెల్లం తురుము వేసి చిక్కని పాకం రానివ్వాలి)

పాలు-అరకప్పు, యాలకులపొడి-అరటీస్పూన్

కొబ్బరిపాలు-అరకప్పు

కెరామల్ సిరప్-రెండు టీస్పూన్లు

తయారుచేసే విధానం

కేకు టిన్నులో అడుగున కెరామల్ సిరప్ (పంచదార ద్రావణం) వేయాలి. (ఇది నేరుగా మార్కెట్లో దొరుకు తుంది. లేదంటే ఇంట్లోనే చేసుకోవచ్చు. అదెలా అంటే, మందపాటి బాణలిలో కప్పు పంచదార వేసి కరగనివ్వాలి. అది కరిగి లేత గోధుమరంగులోకి మారుతుంది. కరిగేటప్పుడు పంచదార గిన్నెకు అంటుకుని మాడకుండా ఉండేలా మధ్యమధ్యలో గిన్నెను పైకి తీయాలి. మరీ ముదురు రంగులోకి మారకముందే కప్పు నీళ్లు పోసి ఐదునిమిషాలు మరిగించి తీస్తే అదే కెరామల్ సిరప్. దీన్ని ఓ బాటిల్‌లో పోసి నిల్వ చేసుకుని ఎప్పుడంటే అప్పుడు వాడుకోవచ్చు.

విడిగా మరోగిన్నెలో గుడ్డు తెల్లసొనలు వేసి బాగా గిలకొట్టాలి. అందులో కొబ్బరిపాలు, కాచి చల్లార్చిన పాలు, బెల్లంపాకం వేసి బాగా గిలకొట్టాలి. తరువాత యాలకుల పొడి చల్లాలి. ఈ మిశ్రమాన్ని కెరామల్ సిరప్ వేసి ఉంచిన కేకు టిన్నులో పోసి 160 డిగ్రీల సెంటీగ్రేడు దగ్గర సుమారు అరగంటసేపు బేక్ చేయాలి. ఉడికిన తరువాత బయటకుతీసి చల్లారాక ఫ్రిజ్‌లో పెట్టి ఓ గంటసేపు ఉంచి తీసి వడ్డించాలి. ❒

చాక్లెట్‌కు చెక్!

కొన్ని సరదాలు కాలక్రమంలో అలవాటుగా మారతాయి. ఇక అవి మానడానికి వారు పడేపాట్లు చూడాలి. అలాంటి అలవాట్లలో మనకు తెలీకుండా అలవాట య్యేదే చాక్లెట్లు తినడం. చాలామంది అమ్మాయిలు క్యాడ్‌బరీస్, డైరీమిల్క్, ఫైవ్‌స్టార్ చాక్లెట్లంటే ఇష్టపడుతుంటారు. కొందరైతే రోజుకు ఒక్కటైనా తినకుండా ఉండలేరు. ఏమీ తోచకపోయినా, ఎక్కువ అలసిపోయినా, ఆలోచించాలన్నా వీరికి ఒక చాక్లెట్ కావల్సిందే. ఇలాంటి వారు అది అలవాటని తెలుసుకుని మానాలన్నా వారిలోని కోరికే గెలుస్తుంది. మీరు నిజంగా కోరికను జయించాలనుకుంటే ఈ చిట్కాలు పాటించండి.

- ఇలాంటి కోరిక జీవితకాలం చాలా స్వల్పం. ఆ సమయంలో కంట్రోల్ చేసుకోగలిగితే ఆ అలవాటుని మానడం చాలా తేలిక.
- మీరు చదువుతున్న పుస్తకం, లేదా పని పూర్తి చేసిన తర్వాత ఏమి తినాలనుకుంటున్నారో మనసులో అనుకోండి. లేదా ఏం చేయాలనుకుంటున్నారో ఆలోచించండి. దీనివల్ల మీ ఆలోచన చాక్లెట్ మీది నుండి దారి మళ్ళించబడుతుంది. లేదా మీ కోరిక బలీయత తగ్గించబడుతుంది.
- నీటిని ఎక్కువగా తాగడం వల్ల నోటికి రుచికరంగా ఏదైనా తినాలన్న కోరిక తగ్గుతుంది. నీరు ఎక్కువ తీసుకోవటం ఆరోగ్యానికీ మేలు చేస్తుంది.
- చాక్లెట్ మొత్తం తినను కొద్దిగా రుచి చూస్తానంతే అనేవారు కొంతమంది ఉంటారు. ఇలాంటి వారు పూర్తిగా ఒకసారే చాక్లెట్లు మానేయకుండా ఇలా కోరిక కలిగినపుడు కొద్దిగా తినడం వల్ల కూడా మంచి ఫలితం ఉంటుంది. ❒



ప్యాచ్‌వర్క్ చీరల అందం





హుందాగా ఉండే బెనారస్, స్టైలిష్ నెట్టెడ్, ఒంటికి హత్తుకునే సిల్క్, జలతారులాంటి జార్జెట్, దేని ప్రత్యేకత దానిదే. ఇలాంటి రెండు మూడు ఫ్యాబ్రిక్‌లు కలిసి ఒక చీరగా రూపుదిద్దుకుంటే అదే ప్యాచ్‌వర్క్ శారీ. కొంగు, అంచు, కుచ్చిళ్ల భాగాలు ఇలా ఏదో ఒకచోట చీరకు భిన్నమైన ఫ్యాబ్రిక్ వాడటం దీనిలో ప్రత్యేకత. సంక్రాంతి పండుగలో భోగిపళ్లు, బొమ్మల కొలువులు, గాలిపటాల రెపరెపలు, కోడిపందాల సందళ్లు ఉన్నట్టే ప్యాచ్‌వర్క్‌లోనూ రకరకాల సొబగులు ఉంటాయి. పండుగంటే పట్టుచీరే అనే ఆలోచనను కాస్త పక్కనపెట్టి ఈసారి ఈ ప్యాచ్ డిజైన్‌ను ఎంచుకోండి. రంగురంగుల సీతాకోకలై పండుగ లోగిళ్లలో వాలిపోండి.






ముత్యాల ముగ్గు



యిర్రి కవిత,
ఓబుల్‌కేశ్వపూర్
జనగాం జిల్లా




24 చుక్కలు
నాలుగు వరుసలు
నాలుగు వచ్చేవరకు
సరిచుక్క

15 చుక్కలు
8 వరకు





శాంతి
పిఅండ్ టి
కాలని
దిల్‌సుఖ్‌నగర్
హైదరాబాద్





సి.హెచ్.మాధవి
అల్వాల్
సికింద్రబాద్

12 చుక్కలు
2 వరుసలు
2 వరకు



టి.యస్.దమయంతి,
సనత్‌నగర్
హైదరాబాద్

31 చుక్కలు
11 వరకు
సరిచుక్క

28వ పాశురం

కఱవైగళ్ పిన్ శెన్ఱు కానమ్ శేర్‌న్దుణ్బోమ్,
అఱివొన్ఱుమ్ ఇల్లాద ఆయ్‌కులత్తు ఉన్దన్నై
ప్పిఱవి పెఱున్దనై పుణ్ణియమ్ యాముడై యోమ్,
కుఱైవొన్ఱుమ్ ఇల్లాద కోవిన్దా! ఉన్దన్నోడు
ఉఱవేల్ నమక్కు, ఇంగు ఒళిక్క ఒళియాదు,
అఱియాద పిళ్లైకళోం అన్బినాల్, ఉన్దన్నై
శిఱు పేరళైత్తనవుమ్ శీఱి యరుళాదే,
ఇఱైవా! నీ తారాయ్ పఱై యేలో రెమ్బావాయ్॥

ఇరవై ఎనిమిదవ పాట

అడవిలోన బోయి, ఆకులము మేము
పశులకాసెడి పరమ పామరులమయ్య మేము,
గురువును శుశ్రూష లెరుగని గ్రుడ్డి వారము మేము,
భుజియించుటేగాని, వారిని భజియించి యెరుగము

తిరుప్పావై



పరమ పదమును వీడి పాల సంద్రము వీడి
పూర్వజన్మల మా పుణ్యఫలముగాని
పుట్టితివి మా ఇంట పురుషోత్తమా!
పట్టి వీడగ వలదు ప్రాణేశ్వరా!
అజ్ఞానులము మేము, ఆగ్రహించకు మమ్ము,
చిన్నపేరుతో పిలువ చిన్నబోకు, తప్పులెన్నబోకు,
సర్వమునీవని సర్వేష నీవని
నమ్మి వస్తిమి కడతేర్చవయ్య గోవిందా!
మేము నోచిన మా నోము పండుచుండ.

భావం: పశువులను అడవిలోనికి తీసుకెళ్లి వాటిని మేపి మా పోషణ చేసుకొను గోపకులములో పుట్టిన వారము. కృష్ణుడు మాతో పెరగటమే మేము చేసుకొన్న పుణ్యము నీతో సంబంధము పోగొట్టుకోజాలము. ఓ గోవిందా అని స్వామియని ప్రేమతో నిన్న చిన్నచిన్న పేర్లతో పిలుస్తున్నందుకు మాపై కోపగించుకోకు. లోక మర్యాద తెలియని పిల్లలము. పరయను వాయిద్యమును మాకు ఇమ్ము అనుచు గోపికలు కృష్ణున్ని అడుగుతున్నారు.

ఫలం: అరిషడ్వర్గాలు నశించడం ❒



బాలయ్యసార్ చాలా హార్డ్ వర్కర్

జైసింహా చిత్రంలో నా పాత్ర కోసం సుమారు 100 మంది అమ్మాయిలను చూశారు.. కానీ ఎవరూ నచ్చలేదు. చిత్ర నిర్మాత సి.కల్యాణ్, దర్శకుడు కెఎస్ రవికుమార్ వద్దకు నా ఫొటోలు చేరాయి.. దీంతో నాకు వాళ్లు ఫోన్ చేశారు. ఆ తర్వాత ఈచిత్ర కథను, అందులో నా పాత్ర గురించి చెప్పారు. ఈసినిమా కథ నాకు బాగా నచ్చింది.. వెంటనే, నటిస్తానని చెప్పాను. 2017లో నాకు దక్కిన అదృష్టం ఇది.. అని నటి నటాషా దోషి తెలిపారు. నందమూరి బాలకృష్ణ నటించిన జైసింహాలో ఆమె కీలకపాత్ర పోషించారు.. ఈసందర్భగా పలు విషయాలను వెల్లడించారామె.. పుట్టింది పెరిగింది ముంబైలో .. అమ్మ మలయాళీ, నాన్న గుజరాతి, నేను వైద్యవిద్య అభ్యసించాను.. ప్రస్తుతం ముంబైలోనే నివాసం.. నేను డెంటిస్ట్ని, అందుకే, నేను డాక్టర్ నటాషా దోషి..ఇక తెలుగు సినీరంగంలో నా రంగప్రవేవ: గురించి చెప్పాలంటే. జైసింహాలో బాలయ్యసార్తో ఈసినిమాలో నాకు నటించే అవకాశం దానంతట అదే వచ్చింది.. అంకిత భావంతో పనిచేసేచిత్రం యూనిట్తో కలిసి పనిచేయటం చాలా సంతోషాన్ని ఇచ్చింది.. ముఖ్యంగా బాలయ్యసార గురించి చెప్పాలంటే.. బుక ఆఫ్ నాలెడ్జ్ . చాలా తెలివిగల వ్యక్తి తన తండ్రిని ఎంతో గౌరవించే వ్యక్తి ఆయన. సెట్సలోఖాళీ సమయంలో ఎన్టీఆర్గారిసినిమాను తన ఐ ప్యాడ్లో చూపించ వారు..నిజం చెప్పాలంటే బాలయ్యసార్ చాలా హార్డ్ వర్క్ చేస్తారు.. ఆయన సూపర్స్టార్ జైసింహ. సినిమా చూసిన తర్వాత బాలయ్యసార్పై ప్రేక్షకులకు, అభిమానులకు ఉన్న అభిమానం మరింత పెరుగుతుంది..అని చెప్పారామె..

'గాయత్రి' లో కీలకపాత్ర

డాక్టర్ ఎం.మోహన్ బాబు ప్రధానపాత్రలో నటిస్తున్నచిత్రం గాయత్రి.. మదన్ దర్శకత్వం వహిస్తున్న ఈచిత్రం ఫిబ్రవరి 9 విడుదల కానుంది.. కాగా చిత్ర బృందం ప్రధాన తారాగణం పరిచయ పోస్టర్లు ఒక దాని తర్వాత ఒకటి విడుదల చేస్తున్నారు. క్రిస్మస్కు విడుదల చేసిన మోహన్బాబు ఇంఎటన్స్ లుక్కు విశేషస్పందన వచ్చింది..గాయత్రిలో విష్ణు మంచు ఓ పవర్ఫుల్ పాత్రలో నటిస్తున్నారు.. శ్రియ ఆయన సరసన నటిస్తోంది.. కొత్త సంవత్సరం నాడు విష్ణు , శ్రియలు ఆదర్శ దంపతులుగా కన్పించే పోస్టర్కు కూడ మంచి స్పందన వచ్చింది.. తాజాగా చిత్రంలో కీలకపాత్ర పోషిస్తున్న నిఖిల విమల్ పోస్టర్నువిడుదల చేశారు.. నేను ఈ రోజు ఈస్థాయిలో ఉన్నానంటే దానికి కారణం.. మా నాన్న అని పోస్టర్పై ఉన్న కాప్షన్ బట్టి ఆమెది కథలో ప్రాధాన్యత ఉన్న పాత్ర అని తెలుస్తోంది.. బ్రహ్మానందం , అనసూయ చిత్రంలో ఇతర ముఖ్యపాత్రల్లో కన్పించనున్నారు. ఫిబ్రవరి 9న మన ముందుకు రాబోతున్న గాయత్రీ చిత్రాన్ని డాక్టర్ ఎం. మోహన్బాబు తన ప్రతిష్టాత్మక బ్యానర్ లక్ష్మీప్రసన్న పిక్చర్స్ పై నిర్మించగా, అరియానా, వినియానా , విద్యా నిర్వాణ సమర్పిస్తున్నారు.





ఇంతలో ఎన్నెన్ని వింతలో.. ట్రైలర్



నందు హీరోగా నటిస్తున్న చిత్రం ఇంతలో ఎన్నెన్ని వింతలో.. హరిహర చలనచిత్ర సంస్థ ఈసినిమాను నిర్మిస్తోంది.. ఎస్.శ్రీకాంత్రెడ్డి ఇప్పిలి రామమోహనరావు నిర్మాతలు.. వరప్రసాద్ వరికూటి దర్శకత్వం వహిస్తున్నారు.. నందు హీరోగా సౌమ్య వేణుగోపాల్ నాయికగా పూజ రామచంద్రన్ కీలకపాత్రలో వస్తున్నఈచిత్రం ఇంతలో ఎన్నెన్ని వింతలో.. థియేట్రికల్ ట్రైలర్ను టాలీవుడ్ టాప్ డైరెక్టర్ వివి వినాయక్ తన మూవీ ఇంటెలిజెంట్ క్లైమాక్స్లో బిజీ షూటింగ్ జరుగుతున్నా ఆ సెట్లో ఈచిత్రం థియేట్రికల్ ట్రైలర్ను విడుదల చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. నేను సాయి ధరమ్ మూవీ ఇంటిలిజెంట్ క్లైమాక్స్ షూట్లో బిజీగా ఉన్నా ఈ మూవీ కి టైమ్ ఇవ్వటానికి ముఖ్యకారణం ఈ చిత్ర దర్శకుడు తన శిష్యుడు వరప్రసాద్ దర్శకుడిగా మారి ఓ చిత్రం చేస్తున్నాడని తెలిసినపుడు చాలా హ్యాపీగా ఫీలయ్యాయని అన్నారు.. నిర్మాత ఇప్పిలి రామమోహనరావు మాట్లాడుతూ, మా ఇంతలో ఎన్నెన్ని వింతలో చిత్రం థియేట్రికల్ ట్రైలర్ను వినాయక్గారు విడుదల చేయటం చాలా సంతోషంగా ఉందన్నారు.

శీనుగాడి ప్రేమ..

శ్రీనువాసరావు, ప్రణవి, చాందిని హీరో హీరోయిన్లుగా ఆర్కెడి దర్శకత్వంలో సుష్మా ఎంటర్టైన్మెంట్ మీడియా పతాకంపై ధరిమిశెట్టి సత్యేశ్వరి నిర్మిస్తున్న చిత్రం శీనుగాడి ప్రేమ సిన్సియర్రా మామా.. అనేది ఉపశీర్షిక.. ప్రస్తుతం రీ కికార్డింగ్ పూర్తిచేసుకుంది.. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసి త్వరలో విడుదల చేయటానికి సన్నాహాలుచేస్తున్నారు.. నిర్మాత మాట్లాడుతూ, సంగీత దర్శకుడురమణ కథకు అనుగుణంగా చక్కగా బ్యాక్గ్రౌండ్ మ్యూజిక్ అందించారన్నారు.. అనుకున్నదానికంటే బాగా వచ్చిందని, లవ్, సెంటిమెంట్, యాక్షన్,కామెడీ కలిసిఉన్న ఈచిత్రం అన్నివర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుని విజయం సాధిస్తుందని నమ్మకం ఉందన్నారు..



సంక్రాంతికే గృహాప్రవేశం

హను రాఘవపూడి డెబ్యూ మూవీ అందాల రాక్షసితోపరిచయమైన లావణ్య త్రిపాటి హైదరాబాద్లో తన సొంతింటి కల నెరవేర్చుకుంది.. షూటింగ్ కోసం హైదరాబాద్లో ఉన్నప్పుడల్లా ఒక ఫైవ్స్టార్ హోటల్రూంలో ఉండటం అలవాటు చేసుకున్న లావణ్య తనకు అవకాశాలు, ఫ్యూచర్ ఇక్కడే అని ఫిక్స్ అయిపోవటంతో స్వంతంగా తనకూ ఒక ఇల్లు ఉండాలి అనేకోరికను ఇటీవలే తీర్చేసుకుంది.. ఇపుడు తనకేఇల్లు ఉండటం వల్ల ఫుల్ హ్యాపీగా ఉందట.. సంక్రాంతికి గృహప్రవేశం చేసేందుకు ఏర్పాటు్లు చేసుకుంటున్న అమ్మడు ఇండస్ట్రీలో తనకుబాగా దగ్గరైన వాళ్లను ఆహ్వానించబోతోందట.. ప్రస్తుతం వివి వినాయక్, సాయిధరమ్తేజ్ కాంబో సినిమా ఇంటెలిజెంట్ సినిమాపై చాలా నమ్మకం పెట్టుకుంది..





టిసిఎస్ నికరలాభం రూ.6531 కోట్లు

మార్కెట్ నిపుణుల అంచనాలే నిజమయ్యాయి

ముంబై, జనవరి 11: టెక్నాలజీ దిగ్గజం టిసిఎస్ డిసెంబరు త్రైమాసికంలో రూ.6531 కోట్ల నికర లాభాన్ని నమోదుచేసింది. మూడోత్రైమాసికంలో ఐటిరంగంలోని భారీకంపెనీల ఫలితాలతోనే ఇన్వెస్టర్లు ఈ రంగంలో ట్రేడింగ్‌పై అంచనాలు వేసుకుంటారు. ఇందుకు అనుగుణంగానే టిసిఎస్ రాబడులు, లాభాలగణాంకాలు మార్కెట్‌అంచనాలకు అనుగుణంగానే వెలువడ్డాయి. గురువారం మార్కెట్లు ముగిసిన తర్వాత కంపెనీ తన ఆర్థికఫలితాలను వెల్లడించింది. సెప్టెంబరు త్రైమాసికంలో 6446 కోట్లుగా ఉన్న నికరలాభాలు డిసెంబరులో స్వల్పంగా పెరిగాయి. అలాగే కార్యకలాపాలద్వారా వచ్చిన రాబడులు రూ.30,904కోట్లకుపెరిగాయి. అంతకు ముందుత్రైమాసికంలో 30,541 కోట్లుగా ఉన్నట్లు అంచనా. ముంబయి కేంద్రంగా ఉన్న కంపెనీ మార్కెట్ నిపుణుల అంచనాలప్రకారం 6518 కోట్లు సాధిస్తుందని అంచనావేసారు. సిఇఒ రాజేష్ గోపీనాథన్ మాట్లాడుతూ 2017లో మంచి ఫలితాలు సాధించామని, శక్తివంతమైన పనితీరు డిసెంబరు త్రైమాసికంలో నమోదయిందని అన్నారు. క్లయింట్ల వృద్ధి, పరిశ్రమ రక్షణావృతచర్యలు పరిశ్రమరంగానికి డిమాండ్‌రావడం కూడా కొంత కలిసొచ్చిందని అన్నారు. ముందున్న కాలంలో కూడా పటిష్టమైన



వృద్ధిని సాధించగలమని వెల్లడించారు. డాలర్ల కరెన్సీలో చూస్తే టిసిఎస్ 4.787 మిఇయన్ డాలర్ల రాబడులుసాధించింది. త్రైమాసికంవారీగాచూస్తే ఒకటిశాతం, వార్షికవృద్ధి ప్రాతిపదికన చూస్తే తొమ్మిది శాతం వృద్ధిని నమోదుచేసింది.నిర్వహణ మార్జిన్ కూడా 0.1శాతం పెరిగి త్రైమాసికం వారీగాచూస్తే 25.2శాతం పెరిగింది. సాధారణంగా కంపెనీలకు మూడో త్రైమాసికం మంద గమనంతోనేఉంటుంది. అమె రికా,యూరోప్ దేశాలవంటి కీలక మార్కెట్లలో ఎక్కువ సెలవులు కారణంగా కంపెనీ కొత్తకాంట్రాక్టులకు ఎక్కువ పోటీపడాల్సి ఉంటుంది. అంతేకాకుండా పోటీసంస్థలను తట్టుకుంటూ ముందుకు రావాల్సి ఉంటుంది. మూడో త్రైమాసికంలో కంపెనీ ఉద్యోగులు 3,90,980మంది ఉన్నట్లు తెలిపింది. ఈ త్రైమాసికంలో స్థూలంగా 12,534మంది చేరగా నికరంగా 1667మంది ఉన్నట్లు వెల్లడించింది. లాభాలు పెరగడంతో ఐటి సంస్థ ప్రతి వాటాకు ఏడు రూపాయలు డివిడెండ్‌ను ప్రకటించింది. డిజిటల్ రంగంలో కంపెనీ 50 మిలియన్ డాలర్ల డీల్‌పై సంతకం చేసిందని టిసిఎస్ సిఇఒ వెల్లడించారు. దీనితో డిజిటల్‌రంగంలో మరింత వృద్ధిని సాధిస్తామని, రిటైల్‌రంగంలో మరింత డిమాండ్ ఉన్నదని ఆయన అన్నారు. సహజంగానే మూడోత్రైమాసికం మందగమనంతో ఉంటుందని, అయినప్పటికీ శక్తివంతమైన పనితీరు చూపించినట్లు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎన్.గణపతి సుబ్రహ్మణియన్ వెల్లడించారు. టిసిఎస్ డిజిటల్ రాబడులు 40 శాతం ఏటికేడాదిచొప్పున పెరిగాయి. మొత్తం కంపెనీ రాబడుల్లో 22.1శాతం ఈవాటాయే ఉంది. ఈత్రైమాసికంలో కంపెనీనుంచి ఉద్యోగు లు వీడివెళ్లిన సంఖ్య 0.2శాతంగా ఉంది. క్రమానుగతంగాచూస్తే 11.1శాతం అని కంపెనీ వెల్లడించింది. టిసిఎస్ షేర్లు బిఎస్‌ఇలో 0.67శాతం దిగువన ముగిసాయి. ఒక్కొక్క వాటా రూ.2788గా ట్రేడింగ్ జరిగింది. కంపెనీ తర్వాత ఇన్ఫోసిస్ ఫలితాలపై కూడా ఇన్వెస్టర్లు, ట్రేడర్లు ఐటి రంగ వాటాలపై దృష్టి పెడతారు. మార్కెట్ సమయాలు ముగిసిన తర్వాత మాత్రమే ఈ మెగా కంపెనీలు ఫలితాలను వెలువరిస్తాయి. అనుకోకుండా వీటిషేర్లుస్వల్పంగాహెచ్చుతగ్గులకు లోనవుతుంటాయి.

ఎయిర్‌టెల్‌కు ఇకెవైసి అనుమతి

న్యూఢిల్లీ, జనవరి 11: టెలికాం దిగ్గజం భారతీ ఎయిర్‌టెల్‌కు యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా (యుఐడిఎఐ) ఊరట కల్పించింది. టెలికాం సబ్‌స్క్రైబర్లకు ఆధార్ ఆధారిత ఇ-కెవైసి వెరిఫికేషన్ మార్చి 31వరకు చేపట్టుకోవచ్చని పేర్కొంది. కానీ భారతీబ్యాంకింగ్‌సంస్థ ఎయిర్‌టెల్ పేమెంట్స్ బ్యాంకుపై విధించిన ఇకెవైసి లైసెన్స్ రద్దు ఆర్డర్‌ను మాత్రం యుఐడిఎఐ ఉపసంహరించుకొన్నట్లు సంబంధితవర్గాలుచెప్పాయి. 2018 మార్చి 31 వరకు ఆధార్ ఆధారిత ఇకెవైసి వెరిఫికేషన్‌ను భారతీ ఎయిర్‌టెల్ చేపట్టేందుకు యుఐడిఎఐ అనుమతి ఇచ్చిందని తాము నిర్ధారిస్తున్నట్లు భారతీ ఎయిర్‌టెల్ అధికార ప్రతినిధి చెప్పారు. అథారిటీ నిర్దేశించిన మార్గదర్శకాలను తాము పాటించనున్నట్లు పేర్కొన్నారు. అయితే పేమెంట్స్ బ్యాంకింగ్ సంస్థపై యుఐడిఎఐ జారీచేసిన ఆదేశాలపై స్పందించడానికి మాత్రం భారతీ ఎయిర్‌టెల్ ప్రతినిధితిరస్కరించారు. ప్రస్తుతమైతే ఎయిర్‌టెల్ పేమెంట్ బ్యాంకింగ్ విషయంలో స్టేటస్ క్వో అమలు చేస్తున్నట్లు ఒక వ్యక్తి చెప్పారు. కస్టమర్ల ఆధార్ ఆధారిత ఇకెవైసి వెరిఫికేషన్‌ను చేపట్టకుండా భారతీఎయిర్‌టెల్, ఎయిర్‌టెల్ పేమెంట్ బ్యాంకుపై యుఐడిఎఐ గతేడాది డిసెంబరులో నిషేధం విధించిన సంగతితెలిసిందే. ఆధార్ ఇకెవైసి ద్వారా సిమ్ వెరిఫికేషన్ ప్రక్రియ చేపడుతూ, కస్టమర్లకు తెలియకుండా పేమెంట్ బ్యాంకు అకౌంట్లు తెరుస్తున్నట్లు యుఐడిఎఐ విచారణలో వెల్లడైది. ఆ అకౌంట్లను ప్రభుత్వం నుంచి వచ్చే సబ్సిడీలకు లింక్ చేసినట్లు కూడా తెలిసింది. దీంతో కస్టమర్లు లింక్ చేసిన అకౌంట్లకు ప్రభుత్వం నుంచి వచ్చే సబ్సిడీలకు లింక్ చేసినట్లు కూడా తెలిసింది. దీంతో కస్టమర్లు లింక్ చేసిన అకౌంట్లకు కాకుండా, ఎయిర్‌టెల్ బ్యాంకు అకౌంట్లలోకి గ్యాస్ సబ్సిడీ



వెల్లుతున్నట్లు వెల్లడైంది. ఇలా కస్టమర్లకు తెలియకుండా రూ.167కోట్ల ఎల్‌పిజి సబ్సిడీలను తన ఖాతాల్లోకి మరలుచుకున్నట్లు తెలిసింది. ఈ విషయంలో ఎయిర్‌టెల్ పేమెంట్ బ్యాంకుకు రూ.2.5 కోట్ల జరిమానా విధించి, వెరిఫికేషన్ ప్రక్రియ చేపట్టకుండా నిషేధం విధించింది. అనంతరం భారతీ ఎయిర్‌టెల్‌కు జనవరి 10 వరకు అనుమతి ఇచ్చినప్పటికీ, ప్రస్తుతం ఈ అనుమతిని 2018 మార్చి 31 వరకు ఇవ్వనున్నట్లు పేర్కొంది.

లాభాలు / నష్టాలు

రూ.లలో రూ.లలో

కంపెనీ పేరు	ప్రస్తుత ధర రూ.లలో	మార్పు శాతం
జిందాల్‌స్టీల్	267.50	1.96
భారతీఎయిర్‌టెల్	514.75	1.66
మదర్‌సన్‌సుమి	385.55	1.62
టెక్‌మహీంద్రా	549.65	1.56
హాత్‌వే	40.40	3.46
గ్లెన్‌మార్క్	624.65	1.48
నాట్కోఫార్మా	1022.05	3.14
టాటాపవర్	99.55	1.27
ప్రెస్టీజ్	343.40	2.74
ఇన్ఫోసిస్	1075.60	2.28
డిసిబిబ్యాంకు	202.10	0.97

మార్కెట్ నష్టాలు (బిఎస్‌ఇ)

జెఅండ్‌కెబ్యాంకు	79.25	-1.92
విప్రో	321.05	-1.53
టిసిఎస్	2788.40	-0.67
బాటాఇండియా	749.25	-0.64
అంబుజాసిమెంట్స్	272.25	-1.38
టైటాన్	907.45	-1.15
ఎసిసి	1801.30	-0.59
ఇన్‌ఫ్రాటెల్	367.90	-0.61
ఆర్‌టిఎన్‌పవర్	7.04	-1.54
అశోక్‌లేలాండ్	127.05	-0.70
ఎంసిఎక్స్	934.70	-0.76

వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

(రూ. కిలోకు)		(Rs. Per Kg)
ఫామ్‌గేట్	(Farmgate)	88
డ్రెస్డ్	(Dressed)	110
విత్ స్కిన్	(with skin)	160
స్కిన్‌లెస్	(Skinless)	182

గుడ్ల ధరలు

Ph:040-23234068

నెక్ రేట్లు (12 - 1 - 2018) NECC RATES

వందకు, రూ.లలో	Rs.per 100 eggs	
హైదరాబాద్	402	Hyderabad
(రిటైల్ ధర రూ.4.60)		(Retail Price Rs.4.60)
విజయవాడ	400	Vijayawada
గోదావరి	400	Godavari
విశాఖపట్నం	400	Visakha
వరంగల్	404	Warangal
చిత్తూరు	398	Chittoor
చెన్నై	405	Chennai
ముంబయి	444	Mumbai
న్యూఢిల్లీ	443	New Delhi
కోల్‌కతా	440	Kolkata
బెంగళూరు	405	Bangalore
నమక్కల్	395	Namakkal

బులియన్ ధరలు

	11 న ముగింపు	క్రితం ముగింపు
ఢిల్లీ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	30090	30010
22 క్యారెట్లు (10గ్రా)99.5	28210	28130
వెండి .999 (కేజి)	42051	42029
ముంబయి		
24 క్యారెట్లు (10గ్రా)99.9	30070	30000
22 క్యారెట్లు (10గ్రా)99.5	28190	28120
వెండి .999 (కేజి)	42045	42022
చెన్నయ్		
24 క్యారెట్లు10(గ్రా)	30090	30020
22 క్యారెట్లు	28210	28140
వెండి బార్ (కేజి)	42066	42031
హైదరాబాద్		
24 క్యారెట్లు (10గ్రా)	30010	30050
22 క్యారెట్లు (10గ్రా)	28220	28170
వెండి (కేజి)	42074	42056
విజయవాడ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	30090	30020
22 క్యారెట్లు (10గ్రా)99.5	28210	28140
వెండి .999 (కేజి)	42051	42029
విశాఖపట్నం		
24 క్యారెట్లు10(గ్రా)	30090	30020
22 క్యారెట్లు	28210	28140
వెండి బార్ (కేజి)	42059	42029

ఆధార్‌ను అప్రతిష్టపాలు చేసేందుకే కుట్ర

మాజీ ఛైర్మన్ నందన్‌నీలేకని

బెంగళూరు, జనవరి 11: ఆధార్ డేటా హ్యాకింగ్‌పై యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా (యుఐడిఎఐ) మాజీ ఛైర్మన్ నందన్ నీలేకని ఎట్టకేలకు స్పందించారు. ఆధార్‌ను అప్రతిష్ట పాలు చేసేందుకే ఆధార్‌పై కావాలనే బురద చల్లుతున్నారని మండిపడ్డారు. ఆధార్‌ను దుర్వినియోగ పరిచేందుకు కల్పిత ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇన్ఫోసిస్ సైన్స్ ఫౌండేషన్ అవార్డ్ కార్యక్రమం సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ట్రిబ్యూన్ కేసులో దాఖలు చేసిన ఎఫ్ఐఆర్ గురించి ప్రస్తావిస్తూ ఆధార్‌పై నిర్మాణాత్మక దృష్టిలేకుండా, ప్రతికూల అభిప్రాయాలతో ఉంటే, చర్యలు కూడా ప్రతికూలంగానే ఉంటాయన్నారు. అందువల్ల ప్రజలు నిర్మాణాత్మక అభిప్రాయాన్ని ఉంటే, చర్యలు కూడా ప్రతికూలంగానే ఉంటాయన్నారు. అందువల్ల ప్రజలు నిర్మాణాత్మక అభిప్రాయాన్ని కలిగి ఉండటం మంచిదని పేర్కొన్నారు. మరోవైపు యుఐడిఎఐ తాజా విధానాన్ని నందన్ నీలేకని స్వాగతించారు. ఈ వ్యవహారాంలో ఆధార్ సంస్థ కీలక ప్రకటన చేసిందని ప్రశంసించారు. ఇక ప్రతి వారు తమ వర్చువల్ ఐడి క్రియేట్ చేసుకోవచ్చని, ఇది చాలా ముఖ్యమైన ఫీచర్లను అందిస్తోందని చెప్పారు. దీంతో ఆధార్ నంబర్‌ను వెల్లడి చేయాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. అలాగే ఇతర ఏజెన్సీలు ఆధార్ నంబర్లను సేకరించే ఛాన్స్ ఉండదని తెలిపారు. అటు సుప్రీంకోర్టు ఆధార్‌ను గుర్తిస్తుందనే నమ్మకం తనకుందనే విశ్వాసాన్ని వ్యక్తంచేశారు. కాగా ఆధార్ వివరాలపై దేశవ్యాప్తంగా ఆందోళనలు తీవ్రమవుతున్న నేపథ్యంలో యూనిక్ ఐడెంటిటీ అథారిటీ ఆఫ్ ఇండియా యుఐడిఎఐ



చర్యలు చేపట్టింది. వర్చువల్ ఐడి, పరిమిత కెవైసి కోడ్ అనే రెండంచెల వ్యవస్థను ప్రవేశపెట్టనుంది. తాత్కాలిక వర్చువల్ ఐడీని జాతీ చేసే విధానాన్ని ఇప్పటికే అభివృద్ధి చేస్తోంది. మార్చి ఒకటినుంచి ఇది పూర్తిస్థాయి అమల్లోకి రానుంది.

లాంబోర్గిని నుంచి 'ఊరుస్' ఎస్‌యువి

హైదరాబాద్, జనవరి 11: ఎంతో కాలంగా వేచి చూస్తున్న ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన ఎస్‌యువి భారత్‌లో లాంచ్ అయింది. ఊరుస్ పేరుతో ఈ ఎస్‌యువిని ఇటాలియన్ లగ్జరీ కార్ల తయారీ సంస్థ లంబోర్ఘిని విడుదల చేసింది. దీని ధర ఎక్స్‌ షోరూం, భారత్‌లో రూ.3కోట్లుగా నిర్ణయించింది. కంపెనీచరిత్రలో ఇది రెండో ఎస్‌యువి కావడం విశేషం. ఎల్ఎం002 తర్వాత కంపెనీ ఉత్పత్తి చేసిన ఎస్‌యువీ ఇదే. కొన్ని నెలల క్రితమే ఈ కారును గ్లోబల్‌గా లంబోర్ఘిని లాంచ్‌చేసింది. ఈ లాంచింగ్‌తో భారత్ పోర్ట్ పోలియోలో ఆవెంటోర్, హురాకాన్ వంటి సూపర్‌కార్ల సరసన



ఇది కూడా వచ్చి చేరింది. 3500 వాహనాల వార్షిక ఉత్పత్తితో, ప్రపంచవ్యాప్తంగా అమ్మకాల్లో మంచి వాల్యుమ్‌ను ఊరుస్ అందిస్తుందని చీఫ్ ఎగ్జిక్యూటివ్ స్టెఫానో డొమెనికల్ అన్నారు. భవిష్యత్తు వృద్ధిలో భారత్ కూడా ఓ వ్యూహాత్మకమైన మార్కెట్ అని లంబోర్ఘిని ఇండియా అధినేత శరత్ అగర్వాల్ చెప్పారు. ప్రపంచంలోని తొలి కొన్ని మార్కెట్లలో భారత్ కూడా ఒకటని పేర్కొన్నారు. ఇది కేవలం ప్రాక్టికల్ ఎస్‌యువి మాత్రమే కాదని, మెరుగైన ప్రదర్శనను ఇది కనబర్చనున్నట్లు లంబోర్ఘిని చెప్పింది. ఊరుస్ 4ల లీటర్ ట్విన్-టర్బో వీ8 ఇంజిన్‌ను కలిగి ఉంది. ఇది అత్యధికంగా 650హెచ్‌పి, 850ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. 3.6 సెకన్లలో 0. నుంచి 100 కెఎంపిహెచ్‌ను, 12.8సెకన్లలో 200 కెఎంపిహెచ్‌ను చేరుకోగలదు. ఊరుస్ టాప్ స్పీడ్ 305 కెఎంపిహెచ్. దీని వీ8 ఇంజిన్ 8స్పీడ్ టర్క్ కన్వర్టర్‌తో కలిసి రూపొందింది. ఈ ఇంజిన్ దాని విభాగంలో అత్యంత శక్తివంతమైనది, ఊరుస్‌ని దాని విభాగంలో అత్యంత శక్తివంతమైన ఎస్‌యువిగా చేస్తుందని తెలుస్తోంది. కేవలం ఊరుస్ కోసమే స్పెషల్ టైర్లను లంబోర్ఘిని అభివృద్ధి చేసింది.

23ఏళ్ల తర్వాత రూపాయినోటు

చెన్నై, జనవరి 11: 23 సంవత్సరాల తర్వాత తమిళనాడులోకొత్తగా ఒక రూపాయి కరెన్సీ నోటు చలామణిలోకి వచ్చింది. గత ఏడాది నవంబర్‌లో చేపట్టిన కరెన్సీ నోట్ల రద్దు తరువాత కొత్తగా రూ.2వేలు, రూ.500, రూ.200, రూ.50, రూ.10ల కొత్త కరెన్సీ నోట్లు చలామణిలోకి వచ్చాయి. ఈ నోట్లు అన్నీ కొత్త రూపాల్లో పలు రంగుల్లో ముద్రితమయ్యాయి. రూ.10నోటుల, దీనిపైబడి విలువ కలిగిన నోట్లను రిజర్వుబ్యాంకు అచ్చు వేస్తుంది. ఈ కరెన్సీపై రిజర్వుబ్యాంకు గవర్నర్ సంతకం ఉంటుంది. కానీ రూపాయి నోటును మాత్రం భారత ప్రభుత్వమే స్వయంగా విడుదల చేస్తుంది. ఇందులో కేంద్ర ప్రభుత్వ ఆర్థికశాఖ కార్యదర్శి సంతకం ఉంటుంది. ఈ క్రమంలో కొత్తగా విడుదల చేసిన రూపాయి



నోటుపై కేంద్ర ప్రభుత్వ ఆర్థిక శాక కార్యదర్శి సంతకం ముద్రితమై ఉంటుంది. ఈ నోటు వెనుక భాగంలో కరెన్సీ ముద్రించిన సంవత్సరం ఉంటుంది. ఈ రూపాయి నోటు అచ్చువేయడం 1994లో నిలిపివేశారు. తిరిగి 23ఏళ్ల తరువాత మళ్లీ రూపాయి నోట్లు చలామణిలోకి వచ్చాయి.

17 నెలల గరిష్టానికి రిటైల్ ద్రవ్యోల్బణం

న్యూఢిల్లీ, జనవరి 11: భారత్ రిటైల్‌ద్రవ్యోల్బణం డిసెంబరునెలలో 17 నెలల గరిష్టానికి చేరుతుందని ఆర్థికవేత్తల సర్వే అభిప్రాయాలు వెల్లడి వుతున్నాయి. దీనివల్ల రిజర్వుబ్యాంకు మరింతగా తన పాలసీరేట్లను కొనసాగిస్తుందని అఈంచనా. నవంబరునెలలో 15నెలల గరిష్టానికి చేరిన ద్రవ్యోల్బణం 4.88శాతంగా నిలతిచింది. ద్రవ్యోల్బణం 5.10శాతానికి పెరిగే అవకాశం ఉందని ఆర్థికవేత్తలు వెల్లడించారు. 2016 జూలై తర్వాత ఇదే గరిష్టస్థాయిలో పెరుగుదల అని సుమారు 40 మంది ఆర్థికవేత్తలు తమతమ అభిప్రాయాలు వెల్లడించారు. శుక్రవారం ద్రవ్యోల్బణ గణాంకాలు వెల్లడి అవుతాయి. డిసెంబరునెలలో ధరలు పెరగడం వల్లనే ద్రవ్యోల్బణం పెరుగుతున్నదని అంచనా. ఆహార ఉత్పత్తులు, ప్రభుత్వ ఉద్యోగులకు ఎక్కువ చెల్లింపులు వంటివి కీలకం అవుతున్నాయి. డిసెంబరులో ఆర్‌బిఐ నిర్వహించిన సమీక్షలో వడ్డీరేట్లను తటస్థంగానే కొనసాగించింది. ఆరునెలలపాటు మార్చినెలలో ఆర్‌బిఐ స్వల్పంగా తన ద్రవ్యోల్బణ అంచనాలను పెంచింది. ఇప్పటికే నాలుగుశాతం అధజగమించింది. మధ్యంతర లక్ష్యంగా 4.3నుంచి 4.7శాతంగా ఉంటుంది. ఆహార ఉత్పత్తుల్లో పెరుగుదల కారణమే ఇటీవల ద్రవ్యోల్బణం పెరుగుదల




లకు కారణం అయిందని ఐసిఐసిఐ సెక్యూరిటీస్ పిడి అభిషేక్ ఉపాధ్యాయ్ వెల్లడించారు. కూరగాయల ధరలు గతనెలలో స్వల్పంగా తగ్గాయి.గత ఏడాది జూలైనెలలోప్రభుత్వ ఉద్యోగుల వేతనాలే ద్రవ్యోల్బణాన్ని పెంచాయి. పేరివిజన్ వల్ల ప్రభావం డిసెంబరునెలకు వస్తున్నదని అంచనా. కేర్‌రేటింగ్స్ ముఖ్య ఆర్థికవేత్త మదన్ సబ్నవిస్ మాట్లాడుతూ వినియోగరంగ ద్రవ్యోల్బణంపై ఒత్తిడి ఉందని, రానున్న కాలంలో కూడా కొనసాగుతుందని అన్నారు. టోకుధరల సూచి ద్రవ్యోల్బణం కూడా స్వల్పంగా పెరుగుతుందని అంచనా. 3.93శాతం నుంచి నాలుగుశాతానికి పెరుగుతుందని ఆర్థికవేత్తలు వెల్లడించారు. ఇక పారిశ్రామిక ఉత్పత్తిసూచీ కూడా 4.4శాతం నవంబరులో నమోదయింది అక్టోబరులో నమోదయిన 2.2 శాతం నుంచి పెరిగింది. నవంబరు నెల ఎగుమతుల్లో వృద్ధి ఉన్నందున పారిశ్రామిక ఉత్పత్తి వృద్ధికి కొంత దోహదం చేస్తుందని ఐఎన్‌జి ఆర్థికవేత్త ప్రకాష్ సక్పాల్ అన్నారు.

కార్పొరేట్ ఫలితాలే మార్కెట్లకు దిక్సూచి

స్వల్పలాభాలకే సెన్సెక్స్, నిఫ్టీ పరిమితం

ముంబై,జనవరి 11: ఇన్వెస్టర్లు కార్పొరేట్‌త్రైమాసిక ఫలితాలపై సానుకూలదృక్పథంతో ట్రేడింగ్‌చేయడంతో బెంచ్‌మార్క్ సూచీలు అధికశాతం లాభాల్లోనే ముగిసాయి. వచ్చేనెలలో ప్రవేశపెడుతున్న కేంద్ర బడ్జెట్ కూడా ఇందుకు కొంత కారణం అయిందనే చెప్పాలి. ఎస్అండ్‌పి బిఎస్‌ఇ సెన్సెక్స్ 70.42 పాయింట్ల ఎగువన 34,503 పాయింట్లవద్ద స్థిరపడితే ఎన్ఎస్‌ఇ నిఫ్టీ 50సూచి 19 పాయింట్ల ఎగువన 10,651 పాయింట్లవద్ద ట్రేడింగ్‌ముగించింది. ఒకదశలో నిఫ్టీ ఆల్‌టైమ్ రికార్డు స్థాయి 10,664.60 పాయింట్ల వద్ద ముగిసింది. చివరకు 10,651.20వద్ద స్థిరపడింది. జనవరి 9వ తేదీ 10,637 పాయింట్లవద్ద రికార్డు నమోదుచేసింది. సెన్సెక్స్ ట్రేడింగ్ ప్రారంభంలో అప్రమత్తంగా ఉన్నా తదనంతరం 34,558.88 పాయింట్ల వరకూ ర్యాలీ తీసింది. చివరకు 34,503.49 పాయింట్ల వద్ద స్థిరపడింది. ఇక బిఎస్‌ఇ విభాగ సూచీలపరంగా రియాల్టీ సూచి 2శాతం, ఐటి 0.84శాతం, టెక్‌సూచి 0.73శాతం, ఎఫ్ఎంసిజి 0.39శాతం పెరిగాయి. ఇతరత్రా ఆయిల్ అండ్ గ్యాస్ సూచి 0.29శాతం దిగజారింది. వినియోగ రంగ ఉత్పత్తులు 0.26శాతం, మౌలిక వనరులు 0.19శాతం, కేపిటల్ గూడ్స్ 0.16శాతం పెరిగాయి. ఎన్సెక్స్‌లో టాప్ ఐదు సంస్థల లాభాల పరంగా ఇన్ఫోసిస్ 2.28శాతం, భారతి ఎయిర్‌టెల్ 1.66శాతం, కోటక్‌బ్యాంకు 1.61శాతం, హెచ్‌డిఎఫ్‌సి 0.99శాతం, ఏసియన్ పెయింట్స్ 0.97శాతం పెరిగాయి. ఇతర మేజర్ నష్టాలసంస్థల్లో ఇండస్ ఇండ్ బ్యాంకు 2.08శాతం, విప్రో 1.53శాతం, ఐసిఐసిఐబ్యాంకు 0.82శాతం, యాక్సిస్‌బ్యాంకు 0.86శాతం, హీరోమోటోకార్ప



0.7శాతం దెబ్బతిన్నాయి. ద్రవ్యోల్బణం పెరుగుదల హెచ్చరికలు కొంతమేర అప్రమత్తంచేసాయి. ఆర్థిక రంగషేర్లలో కొనుగోళ్లు మందగమనంతో సాగాయి. వార్తాసంస్థల అంచనాలప్రకారం డిసెంబరు రిటైల్ ద్రవ్యోల్బణం 17నెలల గరిష్టానికి చేరుతుందని అంచనావేయడం కొంత మార్కెట్లలో దడపుట్టించింది. ఇక ముడిచమురుధరలు మూడేళ్ల గరిష్టానికి చేరాయి. 13శాతం ర్యాలీతీసాయి. డిసెంబరునుంచి ఇదేతీరు కొనసాగుతోంది. అమెరికా ఉత్పత్తిలో తగ్గుదల, ముడిచమురు ఇండెంట్లు తగ్గడం కూడా ఇందుకుకారణం అయింది. రిలయన్స్ ఇండస్ట్రీస్ 0.2శాతం, భారత్‌పెట్రోలియం కార్ప్ 0.8శాతం, దిగజారాయి. ఐసిఐసిఐబ్యాంకు ఒకటిశాతం క్షీణించింది. యాక్సిస్‌బ్యాంకు 1.2శాతంతగ్గింది. ఐటి రంగ షేర్లు మాత్రం పుంజుకున్నాయి. ఇన్ఫోసిస్ ఒకటిశాతం పెరిగింది. కంపెనీ శుక్రవారం ఆర్థిక ఫలితాలు వెల్లడించనున్నది. ఆసియా మార్కెట్ల కొత్తసంవత్సర్యాలీ ఎంపికచేసినరంగాల్లో కొనసాగింది. అమెరికా పాలనా యంత్రాంగం వీసా పరిరక్షణ విధానం వాల్‌స్ట్రీట్‌ను కొంత దెబ్బతీసింది. అమెరికా బాండ్ల రాబడులు కూడా తగ్గాయి.చైనా కొనుగోళ్లను తగ్గిస్తుందన్న అంచనాలే ఇందుకుకీలకం. పదేళ్ల గరిష్టస్థాయినుంచి తగ్గాయి. జపాన్‌నిక్కి 0.6శాతం దిగజారింది. అమెరికా షేర్లు కొత్త సంవత్సర ర్యాలీకి బ్రేకులు పడ్డాయి. కెనడా డాలర్,మెక్సికన్ పెసోల మార్పిడి విలువలు తగ్గాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఉత్తర అమెరికా స్వేఛ్చా వాణిజ్య ఒప్పందాన్ని ఉపసంహరించుకునే వైఖరితో ఉండటంతో వీటిమార్పిడి విలువలు తగ్గాయి. డౌజోన్స్ పారిశ్రామిక సగటు 16.67పాయింట్లుగా ఉంది. ఎస్అండ్‌పి 500 3.06పాయింట్లు నష్టపోయింది. నాస్‌డాక్ కాంపోజిట్ 10.01 పాయింట్లు దిగజారింది.

గ్రీన్‌కార్డుపై కొత్త బిల్లుతో భారతీయులకు ఊరట

వాషింగ్టన్, జనవరి 11: అమెరికాలో భారతీయులు ఊరట కల్పించి కీలక పరిణామం చోటు చేసుకుంది. రిట్-ఆధారిత ఇమ్మిగ్రేషన్ వ్యవస్థను పునరుద్ధరించాలని, గ్రీన్ కార్డ్ వార్షిక కేటాయింపులను 45శాతానికి పెంచాలని కోరుతూ ఒక ప్రతిపాదనను అమెరికా ప్రతినిధులు సభలో ప్రవేశపెట్టారు. తాజా బిల్లు ప్రకారం ప్రస్తుతం కేటాయిస్తున్న గ్రీన్ కార్డుల సంఖ్య సంవత్సరానికి లక్ష 20వేల నుంచి ఒక లక్ష 75వేలకు పెరగనుంది. ఈ ప్రతిపాదనతో గ్రీన్ కార్డు కోసం వేచిచూస్తున్న 5 లక్షల మంది భారతీయులకు లబ్ది చేకూరుతుందని అంచనా. ఈ బిల్లు ప్రకారం గ్రీన్ కార్డుల కేటాయింపు సంవత్సరానికి 1,20,000 నుంచి 1,75,000లకు పెంచా



లని సభ్యులు ప్రతిపాదించారు. హెచ్1బి వీసాతో అమెరికాలో అడుగుపెడుతున్న భారత ఐటి ఇంజినీర్లు ఆ తర్వాత గ్రీన్‌కార్డు (శాశ్వత నివాస) హోదా పొందుతున్నారు. అయితే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గ్రీన్‌కార్డు కొనసాగింపుపై చేసిన ప్రకటన ఆందోళన రేకెత్తించింది. అయితే ఈ కొత్త బిల్లు చట్టంగా మారితే భారత ఐటి ఇంజినీర్లకు ప్రయోజనం చేకూరుతుందన్న విశ్లేషణ వినిపిస్తోంది. కాగా అమెరికాలో నివాస హోదా కల్పించే గ్రీన్‌కార్డులను సొంతం చేసుకునే వారిలో సంహ భాగంగా భారతీయులేనన్న విషయం తెలిసిందే. ట్రంప్ సర్కారు మద్దతుతో ప్రతినిధుల సభ ముందుకు చేరిన ఈ బిల్లు ఆమోదం పొంది, అధ్యక్షుడి సంతకం కూడా పూర్తయి చట్టంగా మారితే, ప్రస్తుతమున్న వైవిధ్య వీసా కార్యక్రమానికి చెక్ పడుతుందని భావిస్తున్నారు.

టెలికాం కంపెనీలకు ట్రాయ్ షాక్

న్యూఢిల్లీ, జనవరి 11: మొబైల్ టెర్మినేషన్ కాల్‌ఛార్జీలను భారీగా తగ్గించిన టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా టెల్కోలకు మరో షాకివ్వబోతుంది. ఇంటర్నేషనల్ టర్మినేషన్ ఛార్జీలను కూడా సగం తగ్గించబోతున్నట్లు తెలిసింది. ప్రస్తుతం నిమిషానికి 53పైసలుగా ఉన్న ఈ ఛార్జీలను 25 నుంచి 30 పైసలకు తగ్గించబోతున్నారని ఓ సీనియర్ అధికారి చెప్పారు. ఈ విషయంపై ట్రాయ్ నేడు ఓ ప్రకటన విడుదల చేయబోతున్నట్లు కూడా పేర్కొన్నారు. ఇంటర్నేషనల్ టర్మినేషన్ ఛార్జీలను ఓ టెలికాం ఆపరేటర్, కాల్ టర్మినేట్ చేసే సర్వీసు ప్రొవైడర్‌కు చెల్లిస్తారు. మొబైల్స్, ల్యాండ్‌లైన్ కాల్స్ అన్నింటికీ ఈ ఛార్జీలను చెల్లిస్తారు. ఈ ఛార్జీను ఇంటర్నేషనల్ ఆపరేటర్ తన చందాదారుల నుంచి రికవరీ చేసుకుంటారు. 2015 ఫిబ్రవరిలో ఇంటర్నేషనల్ టర్మినేషన్ ఛార్జీలను నిమిషానికి 40 పైసల నుంచి 53 పైసలకు ట్రాయ్ పెంచింది. అదే సమయంలో మొబైల్ టర్మినేషనల్ ఛార్జీలను మాత్రం నిమిషానికి 20



పైసల నుంచి 14 పైసలకు తగ్గించింది. ప్రస్తుతం మొబైల్ టర్మినేషన్ ఛార్జీలను మరింత కిందకి 6 పైసలకు తీసుకొస్తున్నట్లు 2017 సెప్టెంబరు 19న తెలిపింది. ఈ ఛార్జీలను జీరో చేయాలని యోచిస్తున్నట్లు ట్రాయ్ పేర్కొంది. అయితే 2017 సెప్టెంబరు 19న మాత్రం ఇంటర్నేషనల్ టర్మినేషన్ ఛార్జీల సమీక్షను తర్వాత చేపడతామని తెలిపింది. ఈ విషయంపై ప్రత్యేక నియంత్రణ అవసరమని అథారిటీ వెల్లడించింది. అయితే తాజాగా ట్రాయ్ తీసుకోబోతున్న ఈ నిర్ణయంపై ఇంటర్నేషనల్ టెలికాంసంస్థలు ఎటిఅండ్‌టి, వెరిజోన్ హర్షం వ్యక్తం చేస్తుండగా, దేశీయ టెలికాం ఆపరేటర్లు మాత్రం అసంతృప్తిగా ఉన్నారు. మరోసారి తమ రెవెన్యూలకుగండిపడబోతుందని టెల్కోలు ఆందోళనలు వ్యక్తం చేస్తున్నాయి.

ఇండియన్‌మనీడాట్‌కామ్‌కు 3 మిలియన్ డాలర్ల నిధులు

హైదరాబాద్, జనవరి 11: ఇండియన్‌మనీడాట్ కామ్ సంస్థ యుఎస్ ఆధారిత వెంచర్ క్యాపిటల్ ఫండ్ సంస్థ శ్రీ క్యాపిటల్ నుంచి 3 మిలియన్ డాలర్ల నిధులను సేకరించింది. ఇప్పుడు ఇన్వెస్టర్లైన హైదరాబాద్ ఏంజిల్స్, మరికొంత మంది కూడా ఇందులో భాగస్వాములయ్యారు. ఈ కంపెనీ ప్రతిరోజు 1,00,000 మందికి ఆర్థిక అవగాహనను కలిగించాలనే లక్ష్యంతో తన సామర్థ్యం పెంచుకోవడానికి ఈ నూతన పెట్టుబడిని వినియోగిస్తుంది. ప్రస్తుతం కంపెనీ ప్రతి రోజు 18,000 మందికి పైగా వినియోగదారులకు ఆర్థిక సలహాలను అందిస్తుంది. కంపెనీ సిఇఒ, ఫౌండర్ సిఎస్ సుదీర్ మాట్లాడుతూ కంపెనీ ఆరంభమైనప్పటి నుంచి సామాన్యులకు సైతం సులభమైన భాషలో అర్థమయ్యేలా ఆర్థికఅక్షరాస్యతపై అవగాహనను కల్పించడం ద్వారా వారు ఆర్థిక సాధికారికతను సాధించడంలో ఒక మార్గదర్శిగా పనిచేస్తుందన్నారు. శ్రీ క్యాపిటల్ మేనేజింగ్ పార్ట్‌నర్ శశిరెడ్డి మాట్లాడుతూ, భారతదేశంలోని లక్షలాది మంది వినియోగదారులకు ఈ నూతన డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో మనుగడ సాగించేందుకు, సుసంపన్నమయ్యేందుకు అవసరమయ్యే ఆర్థిక అక్షరాస్యతను అందించాలనే లక్ష్యంతో ఉన్నామన్నారు.

ఎయిర్‌ఏసియా పండగ ఆఫర్

న్యూఢిల్లీ, జనవరి 11: ప్రముఖ విమానయాన సంస్థ ఎయిర్‌ఏసియా కొత్త ఆఫర్‌ను ప్రకటించింది. ఆఫర్‌లో భాగంగా కొన్ని రూట్లకు టికెట్ ధరలు రూ.1600కంటే తక్కువగా ఉన్నాయి. అడ్వాన్స్ బుకింగ్స్‌కు మాత్రమే ఈ ధరలు వర్తిస్తాయని సంస్థ తెలిపింది. దేశీయ మార్కెట్లో ఉన్న పోటీ కారణంగా ఎయిర్ ఏసియా ఇండియా కొన్ని ప్రత్యేక రూట్లలో ఆఫర్లు ప్రకటించింది.



భువనేశ్వర్-కోల్‌కతా, కొచ్చి-బెంగళూరు, హైదరాబాద్-బెంగళూరు మధ్య టికెట్ ప్రారంభ ధర రూ.1599గా వెల్లడించింది. అలాగే పుణె-బెంగళూరు, భువనేశ్వర్-బెంగళూరు, భువనేశ్వర్-రాంచీ, రాంచీ-కోల్‌కతా, కోల్‌కతా-బగ్డోగ్రా, గోవా-బెంగళూరు, గువహటి-ఇంఫాల్‌లమధ్య ప్రయాణానికి టికెట్ ప్రారంభ ధర రూ.1899గా ఉంది. రాయితీ ధరలు 2018 మే 6వ తేదీవరకు ప్రయాణాలకు మాత్రమే వర్తిస్తాయి. అలాగే ఆన్‌లైన్ బుకింగ్స్‌కు మాత్రమే ఈ ఆఫర్ ఉంది. ఈఆఫర్ ద్వారా జనవరి 14 వరకు బుకింగ్స్ చేసుకోవచ్చు. కార్డులతో చెల్లింపులకు నాన్ రిఫండబుల్ ప్రాసెసింగ్ ఛార్జీలు ఉంటాయని ఎయిర్‌ఏసియా స్పష్టం చేసింది.

రూ.3500 కోట్ల బినామీ ఆస్తులు స్వాధీనం

న్యూఢిల్లీ, జనవరి 11: ఆదాయపు పన్నుశాఖ అధికారులు మొత్తం రూ.3,500 కోట్ల విలువైన బినామీ ఆస్తులను అటాచ్‌మెంట్ ఉత్తర్వులు జారీ చేసారు. వీటిలో భవనాలు, షాపులు, ఆభరణాలు, వాహనాలువంటివికూడా ఉన్నాయి. మొత్తం 900 కి పైగా బినామీ ఆస్తులను స్వాధీనం చేసుకున్నారు. బినామీ ఆస్తుల నిషేధ చట్టం లావాదేవీల నిరోధక చట్టం పరిధిలో ఈ చర్యలు చేపట్టింది. కొత్త చట్టం గత ఏడాది నవంబరు ఒకటవ తేదీ నుంచి అమలులోకి వచ్చింది. స్థిరాస్తి అయినా, చరాస్తులైనాసరే బినామీ అని తేలితే ఈ చట్టం పరిధిలో అధికారులు స్వాధీనం చేసుకోవడం, లేదా అటాచ్‌మెంట్ చేసే అధికారాలున్నాయి. లబ్ధిపొందిన యజమానిని ప్రాసిక్యూషన్ చేసే అధికారాలు కూడా ఉన్నాయి. బినామీదారుడు, బినామీ లావాదేవీలకు పాల్పడిన వ్యక్తులపై విచారణ రుజువైతే ఏడేళ్ల వరకూ కఠిన కారాగార శిక్ష, మొత్తం ఆస్తుల మార్కెట్ విలువలో 25 శాతం జరిమానాగా కూడా విధిస్తారు. శాఖాపరంగా ఆదాయపు పన్నుశాఖ 24 కు పైగా బినామీ నిషేధ యూనిట్లను (బిపియు) లను ఏర్పాటుచేసింది. దేశవ్యాప్తంగా ఉన్న విచారణ డైరెక్టరేట్ కార్యాలయాల్లో ఈ విభాగాలు గత ఏడాది మే నుంచి పనిచేస్తున్నాయి. బినామీ ఆస్తులపరంగా ప్రధాన మంత్రి మోడీ ఆధ్వర్యంలో కఠిన కార్యాచరణ ప్రారంభించిన సంగతి తెలిసిందే.



ఐటి రిటర్నులను తనిఖీ చేస్తున్న అధికారులు

మొత్తం 900కేసుల్లో ఆస్తులను అటాచ్‌మెంట్ చేశారు. వీటిలో ఫ్లాట్లు, షాపులు, జ్యూయలరీ, వాహనాలు, బ్యాంకుల్లో డిపాజిట్లు, ఫిక్సిడ్ డిపాజిట్లు వంటివి ఉన్నాయి. వీటి మొత్తం విలువ రూ. 3,500 కోట్లకు పైగా ఉంటుందని, స్థిరాస్తులే రూ. 2,900 కోట్ల వరకూ ఉన్నాయని అన్నారు. బినామీ అంటే తన పేరుపై కాకుండా ఉన్న స్థిరాస్తికి న్యాయబద్ధమైన యజమాని లేకుండా మరొక వ్యక్తి పేరిట ఉన్నవాటిని బినామీ ఆస్తులని చెపుతారు.

వాస్తవంగా బినామీ చట్టం 1988లో నల్లధనం కట్టడికోసం ఏర్పాటుచేసారు. తిరిగి 2016లో ఈ చట్టాన్ని సవరించి బినామీ లావాదేవీలను కట్టడి చేసేందుకు అమలులోకి తెచ్చారు. ఐటిశాఖ చీటిపై విచారణ జరపి ఐదుకేసుల్లో బినామీ ఆస్తులను అటాచ్‌మెంట్ ఇచ్చామని, వీటి విలువ 150 కోట్ల పైబడి ఉంటుందని అన్నారు. ఒక కేసులో రియల్ ఎస్టేట్ కంపెనీ 50 ఎకరాల భూమిని సేకరించిందని, 110 కోట్లకు పైబడి ఉంటుందని, బినామీల పేరిట ఈ ఆస్తిని కొనుగోలు చేసినట్లు వెల్లడించారు. ఈ భూమిపై విక్రేతలు, బ్రోకర్లద్వారా సేకరించిన సమాచారంతో అటాచ్‌మెంట్ ఇచ్చారు. మరో కేసులో పెద్ద నోట్ల రద్దు తర్వాత ఇద్దరు అస్సిస్టెంట్లు బహుళకళ్యాంకు ఖాతాల్లో పెద్ద నోట్లను డిపాజిట్ చేయడం కనిపించింది. వారి ఉద్యోగులు, అసోసియేట్ల పేరిట ఉన్నఖాతాల్లో వీటిని జమ చేసారు. మొత్తం నగదు రూపంలో జమ చేసిన మొత్తం రూ.39 కోట్లుగా ఉంది. మరో కేసులో ఒక వాహనం నుంచి రూ.1.11 కోట్లు స్వాధీనం చేసుకున్నారు. ఆ వాహనంలో ఉన్న వ్యక్తి ఈ నగదు తనది కాదని స్పష్టం చేయడంతో స్వాధీనం చేసుకున్నారు. ఎవరూ తమదేనని ముందుకురాకపోవడంతో బినామీ ఆస్తిగా నిర్ధారించారు. నల్లధనం కట్టడికోసం ఐటిశాఖ నిరంతరం ఈ దాడులు జరుపుతూనే ఉంది. బినామీ లావాదేవీలపై మరిన్ని దాడులు ఉధృతం చేయాలని నిర్ణయించింది. 2016లో బినామీ చట్టానికి నిర్వచనం ఇస్తూ ఒక చోట కొనుగోలుచేసిన స్థిరాస్తిని మరొకరి పేరున రిజిస్టర్ చేయించి దస్తావేజులు మొత్తం తమ వద్దనే ఉంచుకోవడం, తదనంతరం ఆ ఆస్తులను వారే అనుభవించడం వంటి వాటిని బినామీలుగా సవరించింది. మొత్తంమీద ఐటిశాఖ దాడులతో ఒక్కొక్కటిగా బినామీ వ్యవహారాలు వెలుగు చూస్తున్నాయి.

ఉగ్రవాదం, చొరబాట్లే భారత్ పాక్ చర్చల అజెండా

థాయిలాండ్‌లో రెండు దేశాల భద్రతా సలహాదారుల సమావేశం



న్యూఢిల్లీ, జనవరి 11: సరిహద్దు ఉగ్రవాదం, కాల్పుల విరమణ, ఉల్లంఘన, వాస్తవాధీన రేఖ వెంబడి చొరబాట్లువంటి కీలక అంశాలే భారత్ పాకిస్తాన్ భద్రతా సలహాదారులమధ్య జరిగిన సమావేశంలో చర్చకు వచ్చినట్లు సమాచారం. భారత్ భద్రతా సలహాదారు అజిత్‌దోవల్, పొరుగుదేశానికి చెందిన రిటైర్డు లెఫ్టినెంట్ జనరల్ నాస్సర్‌ఖాన్‌జంజువాలు గతనెల డిసెంబరు 27వ తేదీ థాయిలాండ్‌లో రహస్యంగా సమావేశం అయినట్లు తేలింది. విదేశాంగశాఖ అధికార ప్రతినిధిసైతం ఈ అంశాన్ని ధృవీకరించారు. ఈ ప్రాంతంలో ఉగ్రవాదం నిర్మూలనకు చేపట్టాల్సిన కార్యాచరణపై జంజువా, దోవల్ ఇరువురూ కూడా విస్తృతంగా చర్చించారని విదేశాంగశాఖ ప్రతినిధి రవీష్‌కుమార్ వెల్లడించారు. కేవలం ఉగ్రవాదానికి ఇరుదేశాల భద్రతల సలహాదారుల చర్చలే సరిపోవని, డిజిఎంఒ స్థాయిలోను, బిఎస్‌ఎఫ్, పాకిస్తాన్ రేంజర్స్ స్థాయిలోను చర్చలు జరగాల్సి ఉందని అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. అదేవిధంగా జాతీయ భద్రతా సలహా కమిటీ ఆధ్వర్యంలో కూడా ఈచర్చలు ముందు జరగాల్సి ఉందని అందుకే థాయిలాండ్‌లో ఇరు దేశాల ప్రతినిదుల చర్చలు జరిగాయన్నారు. ఉగ్రవాదం, చర్చలుకలిసి ముందుకు పోలేవని, అయితే ఉగ్రవాదంపై చర్చలు మాత్రం ముందుకువెళతాయని కుమార్ వెల్లడించారు. అణ్వాయుధ సామగ్రి కలిగిన రెండు దేశాలమధ్య ద్వైపాక్షిక చర్చలు ఇప్పటికీ కొనసాగాల్సి ఉందని ఇప్పటికే ఉగ్రవాదం, ప్రాదేశిక అంశాలపై తీవ్ర ఉత్కంఠభరితంగా ఉందని రెండువైపులా అభిప్రాయపడ్డాయి. భారత గడ్డపై పాకిస్తాన్ కేంద్రంగా ఉన్న ఉగ్రగ్రూపులు దాడులకు పురిగొల్పుతున్నాయని భారత్ ఆరోపించింది. కాశ్మీర్ లోయలోని వివాదాస్పద ప్రాంతాల్లో ఈదాడులు జరుగుతున్నాయి. అనేకసార్లు కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించాయని, రెండువైపులా ఈ దాడుల్లో పలువురు గాయపడి ఉత్కంఠకు దారితీస్తోంది. భారత జాతీయుడు కుల్‌భూషణ్ జాదవ్ కుటుంబ సభ్యులను కలపడంలో భారత సంస్కృతి, ధార్మిక విధానాలనుసైతం పాకిస్తాన్ అవమానించిందని భారత్ ఆరోపించిన సంగతి తెలిసిందే. 2016 మార్చి నెలలో బెలూచిస్తాన్‌లో పట్టుబడినట్లు చెపుతున్న జాదవ్‌ను పాకిస్తాన్ మిలిటరీకోర్టు మరణశిక్ష విధించింది. మానవతా దృక్పథంతోనే పాకిస్తాన్ జాదవ్ కుటుంబ సభ్యులను ఇస్లామాబాద్ ప్రయాణించేందుకు అనుమతిని ఇచ్చిందని, అయితే పొరుగుదేశం పరస్పర అవగాహన ఒప్పందాలనుసైతం ఉల్లంఘించిందని, జాదవ్‌ను అత్యంత కట్టుదిట్టమైన వలయం నుంచి మాట్లాడేందుకు అవకాశం కల్పించడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. జాదవ్‌ను ఇరాన్‌లో కిడ్నాప్‌చేసి తీసుకువచ్చారని ఆరోపించింది. జాదవ్‌ను రక్షించేందుకు భారత్ అంతర్జాతీయ న్యాయస్థానాన్నిసైతం ఆశ్రయించింది ఫలితంగా పాకిస్తాన్‌ను కుల్‌భూషణ్ జాదవ్ ఉరిని నిలిపివేయాలని కోర్టు ఆదేశించింది.

అవినీతి ఆరోపణల కేసులో కేరళ సిఎంకు సుప్రీం నోటీసు

న్యూఢిల్లీ, జనవరి 11: కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌కు సుప్రీంకోర్టు నోటీసులు జారీచేసింది. కేరళ రాష్ట్రంలో మూడు హైడల్‌ప్రాజెక్టుల ఏర్పాటుకు సంబంధించి వారిపై అవినీతికేసులు నమోదయ్యాయని సిబిఐ వారిపై నమోదయిన కేసులు కొట్టివేయడాన్ని సవాల్ చేయడంతో సుప్రీం నోటీసులు జారీచేసింది. జస్టిస్ ఎన్‌విరమణ, జస్టిస్ అబ్దుల్ నజీర్‌తో కూడిన బెంచ్ ఈ కేసులో విచారణపై స్టే విధించింది. ఈ మూడు హైడల్ ప్రాజెక్టుల పునరుద్ధరణ కాంట్రాక్టుల్లో అవినీతి పెల్లుబికిందని సిబిఐ దర్యాప్తుచేసిన సంగతి తెలిసిందే. ఈ కేసులో కేరళ హైకోర్టు విజయన్, మరో ఆరుగురిపై నమోదైన కేసులో వీరిని విడుదల చేసింది. మిగిలిన ముగ్గురు నిందితులపై విచారణ జరపాలని ఆదేశించింది. 1990 నాటి ఈ కేసులో విజయన్ అప్పటి కేరళ ప్రభుత్వంలో విద్యుత్ మంత్రిగా పనిచేసారు. ఈ కేసులో విచారణ జరపాలని హైకోర్టు ఆదేశించిన ముగ్గురు నిందితులు కూడా సర్వోన్నత న్యాయస్థానంలో సవాల్‌చేస్తూ అప్పీలుచేసారు. వారిని విచారించాలన్న హైకోర్టు తీర్పును వారు సుప్రీంలో సవాల్ చేసారు. మొత్తం మీదకేరళలో ఏర్పాటు చేయతలపెట్టిన మూడు హైడల్ ప్రాజెక్టుల కేటాయింపుల్లో అవినీతి ఏరులై పారిందని కేంద్ర దర్యాప్తు సంస్థ సిబిఐ దర్యాప్తు చేసి కోర్టుకు నివేదించింది.



కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్

భారత్‌కు చైనా నమూనాలు అనవసరం

నీతి ఆయోగ్ వైస్‌ఛైర్మన్ రాజీవ్‌కుమార్

న్యూఢిల్లీ, జనవరి 11: పట్టణీకరణ విధానంలో చైనాను భారత్ ఎట్టిపరిస్థితుల్లోను కాపీ చేయబోదని నీతి ఆయోగ్ వైస్‌ఛైర్మన్ రాజీవ్ కుమార్ అన్నారు. ఒక్కొక్క జిడిపి యూనిట్‌కు అనుగుణంగా తక్కువ వనరులను వినియోగించి పట్టణీకరణలో అద్భుతాలు చేస్తుందని అన్నారు. పర్యావరణపరంగా అయినా, వస్తుసామగ్రివినియోగం అయినాసరే తక్కువస్థాయిలో వినియోగించి మరింత ప్రామాణికతను సాధిస్తుందన్నారు. మన సొంత పట్టణీకరణకోసం బయటిప్రాంత వనరులు మనకు అవసరం లేదని, నమూనాలు కూడా అవసరం లేదన్నారు. అయితే మనం ఇప్పటికీ బయటిదేశాల మోడళ్లు ఉపయోగించి కాపీచేసిన అతికించుకుంటున్నామని అన్నారు. మన వైవిధ్యం, బహుళవిధాల ప్రతిభవంటివి పట్టణీకరణకు ఎంతమాత్రం తీసిపోవని, చైనా చేసినట్లుగా భారత్ కాపీచేసే పరిస్థితి అవసరం లేదని కుమార్ అన్నారు. చైనాలో అభివృద్ధి, ఆధునీకరణ వంటివి భారత్‌కు అవసరం లేదని భారత్ సొంతంగా చేసుకోగలదని అన్నారు. కోస్తా తీరం వెంబడి చైనాలో అభివృద్ధి పూర్తిగా దిగజారిందని అన్నారు. అందువల్లనే చైనా దేశీయులు ప్రతి కొత్త సంవత్సరంలో 4-5 మిలియన్ల చైనా దేశీయులు కోస్తా తీరం నుంచి ఇతర ప్రాంతాలకు తరలిపోతారని అలా భారత్‌లో ఎట్టి పరిస్థితుల్లోను జరగదని అన్నారు. మన దేశంలో దక్షిణ భారత్ నుంచి పశ్చిమం, లేదా తూర్పు ప్రాంతాలకు వెళ్లరని, దీపావళి, హోళీ లేదా ఛాత్ పండుగలకుసైతం ఈ తరలిపోవడాలు ఉండవని అన్నారు. అయితే దేశవ్యాప్తంగా అభివృద్ధి కేంద్రాలను సృష్టించాల్సి ఉందని, నగరాలను విజ్ఞాన కేంద్రాలుగా తరలించాలని కోరారు. నగరాలను భావిభారత సృష్టికర్తలు తీర్చిదిద్దలేకపోతే మనకు మేధావిరంగాలకు చెందిన మేధోసంపత్తిని ఎప్పటికీ దక్కించుకోలేమని రాజీవ్‌కుమార్ పేర్కొన్నారు.



నీతి ఆయోగ్ వైస్‌ఛైర్మన్ రాజీవ్‌కుమార్

అమేథీలో రాహుల్ పర్యటన



రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ, జనవరి 11: కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లోక్‌సభ ఎంపి రాహుల్ గాంధీ తన నియోజకవర్గం అమేథీలో రెండురోజులపాటు పర్యటించనున్నారు. పార్టీ అధ్యక్షపదవి చేపట్టిన తర్వాత మొట్టమొదటిసారిగా రాహుల్ గాంధీ వచ్చే వారం తన సొంత నియోజకవర్గం అమేథీలో పర్యటిస్తున్నారు. గతనెల 16వ తేదీ తన తల్లి సోనియా గాంధీనుంచి రాహుల్ పార్టీ అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించారు. 19 ఏళ్లపాటు అధ్యక్షురాలిగా కొనసాగిన తర్వాత సోనియా తన కుమారునికి బాధ్యతలు అప్పగించారు. 15, 16 తేదీల్లో రాహుల్ అమేథీలో పర్యటిస్తారని పార్టీవర్గాలు వెల్లడించాయి. బెహ్రెయిన్ నుంచి మంగళవారవే ఆయన భారత్‌కు తిరిగి వచ్చారు. అక్కడ ప్రవాస భారతీయ సంతతికి చెందిన వారినుద్దేశించి జరిగిన గోపియో సదస్సులో పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ ఛీఫ్ బెహ్రెయిన్ రారాజు సల్మాన్ బిన్ హామద్ ఆల్ ఖలీఫా, విదేశాంగ మంత్రి యువరాజు షేక్ ఖలీద్ బిన్ హామద్ ఆల్ ఖలీఫాలను కూడా కలుసుకున్నారు. బెహ్రెయిన్‌కు ఆయన ప్రభుత్వ అతిథిగా వెళ్లారు. భారత్‌కు తిరిగి వచ్చిన వెంటనే రాహుల్ తన ట్విట్టర్‌లో బెహ్రెయిన్ రాజు, యువరాజు, గోపియో సదస్సు నిర్వాహకులు పాల్గొన్న ప్రతినిధులు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. తన పర్యటన సుహృధ్భావ వాతావరణంలో పూర్తయిందని రాహుల్ అన్నారు.

సిబిఐ కోర్టులో లొంగిపోయిన శశికళ భర్త

చెన్నై, జనవరి 11: ఎఐఎడిఎంకె నుంచి బహిష్కృతురాలై ప్రస్తుతం జైలులో ఉన్న వికెశశికళ భర్త ఎంనటరాజన్ గురువారం సిబిఐ కోర్టులో లొంగిపోయారు. బ్రిటన్ నుంచి దిగుమతి చేసుకున్న లగ్జరీ కారుకు సంబంధించి సుకం ఎగవేసారన్న ఆరోపణలపై ఆయనపై సిబిఐ కేసు నమోదు చేసింది. మద్రాసు హైకోర్టు గడచిన నవంబరులో విచారణ కోర్టు ఉత్తర్వులను స్తంభింపచేస్తూ ఆదేశాలిచ్చింది. 23 ఏళ్లక్రితం నమోదైన ఈ కేసులో నటరాజన్, మరో ముగ్గురికి విధించిన శిక్ష తీర్పును హైకోర్టు నిలిపి వేసింది. హైకోర్టు మొత్తం ఐదుగురు వ్యక్తులపై విచారణ చేసింది. వారిలో నటరాజన్‌కూడా ఒకరు. సుమారు కోటి రూపాయల వరకూ దిగుమతి సుంకాన్ని కారు కొనుగోలుపై ఎగవేసినట్లు 1994లో ఆయనపై కేసు నమోదు చేసారు. బ్రిటన్ నుంచి లెక్సస్ కారును ఆయన దిగుమతి చేసుకున్నారు. అంతేకాకుండా కారు డాక్యుమెంట్లలో కారు మోడల్‌ను ఫోర్జరీ చేసినట్లు వివరించారు. గత నెలలో సుప్రీంకోర్టు నటరాజన్‌కు బెయిల్ మంజూరుచేస్తూ ఆయన్ను రూ.25 లక్షల రూపాయలు సుప్రీంకోర్టు రిజిస్ట్రీ వద్ద డిపాజిట్ చేయాలని ఆదేశించింది. అనారోగ్య కారణాలపై ఆయన గడచిన మూడు వాయిదాలకు ఆయన హాజరుకాలేదు.

ఆయన సతీమణి శశికళకూడా నాలుగేళ్ల జైలుశిక్షను అనుభవిస్తున్నారు. ఆదాయానికి మించిన ఆస్తులున్నాయన్న కేసు విచారణలో కర్నాటక కోర్టు ఆమెకు జైలుశిక్ష విధించింది.



శశికళ భర్త నటరాజన్

మమతతో చర్చలకు సిద్ధమే!

జిజెఎం నేత బిమల్ గురుంగ్



బిమల్ గురుంగ్

కోల్‌కత్తా, జనవరి 11: వేర్పాటువాదశక్తులతో కలిసి తాను ఎలాంటి ఉద్యమాలు చేయడం లేదని, అవసరమైతే ఈ అంశానికి సంబంధించి తాను పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమత బెనర్జీతో చర్చలకుసైతం సిద్ధమేనని ప్రస్తుతం అజ్ఞాతంలో ఉన్న గూర్ఖాలాండ్ జనముక్తి మోర్చానేత బిమల్ గురుంగ్ వెల్లడించారు. గత ఏడాది జూన్ సెప్టెంబరు మధ్యకాలంలో ఈనేతపై 381 క్రిమినల్ కేసులు దాఖలయ్యాయి. ప్రత్యేక రాష్ట్రంకోసం చేసిన ఉద్యమ ఫలితంగానే ప్రభుత్వం తనపై ఈకేసులు బనాయించిందని అన్నారు. భారత రాజ్యాంగానికి లోబడే ప్రత్యేక గూర్ఖాలాండ్ రాష్ట్రం కావాలని కోరుతున్నామని, గూర్ఖాలు ఈ దేశంలో భాగంగానే చివరిశ్వాస విడిచేంతవరకూ కొనసాగుతారని ఆయన అన్నారు. ఇందుకు పరిష్కారం చర్చలేనని సిఎం మమత బెనర్జీతో మాట్లాడేందుకు తాను సిద్ధమేనని అయితే ఆమె ఇందుకు విశాలధృక్పథంతో ముందుకురావాలని గురుంగ్ వెల్లడించారు. గుర్తింపుకోసం చేస్తున్న గూర్ఖాల ఉద్యమం కొనసాగుతుందని శాంతియుతంగా, ప్రజాస్వామ్యబద్ధంగా జరుగుతుందని, అన్నారు. పోలీసులు, స్థానిక పాలనాయంత్రాంగం ఎంత వేధించినా ఉద్యమం ఆగదని అన్నారు. ఇప్పటికే ఒక స్వతంత్ర ఏజెన్సీ దర్యాప్తును ఎదుర్కొన్నానని ఇందులో రాష్ట్ర పోలీసుల చర్యలే అధికంగా ఉన్నాయన్నారు. గత ఏడాది మూడు నెలలపాటు డార్జిలింగ్ ప్రాంతం ప్రత్యేక ఉద్యమంతో అట్టుడికిపోయింది. బెంగాల్‌లోని ఉత్తర కొండ ప్రాంతాల్లోని జిల్లాలన్నింటినీ కలిపి గూర్ఖాలాండ్‌గా ఏర్పాటుచేయాలని చిరకాలంగా డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే. రాష్ట్ర ప్రభుత్వం వ్యూహాత్మకంగా ఉద్యమాన్ని నీరుగార్చింది. ఒకప్పటి గురుంగ్ అత్యంత సన్నిహితుడు బినయ్ తమాంగ్‌ఋ కొండప్రాంత పాలనా బోర్డులకు ఛీఫ్‌గా నియమించింది. సాధారణ స్థితికి తీసుకువస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. అయితే ఇది తాత్కాలికమేనని ఇప్పటికీ బిమల్ గురుంగ్ పట్టు కొనసాగుతూనే ఉందని స్పష్టం అవుతున్నది. గూర్ఖాలాండ్ జనముక్తి మోర్చాకు కొండప్రాంతాల్లో దశాబ్దకాలంగా ఒక రాజకీయశక్తిగా ఎదిగింది. ఎన్‌డిఎ కూటమి పార్టీ భారతీయ జనతా పార్టీకి అత్యంత సన్నిహితంగా మెలగడంతో బిజెపి బద్ధవ్యతిరేకి అయిన మమతా బెనర్జీ ప్రభుత్వం గురుంగ్‌పై ఉద్యమాలను ప్రేరేపిస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్నారన్న ఆరోపణలపై మొత్తం 381 కేసులు నమోదు చేసింది.

గాలిబ్ గురుకు డిస్టింక్షన్



గాలిబ్ గురు

న్యూఢిల్లీ, జనవరి 11: పార్లమెంటుపై దాడికి పూనుకున్న కుట్రకేసులో నిందితుడైన అఫ్జల్ గురు కుమారుడు గాలిబ్ గురు గురువారం ప్రాథమికోన్నత పాఠశాల పరీక్షల్లో అత్యంత ప్రతిభావంతుడుగా నిలిచారు. జమ్ముకాశ్మీర్ బోర్డ్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ పరీక్షల్లో గాలిబ్ గురు డిస్టింక్షన్‌లో పాస్ అయ్యాడు. 2001 పార్లమెంటుపై జరిగిన దాడికేసులో అఫ్జల్ గురుకు ఉరిశిక్ష విధించిన సంగతి తెలిసిందే. 2013లో ఆయన్ను ఉరితీసారు. ఆయన కుమారుడు గాలిబ్‌కు 88 శాతం మార్కులు వచ్చాయి. జమ్ముకాశ్మీర్ బోర్డు గణాంకాల ప్రకారం 55 వేల 163 మంది అభ్యర్థులకుగాను 33,893 మంది ఉత్తీర్ణులయ్యారు. మొత్తంగా ఉత్తీర్ణత శాతం 61.44 శాతంగా ఉంది. బాలికల ఉత్తీర్ణత 64.31 శాతంగా ఉంది. బాలుర ఉత్తీర్ణత 58.92 శాతంగా ఉంది. 17 ఏళ్ల ఈ బాలుడికి అభినందనలు చెపుతూ ఉన్న సందేశాలు వెల్లువెత్తాయి. స్నేహితులు, కుటుంబం, బంధుమిత్రులు మొత్తంగా గాలిబ్ గురు ఇంటికి క్యూకట్టారు. బారాముల్లా జిల్లాలోని సోపోర్‌లో గాలిబ్ నివసిస్తున్నాడు. 12వ తరగతి పరీక్షల్లో 441 మార్కులతో ఉత్తీర్ణుడయ్యాడు. నేషనల్ కాన్ఫరెన్స్ అధికార ప్రతినిధి సారా హయత్ మాట్లాడుతూ అల్ ది బెస్ట్ భవిష్యత్తు నీదేనని అభినందించారు.

సుప్రీం మహిళా న్యాయమూర్తిగా ఇందు మల్హోత్రా

న్యూఢిల్లీ, జనవరి 11: సీనియర్ న్యాయవాది ఇందు మల్హోత్రాను సుప్రీంకోర్టు కొల్లిజియం నేరుగా సుప్రీం న్యాయమూర్తిగా నియమించేందుకు సిఫారసు చేసింది. నేరుగా నియమాకాలు జరిగిన న్యాయమూర్తుల్లో ఇందు మల్హోత్రా మొట్టమొదటి మహిళా న్యాయవాది కావడం విశేషం. ఆమెతోపాటు ఉత్తరాఖండ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి కెఎం జెసెఫ్‌కు సైతం సర్వోన్నత న్యాయస్థానానికి పదోన్నతి పొందారు. 2016లో ఆయన రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధింపును కొట్టివేసి సంచలన తీర్పునిచ్చారు. మల్హోత్రా 2007లోనే సీనియర్ న్యాయవాదిగా కొనసాగారు. సుప్రీంకు నేరుగా నియామకం జరిగిన మొదటి న్యాయమూర్తి అనే చెప్పాలి. హైకోర్టు నుంచి పదోన్నతిపై రావడం కాకుండా నేరుగా ఆమె నియామకం పొందారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత పదోన్నతులు పొందిన మహిళా జడ్జిల్లో ఆమె ఏడవ వ్యక్తిగా నిలిచారు. ప్రస్తుతం జస్టిస్ ఆర్‌భానుమతి ఒక్కరే సుప్రీం న్యాయమూర్తిగా కొనసాగుతున్నారు. సుప్రీం కోర్టుకు మొట్టమొదటి మహిళా న్యాయమూర్తిగా జస్టిస్ ఎం.ఫాతిమా బీవీని 1989లో నియమించారు. తర్వాత సుజాతా వి మనోహర్, జస్టిస్ రుమాపాల్, జస్టిస్ గ్యాన్‌సుధ మిశ్రా, జస్టిస్ రంజనా ప్రకాష్ దేశాయిలు టాప్‌కోర్టు న్యాయమూర్తులుగా నియమితులయ్యారు.

ఐసిస్‌కు సెక్స్ బానిసగా అమ్మేయాలని కుట్రపన్నారు

పోలీస్ విచారణలో కేరళ మహిళ



కొచ్చిన్, జనవరి 11: బలవంతంగా మతమార్పిడి చేసిన కేరళ మహిళ పోలీసుల విచారణలో తనను ఇస్లామిక్ స్టేట్‌కు సెక్స్ బానిసగా అమ్మేయాలని చూసారని వెల్లడించింది. ఉత్తరకేరళలో 24 ఏళ్ల మహిళను విచారించిన పోలీసులకు తనను సిరియా రాడికల్ ఇస్లామిస్టులకు సెక్స్‌బానిసలుగా విక్రయించాలని చూసారని వెల్లడించారు. వీరిద్దరూ ఫవాజ్ జమాల్, మహ్మద్ సియాద్‌లుగా గుర్తించిన పోలీసులు చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న నేరంపై అరెస్టు చేశారు. ఎర్నాకుళం ఎస్‌పి విఎ జార్జి మాట్లాడుతూ ఈ మహిళ తన భర్త మహ్మద్ రియాజ్(26)పై కూడా ఆరోపణలుచేసిందని, ఆమెను ఇస్లామిక్ స్టేట్‌కు విక్రయించాలనికుట్రపన్నాడని తెలిపిందన్నారు. ముస్లింమత ఛాందసవాదానికి ఉత్తర కేరళ కీలకహబ్‌గా పనిచేస్తోంది. వందమందికిపైగా మహిళలు, చిన్నపిల్లలు జీహాద్ ఉద్యమంలోచేరారు. సిరియాలోని ఇస్లామిక్ రాడికల్స్ నిర్వహిస్తున్న ఉద్యమంలోవారు చేరినట్లుఅంచనా. సిరియా, ఇరాక్, ఆఫ్ఘనిస్తాన్‌దేశాలకు వీరంతా తరలిపోయారు. ఆమె తనఫిర్యాదులో తనను ఒక మతపరమైనకేంద్రానికి బలవంతంగా తరలించుకుపోయి హింసించారని, సౌదీ అరేబియాకు తీసుకెళ్లేముందు కూడా తనను క్రూరంగా హింసించారని పోలీసులకు వెల్లడించింది. పోలీసులు గడచిన డిసెంబరులో కేసు నమోదుచేసారు. కోర్టులో మహిళ ఇచ్చిన వాంగ్మూలంమేరకు పోలీసులు కేసులు నమోదుచేసి ఇంటర్‌పోల్ ఇతర అంతర్జాతీయ దర్యాప్తు సంస్థలకు సమాచారంఇచ్చి ఆమె భర్తను అరెస్టుచేసేందుకు చేసిన కసరత్తుల్లో ప్రస్తుతం ఆమె భర్త జెడ్డాలో ఉన్నట్లు సమాచారం సేకరించారు. అయితేప్రస్తుతం అరెస్టుచేసిన ఇద్దరికీ ఐఎస్‌తో సంబంధాలున్నాయా అన్న అంశంపై దర్యాప్తుచేస్తున్నట్లు ఎస్‌పి వివరించారు. సౌదీఅరేబియాలో తనను ఒక గదిలో నిర్బంధించారని, చాకచక్యంగాతాను ఒకమొబైల్‌ఫన్‌ను సంపాదించి తన తల్లితండ్రులను సంప్రదించి తనను వెనక్కు తీసుకెళ్లాలని కోరినట్లువివరించింది. సౌదీ అరేబియా నుంచి గత ఏడాది అక్టోబరులో తాను విముక్తి పొందానని, కొందరుప్రవాసభారతీయులు తనకు సహకరించిభారత్‌కు పంపించారన్నారు. ఈమహిళ కేరళలోని పథనంతిట్టకు చెందిన మహిళగా వెల్లడించింది. గుజరాత్‌లో పెరిగి బెంగళూరులో చదువుకుంటున్నది. బెంగళూరులో తాను ఉన్న సమయంలోనే 2015లో తాను రియాజ్‌ను కలుసుకున్నానని ఆతనితో సంబంధాలు పెరిగాయని ఆమె వివరించింది. తమవ్యక్తిగత జీవితానికి సంబంధించిన వీడియోలు తీసుకుని తనను బ్లాక్‌మెయిల్‌చేయడంప్రారంభించాడని వివరించింది. ఆ తర్వాత తనను ఒత్తిడిచేసి ఉత్తర పరావూర్‌లోని మదర్సాలో చేర్పించారని, ఇస్లాం ప్రవచనాలునేర్చుకోవాలని ఒత్తిడిచేశారని వివరించింది. ఆ తర్వాత 2016 మేనెలలో తమ వివాహం జరిగిందని, అయితే తాను తన భర్తనుంచి తప్పించుకునేందుకుప్రయత్నించానని హైకోర్టులోసైతం హెబియస్ కార్పస్‌పిటిషన్‌వేసి తన తల్లితండ్రులు తనను నిర ంధించారని ఆరోపించి తనను తీసుకు వచ్చారని వెల్లడించింది. కొంతకాలం తనతో సజావుగానే ఉన్న తన భర్త తనను టూరిస్టు వీసాపై సౌదీకి తీసుకెళ్లారని అక్కడ తనను గదిలో నిర్బంధించాడని వివరించింది. కొందరు వ్యక్తుల తో తన భర్త మాట్లాడుతుండటాన్ని పసిగట్టానని వారంతా తనను సిరియాలోని ఐఎస్‌కేంద్రానికి తీసుకెళ్లాలని చూసారని ఆరోపించింది. కేరళహైకోర్టులో ఒక ఫిర్యాదును కూడాచేసి రియాజ్‌తో తన వివాహానికి గుడ్‌బై చెప్పాలనినిర్ణయించుకుంది. ఇటీవలే ఆమె మరో పిటిషన్ దాఖలుచేస్తూరాష్ట్ర పోలీసులు ఈ కేసునుదర్యాప్తుచేయడంలోనిర్లక్ష్యం వహిస్తున్నారని అందువల్లఎన్‌ఐఎ దర్యాప్తు జరిపించాలని కోరింది.

గల్ఫ్ వలస కార్మికుల నరకయాతన



తెలంగాణ నుంచి సౌదీ అరేబియా తదితర గల్ఫ్‌దేశాలకు వెళ్లిన అనేక మంది కార్మికుల పరిస్థితి ఇదే విధంగా ఉంటుంది. చాలామంది దాదాపు సంవత్సరకాలం పైగా అక్కడ అవస్థలు పడుతున్నారు. సుమారు 10 లక్షల మంది వలసకార్మికులు తెలంగాణ నుంచి అక్కడికి వెళ్లి ప్రతినెలా కొన్ని కోట్ల రూపాయలు ఆదేశానికి సంపాదించి పెడుతున్నారు. వేలాది మంది తెలంగాణ కార్మికులు బహ్రెయిన్, ఇరాక్, కువా యట్, ఎమిరేట్స్ (యుఎఇ) తదితర దేశాల్లో తమ యజమానులకు బానిసలుగా వెట్టిచాకిరీ చేస్తూ కష్టనష్టాలను ఎదుర్కొంటున్నారు. అరాచకాలకు బలవుతున్నారు.

సౌదీకేంద్రంగా పనిచేసే కం పెనీ మూతపడడంతో తినడానికి తిండిలేక తలదాచుకోడానికి నీడలేక అష్ట కష్టాలు పడుతున్న తన భర్తను రక్షించాలని హైద రాబాద్‌కు చెందిన యువతి మంగళవారం విదేశీ వ్య వహారాల మంత్రి సుష్మాస్వరాజ్‌ను కలిసి స్వ యంగా ఆవేదన వెలిబుచ్చింది. ఫామిదా ఉన్నిసా అనే ఈమె భర్త షేక్ ఐనయత్ సౌదీ కేంద్రంగా పని చేసే కంపెనీలో మెకానిక్‌గా పనిచేసేవాడు. ఈ కంపెనీ 2016లో మూత పడింది. అప్పటి నుంచి అక్కడే చిక్కుకుని అనేక ఇబ్బందులు పడు తు న్నాడు. ఈ ఒక్కవ్యక్తేకాదు తెలంగాణ నుంచి సౌదీ అరేబియా తదితర గల్ఫ్‌దేశాలకు వెళ్లిన అనేక మంది కార్మికుల పరిస్థితి ఇదే విధంగా ఉంటుంది. చాలామంది దాదాపు సంవత్సరకాలం పైగా అక్కడ అవస్థలు పడుతున్నారు. సుమారు 10 లక్షల మంది వలసకార్మికులు తెలంగాణ నుంచి అక్కడికి వెళ్లి ప్రతినెలా కొన్ని కోట్ల రూపాయలు ఆదేశానికి సంపాదించి పెడుతున్నారు. వేలాది మంది తెలంగాణ కార్మికులు బహ్రెయిన్, ఇరాక్, కువా యట్, ఎమిరేట్స్ (యుఎఇ) తదితర దేశాల్లో తమ యజమానులకు బానిసలుగా వెట్టిచాకిరీ చేస్తూ కష్టనష్టాలను ఎదుర్కొంటున్నారు. అరాచకాలకు బలవుతున్నారు. ఈ దేశాల్లో వలస కార్మికులపై సాగుతున్న దురాగతాలు అన్నీ ఇన్నీ కావు. గత మూడేళ్లలో ఆ దేశాల నుంచి 600 తెలంగాణ కార్మికుల మృతదేహాలు స్వదేశానికి తిరిగి వచ్చా యంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో ఊహించవలసిందే ఏళ్ల గడుస్తున్నా చాలా మంది కార్మికుల ఎలాంటి ఆచూకీ లేకుండా ఎందుకు ఉండి శాలకు వెళ్తున్నారో అర్థం కావడం లేదు. ఆడంతా ప్రభుత్వం ప్రవాస భారతీయ విభాగాన్ని సరిగ్గా రూపొందించని పాపమే కారణంగా వ్యాఖ్యా నా లు వస్తున్నాయి. తెలంగాణ ప్రభుత్వ ప్రధాన భా తీయ విభాగం (ఎన్ ఆర్ ఐ సెల్) కూడా ప్రవా సీయుల సమస్యలేమిటో తెలుసుకోవడం. ఎంతమంది అక్కడకు వెళ్లారో వివరాలు నమోదు చేయక పోవడం తదితర వైఫల్యాలు కొనసాగు తు న్నాయి. ఈ ఎన్ ఆర్ ఐ సెల్ కేవలం ఆ లంకార ప్రాయంగా ఉంటోందన్నఆరోపణలు వస్తు న్నాయి. గల్ఫ్‌లో ప్రవాసీయులు ఎదుర్కొం టున్న సమ స్యలను పరిశీలించి పరిష్కరించడానికి తగిన యంత్రాంగం ఐతవరకు లేకపోవడాన్ని ప్రవాస భారతీయుల హక్కుల ఉద్యమ నేతలు ప్రశ్ని స్తు న్నారు. ఈ ఉద్యమ నేతల్లో ఒకరైన భీమ్ రెడ్డి. గత కొన్నేళ్లుగా గల్ఫ్‌దేశాల బాధితుల సంక్షేమం కో సం పోరాటం సాగిస్తున్నారు. అమానవీయ పరి స్థితుల్లో నరకయాతన అనుభవిస్తున్న బాధితులకు కనీస హక్కులు ఉండడం లేదని అయినా ఏ ఒక్క అధికారికి వ్యవస్థ దీన్ని పరిశీలించ దానికి, పరిష్క రించడానికి ముందుకు రావడం లేదని ఆరో పించారు. ఈ బాధితుల సేవా సంస్థల నుంచి రాజ కీయ నేతల నుంచి ఏదైనా సహాయం అందు తుందేమోనని నిరీక్షి స్తున్నారు. దౌత్యవ్యవహారాల కార్యాలయం నుంచి లేదా ప్రభుత్వ వర్గాల నుంచి ఏదైనా పిలుపు వస్తుందేమోనని ఆశిస్తున్నారు. ప్రస్తుత విదేశీ వ్యవహారాల మంత్రి అనేక సంద ర్భాల్లో బాధితుల విన్నపాలపై స్పందించినా గల్ఫ్ లోని బాధితులకు సరైన సహాయం అందడం లేదు ఎన్ ఆర్ ఐ పాలసీ సరిగ్గా అమలు కానంత వరకు ఈ సమస్యలకు ముగింపు ఉండదు. అలాగే ఆరు గల్ఫ్ దేశాల్లోని భారత దౌత్యకార్యాలయాలను మ రింత పటిష్టపరచ వలసిన అవసరం ఉంది. హైద రాబాద్ కేంద్ర మయిన భారత రాయబారి.రిటైర్డ్ ఐ.ఎఫ్.ఎస్ ఆఫీసర్ బిఎం వినోద్ కుమార్ ఈ సమస్యలను ప్రస్తావిస్తూ ప్రవాస భారతీయుల సమస్యలను పరిశీలించి పరిష్కరించవలసిన బా ధ్య త చాలా దౌత్యకార్యాలయాలకు అప్పగించి నప్పు టికి సిబ్బంది కొరత వల్ల సాధ్యం కావడం లేదని పేర్కొన్నారు. అదిగాక తెలుగు తెలిసిన వారు ఉండడం చాలా అరుదుగా ఉంటుంది. ఈ కార ణంగా అధికార యంత్రాంగం తెలుగు వారు తమ బాధల గురించి ఏం చెబుతున్నారో అర్థం చేసు కో లేక పోతున్నారని వినోద్‌కుమార్ చెప్పారు. గల్ఫ్‌దే శాలకు పనికోసం వలస వెళ్లే తెలంగాణ కార్మికు ల్లో చాలామంది తమ ఉనికిని గుర్తింపును నమో దు చేసుకోక పోవడంతో ఈ దౌత్య కార్యాలయా ల్లో వలస కార్మికుల సమాచారం పొందుపరచడ లో వైఫల్యం కనిపిస్తోందన్నారు.**-వార్త రీసెర్చ్ డెస్క్**

ఆరోగ్యకేంద్రాల్లో...తగ్గుతున్న ప్రసవాల నమోదు!

ఆపరేషన్ థియేటర్లలో సిబ్బంది, సదుపాయాల కొరత

ప్రైమరీ హెల్త్ సెంటర్లపై ప్రత్యేక దృష్టిసారించిన వైద్యాధికారులు

ప్రసవాల నమోదుశాతాన్ని పెంచేందుకు అధికారుల చర్యలు

హైదరాబాద్, జనవరి11 ప్రభాతవార్త: వైద్య సిబ్బంది నిర్లక్ష్యం, వసతులలేమి కారణంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాల శాతం తగ్గుతోంది. ఆపరేషన్ థియేటర్లు, వైద్య పరి కరాలు, సిబ్బంది, సదుపాయాలు లేని కా రణంగా ప్రసవాల సంఖ్య తక్కువగా నమో దవుతోంది. జిల్లా పరిధిలోని అన్ని ఆరోగ్య కేంద్రాల్లో చాలా తక్కువగా డెలివరీల శాతం నమోదవుతున్నాయి. కెసిఆర్ కిట్స్ పథకం కింద అమ్మాయి పుడితే రూ.13 వేలు, అబ్బాయి జన్మిస్తే రూ.12వేలను మహిళలకు ప్రభుత్వం అందిస్తోంది. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాల సంఖ్య నమోదు శాతాన్ని పెంచడంలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం ఈ నూతన పథకాన్ని ఆవి ష్కరించిన విషయం తెలిసిందే. అయితే కొందరి వైద్యాధికారుల అలసత్వం, ఆరోగ్యకేంద్రాల్లో అరకొర వసతుల కారణంగా ఆశించిన స్థాయిలో ఆరోగ్యకే ంద్రాల్లో డెలివరీల నమోదుశాతం పెరగడంలేదు. నీలోఫర్, కింగ్‌కోఠి, గాంధీ, ఉస్మానియా మొదలైన ఆస్పత్రుల్లో ఎక్కువగా ప్రసవాలు జరుగుతున్నాయి కానీ ఆరోగ్యకే ంద్రాల్లో వీటి నమోదు శాతం తగ్గిపోతున్నట్టు తెలు స్తోంది. పిహెచ్‌సిల్లో గర్భిణీల పేర్లు నమోదు చేస్తున్నప్పటికీ ప్రసవాలను నీలోఫర్, గాంధీ, ఉస్మానియా, కింగ్‌కోఠి ఆస్పత్రి, ప్రసూతి ఆస్పత్రుల్లో అయ్యేందుకే మహిళలు ఎక్కువగా మొగ్గు చూపుతున్నారు. ఏరియా ఆస్పత్రులు, పిహెచ్‌సిలలో తగిన వైద్య సిబ్బంది, పరికరాలు ఇతర సదుపాయాలు లేకపోవడంతోనే ప్రసవాల సంఖ్య తక్కువగా ఉందని వైద్యాధికారులు తెలుపుతున్నారు. పిహెచ్‌సిల్లో ప్రసవాల నమోదు శాతాన్ని పెంచేందుకు పటిష్టమైన కార్యాచరణను వైద్యాధికారులు రూపొందిం చు న్నారు. ఇందులో భాగంగా ప్రసవాల సంఖ్య త క్కువగా ఉన్న ప్రైమరీ హెల్త్ సెంటర్లలో వసతులు మెరుగుపరిచేందుకు తగిన ప్రణాళికలు తయారు చేస్తున్నారు. పిహెచ్‌సిల్లో ప్రసవాలు తగ్గడంపై ఎస్పిహెచ్‌ఒలు, మెడికల్ ఆఫీసర్లు ఆరాతీస్తున్నారు. మహిళలు అధికశాతం ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లడానికి గల కారణాలు తెలుసుకొని జిల్లా కలెక్టర్ యోగితా రాణాకు నివేదికను వైద్యాధికారులు అందించనున్నట్లు సమాచారం.నగరంలో 85 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలున్నాయి. చాలా కేంద్రాల్లో వైద్యులు, న ర్సింగ్ స్టాఫ్, ల్యాబ్ టెక్నీషియన్స్, రేడియాలజీ, ఫార్మసిస్ట్ తదితర వైద్య సిబ్బంది కొరత తీవ్రంగా ఉంది. దీంతోపాటు అరకొర వసతులు, వైద్య పరికరాలు, వైద్యుల సమయపాలన, మెరుగైన వైద్యసేవలు లేకపోవడం, శిథిలావస్థలో ఉన్న బి ల్డింగ్‌లు దర్శనమిస్తుంటాయి. పిహెచ్‌సిల్లో అసలు వైద్యులు ఎప్పుడు వస్తారో ఎప్పుడు ఉండరో తెలియని పరిస్థితి. ఈ నేపథ్యంలో మహిళలు ప్రసవానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రా లకు రావడానికి సుముఖత చూపించడంలేదని తెలుస్తోంది. వివిధ కారణాల వల్ల పిహెచ్‌సిల్లో ప్రసవాల సంఖ్య తగ్గుముఖం పడుతోంది. ప్రసవాల సంఖ్య తగ్గడానికి గల కారణాలను సమీక్షించి ప్రతిపాదనలు పంపాలని జిల్లా కలెక్టర్ యోగితారాణా సంబంధిత అధికారులను ఆదేశాలు జారీచేశారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించేవారిపై చర్యలు తీసుకుంటామని ఆమె పేర్కొన్నారు.గాంధీ, ఉస్మానియా, నిలో ఫర్, కోఠి, పేట్ల బురుజు ప్రసూతి ఆస్పత్రులు, జిల్లా, ప్రాంతీయ ఆస్పత్రులకు వచ్చే గర్భిణీల సంఖ్య పెరుగుతోంది. ఒకప్పుడు వందల సంఖ్యలో మాత్రమే ఉండే ఓపీ వందల్లో చేరుకుంటోంది. గాంధీ, సుల్తాన్‌బజార్ ప్రసూతి, పేట్లబురుజు, ఉస్మానియా, ఏరియా, జిల్లా ప్రభుత్వ ఆస్పత్రుల్లో వచ్చే గర్భిణీల ఓపీ సంఖ్య రెట్టింపు స్థాయిలో పెరుగుతోంది. గాంధీ ఆస్పత్రిలో గర్భిణీల ఓపీ రోజుకి 150-200 మధ్యలో ఉండే ఓపీ ఇప్పుడు దాదాపు 300 చేరుకుంటోంది. అంతకుముందు రోజువారీ నార్మల్ డెలివరీలు, సిజేరియన్ డెలివరీలు గాంధీలో 20-30, కోఠి మెటర్నిటీ ఆస్పత్రిలో 30-50, పేట్ల బురుజులో 30-50 ప్రసవాలు జరిగేవి. ప్రభుత్వం తీసుకొచ్చిన కెసిఆర్ కిట్ పథకంతో ఇటీవల ఈ సంఖ్య భారీగా పెరిగినట్టు తెలుస్తోంది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వసతులలేమి కారణంగా పెద్దాస్పత్రులపైనా ఒత్తిడి పెరుగుతోంది. మొదట గర్భిణీగా పేరు నమోదును మాత్రం పిహెచ్‌సిల్లో నమోదు చేసుకుంటున్నప్పటికీ ప్రసవానికి పెద్దాస్పత్రుల్లోనే మొగ్గుచూపు తు న్నారు. పిహెచ్‌సిల్లో ప్రసవాల సంఖ్య తగ్గడానికి ఇది కూడా ఒక కారణంగా కనబడుతున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వ ఆస్పత్రుల్లో గతంలో 30 శాతంగా ఉన్న ప్రసవాల సంఖ్య కెసిఆర్ కిట్స్ పథకం వచ్చిన తరువాత 40 శాతానికి చేరి నట్టుగా తెలుస్తోంది. కెసిఆర్ కిట్స్ పథకం మంచి ఫలితాలను సాధిస్తోంది. దోమతెర, బేబీ మ్యాకిన్టోస్, రెండు టవల్స్, దుస్తులు, జాన్సన్ బేబీ పౌడర్, బేబీ న్యాకిన్స్, బేబీ షాంపు, బేబీ ఆయిల్, బేబీ సబ్బులు రెండు, బేబీ సోప్ బాక్స్, ఆట వస్తువులు నవజాత శిశువు కోసం ఉంటాయి. అలాగే తల్లి కోసం రెండు చీరలు, రెండు సబ్బులు, విలువైన కిట్ బ్యాగ్, ప్లాస్టిక్ బకెట్ ఉంటాయి. ప్రభుత్వ ఆస్పత్రుల్లో శ్రేత్ర కాన్పుల సంఖ్యను తగ్గించి సాధారణ ప్రసవాలను పెంచి, మాతాశిశు సంరక్షణలో భాగంగా ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని చేపడుతోంది. అయితే జిల్లా, బోధనాస్పత్రుల్లో ఈ కార్యక్రమం సత్ఫలితాలిస్తున్నప్పటికీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఆశించిన మేరకు ఫలితాలను రాబట్టడంలేదు.

అగ్రిగోల్డ్ బాధితులకు బాసటగా కమిటీ నియామకం

హైదరాబాద్, జనవరి 11, ప్రభాతవార్త: వైఎస్సార్సీ మొదటి నుంచి అగ్రిగోల్డ్ బాధితుల తరుపున అ సెంబ్లీలో, ప్రజాక్షేత్రంలో పలు పోరాటాలు చేసిన సంగతి అందులో భాగంగానే అధ్యక్షుడు జగన్ నిర్ణ యం మేరకు అగ్రిగోల్డ్ బాధితులకు బాసట కమి టీని కేంద్ర కార్యాలయం ప్రకటించింది. ఈ కమిటీ కో-ఆర్డినేటర్‌గా లేళ్ల అప్పిరెడ్డి బాధ్యతలు నిర్వ హించనున్నారు. కమిటీ సభ్యులు ప్రాంతా లవా రీగా బాధితుల సమాచారం సేకరించ డంతోపాటు వారికి అండగా నిలుస్తూ వారికి న్యా యం జరిగే వరకూ పోరాటాన్ని కొనసాగించ నున్నట్లు తెలిపారు.

మందకృష్ణ అరెస్టు అక్రమం: ఎమ్మెల్యే వెంకట వీరయ్య

సైదాబాద్, జనవరి 11 ప్రభాతవార్త: ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగను అక్రమంగా అరెస్టు చేశారని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. చంచల్‌గూడ జైలులో ఉన్న మందకృష్ణ, టిడిపి నాయకులు ప్రతాప్‌రెడ్డితో పరామర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణా ఉద్యమ సమయంలో కెసిఆర్‌పై సెక్షన్ 307 కింద కేసు పెట్టినప్పటికీ ఆయనను అప్పట్లో అరెస్టు చేయలేదని అన్నారు. చట్టం దళితులకు ఒక రకంగా, ఉన్న వాళ్లకు ఒక రకంగా ఉందా అని ఆ యన ప్రశ్నించారు. మందకృష్ణ దళితుల సామాజిక న్యా యం కోసం ఉద్యమం చేస్తున్నారని అన్నారు. ఎంఆర్‌పిఎస్ ఉద్యమాన్ని మూర్ఖ వైఖరితో ప్రభు త్వం అణచి వేయాలని అను కుంటు ందన్నారు. రాష్ట్ర మంత్రి వర్గంలో మాదిగ, మాల, మహిళ లేరని, సామాజిక న్యాయం పూ ర్తిగా దెబ్బతిని ఒకే కుటుంబ పరిపాలన కొన సాగు తుందన్నారు. ఈ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డా యన్నారు. టిడిపి నాయకులు ప్రతాప్‌రెడ్డిపై నాన్ బెయిలబుల్ కేసులు పెట్టి అక్రమంగా అరెస్టు చేయ డం జరిగిందన్నారు. టిఆర్ఎస్‌లోకి రాలేదనే కక్ష తోనే ప్రతాప్‌రెడ్డిపై కేసులు పెట్టడం జరిగిందని ఆ యన ఆరోపించారు. ఉద్యమాలు, ఉద్యమకారులు అన్న ప్రభుత్వానికి వెన్నులో వణుకు పుడుతుంద న్నారు. మందకృష్ణ, ప్రతాప్‌రెడ్డిలపై పెట్టిన కే సులను వెంటనే భేషరతుగా ఉప సంహరించుకుని వారిద్దరిని విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అరెస్టులు, నిర్బంధాలతో ఉద్యమాలు ఆగ వన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ నియంతృత్వ పోక డలను అనుసరిస్తున్నారని ఆయన ఆరోపించారు.

శివకాశిలో టపాకాయల తయారీ బంద్

ముంబాయి, ఢిల్లీ నగరాలలో బాణాసంచా కాల్చడంపై నిషేధం ఎత్తివేయాలని డిమాండ్

హైదరాబాద్, జనవరి 11, ప్రభాతవార్త: ముంబాయి, ఢిల్లీ నగరాలలో బాణాసంచా కాల్చడంపై అక్కడి ప్రభుత్వాలు విధించిన నిషేధాన్ని వెంటనే తొలగి ంచాలని కోరుతూ తమిళనాడులోని శివకాశిలో పక్షం రోజులుగా టపాకాయల తయారీ సంస్థలు నిరవధిక బంద్‌ను నిర్వహిస్తున్నాయి. బాణాసంచా తయారీ ఫ్యాక్టరీలు ఎక్కు వగా వున్న ప్రాంతం శివకాశి కావడం గమనార్హం. ప్రపంచంలో ఎక్కడా లేనంతగా ఈ ప్రాంతంలో వెయ్యికిపైగా టపా కాయల తయారీ ఫ్యాక్టరీలు వున్నాయి. ఇం దులో దాదాపు ఐదు లక్షల మంది కార్మికులు పని చేస్తున్నారు. వాతావరణం ఎల్లవేళలా చల్లగా వుండ డం, ఉష్ణోగ్రతలు 20 నుంచి 25 డిగ్రీల లోపలే వుండడం వల్ల శివకాశిలో బాణాసంచా ఫ్యాక్టరీలు ఎక్కువ సంఖ్యలో వెలిశాయి. ఈ తరహా వాతావరణం ప్రపంచంలోని అతికొన్ని ప్రాంతా లలోనే వుండడం విశేషం. దేశ, వి దేశాలకు శివకాశి నుంచి బాణాసంచా వెళుతుంటుంది. ప్ర పంచ వ్యాప్తంగా తయారయ్యే బాణాసంచాలో దాదాపు సగం వాటా శివకాశిదేనని చెబుతుంటారు. ఏడాది పొడవునా 24 గంటల పాటు ఇక్కడ బాణాసంచా తయారీ జరుగుతూనే వుంటుంది. ఇందుకోసం కార్మికులు నిరంతరం మూడు షిఫ్టుల్లో పని చేస్తుంటారు. ఆ టువంటి శివకాశిలోని బాణా సంచా తయారీ సంస్థలు ఉన్నట్లుండి ఉత్ప త్తిని నిలి పివేశాయి. ముంబాయి, ఢిల్లీ నగరాల్లో కాలు ష్యం ఎక్కువ అవుతుందంటూ బాణాసంచా కాల్చడాన్ని తొలిసారిగా అక్కడి ప్రభుత్వాలు నిషేధించాయి. మొదట దీపావళి పండగ సందర్భంగా విధించిన నిషేధం ఆ తరువాత శాశ్వతంగా అమలు చేశాయి. ఈ నిషేధంపై శివకాశిలోని బాణాసంచా ఫ్యాక్టరీలు ఒక్కసారిగా భగ్గుమన్నాయి. ఇది తమ వ్యాపారానికి పూర్తిగా విరుద్ధమని పేర్కొంటూ ఉత్పత్తిని నిలిపివేశాయి. దీంతో ఐదు లక్షల మంది కార్మికులు రోడ్డున పడ్డారు. బాణాసంచా ఫ్యాక్టరీలు ఉత్పత్తి నిలిపివేత కారణంగా ఇప్పటి వరకు 300 కోట్ల రూ పాయల నష్టం వాటిల్లిందని ని అధికారులు అంచనా వేశారు. దేశ వ్యాప్తంగా అన్ని ప్రాంతాలకు శివ కాశి లో తయారయ్యే బాణాసంచాయే పంపిణీ అవు తుంది. ఇప్పుడు ఇక్కడ ఉత్పత్తి పూర్తిగా నిలిచి పోవడంతో ఇతర ప్రాంతాలకు సరఫరా ఆగి పో యింది. ఈ కారణంగా వచ్చే దీపావళికి బాణా సంచా సరఫరాలో కొరత పడే వీలుంది.

సంక్రాంతి గ్యాస్ దోపిడీ..బ్లాక్ మార్కెట్‌లో దర్జాగా అమ్మకాలు

మురికివాడలు అడ్డాగా మార్చుకుని సాగిస్తున్న దందా

అసలు కంటే అదనంగా రూ.350లకు విక్రయిస్తున్నారు

వాహనాలకు సరఫరాలు చేస్తున్న మధ్యవర్తులు

హైదరాబాద్,జనవరి 11 ప్రభాతవార్త: నగరంలో గ్యాస్ ఏజెన్సీల నిర్వాహకులు ఎల్పీజీ సిలిండర్లను రూట్‌మార్చి జేబులు నింపుకునే కార్యక్రమాలకు తెరలేపుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి .సంక్రాంతి పండుగ రావడంతో గ్యాస్ వాడకం ఎక్కువ ఉంటుందని గ్రహించిన ఏజెన్సీలు ఉద్దేశపూ ర్వకంగా కృత్రిమ కొరత సృష్టిస్తున్నారు.ఇదే అదనుగా భావించి మరికొందరు యాజమాన్యాలు సొమ్ము చేసుకునేందుకు బ్లాక్ మార్కెట్ దందాకు ఒడి గడు తున్నారు. పలు మురికివాడలు కేంద్రాలుగా చేసు కుని అక్రమ గ్యాస్ సిలిండర్ల దందాను సాగి స్తున్నట్లు సమాచారం. వినియోగదారులు వంటగ్యాస్ కోసం బుకింగ్ చేస్తే 8 రోజులకు ఇంటికి ఏజె న్సీకి వాహనం వస్తుంది. ఆసమయంలో య జమానులు అందుబాటులో లేకుంటే వాటిని దారి మళ్లిస్తూ అదనపు దోపిడీ చేస్తున్నారు.ఒకవేళ అత్య వసరంగా ఒక సిలిండర్ కావాలని అడిగితే తాము సక్రమంగా వ్యాపారం చేస్తున్నామని, నిబంధనలు



ప్రకారం గ్యాస్ సిలిండర్లు ఇస్తామని సూక్తులు వలి ్లస్తున్నారు.గ్యాస్ ఏజెన్సీల యాజమాన్యాల కంటే ఆటోలపై వెలిసిన గ్యాస్ సిబ్బంది చేతివాటం ఎక్కు వగా ఉన్నట్లు పలువురు వినియోగదారులు మండి పడుతున్నారు. పాత ఆటోలు,కార్లకు ఈగ్యాస్ వినియోగం ఎక్కువ కావడంతో చిన్న సిలిం డర్లలో గ్యాస్ నింపి వాటి ద్వారా అధిక ధరలు విక్ర యిస్తున్నారు. నగరంలో మలక్‌పేట, సైదాబాద్, అంబర్‌పేట, తార్నాక, ఉప్పల్, వనస్థలిపురం, హయత్‌నగర్, సరూర్‌నగర్, మీర్‌పేట, శివ రాంపల్లి, అత్తాపూర్, షేక్‌పేట, రహ్మత్‌నగర్, బోర బండ, ముషీరాబాద్, బాలానగర్ వంటి ఏరియాల్లో ఈదందా సాగుతున్నట్లు ఇటీవల అధికారుల దర్యా ప్తుల్లో బయటపడింది. నగరంలో 135 గ్యాస్ ఏజెన్సీలు ఉండగా వాటిలో 28లక్షల కనెక్షన్లు ఉన్నాయి.నిత్యం ఈఏజెన్సీలు 85వేల వరకు విని యోగదారులకు సరఫరా చేస్తున్నారు.ఎల్పీజీ వంటింటి గ్యాస్ 14కిలోలు రూ.613 ఉండగా, బ్లాక్ మార్కెట్‌లో రూ.900లకు ఇస్తున్నారు. 19కి లోల సిలిండర్ రూ.1137ఉండగా, బ్లాక్‌లో రూ.1550లకు విక్రయిస్తున్నారు.5కిలో సిలిండర్ రూ.225 ఉండగా, నల్లబజార్‌లో రూ.530లకు అమ్మకాలు చేస్తున్నారు.ఎల్పీజీ స్టేషన్లు 32 ఉండ గా, ఆటోలు 523లు ఉన్నట్లు అధికారులు గణా ంకాలు చెబుతున్నాయి. పలుమార్లు గ్యాస్ కష్టాల గురించి స్థానికులు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా, ఏజెన్సీల నిర్వాహకులు తమ రాజకీయ పలుకుబడి సివిల్ సప్లయి అధికారులు దాడులు చేయకుండా ఒత్తిడి చేస్తున్నారు. గ్యాస్‌డీలర్లు పలు పార్టీ నాయ కులకు సంబంధించిన దేనని చెబుతూ తమ దందా కు ఆటంకం జరగకుండా ఎత్తులు వేస్తు న్నారు .స్థా నిక ఎమ్మెల్యే ఐదు పులుసని ప్ర శ్నించిన పోలేని సమాధానం చెప్పిన సందర్భాలు చాలా ఉన్నాయి.

నాగా సమస్య పరిష్కరించేంతవరకూఎన్నికలు వాయిదా

ప్రధాని మోడీకి నాగా ఉద్యమనేతల లేఖలు

గౌహతి,జనవరి 11: కల్లోలిత నాగాలాండ్ సమ స్యకు ఎన్నికలముందే పరిష్కారం చూపించాలని వివిధ సంఘాలు కోరుతున్నాయి. ఏడుదశాబ్దా లుగా నాగాలాండ్ కల్లోలిత ప్రాంతంగా అట్టుడికి పోతున్న సంగతి తెలిసిందే. ఈశాన్యరాష్ట్రంలో నెల కొన్న కల్లోలిత పరిస్థితులకు పరిష్కారం చూపించిన తర్వాతనే ఎన్నికలునిర్వహించాలని, అప్పటివరకూ కేంద్రం వాయిదా వేయాలని వివిధరాజకీయ పార్టీ లు, వివిధ ఉద్యమగ్రూపులు కేంద్రానికి విజ్ఞప్తి చేసాయి. నాగాలాండ్ గిరిజనమండలి, కేంద్ర నాగా లాండ్‌గిరిజనమండలి రెండూ కూడా ప్రధాని నరేంద్రమోడీకి లేఖరాసాయి. ఎక్కువ ప్రభావ వంతమైన గావోన్‌బుర్హా ఫెడరేషన్ ఆఫ్ నాగా లాండ్‌కూడా ప్రధానికి ఇదే డిమాండ్‌పై లేఖ రా సింది. ఈ సమూహంలో గ్రామపాలకొర్గ ఛీఫ్‌లు సై తం ఉన్నారు. అవినీతి, అసంబద్ధ పన్నుల వి ధానంపై ఈ సంస్థ ఉద్యమిస్తున్నది. 2013లో ఎన్నికైన ప్రస్తుత అసెంబ్లీ కాలపరిమితిమార్చి 13తో ముగుస్తుంది. వచ్చేనెలలోనే ఈఅసెంబ్లీకి ఎన్నికలు నిర్వహించాలని మేఘాలయ,త్రిపుర రాష్ట్రాలతో పాటునాగాలాండ్‌కు సైతం ఎన్నికలను జరిపేందుకు



కేంద్రంనిర్ణయించింది. ఈలోపే ముఖ్యమంత్రి టిఆర్ జెలియాంగ్ కేంద్రహోంమంత్రిరాజ్ నా థ్‌సింగ్‌ను ఢిల్లీలో కలిసి నాగాలాండ్‌సమస్యకు ఎన్ని కలముందే పరిష్కారం తీసుకురావాలని కోరారు. అలాగే హోంమంత్రి కూడా జలియాంగ్‌కు హామీ ఇస్తూ నాగాప్రజల డిమాండ్లపై అధ్యయనం జరు గుతోందని,నాగాప్రజా నేతలతో కలిసి సమావేశం ఏర్పాటుచేసి ఆ సమావేశం వివరాలను నాగా లాండ్‌ప్రభుత్వానికి తెలియజేసేస్తామని హామీ ఇవ్వారని సీఎం కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. జెలియాంగ్ ఆధ్వర్యంలోని నాగా పీపుల్స్ ఫ్రంట్(ఎన్‌పిఎఫ్) నాగాలాండ్‌లో సంకీర్ణ ప్రభుత్వం కొనసాగిస్తోంది. భారతీయ జనతాపార్టీ కూడా ఈకూటమిలో భాగమే. గతనెలలోనే 60మంది సభ్యులున్న అసెంబ్లీ ఒకతీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించింది. నాగా రాజకీయ సమస్యకు సర్వ జన ఆమోదమైన పరిష్కారాన్ని తీసుకు రావాలని ఎన్నికలకుముందే పరిష్కరించాలని తీర్మానం చేసారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు విసాశోలీ లోంగు మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం కూడా సాధ్యమైనంత త్వరలోనే పరిష్కరించాలని చూస్తోందని, సత్వరమే ఒక నిర్ణయం వెలువడుతుందని భావిస్తున్నట్లు తెలి పారు. నేషనల్ సోషలిస్టు కౌన్సిల్ ఆఫ్ నాగా లాండ్‌తోకలిసి ఈసమస్య పరిష్కారానికి అవ సరమైన చట్టపరమైన రూపకల్పనకోసం కేంద్రం ఒ ప్పందంచేసింది. దశాబ్దాల తరబడినాగా లాండ్‌లో గ్రేటర్‌నాగాలిమ్ ఏర్పాటుచేయాలని, నాగా నివాసితులు ఎక్కువగా ఉన్న పరిసర రా ష్ట్రాలను సైతం విలీనంచేసి గ్రేటర్‌రాష్ట్రంగా ఏర్పాటుచేయాలని డిమాండ్‌చేస్తున్నారు. ఈ ఒప్పందానికి సంబంధించిన వివరాలు ఇప్పటికీ వెల్లడికాలేదు. మరో అతునాగాగ్రూప్‌లు కూడా గత ఏడాది ఆక్టోబరులో చర్చల్లో పాల్గొన్నాయి. సత్వ రమే ఒక తుది పరిష్కారం రాగలదని ఆశిస్తున్నట్లు నేతలు చెపుతున్నారు. చర్చల్లో ఉన్నసమయంలో ఎన్నికలు వాయిదా వేయడమేమంచిదని వారంతా ముక్తకంఠంతో చెపుతున్నారు. తియా లోంగ్‌చార్ ఈ కూటమికి కోకన్వీనర్‌గా వ్యవహరిస్తున్నారు ఎన్నికలవాయిదా వేయడం ఏమంత నులువు కాదని సంక్లిష్టమైననిర్ణయమని నాగాలే అంగీ కరిను ్నారు. ఎన్నికల సంఘం నిబంధనలమేరకు ఎన్ని కలు వాయిదావేయడం నిలిపివేయడం కేవలం ఎంతో అత్యవసర సమయాల్లోమాత్రమేజరుగుతుంది. రాజ్యాంగ సవరణతోనే సాధ్యం అవుతుంది. వచ్చే ఒకటిరెండునెలల్లో పరిష్కారానికి వచ్చిన పక్షంలో ఎన్నికలు వాయిదా పడతాయి. రెండు దశా బ్దాలుగా సంప్రదింపులు,చర్చలు జరుగుతునే ఉన్నాయని, పౌరహక్కులకున్నకైన విధా నంలో అన్ని వర్గాలకుఆమోదయోగ్యంగా ఉండే ఒట్టు నాగాలు కోరుతున్నారని నాగాలాండ్ కాంగ్రెస్‌ఛీఫ్ కె.థేరి వెల్లడించారు.

రైతులను పట్టించుకోని కేంద్ర ప్రభుత్వం:చాడ వెంకటరెడ్డి



కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న సిపిఐ కార్యకర్తలు

సైఫాబాద్, జనవరి 11 ప్రభాతవార్త: దేశవ్యాప్తంగా అనేక సమస్యలతో సామాన్య ప్రజలు, రైతులు సత మతం అవుతున్నా పట్టించుకోని కేంద్ర ప్ర భుత్వం సిగ్గులేకుండా విదేశీ బహుళజాతి సంస్థలకు ఎర్ర తివాచీ పరుస్తున్నదని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్య దర్శి చాడ వెంకటరెడ్డి నిశితంగా విమ ర్శించారు. సింగిల్ బ్రాండ్ రిటైల్ ట్రేడింగ్ నిర్మాణ రంగాలలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డిఐ)ను వంద శాతానికి పెంచుతూ కేంద్ర మంత్రి వర్గం అనుమతి తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ సిపిఐ హైదరా బాద్ నగర సమితి ఆధ్వర్యంలో అనేక మంది సిపిఐ కార్యకర్తలు హిమాయత్‌నగర్‌లోని వై జంక్ష న్‌లో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన సందర్భంగా చాడ ప్రసంగించారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలన్నింటిని మరిచిన బిజెపి ప్రభు త్వంపై ప్రజలు తిరుగుబాటు చేసే సమయం ఆసన్న మైందని హెచ్చరించారు. బిజెపి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రిటైల్ రంగంలో ఎఫ్‌డిఐలను వ్యతి రేకించిందని, ప్రస్తుత అధికారంలోకి రాగానే వాటిని అనుమతించడం కపటత్వానికి నిదర్శనమన్నారు. కేంద్ర ప్రభుత్వం బడుగుల జీవితాలతో చెలగాటమాడుతూ విదేశీ కంపెనీలకు పెట ్టుబడులతో భారత ఆర్థిక వ్యవస్థ బహుళజాతి సం స్థల చేతుల్లోకి పోయినట్లేనని ఆయన ఆందోళన వ్య క్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయంతో భారత రి టైల్ రంగాన్ని విదేశీ కంపెనీలు నియంత్రించే అవ కాశం ఏర్పడిందని, బహుళజాతి సంస్థలు జకాప్ర తిబింబిస్తూ చేయాలనుకుంటున్నాయని, దీంతో దేశీయ రిటైల్ వర్తకులు, దుకాణదారులకు తీవ్రంగా నష్టం వ స్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీనిని ప్రజలంతా ఐక్యంగా ఉండి తీవ్రంగా వ్యతి రేకించాలని ఆయన పిలుపునిచ్చారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యు డు వి.ఎస్.బోస్ మాట్లాడుతూ కేంద్ర మంత్రివర్గ నిర్ణ యం దేశ ప్రజల ఆర్థిక వ్యవస్థను విచ్ఛిన్నం చేయ డానికేనని ఆరోపించారు. విదేశీ కంపెనీలకు పెట ్టుబడులకు అనుమతించిన కేంద్ర ప్రభుత్వ తీరును ఎండగట్టారు. కార్పోరేట్ సంస్థలకు కొమ్ముకాస్తూ దేశీయ వ్యాపారాలను దెబ్బతీయడానికే కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నిందని ఆయన ధ్వజమెత్తారు.

కెసిఆర్‌ను తిట్టినవారే మంత్రులుగా కొనసాగుతున్నారు: హోం మంత్రి నాయిని నరసింహారెడ్డి

సైఫాబాద్, జనవరి 11 ప్రభాతవార్త: తెలంగాణ మలి దశ ఉద్యమ సమయంలో ముఖ్యమంత్రి కెసిఆర్ ను బూతులు తిట్టినవారే నేడు మంత్రి వర్గంలో మంత్రులుగా, ఎంపిలుగా, ఎంఎల్ఏలుగా కొన సాగుతున్నారని రాష్ట్ర హోం శాఖ మంత్రి నాయిని నరసింహారెడ్డి విమర్శించారు. రాష్ట్రంలో తెలు గు దేశం పార్టీని నామారూపాలు లేకుండా చేయా లనే లక్ష్యంతో అందరిని టిఆర్ఎస్ పార్టీలోకి తీసు కుంటున్నామని ఆయన స్పష్టం చేశారు. 1069 తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల సంఘం అధ్య క్షులు రూపొందించిన నూతన సంవత్సర క్యా లెండర్‌ను గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో మంత్రి ఆవిష్కరించి ప్రసంగించారు. యుపిఎ ఛైర్ పర్సన్ సోనియాగాంధీ పార్లమెంట్‌లో తెలంగాణ బిల్లును ప్రవేశపెట్టారని, అసాధ్యమనుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ సాధ్యం చేశారని ఆయన ప్రసంగించారు. 1969లో తెలంగాణ తొ లి ఉద్యమం స్ఫూర్తితోనే మలిదశ ఉద్యమంతో తెల ంగాణ రాష్ట్రం సాధించుకోవడం జరిగిందని, అయి తే తొలిదశ ఉద్యమంలో పాల్గొన్న వారికి పెన్షన్ ఇవ్వడం సాధ్యం కాదని, మలిదశ తెలంగాణ ఉద్య మంలో లక్షలాది మంది ప్రజలు పాల్గొన్నారని, అందరికి పెన్షన్ ఇవ్వడం సాధ్యం కాదన్నారు. ఆర్టీసీ నష్టాలలో ఉందని నాటి ఉద్యమకారులకు ఉచితంగా బస్ ప్రయాణ సౌకర్యం కల్పించలేదమని ఆయన స్పష్టం చేశారు. ఉద్యమకారుల డిమాండ్లను ముఖ్యమంత్రి దృష్టికి మాత్రం తాను తీసుకు వెళ తానని, కాని అందరిని ప్రగతి భవన్‌కు తీసుకు వెళ్లడం సాధ్యం కాదని, అనుమతి లేదని మంత్రి వివరణ వ్యక్తం చేశారు. సంఘం రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చక్రపాణి రామరాజు, మారం సంతోష్‌రెడ్డి మాట్లాడుతూ 1969 తెలంగాణ ఉద్యమకారులకు పెన్షన్ చెల్లించాలని, ఉచితంగా వైద్య సౌకర్యం, ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం కల్పించాలని, నామినేటెడ్ పదవులలో అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

మాటతప్పిన గోవా సిఎం పరిక్కర్ క్షమాపణ చెప్పాలి :కర్ణాటక మంత్రి హెచ్.కె.పాటిల్


విలేకరుల సమావేశంలో మాట్లా డుతున్న కర్ణాటక పంచాయతీ రాజ్ శాఖ మంత్రి హెచ్.కె.పాటిల్

బెంగళూరు,జనవరి 11,(ప్రభాతవార్త): కర్ణాటక విధానసభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఇక్కడి బిజెపి నాయకుల మాటలు విని ఉత్తర కర్ణాటకకు మహదాయి నదీనుంచి త్రాగునీటిని విడుదల చేస్తామని కమలం నాయకులకు లేఖరాసి మాటతప్పిన, గోవా సిఎం మనోహార్ పరిక్కర్ బేషరతుగా కన్నడ రైతులకు ప్రజలకు క్షమాపణలు చెప్పాలని కర్ణాటక గ్రామీణాభివృద్ధి పంచాయతీరాజ్ శాఖ మంత్రి హెచ్.కె.పాటిల్ డిమాండ్ చేశారు.రాష్ట్ర రైతులను వట్టిమాటలతో మోసగించిన గోవా సిఎం వెంటనే క్షమాపణలు కోరాలన్నారు.ఆయన గురువారం బెంగళూరు విధానసౌధలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు.వచ్చే విధానసభ ఎన్నికల్లో కమల పక్షాన్ని ఇక్కడ గెలిపించేందుకు మహదాయి జల వివాదాన్ని పావుగా వాడుకున్న బిజెపి అధ్య క్షుడు యడ్యూరప్ప, ధార్వాధ ఎంపీ ప్రహ్లాద్ జోషి తక్షణం తమ లోక్‌సభ స్థానాలకు రాజీనామా చేసి ప్రజల ముందు క్షమాపణలు కోరాలని చెప్పారు. శాసనసభ విపక్ష నాయకుడు జగదీశ్ షెట్టర్ కూడా వెంటనే తమ విపక్ష నాయకుడి స్థానానికి, శాసన సభ్యత్వానికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.పలు సంవత్సరాలుగా కర్ణాటక, గోవా, మహారాష్ట్రల మధ్య మహదాయి జలవివాదం నలుగుతోంది.వచ్చే ఎన్నికల్లో ఈ సమస్యని పరిష్కరించి రాజకీయ లబ్ది పొందాలని బిజెపి నాయకత్వం కుట్రకు పాల్పడిందని ధ్వజ మెత్తారు. అంత రాష్ట్ర జలవివాదాన్ని చర్చల ద్వారా పరిష్క రించుకోవాలని మహదాయి ట్రైబ్యునల్ సూచించినా కూడా ఇన్నాళ్ల ఈ సమస్యను పట్టించుకోని గోవా సిఎం, తమ పార్టీ నాయకుల వత్తిడికి లొంగి గత డిసెంబర్ 21న యడ్యూరప్పకు లేఖను రాసి త్రాగునీటి అవసరాలకు నీరిస్తామని చెప్పారు.ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిగా మనోహార్ పరిక్కర్ కర్ణాటక సర్కారుతో వ్యవహరించకుండా తమపార్టీ నాయకులకు లేఖరాసి ఇరుకునపడ్డారు.దీన్నుంచి బయటపడేందుకు మహదాయి జలవివాదాన్ని ట్రైబ్యునల్ తీర్పు ద్వారానే పరిష్కరించుకోవాలని బుధ వారం వ్యాఖ్యలు చేయటం సదరు సిఎంకు భారతదేశ ఫెడరల్ వ్యవస్థ పట్ల నమ్మకం లేని వ్యక్తిగా రుజువు చేసిందని ఆరోపించారు. గోవా సిఎం కర్ణాటక సిఎంతో లేఖలు చర్చలు జరిపితే దీనికి చట్టబద్దత ఉండేదన్నారు. ఇలా కాకుండా రాజకీయ లబ్ది కోసం తమ పార్టీ నాయకులను తృప్తి పరచేందుకు లేఖ రాయటం అనే నాటకం ఆడి కర్ణాటక ప్రజలను మోసగించారు. దీనికి గోవా సిఎం క్షమాపణలు చెప్పాలి.మహదాయి నదీ బేసిన్‌లో ఏటా 200 టిఎంసి జలాలు సముద్రంపాలు అవుతున్నాయి.దీంట్లో కర్ణాటక సరిహద్దుల గుండా మరో 48టిఎంసి జలాలు వృధాఅవుతున్నాయి.ఈ జలాలను కర్ణాటకకు మళ్లించేందుకు సిద్దరామయ్య ప్రభుత్వం మహదాయి డైవర్షన్ స్కీం కళసా బండూరి పథకాలను జారీచేసేందుకు అవసరమైన నిర్మాణాలు చేపడుతుంటే గోవా ప్రభుత్వం మోకాలు అడ్డుపెట్టి ఇబ్బందులు సృష్టించింది. కేవలం 7.58టిఎంసి జలాలను కర్ణాటక విని యోగించుకుందామంటే ట్రైబ్యునల్ వద్దే మీగోడు చెప్పుకోమని గోవా మొండికేయటం బాగో లేదన్నారు. మహదాయి న్యాయపంచాయతీ మండలిపై మూడు రాష్ట్రాలకు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవటంలో గోవా అడ్డుపడిందని ఆరో పించారు. బిజెపి నాయకుల మోసకారితనం పరిక్కర్ వ్యాఖ్యల ద్వారా బట్టబయలు అయ్యిందని చెప్పారు. మహదాయి జలాల కోసం గత రెండు సంవత్సరాలుగా ధర్నా నిర్వహిస్తున్న రైతులకు బిజెపి నాయకులు ఏం సమాధానం చెబుతారని నిలదీశారు.మహదాయి జలాల వివాదం పరిసమాప్తం చేయకుండా జఠిలం చేసిన బిజెపి నాయకులు వచ్చే ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది.తగుదునమ్మా అంటూ చట్టబద్దతలేని ఒక లేఖతో రాజకీయ లబ్ది పొందాలనుకున్న కమల నాధులకు త్వరలో ప్రజలు బుద్దిచెబుతారని అన్నారు. జనవరి 25 కర్ణాటక బంద్‌కు సమ్మతం : మహదాయి జలాలను కర్ణాటకకు వదిలేందుకు గోవా సిఎం అనుసరిస్తున్న మొండివైఖరీను నిరసిస్తూ ఈనెల 25న కన్నడసంఘాలు రైతు సంఘాలు రాష్ట్ర బంద్‌కు పిలుపిచ్చాయి.దీనికి ఉత్తర కర్ణాటక ప్రతినిధిగా తన సమ్మతం ఉందని హెచ్.కె.పాటిల్ చెప్పారు.

రూ.13,150కోట్ల నుంచి రూ.6,076.86కోట్లకు బల్దియా బడ్జెట్ కుదింపు

అక్రమ హోర్డింగ్, బస్‌షెల్టర్ల ఏర్పాటుపై విజిలెన్స్‌తో విచారణ

ఔట్‌సోర్సింగ్ పద్ధతిన 175 మంది వర్క్ ఇన్‌స్పెక్టర్ల నియామకం

హైదరాబాద్, జనవరి 11 ప్రభాతవార్త హైదరాబాద్ మహానగర పాలక సంస్థ 2018-19 వార్షిక బడ్జెట్‌ను రూ.13,150 కోట్ల నుంచి రూ.6076.86 కోట్లకు కుదిస్తూ తీర్మాణం ప్రతిపాదించారు. దీంతో పాటు గడిచిన పది సంవత్సరాలుగా వచ్చిన అక్రమ హోర్డింగ్‌లు, బస్‌షెల్టర్ల ఏర్పాటుపై రాష్ట్ర విజిలెన్స్ విభాగంతో విచారణ జరిపించాలని నిర్ణయించారు. గురువారం జరిగిన స్థాయి సంఘం తీర్మాణంలో పలు కీలక అంశాలకు ఆమోదం తెలిపారు. మేయర్ బొంతు రాంమోహన్ అధ్యక్షతన స్థాయి సంఘం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రస్తుతం హైదరాబాద్ నగరంలో 330 అక్రమ హోర్డింగ్‌లు ఉన్నట్లు గుర్తించడం జరిగిందని, వీటిని తొలగించడానికి టెండర్లను ఆహ్వానించినట్లు తెలిపారు. గత దశాబ్దకాలంగా హైదరాబాద్ నగరంలో అనుమతిలేని అక్రమ హోర్డింగ్‌లు పెద్ద ఎత్తున వచ్చాయని, దీనికి బాధ్యులైనవారికి గుర్తించి తగు చర్యలు తీసుకోవడానికి రాష్ట్ర విజిలెన్స్ విభాగంచే విచారణ జరిపించాలని కమిషనర్ సూచించారు. మన్సురాబాద్‌లో డ్రైనేజీ ప్రమాదంలో మరణించి వ్యక్తి భార్యకు ఔట్‌సోర్సింగ్ పద్దతిలో ఉద్యోగం కల్పించడానికి నిర్ణయించారు. ఫిబ్రవరి మొదటి వారంలో జరగనున్న స్వచ్ఛ సర్వేక్షణ్‌లో నగర వాసులకు ముఖ్యంగా కాలనీ సంక్షేమ సంఘాలు, వార్డు ఏరియా కమిటీల సభ్యులు, స్వచ్ఛంద సంస్థలను పాల్గొనేలా కార్పోరేటర్లు పెద్ద ఎత్తున ప్రచార అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని మేయర్ స్థాయిసంఘ సభ్యులను కోరారు. దివంగత మాజీ కార్పోరేటర్ సింగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి స్మారకార్థం సైదాబాద్ ప్రాంతంలోని రెండు పార్కులు, రెండు కమ్యునిటీ హాళ్లకు ఆయన స్మారక పేర్లు పెట్టాలని స్థానిక ఎమ్మెల్యే, కార్పోరేటర్లు చేసిన విజ్ఞప్తికి మేయర్ ఆమోదించారు. వీక్లి మార్కెట్లు జరిగే ప్రాంతాల్లో తడి చెత్తతో ఎరువులు తయారు చేసే విధంగా కంపోస్టు పిట్‌లను స్థానికంగా ఏర్పరచాలని మేయర్ ఆదేశించారు.

స్థాయి సంఘంలో చేపట్టిన తీర్మానాలు

డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం, ఇతర ఇంజనీరింగ్ ప్రాజెక్టుల నిర్మాణానికి 175 మంది వర్క్ ఇన్‌స్పెక్టర్లను ఔట్‌సోర్సింగ్ పద్దతితో నియమించాలని నిర్ణయం.జిహెచ్‌ఎంసిలో ఉన్న ఔట సోర్సింగ్ డ్రైవర్లు 977, వర్కర్లు 1537 మందిని మూడేళ్ల పాటు కాంట్రాక్టు పద్ధతిని కొనసాగించడానికి ఆమోదం మాజీ కార్పోరేటర్ దివంగత సింగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి స్మారకంగా రెండు పార్కులు, రెండు కమ్యునిటీ హాళ్లకు ఆయన పేరు పెట్టాలని తీర్మానించారు. బండ్లగూడలో నిర్మాణంలో ఉన్న సౌత్‌జోన్ కార్యాలయ భవనంలో రూ.5.80కోట్ల వ్యయంతో ఐదు, ఆరు అంతస్తుల నిర్మాణానికి ఆమోదం, జిహెచ్‌ఎంసి 2018-19 వార్షిక బడ్జెట్‌ను రూ.13,150 కోట్ల నుంచి రూ.6076.86కోట్లకు కుదిస్తూ తీర్మానం. గతంలో ప్రతిపాదించిన మూసి పరివాహక అభివృద్ధి, హైదరాబాద్ రోడ్ డెవలప్‌మెంట్, హౌజింగ్ కార్పోరేషన్ నిధులను జిహెచ్‌ఎంసి బడ్జెట్‌లో కాకుండా ఆయా రంగాలకు ఏర్పాటుకు చేసిన ప్రత్యేక కార్పోరేషన్లకే కేటాయించినందున బడ్జెట్‌ను రూ.6076.86కోట్లకు పరిమిత చేస్తూ చేసిన తీర్మాణానికి ఆమోదం తెలిపారు.సిద్ది అంబం బజార్ మజీదు నుంచి బేగంబజార్ పెట్రోల్ బంకు వరకు 60 ఫీట్ల రోడ్డు విస్తరణకు కోల్పోతున్న 47 ఆస్తుల సేకరణకు ఆమోదం హుస్సేన్‌సాగర్ సర్‌ప్లస్ నాలాను ఫివర్ హాస్పిటల్ వద్ద విస్తరించడానికి 3364.44 చదరపు అడుగుల భూమని సేకరించడానికి హైకోర్టు ఆదేశాలను అనుసరించి 50శాతం నిధులు రూ.4,30,94,827 లను సిటీ సివిల్ కోర్టులో డిపాజిట్ చేయడానికి ఆమోదం,కాటేదాన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో రూ.5.95కోట్ల వ్యయంతో స్విమ్మింగ్ పూల్ నిర్మానం, ఇతర వసతుల కల్పనకు కేటాయించేందుకు ఆమోదం లైజన్ ఆఫీసర్‌గా పని చేస్తున్న రిటైర్డ్ సూప రింటెండెంట్ జి.నర్సింగరావు పారితోషికాన్ని రూ.15వేల నుంచి రూ.25 000లకు పెంచే తీర్మాణానికి ఆమోదం, జిహెచ్ఎంసి ఎన్నికల విభాగంల ఔట్ సోర్సింగ్‌పై పని చేస్తున్న సి.హెచ్.రవీందర్‌నాథ్ పారితోషికాన్ని నెలకు రూ.55వేలను పెంచుతూ తీర్మాణం. ఈ సమావేశంలో బంగారి ప్రకాష్, గద్వాల్ విజయలక్ష్మి, కొప్పుల విజయలక్ష్మి, కొప్పుల విఠల్‌రెడ్డి, మిర్జా రియాజ్ అల్ హసన్ ఆఫింది, సామ స్వప్న, ముజాఫర్ హుస్సేన్, ఫరాబిన్ అబ్దుల్ సమ్మద్, పరమేశ్వర్‌సింగ్, రాజేందర్‌యాదవ్, నర్సింహ యాదవ్‌లు హాజరయ్యారు.

ప్రైవేటు బస్సుల 'సంక్రాంతి' దోపిడీ

50% పైగా అదనపు ఛార్జీలు వసూలు నియంత్రణ లేని రవాణా శాఖ

హైదరాబాద్, జనవరి 11, ప్రభాతవార్త: రాష్ట్రంలోని ప్రైవేటు ట్రావెల్స్ బస్సులు నిర్వాహకులు సంక్రాంతి పండుగకు సొంత ఊళ్లకు వెళ్లే.. నగర ప్రజలను నిలువుదోపిడి చేస్తున్నారు. ఇప్పటివరకూ ఉన్న ఆయా బస్సుల ఛార్జీలను 50 శాతానికి పైగా పెంచి దోచుకుంటున్నారు. సంక్రాంతి పండుగకు ప్రధానంగా హైదరాబాద్ నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాలకు లక్షల సంఖ్యలో కుటుంబాలు వెళుతాయి. అలాగే నగరం నుంచి తెలంగాణ జిల్లాలకు కూడా భారీగానే సొంతూళ్లకు తరలిపోతారు. ఈ పండుగ వచ్చిందంటే చాలు ఆయా ప్రైవేటు ట్రావెల్స్‌కు కాసుల పండుగేనని చెప్పవచ్చు. సంక్రాంతికి పుట్టిన పూళ్లకు..బంధువుల ఇళ్లకు సూదూర ప్రాంతాలకు వెళ్లే కుటంబాలు వారం..పది రోజులు ముందే అడ్వాన్స్‌గా కొంత అదనపు ఛార్జీలు చెల్లించి బస్సుల్లో సీట్లను బుక్ చేసుకున్నారు. ఇప్పుడు అయితే..ఆయా ట్రావెల్స్‌లో బస్సుల్లో సీట్లు కావా లంటే..ఇంతకు ముందున్న ఛార్జీలకు డబుల్ ఛార్జీలను వసూలు చేస్తున్నారు. ఇవ్వకపోతే సీట్లు లేవంటు న్నారు. ఈసందర్భంగా ఆయా ట్రావెల్స్‌కు వెళ్లిన వారికి ఛార్జీలు చూసి చుక్కలు కనిపిస్తున్నాయి. అయితే సంక్రాంతికి ప్రతి ఏడాది తప్పకుండా వెళ్లే అనవాయితీ ఉన్న నగర ప్రజలు అనివార్యంగా అధిక ఛార్జీలను భరించి ఆంధ్రా..తెలంగాణలోని దూర ప్రాంతాలకు సీట్లను బుక్ చేసుకుంటున్నారు. ఉదాహరణకు విజయవాడకు ప్రైవేటు ట్రావెల్స్ రూ.600-700 వరకు ఉందని..అదికాస్తా పండుగ సీజన్‌లో వెయ్యి వరకు పెంచారనీ ప్రయాణీకులు అంటు న్నారు. ఇంకా శని, ఆదివారాల్లోనైతే అయా ఛార్జీలు భరించలేనంత పెరిగే ప్రమాదం కూడా ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదే తరహాలో ఆ ంధ్రాలోని రాజమండ్రి, విశాఖపట్నం, శ్రీకాకుళం, రాయలసీమలోని, అనంతపురం, కడప, చిత్తూర, తెలంగాణలోని ఆదిలాబాద్, నిజామాబాద్, తదితర సూదూర ప్రాంతాలకు ఈ సంక్రాంతికి వెళ్లే ప్రజలకు ఈ ప్రైవేటు ట్రావెల్స్ అధిక ఛార్జీలు మోయలేని భారంగా మారయంటున్నారు. అయితే ఈట్రావెల్స్ ఇష్టారాజ్యంగా వసూలు చేస్తున్న ఈ అధిక ఛార్జీలను నియంత్రించడంలో రవాణా శాఖ అధికారులు చూసిచూడనట్లుగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. ఇందులో మతలబు ఏమిటో అందరికీ తెలిసిందేనని వారు ఆరోపి స్తున్నారు. ఇదిలా ఉంటే ప్రభుత్వ సంస్థలైన ఆర్టీసీకి ఈ సంక్రాంతికి ప్రస్తుతమున్న ఛార్జీలపై అదనంగా ప్రయాణీకులపై ఛార్జీలను వడ్డించేందుకు నిర్ణయించింది. ప్రస్తుతం రిజర్వేషన్ చేసుకుంటేనే దుకు వీలుగా 3,262 ప్రత్యేక బస్సులు నడుపాలని టిఎస్‌ఆర్టీసీ నిర్ణయించింది. ఇవి ప్రతిరోజు తిరిగే సర్వీసులను అదనం అని శాఖ అధికారులు తెలిపారు. ఈనెల 10, 11, 12, 13 తేదీల్లో ఈ బస్సులు నగరం నుంచి బయలుదేరుతాయి. వీటిలో 50 శాతం అదనపు ఛార్జీలు వసూలు చేస్తారు. ముఖ్యంగా విజయవాడ, తిరుపతి, విజయనగరంసహా ఎపిలోని అన్ని జిల్లా కేంద్రాలు, ప్రధాన ప్రాంతాలకే 1,352 సర్వీసులను టిఎస్‌ఆర్టీసీ నడుపుతోంది. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ఎంజీబిఎస్, జేబిఎస్, సిబిఎస్, ఉప్పల్ క్రాస్‌రోడ్స్, ఎల్‌బినగర్, లింగంపల్లి, చందానగర్, ఈసిఐఎల్, కేపీహెచ్‌బికాలనీ, ఎస్ఆంనగర్, అమీర్‌పేట, టెలిఫోన్‌భవన్, దిల్‌సుఖ్‌నగర్ తదితర బస్‌స్టేషన్ల నుంచి బస్సులు నడిచేలా ప్రణాళిక రూపొందించారు. విజయవాడతోపాటు.దూర ప్రాంతాలకు వెళ్లే వాటిని మాత్రమే ఎంజీబిఎస్ నుంచి నడుపుతారు. ఈవిధంగా సంక్రాంతి పండుగ సందర్భంగా అటు ప్రైవేటు ట్రావెల్స్..ఇటు ఆర్టీసీ కూడా అదనపు చార్జీలను పెంచడంతో..సొంతూళ్లకు వెళ్లి అనందించాలనే తమ ఆశ నీరుగారుతోందని లక్షలాది నగర ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రవాణా, ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించిన ఆయా రూట్లలో పెంచిన అధిక ఛార్జీలను నియంత్రించాలని వారు కోరుతున్నారు.

అధిక ఛార్జీలను వసూలు చేస్తున్నాయని ఫిర్యాదు

సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రైవేటు ట్రావెల్స్ వారు ప్రజల నుండి అధికంగా ఛార్జీలు వసూలు చేస్తున్నారని రవాణా శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సునీల్‌శర్మ, టిఎస్ ఆర్టీసీ ఎండి. జి.వి. రమణారావులను గురువారంకలిసి టిఆర్ఎస్ ఎమ్మెల్యే వి.శ్రీనివాస్‌గౌడ్ ఫిర్యాదు చేశారు. అనంతరం సచివాలయంలోని మీడియాతో ఆయన మాట్లాడుతూ ప్రైవేటుట్రావెల్స్ వారు ఆర్టీసీ ఛార్జీలకన్నా రెట్టింపు అంతకన్నా ఎక్కువగా వసూలు చేస్తున్నట్లు తెలిపారు. ఆర్టీసీ ఎండి రమణారావును కలిసి హైదరాబాద్ నుంచి ఆంధ్రా, ఇతర సుదూర ప్రాంతాలకు ఆర్టీసీ బస్సులను నడిపేటట్లు చర్యలు తీసుకోవాలని కోరనన్నారు. అలాగే ట్రాన్స్‌పోర్టు ప్రిన్సిపల్ సెక్రెటరీ సునీల్‌శర్మను కూఆ కలిసి ప్రైవేటు ట్రావెల్స ప్రజల వద్ద నుంచి ఆర్టీసీ బస్సుల కన్నా అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నట్లు దృష్టికి తీసుకొచ్చామన్నారు. వాటిపై చర్యలు తీసుకోవాలని కోరానన్నారు. తెలంగాణలో లారీల నుంచి మున్సిపాలిటీ, గ్రామ పంచయాతీలలో లారీలపై టైబా, తాయిబజార్, ఇతర పేర్లపై అనధికారికంగా పన్ను వసూలు చేస్తున్నారనీ, దీనిపై రవాణా, కార్మికశాఖ, ఇతరశాఖల మంత్రులతో సమావేశం నిర్వహించి పరిష్కరిస్తామని సునీల్‌వర్మ తనకు హామీ ఇచ్చినట్లు శ్రీనివాస్‌గౌడ్ వివరించారు.

32 వేల కోట్ల ప్రాజెక్టును నామినేషన్‌పై ఇచ్చిన ఘనత టీఆర్‌ఎస్‌దే

విద్యుత్ పేరుతో కెసిఆర్ దోపిడీ

ప్రభుత్వ అవినీతిపై బహిరంగ చర్చకు సిద్ధం

టిఆర్ఎస్‌కు కోమటిరెడ్డి సవాల్

హైదరాబాద్, జనవరి 11, ప్రభాతవార్త: ప్రపంచంలో 32 వేల కోట్ల రూపాయల పనులను నామినేషన్‌పై ఇచ్చిన ఘనత కేవలం టిఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని సిఎల్పీ ఉపనేత కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఎద్దేవా చేశారు. తెలంగాణలో జరుగుతున్న అవినీతి ప్రపంచంలో ఎక్కడా జరుగలేదని ఆరోపించారు. గురువారం అసెంబ్లీ ప్రెస్‌హాల్‌లో వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పోరాటంతోనే పునర్విభజన చట్టంలో 53.11శాతం విద్యుత్ వాటా కేటాయించారని గుర్తుచేశారు. 24గంటల విద్యుత్ రావడంలో కెసిఆర్ ప్రమేయం లేదన్నారు. టిఆర్ఎస్ పార్టీ ఏ పథకం తెచ్చినా అవినీతే అని మండిపడ్డారు. విద్యుత్ పేరు చెప్పి కెసిఆర్ దోచుకుంటున్నారని అన్నారు.

కేవలం రూ.105కోట్ల కరెంటు కోసమే దేశంలోని అన్ని రాష్ట్రాలకు యాడ్ ఇచ్చారని తెలిపారు. చత్తీస్‌ఘడ్‌తో ఒప్పందంపై ప్రశ్నించిన అధికారులు బదిలీ చేశారని ఆరోపించారు. ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా టెండర్ల లేకుండా రూ.32వేల కోట్ల యాదాద్రి థర్మల్ ప్రాజె క్టును నామినేషన్‌పై బిహెచ్ఇఎల్‌కు కేటాయించిందని విమర్శించారు. బాయిలర్స్, టర్బైన్స్, జన రేటర్స్(బిటిజి)లను మాత్రమే తయారు చేస్తుందని, మిగతా రూ.16వేల కోట్లు సివిల్ వర్క్‌లు కూడా నామినేషన్ పై ఇవ్వడం జరిగిందని విమర్శించారు. యాదాద్రి, భద్రాద్రి ప్రాజెక్టుల విషయంలో పారదర్శకంగా లేదని కేంద్ర విద్యుత్‌శాఖమంత్రి పీయుష్ గోయల్ చెప్పారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ముఖ్యమంత్రికి వచ్చే కమీషన్ కోసమే థర్మల్ ప్రాజెక్టులు కడుతున్నారని ఆరోపించారు. బిహెచ్ఇఎల్ యాదాద్రితో ఒప్పందం కుదుర్చుకున్న తరువాత ఛత్తీస్‌ఘడ్‌లో చేపట్టిన థర్మల్ ప్లాంట్ కోసం జరిగిన బిడ్డింగ్‌లో బిహెచ్ఇఎల్ ఇటీవల 20శాతం తక్కువకు కోట్ చేసిందని, దీనిపై తాను టిఎస్‌జెన్‌కో, ట్రాన్స్‌కో సిఎండి ప్రభాకర్‌రావుకు దీనిపై ఫిర్యాదు చేయడంతో బిహెచ్ఇఎల్ అధికారులతోచర్చించి మరో రూ.2వేల కోట్లు తగ్గించుకున్నారని తెలిపారు.

సోలార్ ప్రాజెక్టులకు సంబంధించి అవినీతి దాగుందని, ఇప్పటి వరకు నిర్మాణం పూర్తి కాని ప్రాజెక్టులతో కుదర్చుకున్న ఒప్పందాలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సోలార్‌లో నేడు విద్యుత్‌ను నిలువచేసే పరికరాలు అందుబాటులోకి వస్తున్నాయని రాబోయే రోజుల్లో యూనిట్ రూ.2కంటే తక్కువగా వచ్చే అవకాశం ఉందన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందాలతో 25ఏళ్లపాటు ఐదారు రూపాయలకు కొనాల్సిన దుస్థితి వస్తుందన్నారు. దీంతో దాదాపు రూ.4వేల కోట్ల భారం పడుతుందన్నారు. బాహుబలి అని పేర్కొంటున్న కాళేశ్వరం ప్రాజెక్టులో పెట్టిన మోటార్ కా ంగ్రెస్ హయాంలో వచ్చినవేనని కోమటిరెడ్డి తెలిపారు. బిహెచ్ఇఎల్‌కు ఇచ్చిన కాంట్రాక్టు, సోలార్ ప్రాజెక్టుల్లో అవినీతి జరిగిందని నిరూపిస్తానని, ఒకవేళ నిరూపించకపోతే రాజీనామా చేసి, రాజకీయాల్లో నుంచి తప్పుకుంటానని కోమటిరెడ్డి సవాల్ విసిరారు.

కేంద్ర పర్యాటక శాఖ మంత్రితో దత్తాత్రేయ భేటీ

హైదరాబాద్, జనవరి 11 ప్రభాతవార్త కేంద్ర పర్యాటక శాఖ మంత్రి అల్ఫోన్స్ కన్నంతమ్‌ను గురు వారం న్యూఢిల్లీలో కేంద్ర మాజీమంత్రి, ఎంపీ బండారు దత్తాత్రేయ కలిశారు. త్వరలో జరిగే సమ్మక్క-సారలమ్మల జాతరకు ఆయన అల్ఫోన్స్‌ను ఆహ్వానించారు. ఈజాతరకు లక్షలాది మంది రాష్ట్రం..సమీప రాష్ట్రాల నుంచి గిరిజనులు,ప్రజలు వచ్చి దేవతలను సందర్శించుకుంటారని మంత్రికి వివరించారు. ఈసందర్భంగా అల్ఫోన్స్ మాట్లాడుతూ తాను ఈనెల 31న సమ్మక్క సారలమ్మల జాతరకు వచిచ వారి ఆశీస్సులను తీసుకుంటానని దత్తాత్రేయకు హామి ఇచ్చారు. అనంతరం దత్తాత్రేయ మీడియాతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి మంజూరు చేసిన పథకాలను వెల్లడించారు. ఎకో టూరిజం సర్క్యూట్ అభివృద్ధికి.. ములుగు- లక్నవరం-తాడ్వాయి-మేడారం-దామరవాయి-మల్లూరు-బోగత వాటర్‌ఫాల్స్‌కు రూ.84.40 కోట్లను గతేడాదిలోనే మంజూరు చేసిందన్నారు.

ఈ ఏడాదిలో హెరిటేజ్ సర్క్యూట్ అభివృద్ధికి కుల్‌బ్‌షాహి హెరిటేజ్ పార్క్ టూంబ్స్-తదితరాల అభివృద్ధికి రూ.99.42 కోట్లను మంజూరు చేసిందని దత్తాత్రేయ వివరించారు.

పార్లమెంట్‌లో బి.సి బిల్లు ప్రవేశపెట్టాలి: బి.సి సంక్షేమ సంఘం


బి.సిబిల్లు ప్రవేశపెట్టాలని నివేదికను అందిస్తున్న బి.సి సంక్షేమ సంఘం జాతీయ నాయకుడు ఆర్ కృష్ణయ్య

హైదరాబాద్, జనవరి 11, ప్రభాతవార్త; పార్లమెంట్‌లో బి.సి బిల్లు ప్రవేశపెట్టాలని బి.సి సంక్షేమ సంఘం జాతీయ నాయకులు ఆర్ కృష్ణయ్య పేర్కొన్నారు. పార్లమెంట్‌లో బి.సి బిల్లు పెట్టడానికి కేంద్రంపై ఒత్తిడి పెంచడానికి అఖిల పక్షాన్ని డిల్లీకి తీసుకెళ్లడానికి రాష్ట్ర ప్రభుత్వాన్ని సిఫార్సు చేయాలని బి.సి లేజిస్లేచర్ కమిటి చైర్మన్ గంగాధర్ గౌడ్, సభ్యులు ఆర్.కృష్ణయ్య, విటల్ రెడ్డి, బాలసాని లక్ష్మీనారాయణ, ఫరూఖ్ తదితరులతో కూడిన కమిటి గురువారం అసెంబ్లీ కమిటి హాల్‌లో సమావేశమై చర్చించారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య ప్రసంగిస్తూ.. రాజకీయ పార్టీలు బి.సి లను ఓటు బ్యాంకుగా వాడుకుంటూ రాజ్యాధికారంలో వాటా ఇవ్వకుండా అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. డబ్బున్న పరిశ్రామిక వేత్తలు, వ్యాపారస్తులు, కాంట్రాక్టర్లు డబ్బులతో పార్టీ టికెట్లు కొని, డబ్బులతో ఓట్లుకొని ఆ తర్వాత ఎన్నికైన పదవిని డబ్బు సంపాదనకు ఉపయోస్తున్నారని విమర్శించారు. పార్లమెంట్‌లో బి.సి బిల్లు పెట్టి చట్ట సభలలో బి.సిలకు 50 శాతం రిజర్వేషన్లు పెంచాలని కృష్ణయ్య విజ్ఞప్తి చేశారు.

స్వాతంత్ర్య భారతంలో బి.సిలకు రాజకీయంగా కనీస ప్రాతినిధ్యం లభించడం లేదు. ఇటీవలే కేంద్ర ప్రభుత్వం సేకరించిన గణాంకాల ప్రకారం గత 70 సంవత్సరాల గణాంకాలు పార్ల మెంట్ సభ్యులు, శాసన సభ్యులు, కేంద్ర- రాష్ట్ర మంత్రులు వివరాలు సేకరిస్తే బి.సిల ప్రాతి నిధ్యం 14 శాతం దాటలేదన్నారు. గత 70 సంవత్సరాల ప్రజాస్వామ్యంలో 56 శాతం జనాభా గల బి.సిలకు 14 శాతం ప్రాతినిధ్యం దాటలేదంటే రాజకీయ రిజర్వేషన్లు పెట్టవలిసిన ఆవశ్యకతను తెలియజేస్తుంది. అంతేకాకుండా 29 రాష్ట్రలలో 16 రాష్ట్రల నుండి ఒక పార్లమెంట్ సభ్యులు లేరు. ఈ ప్రజాస్వామ్య స్పూర్తి ఎక్కడ కనిపిస్తుందని ప్రశ్నించారు. ఇది ప్రజా స్వామ్యమా? ధనస్వామ్యమా? అని అన్నారు. తెలంగాణలో 119 ఎంఎల్ఏలు ఉంటే, బి.సిలు కేవలం 19 మంది మాత్రమే ఉన్నారని తెలిపారు. ఆంధ్రలో 175 మంది ఎంఎల్ఏలు ఉంటే, బి.సిలు 33 మంది ఉన్నారని అన్నారు. ఇంత తక్కువ ప్రాతినిధ్యం చూస్తే ఇదెలా ప్రజాస్వామ్యమవుతుందని అన్నారు. 56 శాతం జనాభా గల బి.సిలకు ప్రాతినిధ్యం ఏదని ప్రశ్నించారు. బి.సిలు కేవలం ఓట్లు వేయడానికేనా అని ప్రశ్నించారు. కృష్ణ, యస్ రామలింగం, కోట్ల శ్రీనివాస్, భూపేష్ సాగర్, టి.ఆర్.చందర్, సిలుముల ఆశోక్, సతీష్, యం.మహేందర్ గౌడ్ పాల్గొన్నారు.

పనుల వేగం పెంచండి:ఎంఎయుడి ప్రిన్సిపల్ సెక్రటరీ అరవింద్ కుమార్

హైదరాబాద్, జనవరి 11 ప్రభాతవార్త వరంగల్ స్మార్ట్ సిటీకి సంబంధించిన పనులపై వేగం పెంచాలని పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అరవింద్ కుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం సచివాలయంలో వరంగల్ స్మార్ట్ సిటీ కార్పోరేషన్‌పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గతంలో చేపట్టిన పనులు, ప్రస్తుతం జరుగుతున్న పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ట్రాఫిక్ సమస్య ఎక్కడైతే ఉంటుందో అక్కడ రహదారులను వెడల్పు చేయాలన్నారు. ప్రజల అవసరాలను అనుగుణంగా పనులు చేయాలన్నారు. అదేవిధంగా మాన్‌సూన్ కంటే ముందు రహదారుల పనులను పూర్తిచేయాలన్నారు. అదే విధంగా మిని సెవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ భవనాలను గుర్తించి అక్కడ సోలార్ రూఫ్‌టాప్‌లను ఏర్పాటు చేయాలని, ఇంకుడు గుంతలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా వరంగల్ అర్బన్ కలెక్టర్ ఆమ్రపాళి నగరంలో జరుగుతున్న పనుల గురించి వివరించారు. పార్కులు, టాంక్‌బండ్‌లు, మార్కెట్లు, శ్మశానవాటికలు, మోడల్ రహదారులు, పాదచారులు, ట్రాఫిక్‌ఐలాండ్, మెడియన్, జంక్షన్ల తదితర వాటికి గురించి వివరించారు. వరంగల్ నగరానికి ముఖ్యమంత్రి ఇచ్చిన హామి మేరకు రూ.300కోట్లకు సంబంధించిన పనులను వివరించారు.

ఈ సందర్భంగా ప్రాజెక్టు మేనేజ్‌మెంట్ కన్సల్టెంట్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డైరక్టర్ టి.కె.శ్రీదేవి, మేయర్ నరేందర్‌రావు, కమిషనర్ శృతి ఓజాతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

పార్టీ మారడంపై త్వరలో నిర్ణయం:నాగం

హైదరాబాద్, జనవరి 11 ప్రభాతవార్తపార్టీ మారడంపై త్వరలో నిర్ణయం తీసుకుంటానని, ప్రస్తుతం తాను బిజెపిలోనే ఉన్నానని బిజెపి జాతీయ కార్యవర్గసభ్యుడు నాగం జనార్థన్‌రెడ్డి స్పష్టం చేశారు. ఆయన గురువారం ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ ఉగాది అనంతరం భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానన్నారు. కార్యకర్తల అభిప్రాయం ప్రకారం నడుచుకుంటానని నాగం పేర్కొన్నారు. రాష్ట్ర బిజెపి నాయకత్వం తీరుపై తన అనుచరులు, కార్యకర్తలు నిరుత్సాహంగా ఉన్నారని వ్యాఖ్యానించారు. ఎన్నికల వాగ్దా నాలను కేసీఆర్ అమలు చేయలేదని నాగం మండిపడ్డారు. ప్రపంచంలోనే అతిపెద్ద కుటుంబం కేసిఆర్‌దేనని ఆయన విమర్శించారు. సకాలంలో పంచాయతీ ఎన్నికలు జరుపాలని డిమాండ్ చేశారు. కాగా నాగర్‌కర్నూల్ నియోకజవర్గానిక్న 30 ఏళ్లపాటు ఏకఛత్రాధిపత్యాన్ని ఏలిన నాగం జనార్థన్‌రెడ్డి అసెంబ్లీ ఎన్నికల నాటికి ఎలాంటి నిర్ణయం తీసుకుంటారోనని అంతా ఆసక్తిగా చర్చించు కుంటున్నారు. ఆయన ప్రస్తుతం బిజెపిలో కీలకనేతగా ఉన్నారు. ఈసారి అసెంబ్లీ ఎన్నికల బరిలో ఆయన దిగుతారన్న ప్రచారం జోరందు కుంది. కాంగ్రెస్‌లో తాను చేరుతున్నట్లు వస్తున్న వార్తలను నాగం ఖండిస్తున్న విషయం తెలిసిందే. అయితే నాగం తాజా వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి.

ఆసియా పసిఫిక్‌లో పెట్టుబడుల హాబ్‌గా భారత్: కెన్నెత్ జస్టర్


అమెరికా రాయబారి కెన్నెత్ జస్టర్

న్యూఢిల్లీ, జనవరి 11: చైనాలో అమెరికా కంపెనీల కార్యకలాపాలు తగ్గిస్తున్నందున ప్రత్యామ్నాయ పెట్టుబడుల హబ్‌గా భారత్ మారుతోందని అమెరికా రాయబారి కెన్నెత్ జస్టర్ పేర్కొన్నారు. కొత్త ఢిల్లీలో గురువార ంభారత్ అమెరికాల ద్వైపా క్షిక వాణిజ్య బంధంపై ఆయన మాట్లాడుతూ అమెరికా ఫస్ట్, మేకిన్ ఇండియాలకు సారూప్యత ఉందని ఇరువైపులా మార్కెట్లలో పెట్టుబడులు పెట్టడం రెండు దేశాలకు ప్రయోజనకరమని అన్నారు. రెండువైపులా ఆర్థిక సంబంధాలు పెరగ దంతో పాటు వాణిజ్యపరిమాణం కూడా పెరుగుతుందని అన్నారు. అంతేకాకుండా అధునాతన టెక్నాలజీ వినియోగంతోపాటు రెండు దేశాల్లోను ఉపాధిని పెంచుతాయని అన్నారు. భారత్‌లో అమెరికా రాయబారిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొదటిసారిగా జస్టర్ తమదేశ విధివిధానాలపై ప్రసంగించారు. రక్షణరంగ సంబంధాలతోపాటు వాణిజ్య,ఆర్థికరంగాల్లోకూడా బంధం బలపడాలని అన్నారు. చైనాలో వాణిజ్యకార్యకలాపాలు కొనసాగించడం అత్యంత కష్టంగా ఉందని అనేక కంపెనీలు ప్రభుత్వ దృష్టికి తెచ్చాయన్నారు. అందువల్లనే అనేకఅమెరికా కంపెనీలు చైనాలో కార్యకలాపాలు తగ్గిస్తున్నాయని ఇతరులు ప్రత్యామ్నాయ మార్కెట్లవైపు దృష్టిని సారిస్తున్నట్లు వెల్లడించారు. ఈ తరుణంలోనే భారత్ వ్యూహాత్మక అవకాశాలను సాధించగలదని, వాణిజ్య పెట్టుబడులద్వారా భారత్ ప్రత్యామ్నాయ హబ్‌గా అమెరికా ఇన్వెస్టర్లకు నిలుస్తుందని,ప్రత్యేకించి ఇండో పసిఫిక్ ప్రాంతానికే భారత్ హబ్‌గా నిలుస్తుందని ఆయన అంచనావేసారు. ప్రధాని నరేంద్రమోడీ కొనసాగిస్తున్న సంస్కరణల పర్వంతో రెండుదేశాల సంబంధాలు మరింతమెరుగుపడతాయని, భారత్ మరింత సమర్థవంతంగాను, పారదర్శకంగాను, క్రమబద్దీకరణకలిగినమార్కెట్‌గా నిలుస్తుందని అన్నారు. దీనివల్ల మరింత వృద్ధి కొనసాగుతుందని, సంస్కరణల కొనసాగింపు, సరళీకృత వాణిజ్యం భారతీయ ఉత్పత్తులకు గ్లోబల్ మార్కెట్‌కు అవకాశం కల్పిస్తుందని అన్నారు. అమెరికా భారతలమధ్య 2001లో 20 బిలియన్ డాలర్లు మాత్రమే ఉన్న ద్వైపాక్షిక వాణిజ్యం 2016లో 115 బిలతియన్ డాలర్లకు చేరిందని అన్నారు. రెండుదేశాలమధ్య వాణిజ్యబంధం బలపడేందుకు మరింత అవకాశాలున్నాయన్నారు. అమెరికా, భారత్‌లలో వాణిజ్యలోటును తక్షణమే భర్తీచేసుకుందే వృద్ధి మరింతసాధ్యం అవుతుందన్నారు. రెండుదేశాలమధ్యఉన్న వాణిజ్యపెట్టుబడుల వివాదాలను సత్వరమే పరిష్కరించుకోవాలన్నారు. భారత్ దీర్ఘకాలిక వృద్ధికి పూర్తి స్వేచ్ఛాయుత సహేతుకమైన వాణిజ్యం చేయూతనిస్తుందన్నారు. ప్రస్తుతం ప్రపంచబ్యాంకు భారత్‌పై ఇచ్చి న బిజినెస్ సానుకూలత సూచీ సంతృప్తికరంగా ఉందన్నారు. భారత్ అమెరికాలు వ్యూహాత్మక ఇంధన భాగస్వామ్యం ఈ ఏడాది ప్రారంభంలోనే అంతర్‌మంత్రిత్వశాఖలపరిధిలో చర్చలు కొనసాగుతా యని జస్టర్ పేర్కొన్నారు.

సిబిఎస్ఇ పరీక్షల షెడ్యూల్‌ను మార్చడం అసాధ్యం

హైదరాబాద్, జనవరి 11, ప్రభాతవార్త: సీబీఎస్ఈ వార్షిక పరీక్షల షెడ్యూల్‌ను మార్చడం కుదరదని కేంద్రీయ సెకండరీ విద్యా ఎడ్యుకేషన్ స్పష్టం చేసింది. ఈ ఏడాది మార్చి 5 నుంచి ఏప్రిల్ 12వ తేదీ వరకు ఈ పరీక్షలు జరుగుతాయని ఇది వరకే కేంద్రీయ బోర్డు షెడ్యూల్‌ను విడుదల చేసిన సంగతి తెలిసిందే. పది, పన్నెండో తరగతుల షెడ్యూల్‌ను బోర్డు విడుదల చేసింది. అయితే 12వ తరగతి పరీక్షల షెడ్యూల్ సరిగా చేయలేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. కొన్ని పరీక్షల కు మధ్యలో ఒక రోజు కూడా ఖాళీ లేకుండా వెంటవెంటనే పరీక్షల నిర్వహణకు సంబంధించి షెడూ ్యల్ ఉందని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో సీబీఎస్ఈ అధికారులు స్పందించారు. ఈ నేపథ్యంలోనే షెడ్యూల్‌ను మార్చడం కుదరదని అధికారులు స్పష్టం చేశారు. షెడ్యూల్ ప్రకారం 12వ తరగ తి విద్యార్థులకు మార్చి 20వ తేదీన హిస్టరీ, 21వ తేదీన గణిత పరీక్షలుంటాయన్నారు. అంతేకాకుండా ఏప్రిల్ 5 నుంచి 7వ తేదీ వరకు వరుసగా సైకాలజీ, పొలిటికల్ సైన్స్, లీగల్ స్టడీస్ పరీక్షలు ఉంటాయని తెలిపారు. ఆ వెంటనే ఏప్రిల్ 9వ తేదీన ఫిజికల్ పరీక్ష ఉంటుందన్నారు. మధ్యలో ఉన్న ఏప్రిల్ 8వ తేదీన జేఈఈ ప్రవేశ పరీక్ష జరుగుతుందని తెలిపారు. దీంతో ఇలా వరుసగా పరీక్షలు పెట్టడం వల్ల తాము ఒత్తిడికి గురవుతామని విద్యార్థులు వాపోతున్నారని తెలిపారు. పరీక్షల మధ్య గ్యాప్ ఇస్తే చదువుకోవడానికి అవకాశముంటుందనే అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నా రు. అయితే దీనిపై సీడీఎస్ఈ అధికారులు స్పందించారు. పోటీ పరీక్షలు తదితర ఇతర అనేక అంశాలను పరిగణలోకి తీసుకునే షెడ్యూల్‌ను ఖరారు చేశామని వివరించారు. ఇప్పుడు దాన్ని మార్చడం సాధ్యం కాదన్నారు. 12వ తరగతిలో 200 సబ్జెక్టులు ఉన్నాయని, విద్యార్థులు ఇందులో ఏ కాంబినేషన్‌నైనా తీసుకోవచ్చన్నారు. అందువల్ల ఎంత ప్రయత్నం చేసినా కొన్ని పరీక్షలకు మధ్య గ్యాప్ లేదన్నారు. అంతేకాకుండా పోటీ పరీక్షలకు ముందే ఈ ప రీక్షలను పూర్తి చేయాలని భావించామని సీబీఎస్ఈ అధికారులు తెలిపారు. మార్చి 5వ తేదీ నుంచి 38 రోజుల పాటు పరీక్షలు జరగనున్నాయని తెలిపారు. పదో తరగతి పరీక్షలు ఏప్రిల్ 4వ తేదీతో ప్రారంభమైతే 12వ తరగతి పరీక్షలు ఏప్రిల్ 12తో ముగియనున్నాయని తెలిపారు. దేశవ్యాప్తంగా దాదాపు 11.86లక్షల మంది విద్యార్థులు 12వ తరగతి పరీక్షలు రాయనున్నారని అధికారులు వివరించారు.

12పాయింట్లు దాటిన వ్యక్తి డ్రైవింగ్‌లైసెన్స్ రద్దుకు సన్నాహాలు!

నోటీసులు జారీచేసిన ఆర్టీఏ అధికారులు

హైదరాబాద్,జనవరి 11, ప్రభాతవార్త: నగరంలో పాయింట్ల నిభందనలు ప్రారంబమైనప్పుడే 12పాయింట్లు నమోదైతే సదరువ్యక్తి డ్రైవింగ లైసెన్స్ రద్దు చేస్తామని ట్రాఫిక్ పోలీసులు వాచ్చరించిన విషయం తెలిసిందే. ఈ నిభంద నలను భేఖాతరు చేసిన వ్యక్తి డ్రైవింగ్ లైసెన్స్‌ను రద్దు చేసేందుకు రవాణాశాఖ నోటీసులు కూడా జారీ చేసింది. జంటనగరాల్లో ట్రాఫిక్ పోలీసులు నిబంధనలు ఉల్లంఘించే వారి పని పడుతున్నారు. సిగ్నల్ జంపింగ్, హెల్మెట్‌లేకుండా నడపడం, తాగి వాహనాలను నడపడం,సీటుబెల్టుపెట్టుకొకపోవడం వంటి ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడేవారి ప్రతీ ఉల్లంఘనుల డ్రైవింగ్ లైసెన్స్ ఖాతాలో పాయింట్లుగా నమోదు చేస్తున్నారు. 12పాయింట్ల దాటితే వారు వాహనం నడిపేందుకు అవకాశం లేకుండా నిషేదం విధిస్తున్నారు. తాజాగా నగరానికి చెందిన రుషబ్ మహేంద్రమానియా అనే వాహనదారడు 14పాయింట్లు చేరుకొవడంతో అతని లైసెన్స్‌ను రద్దు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో నమోదైన పాయింట్ల వివరాలు:

నగరంలో నమోదైన పాయింట్ల వివరాలు:

నగరంలో 7పాయింట్లుగా నమోదైన వారి సంఖ్య 46,6పాయింట్లు నమోదైన వారి సంఖ్య 152
5పాయింట్లు నమోదైన వారి సంఖ్య1018
4పాయింట్లు నమోదైన వారి సంఖ్య 2858
3పాయింట్లు నమోదైన వారి సంఖ్య8809
2పాయింట్లు నమోదైన వారి సంఖ్య 40,521
1పాయింట్ సాదించిన వారి సంఖ్య2,55,566

ఈ పాయింట్లను ఎప్పటికప్పుడు వారి ఖాతాలలో నమోదు చేస్తున్నాట్లు ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. అంతెకాకుండా 12పాయింట్లు నమోదై 13పాయింట్లు నమోదైన వారి డ్రైవింగ్‌లైసెన్స్ రద్దు చేసేందుకు అధికారులు రెడీఅవుతున్నారు. లైసెన్స్ రద్దయ్యాక వాహనం నడుపుతూ పట్టుబడితే జైలుశిక్ష విధించే అవకాశం ఉందని ట్రాఫిక్ డీసిపి రంగనాద్ మీడియాకు తెలిపారు.

వచ్చే నెలలో కోదండరామ్ పార్టీ ప్రకటన ?

విపక్షాల ఓట్లు చీలకుండా ఉండేందుకు కసరత్తు

హైదరాబాద్, జనవరి 11, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలో అధికార పార్టీకి వ్యతిరేకంగా పోరాడుతున్న పొలిటికల్ జేఏసీ కొత్త రాజకీయ పార్టీగా ఆవిర్భవించనున్నట్లు విస్తృతంగా ప్రచారం జరుగుతున్న నేపథ ్యంలో ఆ పార్టీ వైఖరి ఎలా ఉండబోతోంది అనే అంశం చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుతం రాష్ట్రంలో ఎమ్మెల్యేల సంఖ్యను బట్టి కాంగ్రెస్ ప్రధాన ప్రతిపక్షంగా ఉన్నప్పటికీ ప్రభుత్వ వైఫల్యాలపై సమర్థవంతంగా పోరాడలేక పోతున్నదనే అభిప్రాయం నెలకొంది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన జేఏసీ ఆ తరువాత కూడా అదే పోరాట పంథాను కొనసాగిస్తోంది. అయితే, ఒకవేళ జేఏసీ రాజకీయ పార్టీగా అవతరించిన పక్షంలో విపక్షాల ఓట్లు చీలకుండా ఎలాంటి వ్యూహాన్ని అనుసరిస్తుంది అనేది ఇప్పుడు కీలకంగా మారింది. విపక్షాల ఓట్లు చీలితే అధికార పార్టీ లబ్ది పొందే అవకాశం ఉంటుందనీ, ఈ అవకాశం ఇవ్వకుండా ఎలాంటి కసరత్తు చేయాలనే అంశంపై జేఏసీ అధ్యయనం చేస్తున్నట్లు సమాచారం. ప్రత్యేకంగా రాజకీయ పార్టీని ఏర్పాటు చేసిన పక్షంలో విపక్షాలు అన్నింటినీ ఏకతాటిపైకి తీసుకొచ్చి మహా కూటమిలాగా ఏర్పాటు చేస్తే ఎలా ఉంటుంది అనే అంశంపై కూడా కోదండరాం జేఏసీ లోని కీలక నేతలతో సమాలోచనలు చేస్తున్నట్లు తెలిసింది. రాష్ట్రంలో రైతు, విద్యార్థి, నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వంపై పోరాటం కొనసాగిస్తున్న జేఏసీ ఇందుకు గాను కాంగ్రెస్, సీపిఐ, సీపీఎంతో పాటు పలు ప్రజా సంఘాలను కలుపుకు పోతున్నది. జేఏసీ తలపెట్టిన ప్రతీ కార్యక్రమానికి ఈ పార్టీలు, ప్రజా సంఘాలు మద్దతిచ్చాయి. ఇందిరా పార్కు వద్ద ధర్నా చౌక్‌ను ఎత్తివేసినందుకు నిరసన మొదలుకుని గత నెలలో నిర్వహించిన కొలువులకై కొట్లాట బహిరంగ సభకు వరకూ ఈ పార్టీలు జేఏసీ వెన్నంటి నిలిచాయి. ఈ నేపథ్యంలో జేఏసీ రాజకీయ పార్టీగా ఆవిర్భవించాలని చైర్మన్ ప్రొ.కోదండరాంపై పలుమార్లు వత్తిడి వచ్చింది. అధికార టీఆర్ఎస్ పార్టీని సమర్థవంతంగా ఎదుర్కోవాలంటే, సరైన రాజకీయ వేదిక కావాలనీ, అప్పుడే అన్ని వర్గాల ప్రజల మద్దతు లభిస్తుందన్న అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. కోదండరాం సైతం ఇదే విషయాన్ని పలుమార్లు స్పష్టం చేశారు. ఇటీవల కోదండరాం ఇంటి ముందు తెలంగాణ విద్యార్థి వేదిక (టీవీవీ) నేతలు రాజకీయ పార్టీని వెంటనే ప్రకటించాలని నినాదాలు చేశారు. రాజకీయ పార్టీ ఏర్పాటుపై ఏదైనా నిర్ణయం అంటే తీసుకుంటే త్వరలోనే తీసుకుంటామనీ, ఇందుకు ఎక్కువ సమయం తీసుకోకుండా ఒక నెల వ్యవధిలోనే పార్టీ ప్రకటన ఉంటుందని కోదండరాం భావిస్తున్నట్లు సమాచారం. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమం తరహాలోనే ప్రభుత్వానికి వ్యతిరేకంగా రాజకీయ పార్టీకి రూపకల్పన చేసే యోచనలో కోదండరాం ఉన్నట్లు సమాచారం. ఇందుకోసం తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన యువకులనే లక్ష్యంగా చేసుకుని భవిష్యత్ కార్యాచరణను రూపొందిస్తున్నారు. అప్పట్లో రాష్ట్ర సాధన కోసం నిర్వహించిన ఉద్యమంలో ప్రతీ కార్యక్రమంలో యువకులను టీఆర్ఎస్ భాగస్వాములను చేసింది. ప్రస్తుతం టీ జాక్ కూడా ఇదే పంథాలో ముందుకు సాగుతోంది. ప్రభుత్వంపై ఒత్తిడి పెంచగలగడంతో పాటు ముున్ముందు కూడా తమ కార్యక్రమాలలో యువతీయువకులను భారీ సంఖ్యలో ఆకర్షించవచ్చనేది టీ జాక్ నేతల వ్యూహంగా ఉంది. త్యాగాల పునాదులపై, ప్రజా పోరాటాల ఫలితంగా ఏర్పాటైన తెలంగాణ వంటి కొత్త రాష్ట్రంలో యువతీ యువకులు అభివృద్ధి క్రమంలోనూ పరిపాలనలోనూ భాగస్వాములు కాకుండా ప్రేక్షక పాత్రకు పరిమితం చేయకుండా సామాజిక ప్రశాంతతకు గొడ్డలి పెట్టు వంటిదని భావనతో రాజకీయ పార్టీలో అత్యధిక ప్రాధాన్యం కల్పిస్తే తమ రాజకీయ పార్టీకి ప్రజలలో ఆదరణ లభిస్తుందని టీ జాక్ భావిస్తోంది. ఈ నేపథ్యంలో తాజాగా నిరుద్యోగ నిరసన ర్యాలీకి పిలుపునిచ్చి అటు యువతీ యువకులను, ఇటు తల్లిదండ్రులను సైతం భాగస్వాములను చేయాలని టీ జాక్ నేతలు భావిస్తున్నారు.

వికీలీక్స్ అసాంజేకు ఈక్వెడార్‌పౌరసత్వం



టోర్లండన్, జనవరి 11: వికీలీక్స్ వ్యవస్థాపకుడు జులియన్ అసాంజేకి ఈక్వెడార్ దేశం తన పౌరసత్వాన్ని ఇస్తున్నట్లుప్రకటించింది కనీసం ఐదేళ్లపాటు అసాంజే ఈక్వడోరియన్ దౌత్యకార్యాలయంలోనే ఆశ్రయంపొందారు. నేరస్తుల అప్పగింత కార్యక్రమం కింద స్వీడన్ ప్రభుత్వానికి అప్పగింతకు వ్యతిరేకంగా ఆయనలండన్‌లోని ఈక్వెడార్ దౌత్యకార్యాలయంలోనే ఆశ్రయం పొందారు. స్వీడెన్‌ప్రభుత్వం ఆయనపై అత్యాచారంఆరోపణలుచేసింది. అసాంజే విజ్ఞప్తి మేరకు ఈక్వెడార్‌పౌరసత్వం ఇస్తున్నట్లువిదేశాంగ మంత్రి వెల్లడించారు. అంతేకాకుండా అసాంజే బ్రిటన్‌తో ఉన్నతన సమస్యను హుందాగా పరిష్కరిం చుకోవాలని చూస్తున్నట్లు వెల్లడించారు. బ్రిటన్‌అంతకుముందు అసాంజేకు దౌత్యప్రతినిధిహోదా ఇచ్చేందుకుతిరస్కరించింది. బ్రిటన్‌విదేశాం గశాఖ ప్రతినిధి ఈ అంశాన్నివెల్లడించారు. అసాంజే ఐదేళ్ళకుపైబడి క్వీలండన్‌లోని ఈక్వెడార్ దౌత్యకార్యాలయంలోనే ఆశ్రయం పొందారు. ఈక్వెడార్ విదేశాంగమంత్రి మారియా ఫెర్నాండా ఎస్పినోసా ఈమేరకు అసాంజే విజ్ఞప్తిమేరకు ఆయనకు పౌరసత్వం మంజూరుచేసినట్లుక్విటోలో జరిగిన మీడియా సమావేశంలో వెల్లడించారు. ఇతరదేశాలనుంచి అసాంజే ప్రాణాలకు ముప్పుపొంచి ఉందన్న ఆందోళన వ్యక్తంచేస్తున్నారని అందుకే ఆయనకు పౌరసత్వం ఇస్తున్నట్లు విదేశాంగమంత్రి వివరించారు.

ఎన్‌డిఎ ప్రభుత్వంలో ఇకపై ఎవరినీ కలవను!

13నెలలుగా ప్రధానిమోడీ అపాయింట్‌మెంట్‌కు కసరత్తు

బిజెపి ఎంపి యశ్వంత్‌సిన్హా



జబల్‌పూర్, జనవరి 11: ఎన్‌డిఎ ప్రభుత్వంలో ఎవ్వరినీ కూడా ఇకపై కలిసేదిలేదని, తన అభిప్రాయాలు, ఆలోచనలన్నింటినీ బహిరం గంగానే చెపుతానని కేంద్రమాజీ మంత్రి బిజెపి నేత యశ్వంత్ సిన్హా పేర్కొన్నారు. ప్రధానమంత్రి మోడీ అపాయింట్‌మెంట్‌కోసం ప్రయత్నించి విఫలమైన సిన్హా తాను ఇకపై ఎవ్వరినీ కలువబోనని తనఅభిప్రాయాలను బహిరంగంగానేచెపుతానని అన్నారు. మాజీప్రధానమంత్రి అటల్‌బిహారీ వాజ్‌పేయి, వృద్ధనేత ఎల్‌కె అద్వానిలాంటి బిజెపి నేడు లేదని అటల్‌జీనాటి రోజులే ఇపుడు లేవని యశ్వంత్ వెల్లడించారు. ఆరోజుల్లో ఒకచిన్నపాటి కార్యకర్త కూడా ఢిల్లీవెళ్లి పార్టీ అధ్యక్షుడు అధ్వానిని ఎలాంటి అపాయింట్‌మెంట్ లేకుండా కలిసేవారని ఆయన చెప్పారు. యశ్వంత్‌సిన్హా ఇటీవలే ప్రభుత్వంపై అనేక సందర్భాల్లోవిమర్శలు గుప్పించారు. అయితే ఇపుడు సీనియర్, ముఖ్యమైన నాయకులు కూడా పార్టీ అధ్యక్షుని అపాయింట్‌మెంట్ పొందలేక పోతున్నారని, తనకు కూడా అపాయింట్‌మెంట్ లభించకపోవడం తనకేమీ ఆశ్చర్యం కలిగించలేదన్నారు. 13నెలలుగా తాను అపాయింట్‌మెంట్‌కోసం ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. వివిధ అంశాలపై చర్చించేందుకు 13నెలలుగా ప్రధాని అపాయింట్‌మెంట్‌కోసం ప్రయత్నిస్తున్నానని ఇప్పటివరకూ తనకు లభించ లేదన్నారు. అందువల్లనే ఇకపై ప్రభుత్వంలో ఎవ్వరినీ కలువకూడదని నిర్ణయించుకున్నానని, ఏం చెప్పాలనుకున్నా బహిరంగంగానే చెపుతానని సిన్హా అన్నారు. బిజెపి అధ్యక్షుడు అమిత్‌షా ప్రధానమంత్రికి లడ్డూను బహూకరిస్తున్న ఫోటోను చూపిస్తూ సిన్హా ఆ ఫోటోలో రాజ్‌నాథ్‌సింగ్, అనంత్‌కుమార్, సుష్మస్వరాజ్ అందరూ కనిపిస్తున్నారని అయితే అద్వాని వారికి వెనుకవైపు కూడా కనిపించలేదని అన్నారు. ఒకప్పుడు కీలకనేతగా ఉన్న అద్వాని నేడు పార్టీలో సాధారణ వ్యక్తిగా మారిపోయారని సిన్హా ఆరోపించారు. శుక్రవారం రైతులు గదార్వారానర సింగ్‌పూర్ లోనిర్వహిస్తున్న నిరసన ఉద్యమంలో పాలుపంచుకుంటున్నారు. అధికారంలోనికి రాగానే బిజెపి ప్రతిపక్షంలో ఉన్నపుడు వ్యతిరేకించినఅన్ని విధానాలనుఇపుడు అంగీకరిస్తోందని ఎద్దేవాచేశారు. ఇకపైప్రభుత్వంతో మాట్లాడబోనని రైతులు దేశంలో నిరంతరం నిర్లక్ష్యానికిగురవుతూనే ఉన్నారని, మధ్యప్రదేశ్‌లో కూడా వారి పరిస్థితి ఏమాత్రం సజావుగా లేదన్నారు. వ్యవసాయంలో పనితీరుకు దర్పణంగా మధ్యప్రదేశ్ అవార్డు సాధించడంపై సిన్హా మాట్లాడుతూ ఊహాజనిత గణాంకాలపై వారికి అవార్డువచ్చిందని, ఈఅవార్డులు తనకు గతంలోనే ఎన్నో వచ్చాయన్నారు. మధ్య ప్రదేశ్ ప్రభుత్వంప్రవేశపెట్టిన భవంతర్ స్కీంను భూటకపుమాటల పథకంగా అభివర్ణించారు. ఈస్కీంలోరైతులకు కనీస మద్దతుధర, తక్కువ మార్కెట్‌ధరలకు మధ్యఉన్న మద్దతుధరను రైతులకు చెల్లిస్తామని ప్రభుత్వం నమ్మబలుకుతున్నదని, ఇక పంటలబీమాపథకం వట్టిమాటలేనని యశ్వంత్‌సిన్హా ఆరోపించారు.

ఇపిఅండ్‌జి ఎంప్లాయిస్ యూనియన్ టేబుల్ క్యాలెండర్ ఆవిష్కరించిన ట్రాన్స్‌కో సిఎండి ప్రభాకర్‌రావు



విద్యుత్‌సౌధలో జరిగిన కార్యక్రమంలో ఇపిఅండ్‌జి ఎంప్లాయిస్ యూనిన్ టేబుల్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ట్రాన్స్‌కో సిఎండి ప్రభాకర్‌రావు

హైదరాబాద్, జనవరి 11 ప్రభాతవార్త: తెలంగాణ విద్యుత్‌సౌధలో ఇపిఅండ్‌జి ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో రూపొందించిన టేబుల్ క్యాలెండర్‌ను ట్రాన్స్‌కో, జెన్‌కో సిఎండి దేవులపల్లి ప్రభాకర్ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఎండి మాట్లాడుతూ విద్యుత్ సంస్థ పురోగతిలో పిఅండ్‌జి ఎంప్లాయిస్ పాత్ర ప్రాధాన్యం ఎంతో ఉందని కొనియాడారు. ఈ కార్యక్రమానికి జెఎండి శ్రీనివాస్ రావు, జిఎం(సిసి) గటిక విజయ్‌కుమార్, జెఎస్ శోభారాణి హాజరైయ్యారు.

ఈ కార్య క్రమంలో సంఘం అధ్యక్షులు గణేష్, ఉపాధ్యక్షులు పట్నా యక్,జనరల్ సెక్రటరీ బాస్కర్, కార్య వర్గసభ్యులు బుచ్చి బాబు,శ్రీనివాస్‌రెడ్డి,హరికి షన్,సాయి కిషన్,సురేష్‌కుమార్, వాణి, భార్గవి,విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వెజకవ్వపైఅసభ్యకర వ్యాఖ్యలు చేసిన కనిమొళిపై చర్యలు తీసుకోవాలని బిజెపి ఫిర్యాదు



ఫిర్యాదు చేస్తున్న బిజెపి నేతలు

తిరుపతి,జనవరి 11 ప్రభాతవార్త: ప్రపంచంలోనే కోట్లాదిమంది భక్తుల ఆరాధ్యదైవంగా కొనియాడబడుతున్న తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారిగురించి డిఎంకె ఎంపి కనిమొళి చేసిన అసభ్యకర, విచిత్ర వ్యాఖ్యలు సోషల్‌మీడియాలో హల్‌చల్ చేస్తున్నాయి. హిందూభక్తులను తీవ్రంగా కలచివేస్తున్నాయి. కోటీశ్వరులకు దేవుడని, పేదవారికి దేవుడుకాదని చేసిన వ్యాఖ్యలు బాధాకరమన్నారు.

ప్రపంచంలోని కోట్లాదిమందిభక్తుల మనోభావాలు దెబ్బతీసేలా ఆమె చేసిన వ్యాఖ్యలు దారుణమని, మతపరమైన విద్వేషాలు రెచ్చగొట్టేలా వున్నాయని తిరుపతిలోని బిజెపి నాయకులు భానుప్రకాశ్‌రెడ్డి మండిపడ్డారు. దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని కనిమొళిపై చట్టరీత్యా కేసునమోదుచేయాలని డిమాండ్‌చేశారు. తిరుపతి అర్బన్‌ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ శ్రీనివాసులుకు ఫిర్యాదు చేశారు.

ఇండో-అమెరికన్ నేరస్థుడికి ఫిబ్రవరి 23న ఉరి

-రఘునందన్ యండమూరిని ఉరి తీసేందుకు రంగం సిద్ధం

-2014లో ఇద్దరిని దారుణంగా హత్యచేసిన రఘునందన్

-అమెరికాలో మొదటి భారతీయుడి ఉరి

-ఆంధ్రప్రదేశ్‌కు చెందిన రఘునందన్



పోలీసుల అదుపులో రఘునందన్ యండమూరి(32) (ఫైల్ ఫోటో)

వాషింగ్టన్,జనవరి11,ప్రభాతవార్త: అమెరికాలో మొదటి ఇండో-అమెరికన్ నేరస్థుడిని ఉరి తీసేందుకు రంగం సిద్ధమవుతోంది. 2014లో 61ఏళ్ల మహిళను,పది నెలల పసిపాపను రఘునందన్ యండమూరి(32) దారుణంగా హత్య చేసాడు. కిడ్నాప్,హత్యా ప్రయత్నం,హత్య చేయటం వంటి నేరారోపణలు ఎదుర్కొన్న రఘునందన్‌కు పెన్సుల్వేనియా కోర్టు ఉరిశిక్షను విధించింది. దీనిపై అప్పీలు చేసుకున్నా లాభంలేక పోయింది.గత ఏడాది అప్పీలు కోర్టు పిటీషన్‌ను కొట్టివేసింది. దీంతో ఫిబ్రవరి,23న రఘునందన్‌ను ఉరితీసేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. అయితే 2015లో పెన్సుల్వేనియా గవర్నరు ఆ రాష్ట్రంలో ఉరిశిక్ష అమలుపై మారిటోరియం విధించారు. ఈనేపథ్యంలో ఉరిశిక్ష అమలుపై కొంత సందిగ్ధత నెలకొంది. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన రఘునందన్ యండమూరి(32) ఎలక్ట్రికల్ అండ్ కంప్యూటర్ సైన్స్‌లో మాస్టర్సు డిగ్రీ పొంది,హెచ్1బి వీసా ద్వారా అమెరికా వెళ్లారు. రఘునందన్ ఆంధ్రప్రదేశ్‌కు చెందినవారు.

విజయవాడలో గవర్నర్ క్యాంప్ ఆఫీస్ ఏర్పాటు చేయాలి: కెవి లక్ష్మీపతి డిమాండ్

విజయవాడ సిటీ, జనవరి 11, ప్రభాతవార్త: రాష్ట్ర గవర్నర్ క్యాంప్ కార్యాలయాన్ని విజయవాడలో ఏర్పాటు చేయాలని ఏపి బిజెపి పార్టీ కార్యదర్శి కెవి లక్ష్మీపతి రాజా కోరారు. ఈ మేరకు విజయవాడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గవర్నర్ ఉభయ రాష్ట్రాలకు ఒకరే గవర్నర్ కావడంతో పలు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని, నగరానికి వచ్చిన సందర్భంలో గవర్నర్‌కు ప్రత్యేకంగా కార్యాలయం, వసతి గృహం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బడ్జెట్ సమావేశాల్లో ఆంధ్రప్రదేశ్‌కు నూతన గవర్నర్‌ను నియమించాలని బిజెపి శాసనసభాపక్ష నాయకుడు విష్ణుకుమార్ రాజు డిమాండ్ చేసిన నేపథ్యంలో ఏపి బిజెపి కార్యదర్శి కెవి లక్ష్మీపతి రాజా ఈ డిమాండ్ చేయడం విశేషం. రాష్ట్ర గవర్నర్ నివాసానికి తాత్కాలికంగా రాష్ట్ర ప్రభుత్వ అతిథి గృహంలో లేదా సమీపంలో వున్న డిజిపి నివాసాన్ని పరిశీలించాలన్నారు. రాజ్‌భవన్ పరిపాలనా కార్యాలయంగా ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంగా వినియోగించిన పాత ఇరిగేషన్ ఆఫీస్ ప్రాంగణాన్ని కేటాయించాలని సూచించారు. ఉభయ రాష్ట్రాలకు గవర్నర్‌గా నరసింహన్ ప్రతి పదిరోజులకొకమారు విజయవాడకు వచ్చి వెళుతున్నారని, గవర్నర్ 2 లేదా మూడు రోజులుండడానికి వీలుగా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రాజ్‌భవన్ అధికారులతో చర్చించి ఏర్పాట్లు చేయాలని సూచించారు.

జిహెచ్‌ఎంసిలో ఐఎఎస్‌లకు విభాగాల కేటాయింపు

హైదరాబాద్, జనవరి 11 ప్రభాతవార్త: హైదరాబాద్ మహానగర పాలక సంస్థకు ఇటీవల బదిలీపై వచ్చిన ఐఎఎస్‌లకు పలు విభాగాలను కేటాయిస్తూ కమిషనర్ డా.బి.జనార్థన్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. సిక్తా పట్నాయక్‌కు హెల్త్, బయోడైవర్సిటీ పనుల బాధ్యతలు, ఎండి ముషారఫ్ అలీ ఫరూక్‌కి ఐటి, స్పెషల్ ప్రాజెక్టు డైరక్టర్, సిపిపి పనులు అప్పగించారు. కాగా ఆరోగ్యబాధ్యతలు నిర్వహిస్తున్న అద్వైత్‌కుమార్ సింగ్ బాధ్యతలు సిక్తా పట్నాయక్ అప్పగించాలని, జయరాజ్ కెనడీ ఐటి బాధ్యలను ముషారఫ్ అలీ ఫరూక్‌కు అప్పగించాలన్నారు.

క్షేత్రస్థాయిలో పర్యటలకు అధికారుల కేటాయింపు:

కాగా నగరంలో క్షేత్రస్థాయిలో పర్యటనకు సంబంధించి నలుగు ఐఎఎస్‌లకు అప్పగించారు. వారంలో కనీసం మూడు రోజుల పాటు ఉదయం సమాయాల్లో పర్యటించాలని, రహదారులు, పారిశుధ్య, బయోడైవర్సిటీ అంశాలను పరిశీలించాలన్నారు. సెంట్రల్ జోన్ బాధ్యతలను భారతి హోలికేరి, నార్త్‌జోన్ అద్వైత్ కుమార్‌సింగ్, ఈస్ట్‌జోన్ సికా_ పట్నాయక్, సౌత్‌జోన్‌కు ఎండి ముషారఫ్ అలీ ఫరూక్‌కి అప్పగించారు.

1012 మందికి హాజరైన ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తు దారులు:

గురువారం నిర్వహించిన ఎల్‌ఆర్‌ఎస్ మేళాకు 1012 మంది దరఖాస్తు దారులు హాజరయ్యారు. మొత్తం 750 మందికి సమాచారం అందించగా, 1012 మంది హాజరు యజరయ్యారు. షాట్ ఫాల్ డాకు ్యమెంట్‌లను పరిశీలిస్తే 154 మంది అప్‌లోడ్ చేయగా, 144 దరఖాస్తులు పరిశీనలో ఉంచారు. 105 మంది ఫీజు చెల్లించాలని సమాచారం అందించగా, 197 మంది ప్రొసీడింగ్ అందించారు.

అలిపిరిలో పట్టుబడిన మద్యం ధ్వంసం

తిరుమల,జనవరి 11 ప్రభాతవార్తప్రతినిధి: తిరుమల పుణ్యక్షేత్ర పవిత్రతను కాపాడటంలో భాగంగా తిరుమలకు పలురకాలుగా తరలిస్తున్న మద్యంను అలిపిరి టోల్‌గేట్‌లో విజిలెన్స్,ఎక్సైజ్ అధికారులు పట్టుకున్న విషయం విదితమే.ఇలా గతకొంతకాలంగా పట్టుబడిన మద్యంబాటిళ్ళను గురువారం సివిఎస్‌వో ఆకేరవికృష్ణ ఆధ్వర్యంలో ఏవిఎస్‌వో గంగరాజు, తిరుమల ప్రొహిబిషన్ సిఐ మురళీమోహన్ పర్యవేక్షణలో సిబ్బంది ధ్వంసంచేశారు. అనంతరం అలిపిరివద్దవున్న ఎస్వీ బధిర పాఠశాలకు నూతన హంగులుతీసుకువస్తూ రంగులువేశారు. సం క్రాంతి సందర్భంగా పాఠశాలకు రంగులువేసినట్లు సివిఎస్‌వో ఆకేరవికృష్ణ తెలిపారు.

ఎల్.కోటలో జన్మభూమి

విశాఖపట్నం, జనవరి 11 ప్రభాతవార్త: జన్మభూమి కార్యక్రమంలో చివరి రోజైన గురువారం నాడు ఎల్.కోట మండలంలోని ప్రజల ఆనందం అంబరాన్ని తాకింది. లక ్కవరపు కోట మండలంలోని జన్మభూమి కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన రాష్ట్ర శాసన మండలి సభ్యుడు, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకుడు, ప్రముఖ విద్యావేత్త డాక్టర్. ఎం.వి.వి.ఎస్.మూర్తి ప్రభుత్వం మంజూరు చేసిన మూడు కోట్ల రూపాలయకు పైగా వివిధ ప్రభుత్వ పథకాల నిధులను లబ్ధిదారులకు అందజేశారు. స్థానిక రైతులకు ప్రభుత్వ పథకం కింద ట్రాక్టర్లను, కార్మికులకు ఆటోలను, రేషన్ కార్డులను, పొదుపు సంఘాలకు రుణాలను, రేషన్ కార్డులను మంజూరు చేయడంతో స్థానికులలో ఆనందం వెల్లి విరిసింది. స్థానిక పాఠశాలల్లో డిజిటల్ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఎక్కడ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొం టున్నా వాటిపై స్పందించి పరిష్క రించడానికి చంద్రబాబు ప్రభుత్వం కట్టుబడి ఉంద న్నారు. చంద్రన్న బీమా పథకాన్ని అందరికీ అందిం చేలా ప్రయత్నం చేస్తున్నామన్నారు. 2022 నాటికి అందరికీ సొంత ఇంటి కలను నెరవేర్చడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

స్పిల్‌వే పనులు ఆశాజనకంగా జరగడంలేదు: హాల్దార్

విజయవాడ, జనవరి11 ప్రభాతవార్త: పోలవరం ప్రాజెక్టు స్పిల్‌వే పనులు ఆశాజనకంగా జరగడంలేదని పోలవరం అథారిటీ సీఈవో హాల్దార్ అన్నారు. పోలవరం పనులు పురోగతిపై గురువారం విజయవాడలో పోలవరం ప్రాజెక్టు అథారిటీ అధికారులు సమీక్ష నిర్వహించారు. ఈ సందర ్భంగా హాల్దార్ విలేకరులతో మాట్లాడుతూ స్పిల్‌వే పనులు కీలకమని, అయితే ఇవి ఆశించినంత వేగంగా జరగడంలేదని చెప్పారు. ఈ ఏడాది ఆఖరులోగా నీరు ఇవ్వడంపై ఇప్పుడేమీ చెప్పలేమని ఆయన అనా్ర. టెండర్లపై ముందుకు వెళ్లాలని ప్రభుత్వానికి సూచించామని తెలిపారు. అప్పర్ కాఫర్ డ్యామ్ నిర్మాణానికి ఇప్పటికే అనుమతులు ఇచ్చినట్లు చెప్పారు. పెరిగిన అంచనాలపై పరిశీలన చేస్తున్నామని హాల్దార్ తెలిపారు. 2019నాటికి పోలవరం పూర్తి చేయడమే లక్ష ్యంగా పెట్టుకున్నామని, వారంలోగా టెండర్లు ఓపెన్ చేసి కొత్త వారికి పనులు అప్పగిస్తామని హాల్దార్ పేర్కొన్నారు.

ఆధార్ లేకుంటే నడిరోడ్డే ఆధారం

నగరం మొత్తం మీద 12 షెల్టర్ హోమ్‌లు ఉండగా అవసరమయిన వారికి అవి ఎక్కడ ఉన్నాయో ఎలా వినియోగించు కోవాలో తెలియదు. ఇవి ఎక్కువగా ఇరుగు పొరుగు జిల్లాల నుంచి ఉద్యోగాల కోసమో, సినిమాల్లో నటించాలన్న ఉత్సాహంతో వచ్చే వారికే బాగా ఉపయోగపడుతున్నాయి. చెత్తఏరుకుని బతికే వారు. షెల్టర్ హోమ్‌లకు వెళ్లడానికి జంకుతున్నా రు. పోలిథిన్ పెద్దసంచి భుజాన వేసుకుని కనిపించే వీరి వాలకం చూసి షెల్టర్ హోమ్ వారు ఎగతాళి చేస్తున్నారు.

మహబూబ్‌నగర్‌కు చెందిన డి. లక్ష్మణ్ నిజాంపేట్ లో వడ్రంగి పని చేయడానికి హైదరాబాద్ వచ్చా డు. ఎముకలు కొరికే ఈ చలి కాలంలో నక్షత్రాల సాక్షిగా రోడ్‌పై పడుకొంటున్నాడు. ప్రభుత్వం ఏ ర్పాటు చేసిన షెల్టర్‌హోమ్‌లో ఆయనకు చోటు దొరకలేదు. దీనికి కారణం ఆధార్ కార్డు లేక పోవ డమే. ఇటువంటి అభాగ్యులు ఎందరో ఆధార్ కార్డు లేక ఆరు బయట చలిలో గడపవలసి వస్తోంది. 'షెల్టర్ హోమ్‌లో తలదాచుకోనివ్వండి" అని చాలా మంది అధికార సిబ్బందిని బ్రతిమాలారు. ఆధార్ తప్పనిసారిగా ఉండాలని వారు స్పష్టం చేశారు. బేగంపేటలో జి హెచ్ ఎం సి షెల్టర్ హోమ్ బయట గత ఐదురోజులుగా ఆరు బయట ప్రదేశంలో లక్ష్మణ్ గడుపుతున్నాడు. ఆధార్ కార్డు కచ్చితంగా ఉండాలన్న నిబంధన అధికారికంగా లేక పోయినా నగరంలోని 12 షెల్టర్ హోమ్‌ల్లో ఆధార్‌కార్డు లేనిదే ఎవరినీ రాత్రిపూట లోపలికి పంపడం లేదు. ఇది భద్రత కోసమే ఈ నిబంధన అని చెబుతున్నారు. అయితే దీనదయాళ్ అంత్యోదయ యో జననేషనల్ అర్బన్‌లైవ్‌లీ హుడ్ మిషన్ నిబంధనల ప్రకారం ఇల్లూ వాకిలి లేని పేదలకు ఆశ్రయం కల్పించడానికి నిరాకరించ కూడదు.కానీ నగరపాలక వర్గాలు ఇవేం పట్టించు కోవడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో షెల్టర్‌హోమ్‌ల్లో చాలా వరకు ఇతర జిల్లాల నుంచి ఉద్యోగాల కోసం వచ్చే వారికే చోటు దొరుకుతోంది. ఇల్లు వాకిలి లేని పేదలకు మాత్రం లోటవుతోంది. 12 ఏళ్ల నాగభూ షణం ఈ సందర్భంగా నా లాంటి నిరుద్యోగులు ఎందరో ఉద్యోగం కోసం వచ్చి ఇక్కడ ఉంటూ ఉద్యోగాన్ని వెతుక్కుంటున్నారని చెప్పాడు. షెల్టర్ హోమ్‌లో తలదాచుకోవాలంటే ఫోటో కాపీలు నాలుగు, ఆధార్‌కార్డు అవసరమవుతాయని ఆర్ కె పురం షెల్టర్‌హోమ్ ఇన్‌ఛార్జి చెప్పారు. ఆధార్ లేని వారికి ఆశ్రయం



ఇవ్వచ్చుకదా? అన్న ప్రశ్నకు ఆయన సమాధానం దాటవేస్తు తాను బిజీగా ఉన్నా నని తేల్చిపారేశాడు. ఇక్కడ హోమ్‌లో 17 పడకలు ఉన్నా యి. అక్కడివారే ఏ డాదికి పైగా అందులో స్థిర నివాసంగా ఉంటున్నారు. నగరంలోనే ఒక షెల్టర్ నిర్వహిస్తున్న ఒక ఎన్‌జిఒకి చెందిన ముఖ్య నిర్వాహకుడు కె. ప్రసాదం గుర్తింపు కార్డులు తప్పనిసరి అని అధికారులు చెబుతున్నారని అప్పడే దొంగతనాలను అరికట్టగలమని పేర్కొన్నారు. కొన్ని దొంగతనాలు జగరగడం వల్లనే ఆధార్ తప్ప నిసరిగా ఉండాలన్న నిబంధన వుందని అన్నారు. ఆధార్ ఇప్పుడు నిబంధనగా మారింది. ఎవరైనా అడ్మిషన్ కావాలని అడిగితే ఆధార్‌లేకుంటే అది వచ్చేలా సహకరిస్తాం" అని జిహెచ్‌ఎంసియంసిడి ప్రాజెక్టుడైరెక్టర్ డి. సౌ జన్య స్పష్టం చేశారు. 2014లో సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం హైదరాబాద్ నగరంలో మొత్తం 67 లక్షల మంది జనాభా ఉన్నారు. ప్రతి లక్ష జనాభాకు ఒక శాశ్వత షెల్ట ర్‌హోమ్ ఉండాలి. ఈ షెల్టర్ హోమ్‌లను జిహెచ్‌ఎం సి నిర్వహించాలి. ప్రతి షెల్టర్ హోమ్‌లో 50 నుంచి 100 మందికి ఆశ్ర యం కల్పించాలి. ప్రస్తుతం నగరంలో ఉన్న షెల్ట ర్‌హోమ్ లో నాలుగు మహిళలకు చెందినవి. కుటుంబాలకోసం ఏ ఒక్క టిలేదు. నాలుగు ప్రభుత్వ ఆస్పత్రుల్లో రోగుల సహాయకుల కోసం జిహెచ్ ఎంసి షెల్టర్ హోమ్‌లను నిర్మించింది. అవి ఇంకా ప్రారంభం కావలసి ఉంది. ప్రతి రాత్రి ఎమ్ జి రోడ్డు పేవ్ మెంట్ పై దాదాపు 50 మంది నిద్రపోతుంటారు. రేతి ఫిల్ బస్టాండ్‌లో కూడా ఇదే పరి స్థి తి. నగరం మొత్తం మీద 12 షెల్టర్ హోమ్‌లు ఉండగా అవస రమయిన వారికి అవి ఎక్కడ ఉన్నాయో ఎలా వినియోగించు కోవాలో తెలియదు. ఇవి ఎక్కు వగా ఇరుగు పొరుగు జిల్లాల నుంచి ఉద్యోగాల కోసమో, సినిమాల్లో నటించాలన్న ఉత్సా హం తో వచ్చే వారికే బాగా ఉపయోగ పడుతున్నాయి. చెత్తఏరుకుని బతికేవారు. షెల్టర్ హోమ్‌లకు వెళ్లడానికి జంకుతున్నారు. పోలిథిన్ పెద్దసంచి భుజాన వేసుకుని కనిపిం చే వీరి వాల కం చూసి షెల్టర్ హోమ్ వారు ఎగతా ళి చేస్తు న్నారు. అందుకని ఇటువంటి వారికి నడి రోడ్డు పే వ్‌మెంట్స్ పూల పానుపులవుతున్నాయి. లింగం పల్లి రైల్వేస్టేషన్ వద్ద ఉన్న డేనల్మ్ అనే జి హెచ్ ఎం సి షెల్టర్‌హోమ్ లో 17 పడకలున్నాయి. రోజూ అక్కడకు తలదాచుకోడానికి వచ్చేవారు ఏడు గురు ఎనమండుగురు కన్నా ఎక్కువ ఉండరు. వారే అక్కడ నివాసం ఉంటారు. వీరిలో చాలా మంది కూలీ అడ్డలో పని చేస్తుంటారు. యూసఫ్ గూడ, బేగంపేట్ షెల్టర్‌హోమ్‌ల పరిస్థితి వేరుగా ఉంటుంది. ఈ హోమ్‌లలో ఎక్కువగా జూనియర్ ఆర్టిస్టులు ఉంటారు. ఎవరైనా వార్డు ఆఫీస్ లోపలికి వెళ్తే కాని కాంపౌండ్‌లో అక్కడ షెల్టర్‌హోమ్ ఉందని ఎవరికీ తెలియదు. అక్కడకు 100 మీటర్ల లోపుగానే 20 షేక్‌లకు సంబంధించిన శిబిరం ఉంది. అనంతపురం జిల్లా నుంచి వలస వచ్చిన వారు దీన్ని నిర్మించుకున్నారు 2010లో రాణిగంజ్ సమిపాన షెల్టరు ఉండేది. కానీ ఇప్పుడు లేదు. నగరంలో ఇళ్లు లేని పేదల కోసం షెల్టర్ అన్నది అందరికీ తెలిసిందే. ఒక పథకం కింద వీటిని నిర్మించారు. ఎవరు ఎక్కడ పుట్టారు? వారి పూర్వాపరాలేంటి? అని ప్రశ్నించ కుండా నిర్భాగ్యులకు నీడ కల్పించాలిన కర్తవ్యం ప్రభుత్వానిదే. ఇప్పటికే ఐడికార్డులు లేని చాలా మంది నిరాశ్రయులు ఎలాంటి ఐడికార్డులు కానీ షెల్టర్‌హోమ్‌లు కానీ పొందలేక పోతున్నారు.వీరందరికీ ఈ విషయంలో సహకరించ వలసి ఉంది. ఎవరైనా దొంగతనాలకు పాల్పడితే ఆధార్ కార్డు వారిని ఆపగలుగుతుందా? అందుకని దొంగతనాలు జరగకుండా ఉండడానికే ఆధార్‌కార్డు గుర్తింపు అవసరమని నిర్ణయించడం సహేతుకం కాదన్న విమర్శ వస్తోంది.

–వార్త రీసెర్చ్ డెస్క్

రాజ్యసభ రేసులో యాదవులు!

సీటు దక్కించుకునేందుకు ఎవరిప్రయత్నాలు వారివే

ఎడ్లహరిబాబు,చింతలరవీందర్,ఎంబి కృష్ణాయాదవ్ మధ్య పోటీ

మంత్రి తలసానితో మంతనాలు

హైదరాబాద్,జనవరి 11 ప్రభాతవార్త : తెలంగాణలో వెనకబడిన వర్గాలను ఆర్థికంగా,రాజకీయంగా ఎదిగేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందని ముఖ్యమంత్రి కెసిఆర్ పలు సమావేశాల్లో ప్రకటన చేశారు.అందరూ అభివృద్ధి చెందినప్పడే తెలంగాణ ప్రజల కల సాకారమైన్నట్లు అవుతుందని దీనికోసం అందరూ సహకరించాలని కోరారు.అదే తరహాల్లో బిసిల్లో వెనకబడిన కులాలైన యాదవులు, ముదిరాజ్, గంగపుత్రులు ఆర్థికంగా ఎదిగేందుకు చెరువుల్లో చేపల పెంపకం, గొల్ల కురుమలకు గొర్రెల పంపిణీ వంటి కార్యక్రమాలు చేపట్టి,వారి కులాభివృద్ధికి నగరంలో యాదవభవన్‌తో పాటు గొల్ల కురుమలకు ఒక ఎమ్మెల్సీ, రాజ్యసభ సీటు ఇస్తామని ప్రగతిభవన్‌లో జరిగిన సమావేశంలో ప్రకటించి వెంటనే కురుమ సంఘం అధ్యక్షులు ఎగ్గె మల్లేష్‌కు త్వరలో భర్తీచేసే ఎమ్మెల్సీ సీట్లలో స్థానం కల్పిస్తామని కూడా హామీ ఇచ్చారు. యాద వులకు రాజ్యసభ సీట్లు ఇస్తామని డిసెంబర్ 29జరి గిన యాదవ భవన్ శంకుస్థాపన సభలో మరోసారి ప్రకటన చేశారు. దీంతో ఆసంఘంకుల పెద్దలు సిఎం కెసిఆర్‌పై ప్రశంసల జల్లు కురిపించారు. ఏప్రిల్ మాసంలో రాష్ట్రంలో మూడు రాజ్యసభ స్థానాలకు ఖాళీ ఏర్పడుతుంది.వీటిలో ఒకటి యాదవులకు కేటాయిస్తానని హామీతో వారిలో కొంత మంది నాయకులు సీటు దక్కించుకునేందుకు పార్టీ పెద్దలను మచ్చిక చేసుకుంటు న్నారు.ఈసీటుకు ఆఖిల భారత యాదవ మహాసభ ప్రధానకార్యదర్శి ఎడ్ల హరిబాబుయాదవ్, శ్రీకృష్ణాభవన్ చైర్మన్ చింతర రవీందర్‌యాదవ్‌లు పోటీలో ఉన్నట్లు ఈ సంఘం నాయకులు పేర్కొంటున్నారు. వీరితో పాటు టిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శిగా ఉన్న బైకాని శ్రీనివాస్‌యాదవ్,పారెస్టు డెవలప్‌మెంటు మాజీ చైర్మన్ అరిగెల నాగేశ్వరరావు, ఉద్యోగుల సంఘం నాయకులు మన్నెబోయిన కృష్ణయాదవ్‌లు కూడా బరిలో ఉన్నట్లు తెలుస్తుంది.వీరంతా ఎవరికివారే ప్రయతా ్నలు సాగిస్తున్నట్లు సమాచారం.మరోపక్క సీనియర్ నాయకులైన నోముల నరసింహయ్య ,జైపాల్‌యాదవ్‌పేర్లుకూడా వినిపిస్తున్నాయి కానీ వీరు అసెంబ్లీ బరిలో నిలిచేందుకు మొగ్గు చూపుతున్నట్లు వారి అనుచరులు వెల్లడిస్తున్నారు.యాదవకులానికి చెందిన పెద్దలు మాత్రం ఎడ్లహరిబాబుయాదవ్‌వైపు మొగ్గు చూపుతున్నట్లు పేర్కొంటున్నారు.ఆయన 25ఏళ్లుగా కులసంఘానికి కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అంతేగాకుండా టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించినప్పటి నుండి ముఖ్యమంత్రి కెసిఆర్ వెంట ఉంటూ తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొని పలు కేసులు ఎదుర్కొన్నారు.ఆఖిల భారతయాదవ సంఘంలో పనిచేయడం వల్ల ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన యాదవ ప్రజాప్రతినిధులలో ఆయనకు మంచి పరిచయాలు కూడా ఉన్నాయి.హైదరాబా ద్‌నగరంలో ఎంతో ఘనంగా జరుపుకునే సదర్ ఉత్సవాలను నారాయణగూడ చౌరసాత్తలో నిర్వహించినప్పుడు హరిబాబు అన్నితానై ముందుండి విజయవంతం చేసి గులాబీబాసు కెసిఆర్,మంత్రి తలసాని చేత శభాష్ అనిపించుకున్నారు.బిసిమంత్రులైన ఈటెల రాజేందర్,జోగురామన్న,పద్మారావుల ఆశీస్సులు ఉన్నాయి.గడించిన గ్రేటర్ ఎన్నికల్లో ముషీరాబాద్ కార్పొరేటర్‌గా ఆయన సతీమణి భాగ్యలక్ష్మిని బరిలోకి దించి విజయకేతనం ఎగురవేశారు అదే విధంగా ఆఖిలభారతయాదవ మహాసభ మాజీ అద్యక్షులు చింతల లక్ష్మన్‌రావు యాదవ్ కుమారుడు రవీందర్‌యాదవ్ కూడా సంఘం కార్యకలపాల్లో చురుకుగా పనిచేస్తునా ్నరు.ఇటీవల యాదవ్‌భవన్ శంకుస్థాపన కార్యక్రమం విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించారు.వీరితో పాటు టీఎన్జీవో ఉద్యోగుల సంఘం నాయకులు మన్నెబోయిన కృష్ణాయాదవ్‌కూడా రాజ్యసభ సీటు సాదించేందుకు తనకున్న పరిచ యాలతో కైవసం చేసుకునేందుకు ప్రయత్నం చేస్తు న్నట్లు ఉద్యోగులు పేర్కొంటున్నా రు.ఎంపికలో మాత్రం మంత్రి తలసానిదే కీలక పాత్ర ఉంటుం దని పార్టీ నేతలు పేర్కొంటు న్నారు.మొత్తం మీద ఒక రాజ్యసభ సీటుకు యాద వుల్లో తీవ్ర పోటీ నెలకొందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.



తెలంగాణ సాంస్కృతిక సైన్యం పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రజా కవి ,రచయిత అందెశ్రీ, చెరుకు సుధాకర్, తదితరులు

తెలంగాణ సాంస్కృతిక సైన్యం ఆవిర్భావం

పంజాగుట్ట, జనవరి 11 ప్రభాతవార్త: పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో దొరల పాలన కొనసాగుతుందని ప్రజా కవి, రచయిత అందెశ్రీ ద్వజమెత్తారు. దొరల పాలన నుంచి తెలంగాణను బంద విముక్తి చేసేందుకు తెలంగాణ సాంస్కృతిక సైత్యం ఎంతో అవసరమని ఆయన అన్నారు. గురువారం సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ ఇంటి పార్టీకి అనుబంధంగా ఏర్పాటుచేయనున్న తెలంగాణ సాంస్కృతిక సైన్యం పోస్టర్‌ను పార్టీ అధ్యక్షులు చెరుకు సుధాకర్‌తో కలిసి అందెశ్రీ ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా అందెశ్రీ మాట్లాడుతూ ప్రతే ్యక తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన ధూమ్‌ధామ్ ప్రస్తుతం మూగపో యిందన్నారు. యావత్ తెలంగాణ ప్రజలు పోరాడి తెచ్చుకున్న తెలంగాణ ప్రస్తుతం ఒకే కుటుంబ పాలనలో నలిగిపోతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణను బంద విముక్తిని చేయాల్సి న అవసరం ఎంతైన ఉందన్నారు. నాడు పాటలతో ప్రజలను చైతన్య వంతులు చేసిన కవులు, కళాకారులు తిరిగి సామాజిక తెలంగాణ సాధనకు సిద్ధం కావాలని పిలుపునిచా ్చరు. తెలంగాణ ఇంటి పార్టీ ఆధ్వర్యంలో పురుడుపోసుకున్న సాంస్కృతిక సైన్యం తిరగబడ్డ ధూమ్‌ధామ్‌లను నిర్వహిస్తూ తెలంగాణ ప్రజలను మేల్కొల్పుతుందన్నారు. ఈ సమావేశంలో పార్టీ ఉపాధ్యక్షులు యన్నం శ్రీనివాస్‌రెడ్డి, ప్రొఫెసర్ జయధీర్ తిరుమల రావు, ప్రజా కవులు గుండమల్ల శ్రీనివాస్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్రంలో 'రాజకీయ ఫ్రంట్ ఆవిర్భావం'



ప్రసంగిస్తున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, చిత్రంలో ప్రొఫెసర్ కంచె ఐలయ్య తదితరులున్నారు

-ఫ్రంట్ తరుపున అన్ని నియోజకవర్గాల్లో పోటీ చేస్తాం

పాలకులు మారినా పాలన మారలేదు-తమ్మినేని వీరభద్రం

-భౌగోళిక తెలంగాణలో ఫలాలు ఉద్యమకారులకు అందడం లేదు- ప్రొఫెసర్ కంచె ఐలయ్య

చిక్కడపల్లి, జనవరి 11 ప్రభాతవార్త:– తెలంగాణ రాష్ట్రం లో నూతనంగా 'రాజకీయ ఫ్రంట్' ఆవిర్భవించ బోతోంది. సామాజిక తెలంగాణ కోసం ఈ ఫ్రంట్ ఏర్పాటుకు సంబంధించిన సన్నాహక సమావేశం గురువారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరిగింది. ఈ సందర్భంగా తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ ఈ నెల 25న 'రాజకీయ ఫ్రంట్' ఆవిర్భవ సభకు సిపిఎం జాతీయ నేత సీతారామ్ ఏచూరీ, ప్రకాశ్ అంబేద్కర్ తదితరులు పాల్గొంటారన్నారు. పాలకులు మారినా కూడా పాలన మాత్రం మారలేదని ఆందోళన వ్యక్తం చేశారు. అన్ని వనరులున్నా సమస్యలు తెలంగాణ వచ్చిన తర్వాతపరిష్కారానికి నోచుకోకపోగా వెనుకబడిపోయిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న సమస్యలు తెలంగాణ వచ్చిన తర్వాత పరిష్కారం కాలేదన్నారు. రాజకీయాల్లో అన్ని కులాల ప్రజలకు రాజకీయ హక్కు కల్పించడమే మా 'ఫ్రంట్' లక్ష్యమన్నారు. అన్ని నియోజకవర్గంలో ఫ్రంట్ తరపున పోటీ చేస్తామని, సిపిఐ, సిపిఐ(ఎంఎల్) నాయకులతో పాటు అన్ని లౌకిక శక్తులు, ప్రజాసంఘాల నాయకులతో మాట్లాడుతున్నామని, ఫ్రంట్‌లోకి అందరు రావాలని కోరారు. ప్రొఫెసర్ కంచె ఐలయ్య మాట్లాడుతూ భౌగోళిక తెలంగాణలో ఫలాలు ఉద్యమకారులకు అందడం లేదని ఒదోళన వ్యక్తం చేశారు. 29 రాజకీయ పార్టీలు కలిసి ప్రత్యామ్నాయంగా ఫ్రంట్ ఏర్పాటు చేస్తున్నామని, అన్ని రాజకీయ పార్టీలతో కలిసి ఫ్రంట్ ఆవిర్భవించబోతోందన్నారు. ప్రధానంగా బహుజన లెఫ్ట్‌ఫ్రంట్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. బహుజన రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు నల్లా సూర్యప్రకాశ్ మాట్లాడుతూ వ్యక్తులు వాళ్ళే, పార్టీలు మారారు అంతేనని అన్నారు. మాఫ్రంట్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో వనజ తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న ముగ్గురు వ్యక్తులు అరెస్టు

రెండులక్షల 63వేల నగదు 3సెల్‌ఫోన్‌లు స్వాదీనం



నగదును 3సెల్‌ఫోన్‌లను స్వాదీనం చేసుకున్నాపోలీసులు

హైదరాబాద్, జనవరి 11, ప్రభాతవార్త:నగరంలో క్రికెట్ బెట్టింగ్ ముఠాలు రెచ్చిపోతున్నాయి. ఎవరి కంటపడకుండా తమ దందాను గుట్టుగా నడిపేస్తున్నారు. తాజాగా ఈ బెట్టింగ్ ముఠా గుట్టును సెంట్రల్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు రట్టు చేశారు. వారి వద్దనుండి 2లక్షల63వేల నగదును, 3సెల్‌ఫోన్‌లను స్వాదీనం చేసుకున్నారు. టాస్క్‌ఫోర్స్ చీఫ్ రాదాకిషన్ రావు కథనం ప్రకారం, నగరానికి చెందిన ప్రతీక్ ఆగర్వాల్(29)అలి యాస్, ప్రతీక్ అలియాస్ బంటీ, ఇతనికి మరో ఇద్దరు వ్యక్తులు సహకరిస్తున్నారు. కాగా బంటీకి మోబైల్ ఫోన్ ఉత్పత్తుల విడిబాగాల వ్యాపారంను జగదీష్ మార్కెట్‌లో వ్యాపారం నిర్వహిస్తుంటాడు. వచ్చే ఆదాయం సరిపోక పోవడంతో గత కొద్ది నెల లుగా ప్రతీక్‌ఆగర్వాల్ క్రికెట్ మ్యాచ్‌లపై బెట్టింగ్ నిర్వహిస్తున్నాడు. నగరంలోని లక్డీకపూల్ రవీం ద్రబారతీ వద్ద కామత్‌హోటల్ సమీపంలో ఈ బెట్టింగ్ నిర్వహిస్తున్నారన్న, సమాచారం అందు కున్నా సెంట్రల్‌జోన్ టాస్క్‌ఫోర్స్ వారిని అదుపు లోకి తీసుకోని వారి వద్ద నుండి 2,63,000ల నగదును 3సెల్‌ఫోన్‌లను స్వాదీనం చేసుకున్నారు. కాగా తదుపరి విచారణ నిమిత్తం వారిని సైఫాబాద్ పోలీసులకు అప్పగించారు.

ఢిల్లీలో 'ఆర్మీ డే రిహార్సల్స్'లో అపశ్రుతి

హెలికాప్టర్ నుంచి కిందకు దిగుతుండగా

తాడు తెగి కింద పడ్డ జవాన్లు

జవాన్లకు తృటిలో తప్పిన ముప్పు ,విచారణకు ఆదేశించిన రక్షణ శాఖ

న్యూఢిల్లీ, జనవరి 11. న్యూఢిల్లీలో ఆర్మీ డే ఉత్సవాలను పురస్కరించుకుని మిలటరీ జవాన్లు నిర్వహిస్తున్న రిహార్స ల్స్‌లో అపశృతి చోటుచేసుకుంది. హెలికాప్టర్ నుంచి తాడు సహాయంతో వందమీటర్ల ఎత్తు నుంచి జవాన్లు కిందకు దిగుతున్న సమయంలో పూర్తిగా కిందకు చేరుకున్న సమయంలో తాడు ఒక్కసారిగా తెగిపోవడంతో జవాన్లంతా ఒక్కసారిగా కిందకు పడిపోయారు. ఈ ఘటనలో జవాన్లకు తృటిలో పెద్ద ముప్పు తప్పింది. కాగా ఈ ఘటనపై రక్షణ శాఖ విచారణకు ఆదేశించింది. దీనికి సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది.

రక్షణ బలగాల కమాండర్ ఇన్ చీఫ్‌గా లెప్టినెంట్ జనరల్ కరియప్ప బాధ్యతలు తీసుకున్న జనవరి 15వ తేదీన మిలటరీ బలగాలు ప్రతీయేటా ఆర్మీ డే ఉత్స వాలను నిర్వహిస్తుంది. ఈ ఉత్స వాలలో మిలటరీ బలగాలు అనేక సాహసకృత్యాలను నిర్వహిస్తాయి. ప్రతీ ఏడాది జరిగే ఈ ఉత్స వాలు ఈ ఏడాది జనవరి 15వ తేదీ న జరిపేందుకు మిలటరీ విభాగం ఢిల్లీలో ఘనంగా ఏర్పాట్లు చేయడంతో పాటు పక్షం రోజులుగా రిహార్స ల్స్ ను కూడా నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా గురువారం నాడు మిలటరీ విభాగానికి చెందిన ఓ హెలికాప్టర్‌లో కొందరు జవాన్లు తాడు సహాయంతో వంద మీటర్ల ఎత్తు నుంచి వేగంగా కిందకు దిగే సాహసకృత్యాలను నిర్వహిస్తున్నారు. మొదటి దఫాగా కొందరు జవాన్లు విజయవంతంగా ఈ ఫీట్ చేయగా రెండవ దఫాగా ముగ్గురు జవాన్లు కిందకు దిగుతున్న సమయంలో ఇద్దరు విజయవంతంగా కిందకు దిగారు. మూడవ జవాన్ దిగుతున్న సమయంలో భూమికి పది మీటర్ల ఎత్తులో వుండ గా హెలికాప్టర్‌కు ముడివేసిన తాడు ఒక్కసారిగా తెగిపోయింది. దీంతో ఆ జవాన్ అంతకు ముందు కింద్‌కు దిగిన ఇద్దరు జవాన్లపై పడ్డాడు. అనుకోని ఈ పరిణామంతో ముగ్గురు జవాన్లకు గాయాలయ్యాయి. వీరిని వెంటనే ఆర్మీ ఆసుపత్రికి తరలించి వైద్య సేవలందించారు. వీరికి ఎలాంటి ప్రమాదం లేదని వైద్యులు ప్రకటించారు. కాగా ఈ ఘటనపై రక్షణ శాఖ విచారణకు ఆదేశిం చింది. మరోవైపు ఈ ఘటనతో జవాన్లు తృటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఒకవేళ ముగ్గురు జవాన్లు మరికొంత ఎత్తులో అంటే 20 నుంచి 30 మీటర్లు అంతకు ఎత్తులో వున్న సమయంలో తాడు తెగిపోయి వుంటే జవాన్ల ప్రాణాలకు ముప్ప వాటిల్లే ప్రమాదం వుండేదని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఈ ఘటన యాధృచ్ఛికంగా జరిగిందా...? ఒకవేళ హెలికాప్టర్‌కు బిగించిన తాడు సరిగ్గా బిగించలేదా...? లేదా సరిగ్గా లేని తాడును ఇందుకు వాడారా...? అనే అంశాలపై మిలటరీ విభాగం ఇప్పటికే విచాణ మొదలు పెట్టింది. కాగా ఈ ఘటన సమయంలో కొందరు మిలటరీ అధికారులు, సాధారణ పౌరులు వీడియో తీశారు. ఇప్పుడు ఈ వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది.

గతంలో సికింద్రాబాద్‌లో ఎన్‌సిసి అభ్యర్థులకు తృటిలోతప్పిన పెనుముప్పు:

ఇదిలావుండగా ఇలాంటి ఘటన గతంలో సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరగగా అప్పుడు ఎన్‌సిసి అభ్యర్థులు తృటిలో పెను ప్రమాదం నుంచి బయటపడ్డారు. 20 ఏళ్ల క్రితం జరిగిన ఘటన ఇది. ఎన్‌సిసి అభ్యర్థులు గణతంత్ర దినోత్స వాలలో విన్యాసాలు చేసేందుకు పారాచ్యూట్ల సహాయంతో హెలికాప్టర్ల నుంచి కిందకు దూకే సా హసకృత్యం చేసే క్రమంలో మొదట రిహార్స ల్స్ చేశారు. అయితే మొదటి దఫాగా ఈ సాహసకృత్యం చేసిన విద్యార్థులు హెలికాప్టర్ల నుంచి 20 మంది వరకు దాదాపు భూమికి 500 మీటర్ల ఎత్తు నుంచి పారాచ్యూట్ల సహాయంతో విజయవంతంగా కిందకు దిగారు. రెండవ బ్యాచ్ విద్యార్థులు కిందకు దిగే సమయంలో ఒక్కసారిగా గాలులు వేగంగా వీయడంతో విద్యార్థులకు ఏమీ చేయాలో పాలుపోలేదు. దీంతో పారాచ్యూట్లతో హెలికాప్టర్ల నుంచి కిందకు దూకిన విద్యార్థులు తీవ్రమైన గాలికి పరేడ్ గ్రౌండ్స్‌కు దూరంగా చెల్లాచెదురయ్యారు. ఇందులో కొందరు సమీపంలోని చెట్లపై, ఇంకొందరు అప్పట్లో వున్న డబుల్ డెక్కర్ బస్సు లపై, మరికొందరు పెద్ద భవనాల పైన పడిపోయారు. ఈ ఘటనలో అందరు విద్యార్థులకు గాయాలైనా ఎవరికి ఎలాంటి ముప్పు జరగలేదు. ఈ ఘటన మిలటరీ అధికారుల వైఫల్యంగా జరిగిందని రక్షణ శాఖ నిర్ధారించింది. దీనిపై కొందరిని కొంత కాలం విధులకు దూరంగా కూడా వుంచింది. అప్పట్లో ఈ ఘటన దేశ వ్యాప్తంగా సంచలనం రేపింది. తాజాగా ఢి ల్లీలో గురువారం ఆర్మీ డే ఉత్స వాల రిహార్స ల్స్‌లో జరిగిన అపశృతి నాటి ఘటనను తలపించడం గమనార్హం. రెండు ఘటనలు మిలటరీ అధికారుల వైఫల్యంగానే జరగడం గమనార్హం.

21మంది ఆప్ ఎమ్మెల్యేలను అనర్హులుగాప్రకటించండి

సిఇసిని కలిసిన డిపిసిసి అధ్యక్షుడు అజయ్‌మకెన్

న్యూఢిల్లీ, జనవరి 11: ఢిల్లీ శాసనసభలో 20 మంది ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలని, వారంతా లాభదాయకత ఉన్న పదవుల్లో పార్లమెంటరీ కార్యదర్శులుగాకొనసాగుతున్నారని ఢిల్లీపిసిసి అధ్యక్షుడు అజయ్‌మాకెన్ కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిరాయదుచేసారు. గురువారం ఆయన సిఇసి అచల్‌కుమార్‌జోతిని కలిసి 20 మంది ఎమ్మెల్యేలను అనర్హులుగాప్రకటించాలని కోరుతూఅందుకు తగిన ఆధారాలున్నాయని వాటినినివేదించారు. 2015మే నెలనుంచి కొనసాగుతున్న ఈ వివాదాన్ని సత్వరమే పరిష్కరించాలని ఆయన కేంద్ర ఎన్నికల సంఘకమిషనర్‌నుకోరారు. అంతేకాకుండా ఈ విషయమై సత్వరమే పరిశీలిస్తామని సిఇసి తనకు హామీ ఇచ్చిందని 20 నిమిషాలసేపు సిఇసితో చర్చలు జరిపినట్లుమాకెన్ వివరించారు. 2016 జూన్ తొమ్మిదవ తేదీ కేంద్ర ఎన్నికల సంఘానికి ఈ ఫిర్యాదులను పంపిస్తూ ఆప్‌కు చెందిన 21 మంది ఎమ్మెల్యేలను అనర్హులుగాప్రకటించాలని కోరింది. అయితే వీరిలో జర్నయిల్‌సింగ్‌పై ఉన్న ఫిర్యాదును ఉపసంహారించింది. ఆయన రాజౌరి గార్డెన్ ఎమ్మెల్యేగా రాజీనామాచేసి పంజాబ్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసారు. గత ఏడాది అక్టోబరులోనే ఎన్నికల సంఘం ఆమ్ ఆద్మీపార్టీ ఎమ్మెల్యేలకు నోటీసులు జారీచేసి వివరణకోరింది. 2017 జూన్‌లో ఎన్నికల సంఘం ఎమ్మెల్యేల అభ్యర్థనను కొట్టివేసింది. తమపై కాంగ్రెస్ అధ్యక్షుడు దాఖలుచేసిన లాభదాయకత పదవుల్లో కొనసాగుతున్న వైనంపై ఉన్న ఫిర్యాదును



అజయ్‌మాకెన్

కొట్టివేయాలని కోరారు. అయితే ఇసి ఆ పిటిషన్‌ను కొట్టివేయడంతో ఇప్పటికీ అనర్హత పిటిషన్ కొనసాగుతోంది. 2015 మార్చినెలలో ఆప్‌ప్రభుత్వం ఢిల్లీ అసెంబ్లీ సభ్యులుఅనర్హత తొలగింపు చట్టం 1997కు సవరణలు తెచ్చింది. లాభదాయకత పోస్టుల్లో కొనసాగడంపైనా, పార్లమెంటరీ సెక్రటరీ పోస్టులకు మినహాయింపునిచ్చేవిధంగా సవరణలు తెచ్చింది. అయితేప్రణబ్‌ముఖర్జీ తన అభిప్రాయాన్ని ఇవ్వలేదు. దీనితో నియామకాలన్నీంటినీ ఢిల్లీహైకోర్టు 2016 సెప్టెంబరులో పక్కనపెట్టింది. వీటినియామకాలు చట్టప్రకారం చెల్లనేరవని సవరణ ఆర్డర్లువస్తే తప్ప ఇవి ఆమోదం పొందవని లెప్టినెంట్ గవర్నర్‌ఆమోదం కూడా పొందలేవని హైకోర్టు తీర్పునిచ్చింది. సుదీర్ఘ కాలంగా కొనసాగుతున్న ఈ వివాదాన్ని తక్షణమే పరిష్కరించాలని డిపిసిసి అధ్యక్షుడు అజయ్‌మాకెన్ కేంద్ర ఎన్నికల సంఘ కమిషనర్‌ఎకెజోతిని కోరారు.

దేశంలోనే ప్రథమస్థానంలోకి

నదుల అనుసంధానం ద్వారా అన్ని చెరువులకు సాగునీరు

ఎంత ఖర్చయినా వెనుకాడం

గోదావరి - కృష్ణ, పెన్నా, వంశధార - నాగావళి నదుల అనుసంధానమే లక్ష్యం

కృష్ణాజలాలతో రాయలసీమలో పాడిపంటలు

జన్మభూమి - మాఊరు కార్యక్రమంలో ఏపి సిఎం చంద్రబాబు



గురువారం ధర్మవరం చెరువులో జలహారతి కార్యక్రమాన్ని నిర్వహించి చేపపిల్లలను వదులుతున్న ఏపి సిఎం చంద్రబాబు

బత్తలపల్లి(ధర్మవరం),జనవరి 11 ప్రభాతవార్త: విభజిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని దేశంలోనే అన్ని రంగాలలో ప్రథమస్థానంలో నిలపాలన్నదే తన లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. అనంతపురం జిల్లా ధర్మవరం మండలంలో గురువారం జన్మభూమి - మా ఊరు కార్యక్రమాన్ని ధర్మవరం ఎంఎల్ఏ గోను గుంట్ల సూర్యనారాయణ అధ్యక్షతన పట్టణంలో విశాల వాతావరణంలోనిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ముఖ్య మంత్రితో పాటు జిల్లా ఇంచార్జ్, భారీ నీటి పారు దల శాఖ మంత్రి దేవినేనితో పాటు రాష్ట్ర స్త్రీ, శిశుసంక్షేమం మంత్రి పరిటాల సునీత, ఆబ్కారి శాఖ మంత్రి జవహర్, ఎంపిలు జేసి దివాకర్ రెడ్డి, నిమ్మలకిష్టప్పలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వేలాదిగా తరలివచ్చిన ప్రజలనుద్దేశించి ముఖ్య మంత్రి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా నదులను అనుసంధానం చేసి వాటి ద్వారా అన్ని చెరువులకు తాగు, సాగు నీరు అందించేందుకు కృషిచేస్తున్నానన్నారు. నదుల అనుసంధానం తన లక్ష్యమని, దాని కోసం ఎంత ఖర్చుచేయడానికైనా వెనుకడుగు వేయను న్నారు. గోదావరి - క్రిష్ణ, పెన్నా, వంశధార - నాగావళి నదులను అనుసంధానం చేసి ప్రతి గ్రామానికి ఆంధ్రతో పాటు రాయలసీమకు నీరు అందిస్తామన్నారు. తాను నిర్మింప తలబెట్టిన అన్ని ప్రాజెక్టులను ఎన్ని అడ్డంకులు ఎదురైనా అధిగమించి పూర్తి చేస్తానన్నారు. అవినీతి రహిత పాలన అందించి రాష్ట్రంలో పేదరికం లేకుండా చేస్తానని, ఇందుకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేసపెడుతున్నాన న్నారు. తద్వారా ప్రజలు ఆర్థికంగా ఎదగాలన్నారు. ముఖ్యంగా మహిళలు ఆర్థిక స్వావలంభన సాధించాలన్నారు. తమ బిడ్డలను ఉన్నత చదువులు చదివించి మంచి భవిష్యత్తును ఇచ్చేందుకు ప్రభుత్వం అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తోందన్నారు. ఇందుకోసం తాను కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నానన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ ద్వారా అనేక మందికి ఆర్థికంగా ఎదిగేందుకు తోడ్పాటునందిస్తున్నా మన్నారు. అదే విధంగా బిసి, ముస్లిం, క్రిష్టయన్ మైనారిటిలతో పాటు అగ్రకులాలలోని పేదలకు, బ్రాహ్మణ కార్పొరేషన్, కాపులకు ఆర్థికంగా రుణాలు అందించడం చేస్తున్నామ న్నారు. మున్సిపల్ సఫాయి కార్మికులకు ట్రాక్టర్లు పంపిణి చేస్తున్నామన్నారు. బిడ్డలు ఆదరించని తల్లిదండ్రులను ఆధుకోవాలనే ఫించన్లను రూ. 1000లు అందిస్తున్నామని, నిరాధరణకు గురైన ట్రాన్స్‌జెండర్లకు నెలకు రూ. 1500పెన్షనుతో పాటు గృహాలు ఇస్తున్నా మన్నారు. అన్ని వర్గాల ప్రజలను ఆర్థికంగా అభివృద్ధిలోకి తీసుకురావడమే తన ముందున్న కర్తవ్యమన్నారు.



గురువారం హైదరాబాద్‌లో మాజీ గవర్నర్ రోశయ్యతో కరచాలనం చేస్తున్న మాజీ మంత్రి శశిధర్‌రెడ్డి

చెన్నారెడ్డి శతజయంతి వేడుకలు

ఘనంగా నిర్వహిస్తాం: మాజీ గవర్నర్ రోశయ్య

హైదరాబాద్, జనవరి 11 ప్రభాతవార్త: మాజీ ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డి శతజయంతి ఉత్స వాలను ఘనంగా నిర్వహిస్తామని మాజీ గవర్నర్, మాజీ ముఖ్యమంత్రి రోశయ్య తెలిపారు. గురు వారం మాజీ మంత్రి శశిధర్‌రెడ్డితో కలిసి ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈనెల 13న చెన్నారెడ్డి జయంతిని పురస్కరించుకుని శత జయంతి వేడు కలను ఈ ఏడాది పొడవునా ఉత్స వాలు నిర్వ హిస్తామని తెలిపారు. ప్రారం భోత్సవాలకు ముఖ్యఅతిథిగా పాండిచ్చేరి ముఖ్య మంత్రి నారాయణస్వామి హాజరవుతున్నా రని తెలిపారు. ఈ ఉత్సవాల్లో భాగంగా నిర్వ హించే సదస్సుకు మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్‌తో పాటు పలువురు ప్రముఖులు హాజరవుతారని అన్నారు. ఈ శత జయంతి ఉత్సవాల్లో పాల్గొనేం దుకు దేశం నలు మూలలనుంచి కాంగ్రెస్ పార్టీ నేతలు హాజరు కాను న్నట్లు చెప్పారు. చెన్నారెడ్డి శతజయంతి ఉత్స వాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిం చాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. చెన్నారెడ్డి నాయకత్వ పటిమన యావత్‌దేశం కొనియాడిం దన్నారు. ఆయన కేవలం ఒక ప్రాంతానికే పరిమితమైన నాయకులు కాదని అన్నారు.

హామీల అమలులో టిఆర్ఎస్ విఫలం: పిసిసి చీఫ్ ఉత్తమ్



హైదరాబాద్, జనవరి 11 ప్రభాతవార్త: తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో టిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని టిపిసిసి అధ్యక్షులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్‌నేత దేవ బాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో మహేశ్వరం నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై ఉత్తమ్‌కుమార్‌రెడ్డి రెండవ సారి పిసిసి అధ్యక్షునిగా ఎంపికైన సందర్భంగా గజమాలతో సత్కరించి పుష్పగుచ్చాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ టిఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక దళిత ముఖ్యమంత్రి, దళితులకు మూడెకరాలు భూమి, పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, ఇంటికో ఉద్యోగం తదితర హామీలు అమలు కాలేదని విమర్శించారు. కెటిఆర్ హైదరాబాద్‌ను స్మార్ట్‌సిటీగా చేస్తామని అన్నారని ఉన్నసిటీనే గుంతలమయం చేశారని విమర్శించారు. ఇప్పటి వరకు కార్పొరేటర్లకు నిధులు మంజూరు చేయలేదని, ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయలేదని విమర్శించారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు రాజునాయక్, ఉపేందర్‌రెడ్డి, పున్న గణేష్, గట్ల రవీంద్ర, ధన్‌రాజ్‌గౌడ్, తలాటి రమేష్‌నేత, రఫీ, బండి మధు, ప్రవీణ్‌రెడ్డి, శివనాయక్, జ్ఞానేశ్వర్, రాజు నాయక్, శంకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

టిడిపి పాలనలో నిరంతర విద్యుత్

ప్రజలకు లోటు లేకుండా పాలన: మంత్రి నారా లోకేష్



గురువారం బనగానపల్లి జన్మభూమి-మాఊరు కార్యక్రమానికి భారీర్యాలీగా వస్తున్న ఎపి మంత్రి లోకేష్

బనగానపల్లె, జనవరి 11, ప్రభాతవార్త: రాష్ట్రం విడిపోయి రూ.16వేల కోట్లు లోటు బడ్జెట్ ఉన్న ప్పటికీ, ముఖ్యమంత్రికి ఉండటానికి నిలువనీడ కూడాలేకున్న, ప్రజలకుఎలాంటి లోటులేకుండా, ఎన్నో సంక్షేమ పథకాలను అమలు పరచి రాష్ట్రాన్ని ఆనంద రాష్ట్రంగా తయారు చేయడమే సిఎం చంద్రబాబు ధ్యేయమని ఐటి మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. గురువారం 5వ విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా కర్నూలు జిల్లా బనగానపల్లెలో జరిగే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐటి శాఖమంత్రి పాల్గొన్నారు. అనం తపురం నుంచిబయలు దేరిన మంత్రి 11గంటలకు కర్నూలు జిల్లా సరి హద్దులోని బందార్లపల్లె చేరుకోగానే ఎంఎల్ఏ బిసి జనార్ధన్‌రెడ్డి ఆధర్వంలో మంత్రికి ఘనస్వాగతం పలికారు. అక్కడి నుంచి అవుకు చేరుకొని రూ.58 లక్షలతో నిర్మించిన సిసి రోడ్డు పైలాన్‌ను మంత్రి ప్రారం భించి ప్రజలనుద్దేసించి మాట్లాడాడు. కార్యక్రమం అనంతరం బనగానపల్లె సమీపంలోని రాళ్ళ కొత్తూరు గ్రామంలో జలసిరి కింద ఏర్పాటు చేసిన బోరును ప్రారంభించారు. పాతబస్టాండు మీదుగా ఆంజనేయ స్వామిదగ్గర లక్షలతో నిర్మించి సిసిరోడ్డును మంత్రి, ఎంఎల్ఏ ప్రారంభించారు. అవుకు మండలం సంఘపట్నం చెరువుకు, బనగానపల్లె మండలంలోని ద్దణాల చెరువులకు లిఫ్ట్ఇరిగేషన్‌కు జీఓ విడుదల అయిం దన్నారు. రాష్ట్ర ంలోని సమస్యలను చంద్రబాబు పరష్కరిస్తారు కాని మీరు మాత్రం అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించే ఎంఎల్ఏ జనార్ధన్‌రెడ్డికి ప్రజలు రాబోయో ఎన్నికల్లో ఓటు వేసి భారీ మెజార్టీతో అసెంబ్లీకి పంపాలని కోరారు.

అధికార నిఘా ఉన్నా బరిలోకి 'పందెం కోళ్లు'

పశ్చిమలో కోడిపందాలపై వెనక్కు తగ్గని ప్రజాప్రతినిధులు

డోలాయమానంలో ప్రభుత్వ అధికారులు

కోడిపందాలు జరిగితే సంబరాధిత అధికారులదే బాధ్యత

ప.గో జిల్లాలో 450 బరులను గుర్తించిన పోలీసులు

వి.మధుసూర్యప్రకాష్ / ఏలూరు



ప్రతీ ఏడాది సంక్రాంతి పండుగ సందర్భంగా పశ్చిమగోదావరి జిల్లాలో నిర్వహించే కోడిపం దాలు ఇటు ప్రజాప్రతినిధులు అటు అధికారుల మధ్య దూరాన్ని పెంచుతోంది. ఎట్టి పరిస్థితుల్లో జిల్లాలో కోడిపందాలు నిర్వహించితీరాలని ప్రజా ప్రతినిధులు పావులు కదుపుతుండగా వాటిని అడ్డుకునేందుకు జిల్లాధికారులు విశ్వప్రయత్నాలు చేస్తుండటం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. జిల్లాలో అనేక ప్రాంతాల్లో కోడిపందాలు నేరుగా పలువురు ఎమ్మెల్యేల కనుసన్నల్లో నిర్వహిస్తుండ టంతో ఆయా ప్రాంతాల్లో జరిగే పందాలపైనే ప్రధానంగాఅందరి దృష్టిఆకర్షిస్తుంది. గత ఏడాది వరకు నిబంధనలను విస్మరించి పందాలు నిర్వ హించినప్పటికీ ఈ ఏడాది రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం ఈ కోడిపందాల నిర్వహణను నిలుపుదల చేయాలంటూ ఆదేశించడంతో అధికా రులు ఆ దిశగా చర్యలు చేపట్టారు. జిల్లాలో జనవరి 30వ తేదీవరకు 144 సెక్షన్ అమలులో వుంచారు. అయినప్పటికీ జిల్లాలో అనేక ప్రాంతాల్లో ఇప్పటికే పొలాలను చదును చేసి బరులు సిద్దం చేశారు. ఎప్పటిలాగానే ఈ ఏడాది కూడా భోగి పండుగ రోజునుండి పందాలను నిర్వహించడా నికి రంగం సిద్దంచేశారు. ప్రతీ ఏడాది సంక్రాంతి పండుగ వచ్చిందంటే దేశం మొత్తం ఉభయ గోదావరి జిల్లాలవైపే తొంగి చూస్తుంది.. పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి జిల్లాలు కోడిపందాలు నిర్వహణకు పెట్టింది పేరు..


తెలంగాణలో క్రికెట్ బతకాలంటే హెచ్‌సిఎను రద్దు చేయాలి

రాజకీయ నేతలు, వ్యాపారవేత్తలకు అడ్డాగా హెచ్‌సిఎ

లోధా కమిటి సిఫార్సుల ప్రకారం వివేక్ అనర్హుడు:

క్యాట్ వ్యవస్థాపక కార్యదర్శి సునీల్‌బాబు

హైదరాబాద్, జనవరి 11, ప్రభాతవార్త: అవినీతి ఆరో పణలు, ఆధిపత్య పోరులో కూరుకు పోయిన హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సిఎ) క్రీడాభివృద్ధికి తిలోదకాలిచ్చిందని క్రికెట్ అసోసి యేషన్ ఆఫ్ తెలంగాణ (క్యాట్) వ్యవస్థాపక కార్యదర్శి కొలన్‌పాక సునిల్ బాబు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో క్రికెట్‌ను బతికించాలంటే రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని వెంటనే హెచ్‌సిఎను రద్దు చేసి క్రికెట్‌లో అనుభవజ్ఞులైన మాన్‌సింగ్, అజహరుద్దీన్, బాబురావు సాగర్‌లతో అడ్‌హాక్ కమిటి వేయాలని ఆయన డిమాండ్ చేశారు. అడ్‌హాక్ కమిటి నివేదిక ప్రకారం హెచ్‌సిఎలో మార్పులు తెచ్చి ఎన్నికలు నిర్వహించాలని కోరారు. వార్త ప్రతినిధికి ఇచ్చిన ఇంటర్వ్యూలో సునిల్‌బాబు తెలంగాణలో క్రికెట్ అభివృద్ధి, క్రీడాకారులను తయారు చేయడంపై అనేక విషయాలు వెల్లడించారు. హెచ్‌సిఎ కేవలం హైదరాబాద్‌కు పరిమితమై తెలంగాణ గ్రామీన ప్రాంతాలను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని విమర్శిం చారు. అసోసియేషన్‌పై అనేక సంవత్సరాలుగా అవినీతి ఆరోపణలు ఉన్నాయని, అన్నారు. రాజకీయ నాయకులకు, వ్యాపారవేత్తలకు హెచ్‌సిఎ అడ్డాగా మారిందని దుయ్యబట్టారు. ఉమ్మడి రా ష్ట్రంలో తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లో క్రికెట్ క్రీడాకారులను తయారు చేయడంలో పూర్తిగా విఫలమైన హెచ్‌సిఎ తెలంగాణ రా ష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా అదే దారిలో పయనించడంపై ఆందోళన వ్యక్తం చేశారు. క్రీడలను, ముఖ్యంగా క్రికెట్‌ను బతికించాల్సిన అవసరం ఉందని గ్రామీణ ప్రాంతాలనుండి క్రికెట్ క్రీడాకారులను తయారు చేయాలని అన్నారు. ఏడాది క్రితం హెచ్‌సిఎ అధ్యక్షులుగా ఎన్నికైన వివేక్ పనితీరుపై ఆయన మండిపడ్డారు. హెచ్‌సిఎ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన శేషునారాయణ్‌ను అపెక్స్ కౌన్సిల్‌ను పిలువకుండానే సస్పెండ్ చేశారని, ఆయనను సస్పెండ చేసే అధికారం అధ్యక్షునికి లేదన్నారు. లోదా కమిటి సిఫార్సులను ఆమోదించిన హెచ్‌సిఎ ఆ సిఫార్సుప్రకారం వివేక్ అధ్యక్షపదవికి అర్హుడు కాదని వెంటనే ఆయన రాజీనామా చేయాలని కోరారు. ప్రభుత్వ పదవుల్లో ఉండే వ్యక్తులు హెచ్‌సిఎకు అర్హులు కారని అన్నారు. హెచ్‌సిఎ కార్యదర్శిగా నిజాయితీగా పనిచేస్తున్న కార్యదర్శిని తొలగించడం అన్యాయమని అన్నారు. జస్టిస్ లోధా కమిటి రెకమండేషన్ అమలు చేస్తేనే నిదులు ఇస్తామని బిసిసిఐ స్పష్టం చేసిందని, గత ఏడాదిగా బిసిసిఐ నుండి నిధులు ఆగిపోయాయని ఆయన తెలిపారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ కేవలం హైదరాబాద్‌కే పరిమితం అయ్యిందని, బిసిసిఐ నుండి వచ్చే వందల కోట్ల నిధులు దుర్వినియోగం జరిగాయి తప్ప గ్రామీణ క్రికెట్‌పై దృష్టిసారించలేదని సునిల్ బాబు అన్నారు. హెచ్‌సిఎ ఆధ్వర్యంలో జిల్లాల్లో ఇప్పటివరకు ఒక్క క్రికెట్ గ్రౌండ్ కూడా అభివృద్ధి పరుచలేదని, ఒక్క క్రికెటర్‌ను కూడా తయారు చేయలేదని విమర్శించారు. తెలంగాణ గ్రామీణ ప్రాంత క్రికెటర్ల గొంతు కోశారని తెలం గాణలో క్రికెట్ లేకుండా చేశారన్నారు. తెలం గాణ రాష్ట్ర ఉద్యమంలో భాగంగా క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ (క్యాట్)ను ఏర్పాటు చేశామని తెలం గాణలోని జిల్లాల్లో క్రికెట్‌ను అభివృద్ధి పరిచేందుకు పనిచేస్తున్నట్లు తెలిపారు. బిసిసిఐ గుర్తింపు కోసం అభ్యర్తించామని గ్రామీణ కికెట్ అసోసియేషన్‌గా గుర్తింపు ఇవ్వాలని కోరుతున్నామన్నారు. హెచ్‌సిఎ హైదరాబాద్‌లో కూడా పనిచేయని స్థితిలో హైదరాబాద్‌తో సహా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా క్యాట్ అడాప్ట్ చేసుకోడానికి సిద్దంగా ఉందన్నారు.


1 light of the aforesaid, in o
olding any position in ICC/
ide vide the APHC Order. In
going elections of the Hyder
terms of the orders dated
mmittee recommendations/

అజరుద్దీన్‌కు అవమానం

హెచ్‌సిఎ సమావేశానికి అనుమతించకుండా అడ్డుకుని క్రికెటర్ మహమ్మద్ అజహరుద్దీన్‌కు అవమానిం చారని సునిల్ బాబు అన్నారు. వెంటనే వివేక్ బేషరుతుగా క్షమాపణ చెప్పాలన్నారు. అజర్‌పై ఉన్న నిషేధాన్ని కోర్టు కొట్టివేసిందని, బిసిసిఐ కూడా ఏడాది క్రితం అన్ని క్రికెట్ అసోసియేషన్లకు ఆదేశాలు జారీ చేసిందని అయినా నిషేధం పేరుతో అడ్డుకుని అవమానించడం హేయమైన చర్య అని అన్నారు. క్రికెటర్లకు న్యాయం జరుగాలంటే, తెలంగాణలో క్రికెట్ బతుకాలంటే అజర్, బాబురావు సాగర్ లాంటి వారికి అవకాశం ఇవ్వాలని కోరారు.

డా.ఎ.ఎన్.రావు ఒలింపియాడ్‌లో ఆలిండియా నం. 1గా శ్రీచైతన్య

హైదరాబాద్, జనవరి 11 ప్రభాతవార్త: డిసెంబరు 31వ తేదీన డా.ఎ.ఎస్. రావు అవార్డ్స్ కౌన్సిల్ వారు ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన 30వ సైన్స్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామినేషన్‌లో ఆలిండియా 1 ర్యాంక్‌తోపాటు టాప్ 10లో 15 ర్యాంకులు, అలాగే టాప్ 20 లోపు 28 ర్యాంకులు శ్రీచైతన్య విద్యార్థులు సాధించారు. 9వ మరియు 10వ తరగతి విద్యార్థులకు ఈ పరీక్ష నిర్వహించారు. 9వ తరగతి నుండి 36 మంది విద్యార్థులకు ర్యాంకులు ప్రకటించగా వారిలో 22 మంది (61%) శ్రీచైతన్య విద్యార్థులే. 10వ తరగతి నుండి 40 మంది విద్యార్థులకు ర్యాంకులు ప్రకటించగా వారిలో 29 మంది (73%) శ్రీచైతన్య విద్యార్థులే. అలాగే మొత్తం 76 మంది విద్యార్థులు ర్యాంకులు సాధించగా వారిలో 51 మంది (67%) శ్రీచైతన్య విద్యార్థులే. అలాగే గత ఆరు సంవత్సరాలుగా డా.ఎ.ఎస్.రావు ఒలింపియాడ్‌లో అత్యుత్తమ ర్యాంకులు సాధించడం ద్వారా శ్రీచైతన్య తమ ఆధిపత్యాన్ని చాటుతూ నెం.1గా నిలిచిందని శ్రీచైతన్య విద్యా సంస్థల ఛైర్మన్ డా.బి.ఎస్.రావు తెలిపారు.

ఈ సందర్భంగా శ్రీ చైతన్య స్కూల్స్ అకడమిక్ డైరెక్టర్ శ్రీమతి సీమ మాట్లాడుతూ ఇప్పటి వరకు ప్రకటించిన అన్ని ఒలింపియాడ్‌లో అత్యుత్తమ ఫలితాలను శ్రీచైతన్య నెం. 1 స్థానంలో నిలిచిందని కొనియాడారు. స్కూల్ స్థాయి నుంచే తాము అందించే ప్రణాళిక బద్ధమైన, పటిష్టమైన సి-బ్యాచ్, మెడికాన్, ఐకాన్, సి-ఐపిఎల్, ఎంపిఎల్ వంటి అకడమిక్ ప్రోగ్రామ్స్, అంకితభావంతో పనిచేసే అధ్యాపకుల వల్లనే ఇంతటి ఘనవిజయాలను తాము సాధిస్తున్నామని ఆమె తెలిపారు. ఎంపికైన విద్యార్థినీ, విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు శ్రీచైతన్య విద్యాసంస్థల ఛైర్మన్ డా. బియస్. రావు, అకడమిక్ డైరెక్టర్ సీమ అభినందనలు తెలియజేశారు.

మార్కెటింగ్ ఉద్యోగులకు హెల్త్ కార్డులు ఇవ్వాలి

హైదరాబాద్, జనవరి 11 ప్రభాతవార్త: తెలంగాణ వ్యవసాయ మార్కెటింగ్ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులు, పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలని సెంట్రల్ ఫోరం మార్కె టింగ్ మాజీ నాయకుడు రాపోలు జనార్ధన్ డిమాండ్ చేశారు. అంతేకాకుండా జీరో 1 కింద జీతాలు ఇవ్వాలన్నారు. సచివాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు హెల్త్ కార్డులు ఇచ్చారని చెప్పారు. అయితే మార్కెటింగ్ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులకు మాత్రం మంజూరు చేయలేదన్నారు. హెల్త్ కార్డులు లేని కారణంగా మెడికల్ రీఎంబర్స్‌మెంట్ కష్టమవుతోందని చెప్పారు. ఈ విషయంలో శనివారం ముఖ్యమంత్రికి ఒక వినతిపత్రం సమర్పించ నున్నట్లు ఆయన తెలిపారు.

హజ్ యాత్రకు 3,558 మంది ఎంపిక

హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త: రాష్ట్రంనుంచి ఈ యేడు పవిత్ర హజ్ యాత్రకు వెళ్ళడానికి గురువారం డ్రా నిర్వహించారు. కేంద్ర హజ్ కమిటి ఆధ్వర్యంలో జరిగిన డ్రా సందర్భంగా తెలంగాణ హజ్ హౌస్‌లో ఆన్‌లైన్ ద్వారా వీక్షించారు. తెలంగాణ రాష్ట్రం నుండి 3,558 మంది డ్రా ద్వారా హజ్ యాత్రకు ఎంపికయ్యారు. తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర హజ్ కమిటి 4,066 హజ్ కోటాను కేటాయించిందని, ఇందులో 70 ఏళ్ళు పై బడిన 508 దరఖాస్తులను రిజర్వు క్యాటగిరి కింద నేరుగా ఎంపిక చేయగా మిగితా 3,558 మందిని సీట్లకు డ్రా ద్వారా నేడు ఎంపిక చేయడం జరిగింది. ప్రస్తుత సంవత్సరం రాష్ట్ర వ్యాప్తంగా 17,146 మంది హజ్ యాత్రకు వెళ్ళడానికి దరఖాస్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలీ, ప్రభుత్వ సలహాదారు ఎకె ఖాన్, తెలంగాణ వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ మొహమ్మద్ సలీం, ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మెరాజ్, స్థానిక కార్పొరేటర్ మమతా గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య తెలంగాణ అభివృద్ధిలో అటవీశాఖ భాగస్వామ్యం

ప్రకృతిని కాపాడితే అది మనను రక్షిస్తుంది, నుమాయిష్‌లో అటవీశాఖ స్టాల్

హైదరాబాద్, జనవరి 11, ప్రభాతవార్త: అటవీశాఖ ద్వారా చేపట్టిన పథకాలు, కార్యక్రమాలు ఆరోగ్య, అభివృద్ధి తెలంగాణలో భాగస్వాములు అవుతున్నాయని ప్రధాన అటవీ సంరక్షణ అధికారి పికె ఝా అన్నారు. ఇందుకు అటవీ అధికారులు, సిబ్బంది గర్వపడుతున్నారన్నారు. గురువారం నుమాయిష్‌లో తెలంగాణ అటవీశాఖ స్టాల్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దలకు పర్యావరణ పరిరక్షణ, ప్రకృతి ప్రాధాన్యతను గుర్తుచేయడం, పిల్లలకు అటవీ జంతువులపై అవగాహన కల్గించేలా ఈ సారి అటవీ శాఖ స్టాల్‌ను తీర్చిదిద్దినట్లు తెలిపారు. గత కొన్నేళ్లుగా అటవీ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన వివిధ కార్యక్రమాల సమస్త సమాచారాన్ని ఈ ప్రదర్శనలో పొందుపర్చారు. తెలంగాణ నయాగారా అని పేరొందిన బొగత జలపాతంతో పాటు, కుంటాల జలపాతాలను ప్రవేశ ద్వారంపై అత్యంత ఆకర్శణీయంగా అటవీశాఖ తీర్చిదిద్దింది. తెలంగాణకు హరితహారం, రోడ్లకు ఇరువైపులా ఎవెన్యూ ప్లాంటేషన్, ఔషధ మొక్కల ప్రాధాన్యత, తెలంగాణలో ఏకో టూరిజం స్పాట్లు వాటి వివరాలు, పట్టణ ప్రాంతాల కోసం అభివృద్ధి చేస్తున్న అర్బన్ ఫారెస్టు పార్కులు, అడవులు, జంతుజాలం రక్షణకు తీసుకుంటున్న చర్యలు, ఈ యేడాది అగ్నిప్రమాదాలు లేని అడవుల సంవత్సరంగా ప్రకటించడం వెనుక ప్రాధాన్యత ఇలా అటవీ శాఖ తరఫున అమలు చేస్తున్న కార్యక్రమాల సమాహారాన్ని ఎగ్జిబిషన్ వేదికగా ప్రదర్శిస్తోంది. పెద్దల కోసం ఔషధ మొక్కల స్టాల్‌ను కూడా ఏర్పాటు చేశారు. అటవీ శాఖ అమలు చేస్తున్న పథకాలు, కార్యక్రమకాలకు మంచి నినాదాన్ని(స్లోగన్) ఇచ్చిన వారికి బహుమతులను కూడా అటవీ శాఖ ప్రకటించింది. చిన్న పిల్లల కోసం బర్డ్స్ కాల్, మినీ జూను కూడా ఎగ్జిబిషన్‌లోనే ఏర్పాటు చేశారు. అటవీ శాఖ ద్వారా చేపట్టిన పథకాలు, కార్యక్రమాలు ఆరోగ్య, అభివృద్ధి తెలంగాణలో భాగస్వామ్యం అవుతున్నాయని, ఇందుకు అటవీ శాఖ అధికారులు, సిబ్బంది గర్వపడుతున్నారని పికె ఝా వెల్లడించారు. అటవీశాఖ స్టాల్ కూడా వీటన్నింటిని ప్రతిబింబించేలా తీర్చిదిద్దామన్నారు. సంక్రాంతి సెలవులతో పాటు మరో నెల రోజుల దాకా ఎగ్జిబిషన్‌లో ఉండే అటవీశాఖ ప్రదర్శనను సందర్శించేలా ప్రతి ఒక్కరూ ప్లాన్ చేసుకోవాలని సూచించారు. ఈ ప్రదర్శన ప్రారంభ కార్యక్రమంలో పిసీసీఎఫ్ (వైల్డ్ లైఫ్) డాక్టర్ మనో రంజన్ భాంజా, పిసీసీఎఫ్ (ఐటి, పబ్లిసిటి) పి.రఘువీర్, సిఎం ఓ ఎస్డీ ప్రియాంక వర్గీస్, అదనపు అటవీ సంరక్షణ అధికారులు పృథ్వీరాజ్, మునీంద్ర, లోకేష్ జైస్వాల్, ఆర్ శోభ, ఆర్ఎం డోబ్రియాల్, బాబూరావు, సునీల్ ఉమార్ గుప్తా, ఇతర అధికారులు పల్గొన్నారు.

విద్యుత్ ఉత్పత్తిలో హైదరాబాద్ డివిజన్‌లో గణనీయ ఫలితాలు

సంప్రదాయ లైట్ల స్థానం ఎల్ఇడిల వినియోగం

8.55 లక్షల యూనిట్ల విద్యుత్... 68.4 లక్షలు ఆదా

సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు ప్రణాళిక సిద్ధం

హైదరాబాద్, జనవరి 11, ప్రభాతవార్త: దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలోని హైదరాబాద్ డివిజన్‌లో పునరుత్పాదక వనరుల నుంచి విద్యుత్ ఉత్పత్తి చేయడంలో గణనీయమైన ఫలితాలు సాధిస్తున్నది. ఇంధన పరిరక్షణ, పునరుత్పాదక వనరుల నుంచి విద్యుత్‌ను ఉత్పత్తిల చేయడంలో డివిజన స్థిరంగా ముందుకు సాగుతున్నది. ఇంధన స్మార్థ్య పరికరాల వల్ల ఎ -1 కేటగేరీ స్టేషన్లలో ప్రథమ స్థానం పొందిన కాచిగూడ స్టేషన్‌తో ఈ చొరవకు శ్రీకారం చుట్టినట్లు రైల్వే అధికారులు తెలిపారు. ఇందులో 1,312 సంప్రదాయ లైట్ల స్థానంలో "లైట్ ఎమిటెడ్ డియోడ్" (ఎల్ఈడీ) లైట్లను, 370 సీలింగ్ ఫ్లాన్ల స్థానంలో ఇంధరన సామర్థం కలిగిన "బ్రష్ లెస్ డైరెక్ట్ కరెంట్" (బీఎల్‌డీసీ) ఫ్యాన్లు, ఐదు నక్షత్రాల స్థాయి గ ల ఇంధన సామర్థ్య ఇన్‌వర్టర్ ఎసీలు అమర్చినట్లు తెలిపారు. ఈ మేరకు రైల్వే సీపీఆర్ఓ ఉమాశంకర్ గురువారం ఒక ప్రకటనను విడుదల చేశారు. 100 రైల్వే స్టేషన్లలో 176 లెవెల క్రాసింగ్ గేట్ల వద్ద సంప్రదాయ లైట్ల స్థాన ంలో మొత్తం ఎల్ఈడీ బల్బులను ఏర్పాటు చేయడంలో మరో ముందడుగు వేసిందన్నారు. అదే విధంగా జోన్ ప్రధాన కార్యాలయమైన రైల్ నిలయం భవనంలో 3,048 సంప్రదాయ లైట్ల స్థానంలో ఎల్ఈడీ లైట్లు అమర్చడ ం ద్వారా భారతీయ రైల్వేలలో ప్రప్రథమ జోన్‌గా గుర్తింపు పొందిందన్నారు. తత్ఫలితంగా 217.31కెడబ్ల్యు లోడ్ తగ్గి సంవత్సరానికి 8.55 లక్షల యూనిట్ల విద్యుత్‌తో పాటు 68.4లక్షల రూపాయలు ఆదా అవుతుందని వివ రించారు. విద్యుత్ ఉత్పత్తికి సంబంధించి హైదరాబాద్ డివిజన్‌లో 290 కెడబ్ల్యూపీ సామర్థం గల సౌర విద్యుత్ ఫలకాలతో ఉత్పత్తైన విద్యుత్ కర్నూలు సిటీ, గద్వాల్, బాసర, కామారెడ్డి, ధర్మాబాద్ మొదలైన స్టేషన్లు, వివిధ సేవా భవనాలకు ఉపయోపడుతుందన్నారు. దీంతో పాటు కాచిగూడ, సికింద్రాబాద్‌లోని ఇండియన్ రైల్వే ఇనిస్టిట్యూట్ ఆఫ్ సిగ్నల్ ఇంజనీరింగ్, కమ్యూనికేషన్, జోనల్ రైల్వే ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్, లేఖా భవన్‌తో పాటు ఇతర ప్రదేశాలలో ఈ ఏడాది మార్చి 31 వరకు 1.45 ఎండబ్ల్యూపీ. ఆన్ - గ్రిడ్ సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయడానికి ప్రణాళిక తయారైందన్నారు. కాచిగూడ రైల్వే స్టేషన్‌లో ఏర్పాటు చేసిన చేయున్న 0.28ఎండబ్ల్యూపీ సామర్థ్యం గల సోలార ప్లాంట్లను 2018 డిసెంబర్ చివరికల్లా అమర్చునున్నట్లు తెలిపారు.

సెంచూరియన్ మైదానం ప్రమాదకరమా?

సెంచూరియన్: దక్షిణాఫ్రికా పర్యటనలో ఉన్న భారత్ తొలి టెస్టు పరాజయం అనంతరం రెండో టెస్టుకు సన్నద్ధమవుతుంది. ఈ నేపథ్యంలో సెంచూరియన్ వేదికను దక్షిణాఫ్రికా క్రికెట్ బోర్డు ఎంపిక చేయడంతో మైదానం మ్యాచ్ కోసం సిద్ధమైంది. రేపు మొదలు కాబోతున్న నేపథ్యంలో మైదాన సిబ్బందికి చేతి నిండి పనికి దొరికినట్లయ్యింది. ఇదిలా ఉంటే చాలా మంది క్రీడాకారులక ఉండే సమస్యే ఇప్పుడు భారత జట్టుకు కూడా ఎదురుకానుందా.న..అనే ప్రశ్న తలెత్తింది. అదేమంటే ఇలా గడ్డి పెరిగి బ్రౌన్ రంగులో ఉన్న మైదానాల్లో ఆడిన క్రీడాకారులకు రిబ్స్‌కు గాయాలవడం, చేతి వేళ్లకి దెబ్బలు, వరుసగా వికెట్లు పడిపోవడం వంటి సమస్యలు చాలా సందర్భాల్లో తెలత్తాయి. చాలా ముఖ్యమైన విషయం



ఏంటంటే ఇలాంటి మైదానాల్లో పరుగులు కూడా చాలా తక్కువ వచ్చే సూచనలున్నాయి. ఇక మైదానం విషయానికొస్తే పచ్చిక పెరిగి ఉన్న నేలను గడ్డిని చదును చేయడంతో పచ్చగా మెరిసిపోతుంది.

తొలి టెస్టు మ్యాచ్ జరిగిన న్యూలాండ్స్ పిచ్ మాదిరిగానే ఈపిచ్ కూడా ఎక్కువగా బౌన్సింగ్ స్వభావం కలిగి ఉన్నదంట. లేటరల్ కదలిక కూడా చాలా తక్కువ అని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఈసారి మ్యాచ్ భారత్‌కు కత్తి మీద సాములానే ఉండనుంది. ఒక వైపేమో బౌన్సింగ్‌పిచ్, జారిపోయే స్వభావం గల పచ్చిక పిచ్ అంతా పెరిగి ఉంది. అంతకుముందు జరిగిన మ్యాచ్ ఓడిపోయిన నిరుత్సాహం, డ్రస్సింగ్ రూమ్ నుంచి గ్రౌండ్‌కు చాలా దూరం. ఇన్ని బలహీనతలు తెచ్చిపెట్టిన సెంచూరియన్ మైదానంలో భారత జట్టుఆటగాళ్లు ఎలా ఆడ తారో చూడాలి మరి....

చివరి స్థానంలో ఢిల్లీ

న్యూఢిల్లీ: ఇండియన్ సూపర్ లీగ్‌లో భాగంగా జరుగుతున్న ఫుట్‌బాల్ మ్యాచ్‌లో కేరళ జట్టును వరుసగా మూడు సార్లు గైడ్ చేసిన లైన్ హ్యూమ్ విజయం దిశగా నడిపించాడు. ఢిల్లీలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం వేదికగా జరిగిన మ్యాచ్‌లో కేరళ బ్లాస్టర్స్ జట్టు ఢిల్లీ డైనమోస్ జట్టును 3-1తేడాతో ఓడించింది. ఇప్పటివరకు తొమ్మిది మ్యాచ్‌లు ఆడిన కేరళ జట్టు కేవలం రెండింటిలో గెలిచి పాయింట్ల పట్టికలో ఆరో స్థానంలో ఉండగా ఢిల్లీ డైనమోస్ జట్టు మళ్లీ ఓడిపోయి చివరి స్థానంలో కూర్చుంది. రెనె మూల్ స్టీన్ అనంతరం కేరళ జట్టుకు ప్రధాన కోచ్‌గా వ్యవహరిస్తోన్న డేవిడ్‌జేమ్స్ జట్టుకు వరుసగారెండు విజయాలను అందించాడు.

ఆటమొదలైన పన్నెండో నిమిషంలో ప్రీతమ్ కోతల్ గోల్‌చేసి మొదటిగోల్‌ను సాధిం చాడు. అంతాబాగానే జరుగుతుందనకున్న కేరళ జట్టుకు 40వ నిమిషంలో హామ్‌స్ట్రింగ్‌కు గాయ మవడంతో డిమిటర్ బెర్బాటన్ రంగ ప్రవేశం చేశాడు. దీంతో జట్టు సర్దుకోవడానికి కాస్తంత సమయం పట్టింది. సరిగ్గా అదే సమయంలో ఢిల్లీ జట్టు ఒక గోల్‌ను సాధించింది. ఆట ముగిసే సమయానికి లైన్ హ్యూమ్ చేసిన మూడు గోల్‌లతో కేరళ జట్టు 3 పాయింట్ల స్కోరును సొంతం చేసుకోగా ఢిల్లీ ఒకే ఒక పాయింట్‌తో కూలపడింది

కోహ్లీసేన టెస్టు సిరీస్‌ను గెలవలేదు: క్లూసెనర్

కేప్‌టౌన్: దక్షిణాఫ్రికాతో జరుగుతోన్న మూడు టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌ను కోహ్లీసేన నెగ్గడం ఎంతో కష్టమని దక్షిణాఫ్రికా మాజీ ఆల్‌రౌండర్, జింబాబ్వే బ్యాటింగ్ కోచ్ లాన్స్ క్లూసెనర్ అన్నాడు. కేప్‌టౌన్ వేదికగా జరిగిన తొలి టెస్టులో టీమిండియా ఓటమిపాలై ఈ సిరీస్‌లో తన అవకాశాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. సెంచూరియన్ వేదికగా ఇరు జట్ల మధ్య శనివారం నుంచి రెండో టెస్టు మ్యాచ్ ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో క్లూసెనర్ మాట్లాడుతూ మంచి లైన్ అండ్ లెంగ్త్‌తో చురకత్తుల్లాంటి బంతులు విసిరే నలుగురు పేసర్లను ఎదురొ్కని బ్యాటింగ్ చేయడం చాలా కష్టమని పేర్కొన్నాడు. అయితే 1-0తో ఓటమి, లేదంటే 1-1తో సిరీస్ సమం కావొచ్చని క్లూసెనర్ అభిప్రాయపడ్డాడు. అది కూడా మిగతా రెండు టెస్టుల్లో కోహ్లీసేన భారీ లక్ష్యాన్ని ఆతిథ్య దక్షిణాఫ్రికా ముందుంచితేనే సాధ్యమని చెప్పుకొచ్చాడు. అయితే గతంలో పోలిస్తే భారత పేసర్ల దాడిలో తీవ్రత పెరిగిందని పేర్కొన్నాడు. గతంలో ఇక్కడకొచ్చిన భారత పేసర్లు బౌన్సర్లు విసిరేవారు. ఈసారి మాత్రం ఫుల్ లెంగ్త్‌ఓ బంతులు విసరుతున్నారు. తమ ప్రణాళికలను అద్భుతంగా అమలు చేస్తున్నారని ప్రశంసల వర్షం కురిపించాడు. మరోవైపు సెంచూరియన్ టెస్టులో భారత్ విజయం సాధించాలంటే కెప్టెన్ కోహ్లీ తప్పక పరుగులు చేయాల్సి ఉంటుందని అన్నాడు. కేప్‌టౌన్ టెస్టులో విరాట్ కోహ్లీ రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి 33 పరుగులు చేశాడు. అతనితో పాటు మిగతా బ్యాట్స్‌మెన్లు పూర్తిగా విఫలమయ్యాడరు. తదుపరి రెండు టెస్టుల్లో భారత్ విజయం సాధించాలంటే కోహ్లీ పరుగులు తప్పక చేయాలి. కోహ్లీ పరుగులు చేయలేకపోతే జట్టులోని మిగతా సభ్యుల్లో ఆందోళన మొదలవుతుందన్నాడు. జట్టులో గొప్ప ఆటగాడే పరుగులు చేయలేకపోయాడు. ఇక మేమేం చేస్తాం అన్న ఆలోచన వారి మెదడులో తిరుగుతుంది. ఈ కారణంతోనే వారు



ఆడలేకపోతున్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని కోహ్లీ మిగతా రెండు టెస్టుల్లో జట్టును ముందుకు నడిపించాల్సి ఉంది. ఈ విషయంలో కోహ్లీ విజయం సాధిస్తాడన్న నమ్మకం నాకుందని క్లూసెనర్ పేర్కొన్నాడు. ఇదిలా ఉంటే విదేశీ గడ్డపై పరిస్థితులకు అలవాటు పడాలంటే సన్నాహక మ్యాచ్‌లు ఆడితేనే బాగుంటుంది. టీమిండియా ఆ మ్యాచ్‌ను ఎందుకు రద్దు చేసుకుందో తనకు ఇప్పటికీ తెలియనది క్లూసెనర్ అన్నాడు. దక్షిణాఫ్రికా ఉపఖండంలో అడుగుపెడితే ఖచ్చితంగా సన్నాహక మ్యాచ్‌లు ఆడుతుందని క్లూసెనర్ అన్నాడు.

ఐపిఎల్ 2018 వేలంలో యువీ,భజ్జీ,గంభీర్

బేస్ ప్రైజ్ ధరలు?



న్యూఢిల్లీ: జనవరి 4న ముగిసిన ఐపిఎల్ ప్లేయర్ రిటెన్షన్ విధానంలో ఐపిఎల్ ఫ్రాంచైజీలు కొందరు ఆటగాళ్లను అట్టిపెట్టుకుని మరికొందరు ఆటగాళ్లను వేలానికి వదిలేసిన సంగతి తెలిసిందే. ఐపిఎల్ 2018 సీజన్ కోసం జనవరి 27, 28వ తేదీల్లో బెంగుళూరు వేదికగా ఆటగాళ్ల వేలం జరగనుంది. ఇందులో భాగంగా పలువురు వెటరన్ క్రికెటర్లు వేలంలో పాల్గొనేందుకు గాను తమ తమ బేస్ ధరలను ప్రకటించారు. బిడ్డింగ్ ప్రాసెస్‌లో బేస్ ధరలను ప్రకటించిన ఆటగాళ్ల జాబితాలో హర్భజన్ సింగ్, యువరాజ్ సింగ్, గౌతమ్ గంభీర్ తదితరులున్నారు. ఈ ముగ్గురూ వెటరన్ క్రికెటర్లు కావడం విశేషం. అంతేకాదు ప్రస్తుతం జాతీయ జట్టులో కూడా చోటు కోల్పోయినప్పటికీ తమ బేస్ ధరను రూ.2కోట్లుగా ప్రకటించుకున్నారు. ఐపిఎల్ 2018 వేలంలో నిర్వాహకులు ఆటగాళ్ల బేస్ ధరలను రూ.50లక్షలు, రూ.కోటి, రూ.కోటిన్నర, రూ.2కోట్లుగా నిర్ధారించారు. టైమ్స్ ఆఫ్ ఇండియాలో వార్తా కథనం ప్రకారం గౌతమ్ గంభీర్, హర్భజన్ సింగ్‌లు తమ కనీస ధరను రూ.2 కోట్లుగా ప్రకటించుకున్నారు. వీరితో ఐపిఎల్ 2018 వేలంలో టాప్ ఆటగాళ్ల జాబితాలో యువరాజ్ సింగ్, వెస్టిండీస్‌కు చెందిన క్రిస్ గేల్, డ్వేన్ బ్రావో, కీరన్ పొలార్డ్, న్యూజిలాండ్‌కు చెందిన బ్రెండన్ మెక్‌కల్లమ్ తదితరులున్నారు. టీమిండియా చైనామెన్ స్పిన్నర్ యజువేంద్ర చాహల్ కూడా ఈ ఏడాది వేలంలోకి రానున్నారు. ఈ క్రమంలో చాహల్ తన బేస్ ధరను రూ.కోట్లుగా ప్రకటించుకున్నాడు. వీరితో పాటు యూసఫ్ పఠాన్ బేస్ ధర రూ.75లక్షలుగా ఉంది. ఇటీవలే యూసఫ్ పఠాన్ డోపీగా దొరకడంతో అతడిపై బిసిసిఐ ఆరునెలల పాటు నిషేధం విధించింది. అయితే ఈ నిషేధం ఫిబ్రవరితో ముగుస్తుండటం విశేషం. ఇక యూసఫ్ పఠాన్ సోధరుడు ఇర్ఫాన్ పఠాన్ కూడా తన కనీస ధరను రూ.50లక్షలుగా ప్రకటించాడు. ఐపిఎల్ 2018 సీజన్‌లో పై ఆటగాళ్లు ప్రకటిచుకున్న ధరకే ఫ్రాంఛైజీ కొనుగోలు చేస్తాయో లేక ఇంకాస్త తక్కువ ధరకే అమ్ముడుపోతారో తెలియాలంటే మరికొన్ని రోజులు ఆగాల్సిందే.

బిబిఎల్‌లో తొలిసారి అబ్‌స్ట్రక్టింగ్ అవుట్

న్యూఢిల్లీ: క్రికెట్ అనేది జెంటెల్మన్ గేమ్. ఈ ఆటలో బ్యాట్స్‌మెన్ పలురకాలుగాఔటై పెవిలియన్‌కు చేరుతుంటారు. అందులో ఒకటి అబ్‌స్ట్రక్టింగ్ అవుట్. బ్యాట్స్‌మెన్ ఉద్దేశపూర్వకంగా బంతికి అడ్డుతగిలితే దానిని అబ్‌స్ట్రక్టింగ్ అవుట్‌గా పరిగణిస్తారు. తాజాగా బిగ్‌బాష్ లీగ్ (బిబిఎల్)లో ఇలాంటి ఔటే ఒకటి చోటు చేసుకుంది. బిగ్ బాష టీగ్ టోర్నీ 24వ మ్యాచ్‌లో భాగంగా బ్రిస్బేన్ హీట్-హోబర్ట్ హరికేన్స్ జట్లుతలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన హరికేన్స్ నిర్ణీత ఓవర్లలో నాలుగువికెట్ల నష్టానికి179 పరుగులు చేసింది. డిఆర్‌సి షార్ట్ (69 బంతుల్లో 8ఫోర్లు, 8 సిక్సర్లతో 122 పరుగులు) సెంచరీతో మెరిశాడు. అనంతరం 180 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన హోబర్ట్ హరికేన్స్ ఓపెనర్లు చక్కటి శుభారంభం ఇచ్చారు. అయితే మూడో వికెట్‌గా బరిలోకి దిగిన అలెక్స్ రాస్ ఈ మ్యాచ్‌లో అబ్‌స్ట్రక్టింగ్ ఔట్‌గా పెవిలియన్‌కు చేరడం వివాదాస్పదమైంది. బ్రిస్బేన్ హీట్ ఇన్నింగ్స్‌లో భాగంగా తైమాల్ మిల్స్ వేసిన 17 ఓవర్ చివరి బంతిని అలెక్స్ రాస్ కార్నర్‌లో కొట్టి తొలి పరుగును విజయవంతంగా పూర్తి చేశాడు. అయితే రెండో పరుగును తీసే క్రమంలో వేగంగా క్రీజులోకి దూసుకొచ్చిన సమయంలో బంతిని గమనించిన అలెక్స్ వికెట్లకు అడ్డంగా డైవ్ చేయడంతో బంతి అతడి బ్యాట్‌ని తాకి వికెట్లను తాకింది. అయితే అప్పటికి అలెక్స్ క్రీజులో చేరుకున్నప్పటికీ, అబ్‌స్ట్రక్టింగ్ ఔట్ అంటూ థర్డ్ అంపైర్ ప్రకటించాడు. అయితే అంతర్జాతీయ క్రికెట్‌లో ఈ మాదిరి ఔట్లను గతంలో చూసినప్పటికీ, బిబిఎల్‌లో మాత్రం ఈతరహాలో అవుటైన తొలి బ్యాట్స్‌మెన్‌గా అలెక్స్ ఓ చెత్త రికార్డుని తన ఖాతాలో వేసుకున్నాడు. ఈ మ్యాచ్ హరికేన్స్ 3 పరుగుల తేడాతో విజయం సాధించింది. అలెక్స్‌ను ఔట్‌గా థర్డ్ అంపైర్ ప్రకటించడంపై ఆసీస్ వికెట్ కీపర్ ఆడమ్ గిల్‌క్రిస్ట్ మండిపడ్డాడు. అలెక్స్ ఉద్దేశ్యపూర్వకంగా బంతిని ఆపకపోయినప్పటికీ...అతడిని ఔట్‌గా ఎలా పరిగణిస్తారంటూ విమర్శించాడు. థర్డ్ అంపైర్ నిర్ణయం తనను ఆశ్చర్యానికి గురిచేసిందని చెప్పుకొచ్చాడు. తన దృష్టిలో ఇదికచ్చితంగా అబ్‌స్ట్రక్టింగ్ ఔట్‌కాదని అన్నాడు.

ఐసిసి అండర్ -19ప్రపంచ కప్ కామెంటేటర్‌గా గంగూలీ



దుబాయి: టీమిండియా మాజీ కెప్టెన్, బెంగాల్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు సౌరవ్ గంగూలీ అరుదైన ఘనత సాధించాడు. జనవరి 13 నుంచి న్యూజిలాండ్ వేదికగా జరిగే అండర్ -19 ప్రపంచ కప్ టోర్నీలో కామెంటేటర్‌గా గంగూలీ బాధ్యతలు నిర్వహించనున్నాడు. ఈ మేరకు గురువారం కామెంటేటర్ బాధ్యతలు నిర్వహించే వారి జాబితాను ఐసిసి ప్రకటించింది. మొత్తం 14 మందితో కూడిన జాబితాలో భారత్‌కు చెందిన మాజీ క్రికెటర్లు సౌరవ్ గంగూలీ, అంజుమ్ చోప్రాలకు చోటు దక్కింది. వీరితోపాటు ఆస్ట్రేలియా, శ్రీలంక తదితర దేశాలకు చెందిన మాజీ క్రికెటర్లు ఈ జాబితాలో ఉన్నారు.

ఐసిసి అండర్ 19 ప్రపంచ కప్ కామెంటేటర్ ప్యానెల్‌లో చోటు దక్కించుకున్న క్రికెటర్లు

సౌరవ్ గంగూలీ (ఇండియా), అంజుమ్ చోప్రా (ఇండియా), టామ్ మూడీ (ఆస్ట్రేలియా), ఇయాన్ బిషప్ (వెస్టిండీస్), సైమన్ డౌల్ (న్యూజిలాండ్), డానీ మారిసన్ (న్యూజిలాండ్), హెచ్‌డి అకర్మన్ (దక్షిణాఫ్రికా), రాబ్ కీ (ఇంగ్లాండ్), నిక్ నైట్ (ఇంగ్లాండ్), మార్క్ బుచర్ (ఇంగ్లాండ్), గ్రాంట్ ఇలియాట్ (న్యూజిలాండ్), రసూల్ ఆర్నాల్డ్ (శ్రీలంక), అలాన్ విలికిన్స్ (ఇంగ్లాండ్), క్రిస్ హారిస్ (న్యూజిలాండ్)

సిరీస్‌లో భారత్ పుంజుకోవడం కష్టమే : సెహ్వాగ్



న్యూఢిల్లీ: దక్షిణాఫ్రికా గడ్డపై తొలి టెస్టులో ఘోర పరాజయం చవిచూసిన భారత్ జట్టు సిరీస్‌లో పుంజుకోవడం ఇక కష్టమేనని మాజీ డాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ అభిప్రాయపడ్డాడు. సోమవారం కేప్‌టౌన్ వేదికగా జరిగిన తొలిటెస్టులో దక్షిణా ఫ్రికా 72 పరుగుల తేడాతో గెలుపొందిన విషయం తెలిసిందే. రెండో టెస్టు మ్యాచ్ సెంచూరియన్ వేదికగా శనివారం మధ్యాహ్నం నుంచి జరగనుంది. తుది జట్టులో రహానెకి అవకాశం కల్పించానలి....విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలు జట్టు స్కోరు బోర్డు నడిపించే బాధ్యతని తీసుకోవాలని సెహ్వాగ్ సూచించాడు. సిరీస్‌లో భారత్ పుంజుకునే అవకాశాలు ప్రస్తుతం 30శాతం మాత్రమే ఉన్నాయి. టీమ్ మేనేజ్‌మెంట్ కూడా సెంచూరియన్ పిచ్‌కి అనుగుణంగా జట్టులో మార్పులు చేస్తే మంచిది. అశ్విన్ అవసరం ఉందనుకుంటే...అతనిస్థానంలో రహానె రూపంలో ఒకఅదనపు బ్యాట్స్‌మెన్‌కి ఛాన్సివ్వాలి. నలుగురు ఫాస్ట్ బౌలర్లు, ఆరుగురు స్పెషలిస్ట్ బ్యాట్స్‌మెన్, ఒక ఆల్ రౌండర్‌తో రెండో టెస్టులో బరిలోకి దిగితే బాగుంటుంది.

ఫెన్సింగ్ ఆటగాళ్లకు చేదు అనుభవం

'వార్త' క్రీడాప్రతినిధి- తిరుపతి: నల్గొండలో జరుగుతున్న జాతీయ స్కూల్ గేమ్స్ ఫెన్సింగ్ చాంపియన్‌షిప్‌లో ఆంధ్రప్రదేశ్ ఆటగాళ్లకు స్వరాష్ట్రం నుంచే చేదు అనుభవం ఎదురైంది. సమన్వయ లోపం, అనుభవ రాహిత్యం ఆటగాళ్ల పాలిట పెను శాపంగా మారింది. ఈనేపథ్యంలో కోచ్ అనుచిత ప్రవర్తన వివాదాస్పదంగా మారి ఫిర్యాదుకు దారితీసింది.రాష్ట్ర అండర్-14 బాలుర జట్టుకు ప్రాతినిథ్యం వచ్చిన ఎం. రాంసాయితేజ పట్ల శాప్ కోచ్ మహేష్ దురుసుగా ప్రవర్తించినట్లు అతని తండ్రి ఎం.రవిచంద్ర రాష్ట్ర క్రీడాప్రాధికార సంస్థ మేనేజింగ్ డైరెక్టర్‌కు, స్కూల్‌గేమ్స్ రాష్ట్ర కార్యదర్శికి గురువారం ఫిర్యాదు చేశారు.గుంటూరుకు చెందన రాంసాయితేజ రాష్ట్ర జట్టుకు ఎంపికై జాతీయ క్రీడల్లో పాల్గొనేందుకు నల్గొండకు వెళ్లగా ఊహించని రీతిలో కోచ్ నుంచి ప్రతిఘున ఎదురైనట్టు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫెన్సింగ్ జాకెట్ లేక పోవడంతో మధ్యప్రదేశ్ ఆటగాళ్లను అభ్యర్థించగా ఇవ్వొద్దని కోచ్ అడ్డుకున్నట్టు అందులో పేర్కొన్నారు.

అయితే రాంసాయితేజ తండ్రి అభ్యర్థనకు స్పందించిన మధ్యప్రదేశ్ కోచ్ సహకరించి కిట్ అందజేశారు.దీంతో సమస్య ముగిసి పోయిందనుకున్న నేపథ్యంలో అంతు చూస్తామని కోచ్ నుంచి హెచ్చరికలు వచ్చినట్టు రవిచంద్ర వెల్లడించారు.పైగా బాలికల పట్ల కూడా అదేరీతిలో ప్రవర్తించినట్టు బాలికల జట్టుకు మేనేజర్‌గా వ్యవహరించిన సుజాత, బాలుర జట్టు మేనేజర్ యోగానంద్ సైతం ఫిర్యాదు చేశారు.కాగా,రాష్ట్ర ఫెన్సింగ్ క్రీడాకారుల పట్ల కోచ్ వ్యవహార శైలి భాగోలేదని రాంసాయితేజ తండ్రి ఫిర్యాదు చేసినట్టు రాష్ట్ర స్కూల్ గేమ్స్ కార్యదర్శి మహబూబ్ బాషా చెప్పారు. అయితే అతను చెప్పిన విధంగా ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోలేదని తోసిపుచ్చారు. కిట్ క్రీడాకారులే స్వంతగా సమకూర్చుకోవాల్సి వుందని వెల్లడించారు. ఈ విషయం రాష్ట్ర జట్టు ఎంపిక సందర్భంలోనే ఆటగాళ్లు స్పష్టం చేస్తున్నామని వివరించారు. కోచ్ మహేష్‌పై వచ్చిన ఫిర్యాదును పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని శాప్ డిప్యూటీ డైరెక్టర్ దుర్గాప్రసాద్ వెల్లడించారు.

ఆటగాళ్లకు పెనుశాపం

ఆటగ్లాకు, స్కూల్‌గేమ్ సంఘాలకు మధ్య సమన్వయం లేకపోవడంతో జాతీయ క్రీడల్లో పాల్గొనే ఆటగాళ్ల పాలిట పెనుశాపంగా మారుతోంది. దశాబ్దాల తరబడి ఈ తంతు నడుతున్నా అవగాహన కల్పంచడంతో విఫలమవుతున్నారు. దీంతో ప్రతి ఏటా పునరావృతం అవుతున్నా గుణపాఠం నేర్చుకోక విమర్శలెదు ర్కొంటున్నారు. ఇందుకు నల్గొండలో జరిగిన తాజా సంఘటన అద్దం పడుతోంది. సమస్యరాగానే ఎవరికి వారు తప్పించుకోవడానికి యత్ని స్తున్నారేగాని పరిష్కారం చూపలేక పోవడం పలుఆరోపణలకు దారితీస్తోంది. స్కూల్‌గేమ్స్‌పై ఉన్నతాధికారుల అజమాయిషీ లేకపోవడం వల్ల అనార్థాలకు ఆస్కారం ఏర్పడుతోంది. క్రీడలను పర్యవేక్షించాల్సిన ఆర్ఐపిలు ప్రలోభాలకులోనై పక్కదారి పడుతున్నారు. గత మూడు దశాబ్దాల స్కూల్‌గేమ్స్ చరిత్రను ఒక్కసారి పరిశీలిస్తే కోకొల్లలు వెలుగు చూస్తున్నాయి. స్కూల్ గేమ్స్‌లో పాల్గొనే క్రీడాకారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిగణలోకి తీసుకున్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కంబైన్డ్ క్రీడల నిర్వహణకు 1998లో పూనుకుంది. శాప్, విద్యాశాఖ సంయుక్తంగా క్రీడలను నిర్వహిస్తే ఎలాంటిసమస్యలు ఎదురుకావని భావించారు. రెండేళ్ల పాటు సవినయంగా క్రీడలను నిర్వహించడంతో ఆటగాళ్లపై ఎలాంటిభారం పడలేదు. అయితే స్కూల్‌గేమ్స్‌లో కోచ్‌ల ఆధిపత్యం కోనసాగుతోందనే కుంటి సాకు చూపి కంబైన్డ్ క్రీడలకు పిఇటిలు స్వస్తి పలికించారు. ఆటగాళ్ల ఇబ్బంది లను గ్రహించిన విద్యాశాఖ భారీ ఎత్తున నిధులు కేటాయిస్తూ వస్తోంది. అయినప్పటికీ స్కూలగేమ్స్‌లో ఎలాంటి మార్పు కన్పించడం లేదనే ఆరోపణలు ఇప్పటికీ గుప్పుమంటున్నాయి. నల్గొండ సంఘటనే ఇందుకు ఉదాహరణగా నిలుస్తోంది. ప్రభుత్వాధికారులు నిర్వహిం చాల్సి జాతీయ ఫెన్సింగ్ చాంపియన్ షిప్‌ను ఇతరులకు అప్పగించడం వల్లే వివాదాస్పద మైనట్టుపలువురు అభిప్రాయ పడుతున్నారు.

వివేక్ వెంటనే రాజీనామా చేయాలి : డికె అరుణ



హైదరాబాద్: హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సిఏ) అధ్యక్ష పదవికి జి.వివేక్ వెంటనే రాజీనామా చేయాలని కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి డికె అరుణ డిమాండ్ చేశారు. ప్రభుత్వ సలహాదారుగా ఉన్న వివేక్ హెచ్‌సిఏలో కొనసాగడానికి ఎంత మాత్రం అర్హత లేదన్నారు. తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ (టిసిఏ)కి భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు అనుమతి ఇచ్చే విషయంలో అడ్డుకుంటామని వివేక్ స్వయంగా చెప్పడం నిజంగా సిగ్గుచేటన్నారు. ఇలా చెప్పడం తెలంగాణ యువతను క్రికెట్‌కు దూరం చెయ్యడం కాదా...అని అరుణ ప్రశ్నించారు. తెలంగాణ ఏర్పాటు జరిగిన తర్వాత టిసిఏ...బిసిసిఐ అనుమతి కోసం యత్నించడంలో తప్పేముందని అరుణ నిలదీశారు. ఈ సందర్భంగా టిసిఏను 1986లో పాల్వాయి గోవర్ధన్ రెడ్డి స్థాపించిన సంగతిని గుర్తు చేశారు. అదే సమయంలో హెచ్‌సిఏ ఏనాడు గ్రామీణప్రాంతాల్లో టోర్నమెంట్ నిర్వహించి, ప్రోత్సాహకాలు అందించిన దాఖలాలు లేవని విమర్శించారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత కూడా హెచ్‌సిఏ గ్రామాల్లోకి వెళ్లిన దాఖలాలు లేవని మండిపడ్డారు. టిసిఏపై హెచ్‌సిఏ కక్షసాధింపు చర్యలకు పాల్పడుతుందని అనడానికి వివేక్ వ్యాఖ్యలు ఉదాహరణగా ఆమె పేర్కొన్నారు. హెచ్‌సిఏపై లెక్కలేనటువంటి ఆరోపణలున్నాయని, రూ.140కోట్ల అవినీతి జరిగినట్లు ఏసిబిలో కేసులో ఉన్నాయన్నారు. ఇక్కడ జరపి టోర్నమెంట్లను జరిపినట్లు చూపిస్తూ అవినీతికి పాల్పడుతున్నారని డికెఅరుణ దుయ్యబట్టారు. ఇదిలా ఉంచితే, తెలంగాణలో మహిళా క్రికెటర్లకు ఎంతమాత్రం ప్రోత్సాహం లేదని, దీనిలో భాగంగా గ్రామీణ ప్రాంతాల యువతి, యువకులకు ప్రోత్సాహం ఇచ్చేందుకు టిసిఏ కంకణం కట్టుకొని పనిచేస్తుందన్నారు. హెచ్‌సిఏలో వివేక్ కుటుంబ పాలన కొనసాగిస్తూ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారన్నారు. హెచ్‌సిఏ అవినీతిపై అసెంబ్లీలో చర్చకు తీసుకొస్తామని హెచ్చరించిన అరుణ...హెచ్‌సిఏలో ఏమి జరిగినా జవాబు చెప్పాల్సిన బాధ్యత వివేక్‌పై ఉందన్నారు. టిసిఏకి త్వరలో బిసిసిఐ అనుమతి వచ్చే విధంగా ప్రయత్నాలు చేస్తున్నామన్నారు.

బ్రాడ్‌మన్ రికార్డు బ్రేక్ చేసిన కుర్రాడు

ఆఫ్ఘనిస్తాన్: ఆఫ్ఘనిస్తాన్ యువ క్రికెటర్ బహీర్ షా సంచలన ఇన్నింగ్స్‌లతో దశాబ్దాల రికార్డులను బద్దలుకొడుతూ...సరికొత్త రికార్డుల్ని నెలకొల్పుతున్నాడు. 18 ఏళ్ల షా ఇటీవల తానాడిన ఏడు మ్యాచ్‌ల్లో సగటు 121.77తో ఏకంగా 1096 పరుగులు చేసి ఔరా అనిపించాడు. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో వెయ్యి పరుగులు చేసిన బ్యాట్స్‌మెన్ జాబితాలో ఆస్ట్రేలియా దిగ్గజ బ్యాట్స్‌మెన్ డాన్ బ్రాడ్‌మాన్ (95.14)కంటే మెరుగైన సగటుతో షా నిలవడంతో తాజాగా వార్తల్లో నిలిచాడు. అరంగేట్రం మ్యాచ్‌లోనే 256 పరుగులతో వెలుగులోకి తెచ్చిన షా.. కెరీర్‌లో 10 మ్యాచ్‌లు ఆడేలోపే ట్రిపుల్ సెంచరీ కూడా అందుకోవడం అతని జోరుకి నిదర్శనం. ఏడు మ్యాచ్‌ల్లోనే అతను ఐదు శతకాలు, రెండు అర్థశతకాలు బాది మైదానంలో పరుగుల వరదపారిస్తున్నాడు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/18-20 **Air Surcharge:** Delhi : 40 Ps.